శ్రీ [illegible] నమః.

శ్రీ పదసర్ఘరాఘవ ప్రశంస



సీ॥ సద్వ్యుత్పత్తియుఁ, బ్రసాదసౌమ్యతయును
భావనిర్మలత, యన్వయము క్రమముఁ
బదశయ్యగతియు, సత్ప్రయోజనమును
వ్యంగ్యప్రధానత, పాకశుద్ధి,
ప్రక్రమాభంగత, పరిష్కృతి సాహిత్యకృతి,
రసపరస్పరగుణ రమ్యతయును,
ఆపాతమధురిమ, యౌచిత్యమును, హాయి,
యూహాకాంక్ష, జనకలాదికమును,

గీ॥ గలిగి భువనంబులటు వ్యాప్తి నిలసి గిరుల
తెను సుస్థిరభావమ్ము నోలసి యొసఁగు
"భువనగిరి" వంశవార్నిధి పూర్ణచంద్ర
"విజయరామ" కవిత్వంబు వెలయుఁగాత!

ఇట్లు

చల్లా పిచ్చయ్యశాస్త్రి
శతావధాని

కవిమనవి

శ్రీ జ్ఞానానుభవోరు రాజ్య విలసత్సింహాసనస్థాయియై
జిజ్ఞాసాపరసంశితవ్రతమనస్సీమావిహారంబులన్
బ్రజ్ఞల్నేరుపఁ గూర్పఁ దీర్ప సకలస్వాతంత్ర్యచిన్మూర్తితో
నాజ్ఞాబంధురుఁ డో మహామహుఁడు నాయం దొప్పు గుప్పించుతన్॥

ఉ॥ భారవితో గురుండు "ప్రతిభారవి" నాఁదగు లే! మురారివా
గ్ధోరణిఁ గుప్పతిప్పలుగఁ దోఁచు విచిత్రము, లూహాలం, దలం
కారములందు, వ్యాకృతివికారములన్, బహుశాస్త్రసంవిదా
కారముల; న్దెలుంగునుడికారముఁ గూర్పుము నేర్పుఁ జూడనో!॥

చ॥ అని, హితుఁ డెట్టిమేల్పనయమం దడికించెనొ నన్ను, దీన రా
మునికథ వ్రాయుపున్నె మగుఁబో యనుబుద్ధియు నుబ్బ, నుబ్బునన్
బనివడి పూనుకొంటి బులుపాటపువాటముమీట, నేమియం
దు? నదిర! తమ్మిమొగ్గరముతోఁ దులయై తలఁపు న్గలంచెఁబో॥

ఉ॥ హెచ్చుగ నభ్యసించియు, నయించియు శిష్యులకోస, మెట్టిఁడేన్
ముచ్చెమరూర్చు భాష్యపథము న్గన కర్థముఁ జెప్పు మన్నచో!
మచ్చికకాని జీబ్రయనుమావును బోలుప్రవృత్తి నున్న దీ
యచ్చెరువో మురారికృతి! హా వడి, హా! వడి నెంచనైతిఁగా!॥

ఉ॥ శిష్యత కీడుగా దిపుడు, చెప్పఁగ నేరికిఁ దీఱ, దుండవే
భాష్యము లొక్కమూఁడొడలువంచి కృతిన్బఠియింతు మేల్కృషిన్
దూష్యతయున్నె, యన్నమదితో మొదలెత్తినవేళ యెట్టిదో
యేష్యము నాఁడునాఁటఁ బరువెత్తఁగసాఁగె ఫలోన్ముఖంబుగన్॥

ఉ॥ భావమెఱుంగుగ న్దొకటి, భాషయుఁ జల్కనసేత లోని గాం
డీవము మొందు, శైలిఁ గమనీయతఁ గూర్చుసమస్య, వ్యంగ్యమున్
జేవ లగింపు నా నిటులనేకము లెల్లా సమన్వయించుచున్
నావశమైనధార వలనత్వరఁ గూర్పఁ దెలుంగొనర్చితిన్॥

ఉ॥ పేనినకొంత చెళ్ళపిళ వేంకటశాస్త్రిమనీషిసన్నిధిన్
గాన మొనర్చ నాబుధుఁ డఖండకృపాపరమార్ద్రచిత్తుఁడై

త్రోనె యుపన్యసించెఁ దగుత్రోవఁ, దెలుంగొనరింపఁబూనునె
వ్వానికిఁగాని యానుడు లవశ్యముఁ మాన్యము; లిత్తు నిచ్చటన్॥

"ఉ॥ ఒక్కెడఁ జక్కనౌపదము నొక్కటి చేర్చిన ముచ్చటౌ, మఱిం
కొక్కెడ నున్నదాన సగముంచిరచించిన ముచ్చటౌ, మఱిం
కొక్కెడ నున్నదాన సగమూచిన పిలగుఁ దెల్గొనర్చుచో
మక్కికిమక్కి యన్నటులు మార్చినఁ గావ్యము శ్రావ్య మెట్లగున్॥

ఏబదియేళ్ళనాడు నాబాల్యగురువులలో నొకరు నన్ను మురారి శ్లోకం పరీక్షకుఁ దెలిఁగింపుమన్నారు. శ్లో॥ ఏకైకే నివసంతి తే భుజభృతః కస్మై నిగృహ్ణీమహే। వీరక్షేత్ర మిదం పునర్వసుమతీ పౌలస్త్య మాబిభ్రతీ। వాలీ త్వాహ్వాయమాన మేన మపియచ్ఛక్రే, కృతే చక్షుషీ। పశ్యామ శ్రవణశ్చ తేచ శృణుమ స్తద్వస్తు మల్పే పయమ్॥

నా తెలిఁగింపు:—

చ॥ ఒకరొకరుంద్రు వీరవరు, లొక్కరికొక్కటు తీసిపోరు, భూ
మికియశమబ్బె రావణుని మెచ్చనవం చనుకొందునేని వా
లికినితఁడింతజంకె, లవలేశము లొక్కటడించి, కన్నులుం
టకుఁగని వీనులుంటకు వినందగు నల్పులనేమి చెప్పఁగన్॥

దీనిని మా బంధువులు లోకోత్తర విద్వాంసులు తెలిఁగించారు. బాల్యగురువుగారు నన్ను వారి తెలిఁగింపు యెట్లున్నది అని అడిగినారు. బాగు లేదనినాను. దానిమీద నీవు అంతకన్న బాగా తెలిఁగింపగలవా! అన్నారు. వెంటనే తెలిఁగించి చూపినాడను. సంతసించినారు. ఆంధ్రీకరణం స్వతంత్రి రచనవలె నుండడమే కావలసినది. సంస్కృతంలో కొన్ని సందర్భాలు హృద్యంగానుండును. తెలుఁగులో కొన్ని సొగసుగా నుండును. చ॥ తెలుఁగునఁగొన్ని సంగతులు తియ్యనివై యల రారు, సంస్కృతమ్మున మఱికొన్నిసంగతులు ముద్దులు మూటలుగట్టఁజాలునం దును మఱియిందునన్ సొగసుతోఁ దులదూఁగునుకొన్ని సంగతుల్ పనిఁగొని చెప్పనేల యిది పండితవేద్యము కాకయుండునే॥ నేననువదించిన మురారి శ్లోకంలో నొకలోక్తి—"కృతే చక్షుషీ

పశ్యామః శ్రవసీకృతే చస్మృణుమః" అంటూవున్నది. దాన్ని యిమిడ్చిన భాగం పరిశీలింపఁగోరినాను (కన్నులుంటకు.....) కింబహునా? మూలంలోవున్న సారం నచ్చినదా లేదా అనే అనువాదకుఁడు చూడ వలయును. నేను మురారి శ్లోకంలో "లవలేశము లొక్కటడించి" అన్నది మూలంలోలేదు. లేకున్నను జేర్చినాను. "కస్మైనిగృహ్ణీమహే" అను వాక్యానికి సరిగా తెలిగించక "ఒక్కరికొక్కరు తీసిపోరు" అని సందర్భోచితంగా చేర్చినాను. "అహ్వాయమానం" అనేదానికి గూడా సరిగా తెలిఁగించలేదు. తెలిఁగించేయెడల వాలి రావణుని స్పర్ధగల వానిగా జేసెను. అనఁగా రావణునికన్న గొప్పవాఁడని తాత్పర్యార్థాన్ని పుచ్చుకొని వాలికి నతఁడింతజంకె అని 5 అక్షరాలలో నిమిడ్చినాను. కింబహునా, ఎంతో పరిశీలిస్తేనేగాని నాపద్యం ఆ శ్లోకానికి అనువాదమని తేఁదు."

(ఇది శ్రీవారి 19-9-46 లేఖనుండి యుద్ధృతము)

శా॥ ఈమార్గంబున నల్పి, భ్రాంతిత్రసముఁ డెంతేన్ముఖ్యుడున్సూరి స
త్తాముద్రాఢ్య విమర్శకుండుఁ గవి మేధాదక్షిణామూర్తి నే
సౌమిత్రుండని పద్యముల్పనిచి శిష్టాంకుర్ హనూమత్కళా
గ్రామున్ మత్స్వరవాసి డాయఁగనియెన్ బ్రస్తావనాభాగమున్॥

ఉ॥ దైవిక రాజకీయ వివిధ ప్రబల ప్రళయాంశరాయని
త్యావిలవృత్తిఁ గాగితములందమి నచ్చున కిచ్చుకార్యము
ల్లే విరమింపఁగా వలసె నేండ్లుగ; నాఁటికిఁ జూడలేమెయ
న్భావముచే సఖుం డెనయుపద్దెము లూయెల నిల్పి యూపఁగన్॥

ఉ॥ ఆదరబాదరయ్యో దుదికచ్చిన కిచ్చెడి పీ లెసంగఁగా
నాదట వ్రాయు పీఠికకు నల్లియవాంతవ విఘ్నమైననుం
గాదన కెట్లో దీక్ష పొలిగా మెలఁగన్ రచియించి పంపె, న
య్యాదృతి పెంపు నింతయననౌనె కడుంగడు మెచ్చుఁ గూర్చఁగా॥

గీ॥ దక్షిణామూర్తి దాక్షిణ్య దర్శనమున
దక్షిణామూర్తి దాక్షిణ్య దర్శనమున


నతని కలరుతవాంఛితార్థానుభూతి
నతని కలరుత వాంఛితార్థానుభూతి॥

శా॥ ప్రేరేపించిన వారికిన్ సుపథసంవిద్దర్శనాచారికిన్
ధీరోదాత్త గుణాత్మపారక లసద్వ్యక్షా కళోద్ధారికిన్
సారోదారకథాగ్ర నాయక మహాంత ప్రౌఢి మచ్ఛౌరికిన్
గీరాజ్జ్వల్య మురారికిన్ ప్రణతిగాఁ గేల్మోడ్పులర్పించెదన్॥

148 A శివాలయవీధి
అగ్రహారము, గుంటూరు
27–5–1949



ఇట్లు, సుజనభజనుఁడు,
భువనగిరి విజయరామయ్య
ప్రతిభారవి, ఉభయకవిమిత్రుఁడు.



శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః

ఆంధ్రీకృతానర్ఘరాఘవము - పీఠిక

‘‘కవి’’యన నెట్టివాఁడు? పండితుఁ డని శ్రుతి బోధించును. ‘‘కందమల్లిననేకవి’’యని చాటూక్తి. గణబద్ధముగా నేమాత్రము కూర్చినను ‘‘గవి’’బిరుదమును జేర్చికొనుటకలదు. అరసినకొలఁదిని, ‘‘శుచిర్దక్ష, శ్శాన్త, స్సుజనవినుత, స్సుశ్రుతరసః, కలావేదీ, విద్వాన్, కలమృదుపదః, కావ్యరచనః, కృతజ్ఞో, దైవజ్ఞ, స్సదయహృదయ, స్సత్కులభవ, శ్శుభాచార,శ్ఛందోగుణగణవివేక, స్స హి కవిః॥’’ అన్నట్లాయా యిలక్షణములు గలవాఁడే ‘‘కవి’’ శబ్దవాచ్యుఁ డని తెలియనౌను.

‘‘కవే రిదం కావ్య’’మ్మనికదా. ‘‘చతుర్వర్గఫలప్రాప్తి స్సుఖాదల్పధియామపి, కావ్యాదేవ’’యని దర్పణప్రదర్శితమగుచున్నది. ‘‘ప్రవృత్తిర్వా నివృత్తిర్వా నిత్యేన కృతకేనవా పుంసాం యే నోపదిశ్యేత తచ్ఛాస్త్ర మభిధీయతే’’యన్నట్లు వ్యంజనావృత్తిచే నుపదేశించుటవలనఁ గావ్యములందుఁ గాన్తాసమ్మితత్వ మెంచఁబడినది. వ్యంగ్యజీవితము లౌనాకృతులకు ‘‘సగుణాలంకృతీ కావ్య’’మ్మనుటలో సమవాయరూపముగా నయ్యవి రసోపస్కారకము లౌనని తేలును.

ఇట్టివి శ్రవ్యములు దృశ్యములునని ద్వివిధము ఇం దభినయముచే వస్తువును రూపించురూపకములవలనఁ ‘‘చిత్రతురగన్యాయము’’న ద్రష్టల హృదయములందు సుకరముగా ‘‘రతి, హాసము, శోకము, క్రోధము, నుత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, శమము’’ ననుస్థాయిభావము లుదయించుటయు నప్పటిసాత్త్వికాంతఃకరణవృత్తి యానందరూపమునొందఁగా ‘‘శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, భయానక, భీభ, త్సాద్భుత, శాన్త, రసాభివ్యక్తి యొదవుటయు సంఘటించును. తత్తద్రసోదయభాసురకవితావైభవము ‘‘దోషరహితగుణాలంకారయుక్తశబ్దార్థజన్య’’మని మమ్మటుఁడును, ‘‘రమణీయార్థకశబ్దః కావ్య’’మని జగన్నాథుండు నెంచ, విశ్వనాథపండితుఁడు, ‘‘వాక్యం రసాత్మకం కావ్య’’మ్మనెను.

ఇంకఁ బాశ్చాత్యవిమర్శకులందు, హడ్సను (Hudson) కవిత యన నెట్టిదనఁగా కల్పనలద్వారమున మనోవేగముతో జీవితవ్యాఖ్య యొనర్పఁజాలునదె యనియెంచ, ఎమర్సను (Emmerson) కల్పనా మహిమకన్నఁ బ్రకృతివిషయములను గ్రహించి వానియాంతర్యమును దెలియఁజెప్ప సమర్థమైనదే యనినిర్వచించె. మఱి బ్రాడ్లే (Braudely) "మానవచక్షుర్మాత్రగమ్యములు కానిప్రకృత్యంతర్లీనవిషయములను విభావనామహిమచే గ్రహించి లోకుల కది సుబోధము కాఁదగున ట్లభివర్ణింపఁగల్గునదే కవిత్వ మనిపించుకొను నని నిరూపింపఁగా ననన్యసామాన్యశేముషీవిశేషుం డౌ షేక్స్పియరు (Shakespear) మహాకవియుడు "కవికల్పన మజ్ఞాతవస్తుజాతమునకు రూపకల్పన మొనర్పజాలెడి" ననెను. ఏమైన, వర్డ్సువర్తు (Wcrdsworth) ప్రభృతు లెంచిన భావప్రాధాన్య మెవరైనఁ గొటింపవలసినదే. కల్పనము తదభివ్యక్తి సాధనము కాఁగలుగును. దాన నొదవిన యోజశ్శాంతిసౌకుమార్యార్థవ్యక్తిస్ఫురణాదికములవలన మానవుని మానసికప్రవృత్తి మేల్కొల్పఁబడినప్పుడు స్వార్థ ముడిగి లోకకళ్యాణాభినివిష్టత రూపొందుచుండును.

అట్టి నాటకము లాయాభాషలలో నప్పుడప్పు డేర్పడిన రంగస్థలముల కెక్కఁగలుగుటయో పండితపామరహృదయంగమములై తత్తద్రసనాగ్రనర్తనావర్తనము లందుచుంటయో సంఘటించుచుండును. గీర్వాణామం దిట్టివి వెలయించినవారిలోఁ బ్రముఖమార్గదర్శి యనఁదగు శ్రీభాసమహాకవి తరువాత, "పురా కవీనాం గణనాప్రసంగే కనిష్ఠికాధిష్ఠిత కాళిదాసః అద్యాపి తత్తుల్యకవే రభావా దనామికా సార్థవతీ బభూవ" యన విఖ్యాతుండౌ శ్రీకాళిదాసకవిశేఖరుఁడు నాతని "యభిజ్ఞానశాకుంత"లాదికములు నటుండ "ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే" యనఁ బేర్మిఁగాంచినయుమ్మహాకవి "పదవాక్యప్రమాణజ్ఞ త"నుకూడఁ దలఁదన్ని నన్ను వన్నెఁ గన్నమిన్న "మహార్ఘల్య" సగోత్ర త్సప్త "భట్టమురారి" విజ్ఞేయుం డొక్కరుండు వెలసెను.

ఈతని దేశకాలాదికములు సువ్యక్తములు కాకయున్నవి. గోదావరీశ్రీమేశ్వరవర్ణనాదికములనుబట్టి తత్ప్రాంతీయుఁ డనియూహ.

మఱి, యీనాటకము సముద్రతీరమందలి (జగన్నాథములోని) పురుషోత్తమభగవానుని రథయాత్రకై చేరినవారియెదుట నాడఁబడుట ప్రస్తావనాంతర్గతమగుట నెన్నఁదగియున్నది. 14 వ శతాబ్ది కీవలదికాని "కవీంద్రవచనసముచ్చయ"మం దుదాహృతము లైనయీతనిశ్లోకములనుబట్టి తత్పూర్వుఁడనియు, భల్లటవాచస్పతిమిశ్రాదులకు సమకాలికుఁ డగుచో నవమశతాబ్దిలోనివాఁడే కానువచ్చుననియు నెంచుచున్నారు. నిజకులగోత్రవివరణము దానే యొనర్చియుంట మహాకవి యూవర్ధమానుని సూనుండనియు తంతుమతీగర్భశుక్తిముక్తాయమానుం డనియుఁ దెలియఁగలము. ఆతఁడే మేమిచ్చిల్కినను "అసత్కర్తనకాన్తారపరివర్తనపాంసులాం వాచం శౌరికథాలాపగంగయైవ పునీమహే॥" యన్నచందాన నున్న పరమపవిత్రశ్రీరామచంద్రచరిత్రప్రతిపాదకం బయిన "అనర్ఘరాఘవ"నామాభిధానాటకప్రబంధంబే మనకు లభించినది. "అలంకారకౌస్తుభ" 'కువలయానంద' ములందు నుదాహృతము లైన 'దేవీంవాచముపాసతే' మున్నగు నెన్నియో శ్లోకములు గ్రంథస్థములుగా మన కగపడుమిని దత్కర్తృకము లింక నున్నవనిమాత్ర మూహింపఁగలుగుదుము. "సౌరభ్యనిర్భరగభీరమనోహరంబు"లై "వాల్మీకివాగమృతకూపనిపానలక్ష్మీవిలసితము" లైనయీతనివాక్కులను బండితరాయ, విశ్వనాథకవిరాజ, సర్వజ్ఞసింగభూపాలాదు లెందఱో సేకరించియుండ, రఘువీరచరిత్రకారుఁడు "మాధుర్యైకభువాం మురారివచసా మాస్వాదితైమిస్వాదిమా సంతుష్యంతి తయేవ నూతనసుధా వేదిషు వాణీషు నః" యనియుగ్గింపఁగా, నొరులు "మురారిపదచిన్తాయాం భవభూతేస్తు కా కథా భవభూతిం పరిత్యజ్య మురారి మురరీకురు" యన్నది మున్నుగాఁ గలవెన్నో మనికిఁ దగులకమానవు.

"ఉత్పత్స్యతే మమ తు కోఽపి సమానధర్మా కాలో హ్యయం నిరవధి ర్విపులా చ పృథ్వీ" యన్నభవభూతిమహాకవివాక్యసార్థమూనా? "యత్రౌపిత్వ ముదారతా చ వచసాం యత్రార్థతో, గౌరవం తచ్చేదస్తి తత స్తదేవ గమకం పాండిత్య వైదగ్ధ్యయోః" అన్నసుకవివాగ్భవభూతి నిబ్బరముగా నట్టిన విద్యుత్కవిసార్వభౌముం డ

"బాలవాల్మీకి" బిరుదాభిరాముండు నిజసూక్తిముక్తాఫలమ్ముల విషమ దృష్టివిరహితసూరివరేణ్యైకహారహీరాయమానంబుగా నొనరించి యున్నాఁడు. పూర్వోక్తపరిణతప్రజ్ఞాధురీణుండు "తామేతాం పరిభావయంత్వభినవైర్విన్యస్తరూపంబుధాః శబ్దబ్రహ్మవిదః కవేః పరిణతప్రజ్ఞస్య వాణీమిమామ్" అన్నదానికిఁ బైమెట్టుగా "సమున్మీలత్సూక్తిస్తబకమకరంద" బిందుసందోహతుందిలాయమానశ్రవణరంధ్రుం డీతండు "న శబ్దబ్రహ్మాఖ్యం పరిమళమనాఘ్రాయ సుజనః కవీనాం గంభీరే వచసి గుణదోషాన్ రచయతు" అని యానవెట్టుటలో శబ్దబ్రహ్మవేత్తృతా గరిమంబు నందిననే, కాని యిందలిరసమాననంపద కందనేర దని రూఢపరచినవాఁడయ్యెను. కావుననే, వ్యాఖ్యాత, హరిహరపండితుఁడు "హృదయాకలితాశేషశబ్దశాసనసంవిదః మురారే రిహ శబ్దార్థతత్త్వం కో వేద తద్వద!" యని యడుగఁజొచ్చెను

అట్టియీతండు వల్మీకోద్భవుని భాసదిఙ్నాగభవభూతిప్రభృతుల నుద్దేశించి "యది క్షుణ్ణం పూర్వైరితి జహతి రామస్య చరితం గుణైరేతావద్భిర్జగతి పునరన్యో జయతి కః?" అనుచు "ధీరోదాత్తగుణోత్తర" నాయకగుణగ్రామోపసంవర్ణనంబునకుం గడంగెను; గాని, నాటక లక్షణాదికముల నెందు నతిక్రమింపకున్నను నీతని "పంథ" మాత్రము వేఱయ్యె నన్నంతవఱకైన విననివా రుండరు. సాధారణముగా నాటక రచయితలు వర్ణనాంశబాహుళ్యంబునందుఁ గాక స్వభావోన్మీలనానుకూల తత్తత్పాత్రవాగ్రచనౌచిత్యంబునందు లగ్నచిత్తత వెలయించి హృదయావర్జకకథాసన్నివేశముల సంఘటించుచుఁ గౌతుకోద్దీపకముగా, శ్రోత్రపేయమృదుశయ్యాలంకారవిశిష్టద్రాక్షాపాకఫక్కి నెక్కొనఁ బల్కఁ జూతురు. ఇయ్యది చంపూరచనంబో యనఁ బోయినపోడవున నక్కడక్కడఁ గథాగమనంబున కిదేటియంతరాయ మనికూడఁ దోఁపఁదగు నంతగా నేవేవో వర్ణించుచువచ్చినదిగాక యించుమించుగ నష్టాదశ వర్ణనము లెల్లెడఁ జొప్పింప నెంచెనో యన్నట్లు సప్తమాంకమంతయు దేశపర్వతవాహినీపట్టణాద్యభివర్ణనబహుళంబు గావించియుండెను. "గురుకులక్లిష్టం" డీతనికిఁ బిరుదై మెండుగా నుండుటంగావలయు శ్రీనాథ

మహాకవికే యొరవడిగా "ఉద్దామద్యుమణిద్యుతివ్యతికరప్రక్రీడదర్వోవలజ్వాలాజాలజటాలజాంగలతటీనిష్కూజకోయష్టయః" అన్నరీతి నాంభటి మెఱయ నిజప్రచండపాండితీస్ఫోరకవాగ్ఝరిని సెలయేటివాటమున దొరలించువశ్యవాక్త్వంబు వెలయించుచు "వీరాద్భుతారంభగంభీరోదాత్తవస్తువిన్యస్తహస్తుండై సమస్తపదజాలంబులతో నడిపి నారికేరస్ఫోరకత కల్పించినవాఁడయ్యెను. అంతియేకాక, "చేతశ్శుక్తికయా నిపీయ శతశః శాస్త్రామృతాని క్రమాద్వ్యాంతైరక్షరమూర్తిభి స్సుకవినా ముక్తాఫలైర్గుంభితాః" అని తాఁ బల్కినయట్లు శబ్దశాస్త్రంబు నందలి తన నూతనోపజ్ఞ నగపఱప గూఢప్రయోగంబు లెన్నే ననుసంధించి యుజ్జ్వలదత్తభట్టోజీదీక్షితాదులకే భిక్షముఁ బెట్టఁజూచినదిగాక "ప్రకృష్టకర్త్రిభిః ప్రియక్రియాఫలవశో విధీః ప్రియుంజానా స్త్వయా వీర పరిపాల్యామహే వయమ్" అనుటయు "క్రియాపదే కర్తృగామిని స్యాంతేతః జతశ్చ ధాతో రాత్మనేపది స్యా" త్తను దానిని సూచించి యున్నట్లే 'జనికర్తుః ప్రకృతి' యన్నచో 'జాయమానస్య హేతు రపాదానం స్యా' త్తను కారకాంశమునే కాదు, 'స్థానివద్భావము' లే కా "దాకృతిగణ"ములే కా దిచ్చవచ్చినన్ని యిమిడ్చెను. ఇంక, "ధర్మస్థేయం తవైవ వచాంసి" యనుచో మిమాంసాపరిభాషఁ జొప్పించెను. మంత్రశాస్త్రపరిభాషయు నట్లే. ఆయాసందర్భములెల్లం బరికింపఁగా నిది పాండిత్యప్రకర్షకై కడుంగడు శ్రద్ధతోఁ గూర్పఁబడినట్లు తెల్లము కాకమానదు. అందలి భాషయు దఱుచుగా బహుళనైఘంటికాద్యాధారములవలనఁగాని భేదిల్ల నట్లుండును.

కాని, పదసన్నివేశముమాత్రము శ్రుతిసుఖావహమై యాతఁడు "సంగీతసాహిత్యపారదృశ్వ" యనుటకు సందియ మింతయు నుండఁ గూడ దనిపింపకమానదు. అందందుఁ బొందుపఱుపఁబడిన యుపమానోపమేయసామగ్రి యనన్యోచ్ఛిష్టమై నూతనభావోదయంబునకుఁ దావలంబై చూపట్టెడు. ఇంకఁ గథావిషయమందన్ననో, రంగస్థలానుకూలవ్యూహాసంఘటనంబు నందుఁగూడ నద్వితీయత నగపఱపఁగలిగెను. ఇందు జనస్థానమున ఖరదూషణాదులను రావణుఁడు వాలికొఱకే

నిల్పెననుటయు, విశ్వామిత్రాశ్రమముననే వామనమూర్తి తపంబొనరించె ననుటయు. వార్తాహారిణిమంథర శ్రమచేగతింప శ్రమణి పరకాయప్రవేశవిద్యచే జాంబవత్సుతునితోడి సంధానమును గల్పించెననుటయు, గుహుఁడు లక్ష్మణసచివుండై రామసుగ్రీవులనడుమను దౌత్యంబు నెఱపెననుటయు మున్నగాఁగల వెన్నో చాణక్యకల్పన లనిపింపఁదగునవి యిందలి నిగూఢశైలివ్యాములనడుమఁ బొడకట్టుచుండును.

ఇట్టియనన్యసామాన్యవైదగ్ధ్యంబు వెలయించు నవరసభరితాగాధకథాపస్థితంబుల నుద్ధరింప సాధారణుల కెట్లైన దుస్సాధ మనకతీఱదు. ఉద్ధర్తలు కాఁజూము శబ్దబ్రహ్మవేత్త లెవరైనను 'ఉక్షా రథో భూషణ మస్థిమాలా భస్మాంగరాగో గజచర్మవాసః ఏకాలయస్థేపి ధనాధినాథే సఖ్యౌ దశేయం త్రిపురాన్తకస్య" యని చదివినమాత్రనే సహాసంబుగా నాలకింపఁడు? ఇంక, "స్థానేషు శిష్యనివహై ర్వినియుజ్యమానా విద్యాగురుం హి గుణవత్తర మాతనోతి ఆదాయ శుక్తిషు వలాహక విప్రకీర్ణై; రత్నాకరో భవతి వారిభి రంబురాశిః" అనిచదువఁగా విన్నప్పటికంటె.

మ॥ ఉపదేశించినవిద్యఁ బ్రౌఢులయి శిష్యుల్పెక్కుచందాల ని
క్కపుఁగీర్తి న్బహుచోఁ గనన్ గురుతోత్కర్షంబు మెండౌను, దా
నుపయోగించినయబ్ధినీ ర్మొయిలు వర్షోద్యోగతన్ శుక్తిదా
రపుటి న్జిల్కుటఁగాదె వార్ధి యలరున్ రత్నాకరంబై భువిన్॥

అన్నయాంధ్రీకరణము చెవినిసోఁకినంతనే సాదృశ్యలక్ష్మీప్రసాద మొదవి, యీధారయే "భువనగిరి"నుండి యవతరించె ననిపించును.

అంత సిట్టివానికై తడవఁగాఁ బదేడవశతాబ్ది-లోనే యొకతిమ్మభూపతియు, నాధునికుఁడు శ్రీకూచిసత్యనారాయణకవియు ననువాదముగానే శ్రవ్యప్రబంధములుగా మార్చినట్లు విందుము. ఇంక, శ్రీ ఆకొండి వ్యాసపండితప్రభృతులు ననువదించుటంగందుము. అందుఁ గొన్ని ముద్రితము లయ్యుం గాకయు నెట్లైన నందఱ కందుపాటుకానేరవు. ఇప్పుడు తుద కిద్దానిసేకరించి పరికింతము.

కర్త విజయరామకవి. రసజ్ఞు లెఱిఁగిన "ప్రతిభారవి". భువనగిరి ప్రసిద్ధకులజాతుఁడు. ఈతనియగ్రజు లస్మన్మిత్రవతంసులు శ్రీకోదండపాణిగా "రుత్తరరామచరిత్ర"మతిపేశలమైన శైలి నాంధ్రీకరించియుండ, నీతం డొక్కటికాదు-మున్ముందే "కిరాతార్జునీయము"ను దెలిఁగించి పండితామోదముం బడసినమీఁదట, విభిన్నగుణగణవిశిష్టము లైనగాళిదాసకర్తృకములు "మేఘసందేశాభిజ్ఞానశాకుంతలము"లను శ్రీమదాచార్యవిరచిత 'సౌందర్యలహరి' 'శివానందలహరు'లను "శ్రీమద్భగవద్గీత"ను దాఁ బునరాంధ్రీకరణంబు లొనర్చినదే కాక, 'లోకకళ్యాణంబు' స్వతంత్రముగను నొనరింపంబూనియున్నాఁడు. అట్టియీతని నొక్కట నొక్కమిత్రవతంసుఁడు "ప్రతిభారవి"యనిపించికోఁజాలితినని మురియుట కాదు. మురారిం జూచిన నెంతటిసరళవాక్కైనఁ బరారికావలసినదే యన్నమీఁదటఁ దా నిది రచియింపంబూనితి ననుచు నిందలిపద్యములం దెచ్చి యథామూలముగాఁ బరికింపుమని కోరుచు మాకుఁగలసోదరన్యాయమున నన్నిటియట్ల నాయొద్ద విడిచెను. కొంతకాల మైనవెనుక,

"ఉ॥ నాకడసారిపిల్ల పయిన న్గలమక్కువపెక్కువ న్గనా
ప్రాకడఁ గోర్కెమై, గురుకులక్రమశిక్ష లభింప సాధువా
క్ఛ్రీకరు లైనమీకడకుఁ జేర్చితిఁ, గందువకందు పేరటు
ల్లాకున గర్వి కాదుగద! లక్ష్యసమన్వితయై చెలంగునా?"

చ॥ అనఁగలకల్పకోల్చలిమి నందుకొన, న్గొనలందు సాధువే
యనఁగలకల్పనన్ జెలఁగునా, తనమాతృకమాద్రిఁ బ్రౌఢగుం
ఘనముల మానకాదుకద! మాటకుమా టెసకొల్పి వ్యంగ్యవ
ర్తనమును మానకే, భవదుదంచితవత్సలతన్ గడించునా!॥

ఉ॥ అంకపుసందునీక, భవదంకపుఁ బొంకము మేల్మికల్మి, స
ప్తాంకములందు, దివ్యఘటితాంకయుతంబుగనై, సదస్యస
ర్వ్యాంకవిజేతృతన్ వెలయునట్లయి, నాకడసారిబిడ్డ నా
యంకముఁ జేర సాగుననునంకముకై కుతుకంబు గాంచెదన్॥

అని వ్రాసినదానిలోనే పాఠకలోకమున కీతని రసవత్కవితా నైపుణ్యము చూపట్టెడుగాదే! అందుల కీయనైన ప్రత్యుత్తర మిది చిత్తగించునది.

చ॥ అవిరళకీర్తిధాముఁడు మురారిమహాకవి, తా ననర్ఘరా
ఘవ, మిల, నారికేరగతిఁ, గల్పనసేయఁగ దృశ్యకావ్యమున్.
"భువనగిరిం" జనించుటను, బోలదె నీ కది భేదిలన్? వచః
ప్రవణలసచ్ఛవీ! విజయరామకవీ! రచితాంధ్రభారవీ!॥

మ॥ సకలాంధ్రీకృతపద్యజాలములు, "తూ-చా" తప్పకుండంగ, 'మ
క్కికిమక్కీ' యనులెక్కఁగాక, రుచిరోక్తిస్ఫూర్తి దీపించుపూ
ర్వకవిశ్రేష్ఠులబాట వీడక, స్వయంవ్యక్తిత్వమున్ జూపుచు,
ప్రకటానర్గళభావసంపదురుశోభ న్మీఱ, నేఁ గాంచితిన్॥

క॥ "కాలేజిగరల" యయ్యున్
శీలంబును గుణముఁ గల్మి, శృంగారవధూ
ప్రాలంబలక్షణాన్వితఁ
గా లీలఁ బరిష్కరింపఁ గడుఁగూర్చునదౌన్॥

గీ॥ తల్లి గడుసైయైనఁ దా మృదుభాషల
కిక్కయాచు నొప్పు నక్కజముగ,
జిలుగుపలుకు లొలుకఁ దెలుఁగుఁదనం బెందు
నిలుపఁగలుగు, నౌర! నేర్పుమీఱ॥

శా॥ మూలంబు న్దరినుంచుకొంచు, నిది, యామూలాగ్రముంగాంచు చో
శైలిం బ్రౌఢిని, గూఢసారతయు, ద్రాక్షారీతికిన్ మార్చుభా
షాలాలిత్యము, నర్థగౌరవము, వాక్చాతుర్యమే, యిందు, నే
మూలన్ జానుగఁ గానుపించుట.యశమ్ముల్ జిమ్ముఁ దానిమ్ములన్॥

ఇట్లనుటలో నిజాభిప్రాయము సూచితమైనను గేవల మిది యభినందనమాత్రముగ నెంచకుండుటకై యీయాంధ్రీకర్త రసపోషణ మేయేవిధమునఁ గావింపఁ జూచినదియు దిఙ్ముఖముగా వివరింపఁబోవుచు మచ్చునకు మూలములోనిభావములఁ బోషించినవిధాన మొక్కింత

యగపఱతును. "విద్యాశ్చతుర్దశ చతుష్షు నిజాననేషు సంబాధదుస్థితవతీ రవలోక్య వేధాః తా భోజ్యపరాణి నియతం దశ తే ముఖాని స్రష్టుం ప్రణష్టరకరోత్స కథం జడోసి?" యనుదానికి, (౬-౪)లో మూలములోని దిందుఁ బద్యార్థమునసే యిమిడిపోఁగాఁ దాదిముక్కకు (కథం జడోసి) = "మిడిమేలపుజడ్డ మునింగి నీ విట స్థాలి కుమారిల స్థలఁపుఁగొంటి వి దెచ్చటినుండి వచ్చెరా?" యని చేర్చుటవలన సకల విద్యాప్రణేతృబ్రహ్మసంతతిసంభూతుండవయ్యు జగన్మాతృకల్పసీతాపహరణ మొనర్చునంతటి కార్యాకార్యవివేకశూన్యతకుం బాల్పడితివే మనుమూలస్థితభావమునకు మఱింతవన్నెఁ దెచ్చినది. ఈమాత్రము స్వాతంత్ర్యమైన నూనరాదని యెంచు దోషైకదృక్కులు కొందఱిది యమూలకమనియు నామూలస్థితావ్యయార్థం బేదో యిందుఁ గానరాదనియుఁ దడవ్రుట యెఱుంగుదుము, అట్టికైసులు గొందఱు సూత్రధారుండు పిలువఁగా వచ్చినటి ఇయమస్మి! యన్నదానికి 'ముక్కకు ముక్క'గా నేనయితి ననుమాదిరి భాషాంతరీకరణంబు లొనర్చుటయుం గందుము. అట్టి వెంతయింపుఁగొలిపి లోకాదరణపాత్రములు కాఁగల్గునో యోజింపుఁడు. అవి యడుగుబద్దతోఁ గొలిచినగిపుచ్చఁజూచు గణబద్ధవాఙ్మాత్రములే యగును. ఉచితజ్ఞత వెలయించుస్వాతంత్ర్యమగపఱపఁగలిగిననే కవిత్వమనిపించుకోఁగలుగు నన్నది రసజ్ఞహృదయైకవేద్యము. ప్రత్యేకమూర్తిత్వవిభ్రాజత్కీర్తిసాంద్రంబు లౌ బహువిధ సుప్రసిద్ధగీర్వాణకవిశేఖరవాగ్జాలంబుల నలవఱచికోఁ జాలినయీయాంధ్రీకర్త వాగ్రీతి నిజనైపుణ్యమగపఱుప సముచితస్థలంబుల నన్వేషించుకోఁజాలు ననుటంగో నబ్బురము లేదు.

నలుదెసల నొక్కటఁ బొడసేర్పడినయాచతుర్ముఖములఁ బ్రహోత్రినిదుర్వృత్త 'మూచెవి నాచెవి వ్రసవ'పూడు 'విష్వగ్వృత్తిచే, నల్వయే తెఱఁగై యాతలవంపుల స్గ్రుచునో!' యనుటలో 'అసంగతా నమయితుం' (౫-౧౪) అన్నది ధ్వనిమాత్రవ్యంగ్యముగా స్ఫురింపఁజేయఁబడదయ్యెనా? చూడుఁడు. రఘురామునకుం బరశురాముండెదురై, 'యీశకరపీడనపీతసారం'బై 'తునిగవిల్లు నిమిత్తమాత్రుఁడవెనీ'యనుచు, 'ఆకర్షకార్ముకం గరుడధ్వజస్య' యని చేతికిచ్చుతఱిని, 'చాలుదేస'

యనునాలుగక్కరాలు చేర్చినంతనే యాధనుర్భంగముమాటటుండ నిందాప్రసంగంబుతోడి నీరధన్యంబుతోఁచుటలేదా ! వేఙ్కట సీతారాములు నిచుళనికుంజపుంజంబులందు నెఱపిన స్వైరవిహారంబు నందలిశృంగారచేష్టలు మదికిరాఁగా,

'స్వవపుషి సఖిలక్ష్మ స్వేనకృత్వా భవత్యా
కృతమితి చతురాణాం దర్శయిష్యే సఖీనాం
ఇతి రహసి మయా తే భీషితాయాః స్మరామి
స్మరపరిమళముద్రాభంగసర్వంసహాయాః'
అను మూలమందలి భావం బీకరణి శేషపాటలలో

'నామెయి నానఖాంకురము, నాసఖి! నీకృతమంచు నీసఖీ
స్తోమముతో వచింతు ననుచున్ భయపెట్టఁగ, నానియంకిలిన్
నామది దృష్టినొందఁగ ననంగపరీమళముద్ర, స్వేచ్ఛ నే
నే మొనరించినన్ సహించితే' అని యనువదించి, లోపకు

'అటనాఁ డెటువిస్మరింతునో' యనుచుఁ గథానాయకువ్యాప్తిసమం జొచ్చినంతనే కరుణరసంబు మఱింతగా నీవలికి వచ్చినదికాదా ? ఇట్లే యాతం డెడిచేర్చిన రసపోషకమే యగుచుండున్నది చూడఁజూడఁ బాఠకలోకమునకే క్రమముగా సువ్యక్తము కాఁగలదు.

ఇంకఁ దానే ద్విరేఫయుతనామధారియవుటంగానలయుఁ దఱుచుగా భృంగోపమ్యంబు లనుసంధించుచో,—"పీత్వా భృశం కమలకుట్మలశుక్తికోశా దోషాతనీం తిమిరవృష్టి మథ స్ఫుటంతః నిర్యన్మధువ్రతకదంబమిషా ద్వమంతి బిభ్రంతి కాంచనగుణాసిన మూర్తికాసి" (2-47) యని కమలాకరములు [illegible] లోటనుపాదానకారణభూతనైల్యగుణావహంబులుగా నళివ్యాజంబున నీలమౌక్తికంబులను గ్రక్కుచున్న (2 11) వన్నవాఁడు; వేఙ్కట నిజమనోహరనాక్రీవిలసితత్వంబు వెలయ "అరిమస్వర్గపవాయ మస్య ప్రాత ! పబాసమట్ తేషామేకమపి [illegible] క్షంజయ భ్రమదిం శ్రియమ్" (6-9) అని కామమును న్మాలించి ననేకాని సిరి సుస్థిరము కానేర దన్న దానిని "సిరి యనుభ్రమికిఁ జరణము లరిపస్వర్గము లె యాటనం బొక దాని

న్వీకరించి యని యనువదించుచో మూలస్థిత 'భ్రమర'శబ్దమునే గ్రహించుట భ్రమణశీలత్వధ్వనిసంపాదనమునకే యని గుర్తించి ముదమందుదము.

'అభేదే నోపాస్తే కుముద ముదరే వా స్థితవతో విపక్షా దంభోజా ముపగతవతో వా మధులిహః అపవ్యాప్తః కోపి స్వపరపరిచర్యాపరిచయ ప్రబంధ స్సాధూనా మయ మనభిసంధాన మధురః (6-6)" అని కుముదవృత్తమునకును సాధువృత్తమునకును మూలమం దుపమానోపమేయభావరూపవ్యంగ్యమాపాదించిన ఁటుండ "కోకః ముత్ సంతోషో యస్మాత్" తను వ్యుత్పత్తిచే భూసంతోషప్రద శ్రీరామచంద్రమూర్తియు 'అంభోజా'శబ్దగ్రహణంబున నిందిరాభిన్న జానకీదేవియు, 'మధులి'ట్ఛబ్దమువలన వానరరాక్షసులును 'ఉదర'శబ్దలక్షణార్థగ్రహణంబున స్వసేనాస్థితులు ననుస్మరణముకూడఁ గలుగునవకాశ మొదవ నయ్యెడు, నది తెలుఁగులో నొప్పింపఁబడెనా యని ప్రశ్నింతురేని, నానార్థనిఘంటుసాహాయ్యమున మైదాపిండివలె సాగింప నౌనానిర్జర వాక్కులపొందిక నెందు నందింప వలనుపడదన్నది తత్ జ్ఞతకల్మిని విశదముకాఁగలదే కాన 'సాధు లెప్పుడు దనవా రొరు లం చెడసేయఁబోవకే యనుతురు సేవ నెవ్వరికి నేని సుధామధురక్రియాధురీణ్" అనునర్థాంతరన్యాసమునందలి వాక్సుధామధురక్రియారూపధురి నోలలాడి దాన సంతుష్టి నందవలసినదే యని చెప్పకతీరదు. ఇట్టికవితాధురీయయ్యు స్వభావోక్తి నొప్పించుచొప్పుగా 2 24 లో 'శ్రమ వదలి నిలిచి నిలిచి యెట్లుప్రవహించెడినో' యనునది గమనించునది.

"స్యాదేవ తోయ మమృతప్రకృతి ర్యదిస్యా న్నైకాంత మద్భుత మిదం పున రద్భుతం నః లక్ష్మీం సుధాకర కౌస్తుభ పారిజాత ధన్వంతరి ప్రభృతయో యదపాం వివర్తాః (7-12)" అనుచోఁ బారిజాతమైననేమి వేల్పుటిడ్డియైననేమి యిష్టార్థప్రతిపాదకమౌనట్లుగానే "అయిన నగాదగులే సుధాప్రకృతి యీయంభోధినీరంబు వింత యొకింతేనియు లేదు దాన, సిరియుఁ, జాబిల్లియుఁ, వేల్పుగిడ్డియు ధన్వంతరి, కౌస్తుభాదు లటఁ బుట్టినాఁగఁ త్రైలోక్యవిస్మయమానాద్భుతగాధకాదె" యని తుదకు

‘మహీన్ సంద్రంబు సామాన్యమే ?’ యనికూడఁ జేర్చుటవల్ల సుధా ప్రకృతి యానీకవిస్తారసాంబుధిమహిమంబు నసామాన్యంబ యని తోఁప నిందలి యాయారసంబులం జవిచూత మనిపించును.

ఇది వీరరసప్రధాన మహానాటకముగాన ముందు రౌద్రవీరాద్భుతము లొప్పించినవిధమును బరికింతము. అవి యెక్కువగాఁ బరశురామ ఘట్టమునను నడుమ నాయారాక్షసులతోఁ దలపడినసందర్భములం దుదకు రామరావణసంగ్రామమందు నత్యధికముగాఁ గాన్పించుచుండును ‘కల్పాంతకర్కశకృతాంతభయంకరంబు’ (6-77) నాఁగా ‘సకలభూమిని నీరాక్షసం బొనర్ప నిడుతఁ బుణ్యాహమంగళం బీధనువు’ (6-33) అనుచుఁ గౌశికయాగంబుఁగాచి “దిక్కూలంకషకీర్తిధౌతంబు”గా ‘‘ఎంతెటి మేటిరాజులకు నేనియుఁ దేటికనంగరాక భాస్వంతమునై సమస్తసుర సంఘకళాపరిపూర్ణసారసంక్రాంతి నెసంగు శంకరునికార్ముకరాజము నెప్పు డాతఁ డిం తింతలుగాఁగఁ ద్రుంచె నపుడే” (4 16) అన్నదియు, ‘అలశివు నష్టమూర్తు లొకలై కదియంబడె, నష్టదిక్తటు ల్పలపల మ్రోఁగె, నల్వచెవుల న్గడుగింగురు పోఁకె నెన్మిదౌ కులగిరు లయ్యె ను గ్గురగకోటి కులాష్టక మక్షు లాడె దోర్బలరఘురామకర్షితపురాతన కార్ముకభేదనధ్వనిన్’ (3-54) అన్నదియు విన్నంతనే శివధనుర్భంగం బెంతయద్భుతావహంబైనదియు మూలాతిరిక్తముగాఁ బ్రదర్శిత మయ్యె ననిపింపకమానదు.

అంతతోఁ బోయెనా ? ఆధ్వని ‘కృ[illegible]ష్ప ప్రియంభావుక’ నారాచుండై ‘హేలామాత్రముగా సమూలముగ భూమీశాన్వయస్తోమముల్ కూలంజేసిన’ యా ‘విపులభుజశిలాస్తంభ విభ్రాజమానజ్యాఘాతశ్రేణీసంజ్ఞ’ నకు శ్రుతిపుటగోచరమైనంతనే “ఎంతో యాఁకట న్నాదుగొంతుగ్గలి యి ట్లీతని కోసమై వెదకుఁ జెండక జండవహ్నిక్రియ” నని తెలుపడగా, “జాతస్నేహం దినకరకులక్షత్రియ శ్రోత్రియేభ్యో విశ్వామిత్రాదపి భగవతో దృష్టదివ్యాస్త్రపారః అస్మిన్ వంశే కథయతు జనో దుర్యశో వా యశో వా విప్రే శస్త్రగ్రహణగురుణః సాహసిక్యా ద్బిభేమి”, (4-49) అనికదా రాఘవుండుపలికి, యేమైన ను

“దుర్మదబాహుం డగుకార్తవీర్యుని సహస్రస్థూలహస్తాళిపైఁ బొదలం జేసిన నీభుజాబలము పెంపుఁగన్ జూపుమా నావయిన్,” (4-53) అని డీకొన్న యెడఁ “బులిపయిపుట్రిగా గురుధనుస్సును ద్రుంచుటఁ బ్రోదిఁ గూర్చె” (4-54) ననుటలోని శ్లోకోక్తిగ్రహణమువల్ల నిట మఱింత ప్రోదిఁ గూర్చెడినిగాదే! ఇంక భయానకంబుగా “కౌశికయాగమే మొదలుగాఁ బగ రాఘవసూనులందు లంకేశున కిప్డు బంధువులునే స్తాతులైరి, త్రిశక్తిసంభృతావేశుఁడు, మాయలాఁడు, బలవిశ్రుతుఁ డెమ్మెయి ముక్కులుం జెవు ల్గాళిలు చెల్లిమోము గనినన్ మది పైఁచునో రేఁగకుండఁగన్” (5-5) అన్నప్పటిస్థితియుఁ ‘బులిపయిపుట్ర’ యన్నట్లే తోఁచును. దాన భీభత్సంబు దోఁప -‘వానరదైత్యసంచయ కబంధము లేగతి నిప్పుడైన లోకానకు భీప్రదస్థితులఁ గన్పడునో! వెయి నెత్తురేఱు లం భోనిధిక్రొత్తభార్యలుగఁ బొర్లుఁ బాఱునో! వేలవే లుప్పుం జానలు నూత్నవీరవరసంగతిఁ గాంచునో!’ యనిపించును. తుద కెట్లైన జమదగ్నిసూనున కైనట్లే “సిగ్గలముకొన్న” మీఁదట “శివాస్తే పంథానో వ్రజ నిజగృహేభ్యో నిజగృహాన్ కి మన్యత్సర్వేషాం గుణ మయశిరోమాల్యమపి నః” అని శాంతవాక్యములకు దిగినమీఁదటఁ గరుణంబు దీపించు ఘట్టములు మదికి రాఁగా శ్రీరాముఁడు భరతునితో “అయ్యయొ! యెంతపాలెను ద్వదంగము! వెన్నెలకంబునయ్యొనే మయ్యా! కవుంగిలింగొనఁగదయ్యా నను న్మదముబ్బునట్లు, లోయయ్యా!” యన్న సాదరవాక్కు లాలింతుము. అంతఃశ్లోక బొక “కడుం గడుం బవల యాకమలాలయ కౌస్తుభంబుపై నెయ్యపుసోదరప్రియుత నేకద వీడదు విష్ణువక్షమున్!” అని చమత్కరింపఁగా, నింక శృంగారవిలసితం బైన రోమాంచోచ్ఛ్వసదంగసంధిసిబిడై రాలింగనై ర్యామినీం, శేషీకృత్యా విసృజ్యాతే నిజరహశ్చాతుర్య మేషీదృశః” అనుపట్టునఁ ‘గిరినిడ ల్తమ కౌనుబంటి మలయు న్గవెంక నేహాక్షుల త్యానందంబుల వెల్లడింతు రను భూతంబు రహశ్చాతురుల్’ అనుటలో ‘నాభిదఘ్నము’ను ‘గౌనుబంటి’ సేయుఁగా కది రహశ్చాతుర్యపేదులకే వదలి ”కర్ణోత్తంసయుగాం పరం కరతలే కృత్వా హసిత్వా మిథస్సంహూతౌ పురుహూతపౌరయువతీ

వర్గేణ కౌతూహలాత్ గ్రాసార్తిక్షుభితో యమంకవారిణం కుర్వీత కింకిం కలా కంఠా మిందుమతీ మజస్ర ఘటనోద్ఘాటశ్లథావస్థితాం" అన్నహా స్యోక్తికిం 'జివరకుఁ గందులేడి మెదిసేయునో! సళ్ళిన చంద్రుగాసెనట' అన్నది మఱింతయింపుఁ గొల్పునదిగానే యెంచఁగలుగుదుము. ఆపై నెల్లో కంటఁబడిన యాచందురు స్వీడక "ప్రత్యాసన్నతుషారదీధితికర క్లిశ్యత్తమోవల్లరి"యై 'రాజన్నూత్నమృణాళఖండరుచితో రాజీవసంవర్తికా తేజంబు న్మడిఁగించు, న 'య్యమృతాంశుఁడు ప్రొద్దుక్రుంకిరాన్వీముఖతఁ జూపుతమ్మిగ్గ్రహింశిక శశిపాప మూనఁగా "గౌరాంగీవదనోపమా సుకృతమాదత్తే పతిర్యజ్వనా" మన్నది కన్నంతనే"ఠక్కల్దించి సంధ్యానలశ్వసనంబందు గరంచి పోఁత నిటులే సాధించి"రో యను దీన "నిందుమురారి" యన్నది మదికిఁ దవ్వులకమాసదు. ఇక్కడికే గ్రంథవిస్తరమైనది ఇంకెన్నిటి నిం చెత్తిచూపనౌను.రసజ్ఞులే పరికింతురుగాక!

అట్లుపరికించుచో (5 50) "అడ్డాదిడ్డి"ప్రయోగా లేవైనఁదగుల (3-39) సరీల్న, (4-47)'సవాల్' సేయక తెలుఁగు లెక్కువగావాడుచో, 'మూపులెగిరించుకొను' (3-50) మాద్రి జాతీయములకును, 'పూటకాపు' (1-15) 'మిణుకు' (3-8) 'చెట్టుబట్టు' (3-12) నట్టు లౌవాడుక పదాలకును ప్రవేశముఁ గల్పించుట నందము పెంపొందించుపూనిక యే యని యథాయోగ్యముగా సేకరింపఁ జూచునది. భక్తివిభక్తుల లోటు లేనప్పు డుపవిభక్తు లంతగాఁ బాటింపమి క్షంతవ్యముకాదా? 12 వ పుటలో 28 పంక్తిలోని బాలులారా! వంటి యచ్చుతప్పులు మీరే దిద్దుకొందురయ్యా. ఇంకఁ గ్వాచిత్కముగా వటుకలహంసికాదిపాత్రములచే నెటనేని వాడనైన గ్రామ్యములను గూర్చి మాత్ర మింమక ప్రస్తావింతును.

ఇది శిష్టుల కనిష్టమేయైనను ప్రస్తుతకాలవిశిష్టత యద్దానికే సర్వవిధాలఁ బ్రకృష్టతను గల్పించుటలో, నూతనప్రియాభినందనలాలసులౌ పెద్దలనే యందుడించుటం జూచిన యిక్కవి మూలమందుఁ బ్రాకృతమున్నెడ నందును వచనభాగముననే యీనడక నడచినముచ్చటఁ దీర్చికొనెను. ప్రాకృతమట్లిది వ్యాకరింపఁబడిన భాషాంతరముగాక యు

‘రాకుమారుం’ డనువానిచే లగత్తించినట్లే తెన్నుమాలినదయ్యు నుండక తప్పదు. ఈమాత్రమున నీగ్రంథమంతయుఁ బామరలోకసుగమముం గానేరదు. అయినను బ్రస్తుత మిది నిమ్నజాత్యుద్ధరణరూపపురోభిగమ నంబువంటిదే కాదా ? ఇంతకు నిది నాటకమయ్యె. అందు నే నీచపాత్రల నోళ్ళనో పలికింపఁబడినదయ్యె. అది యటుండె.

ఇంక ఛందోవిషయమున నేయఖండయతులో యేతాదృశములో బహుళాధునికకవిప్రయుక్తము లైనవానినిగూర్చి ప్రత్యేకించి వివరింప నక్కఱలేదు. ఏమైనను నానారసపోషక మైనరమణీయపదగుంఫనముఁ గలిగి, మూలమునందలి కాఠిన్యమును జాలవఱకుఁ దొలఁగించి లోకమున కందింపఁబడిన యీనాటక మర్థావిద్యార్థిలోకపఠనీయమై సర్వసంస్కృతభాషానభిజ్ఞతారకంబును బహుళగుణగణ ప్రస్తారకంబునై "యాంధ్రమురారి" కీర్తినిస్తారకం బయ్యెడుఁగావుత !

"ఉద్దామభ్రమివేగవిస్తృతజటావల్లీప్రణాలీపత
త్స్వర్గంగాజలదండికావలయితం నిర్మాయ తత్పంజరం
సంభ్రామ్య ద్భుజదండపక్షపటలద్వంద్వేన హంసాయిత
స్త్రైలోక్యవ్యయనాటికానవనటస్స్వామీ జగత్త్రాయతామ్॥"

బందరు
15-5-49

ఇట్లు, సుధీవిధేయుఁడు,
నాదెళ్ళ మేధాదక్షిణామూర్తిశాస్త్రి

కవికృతులపైఁ బండితాభిప్రాయములు

ఆంధ్రమేఘసందేశముపై శ్రీ నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రి కవిగారు 3-1-1937 :—

చ॥ సుభువనగిర్యుపాంకకనిసోమ ! యశోవిభవాభిరామ ! వా
క్ప్రభ గురుఁ డుబ్బి మున్ను 'ప్రతిభారవి'యంచనె, నేఁడు దాన నీ
వభినవకాళిదాసబిరుదాంకమునుం గయికొంటిదుగాపుతః
సభలకు నెక్కె నీకృతి ప్రశస్తిఁగనః జయరామనామకా !॥

19-5 1936 న మాధవశతకాదులపైన :—

ఉ॥ వింటిని మున్నె త్వత్కృతుల పేసుల విం దొసరింపఁజేయఁగాఁ
గంటిని వానినే యిపుడు కన్నులపండువుగాఁగ నచ్చునః
దొంటిభవంబునః జనని నోచిననోములపంటలో యనః
దంటలు మీరలై సుతులు ధారుణిఁ గీరితికెక్కఁ గల్గిరా॥

ఉ॥ సారవిహీనపుంగృతులు చాలఁగ నచ్చయి మేలుఁగూర్చునే ?
యారవితారకంబులు రసాశ్రయభావవిశేషభవ్యశో
భారవితేజము ల్సుకృతివర్యముల న్భువి నిల్పుధీనిధు
ల్భారవిముఖ్యు లౌట నెటువల్కినఁ దచ్చరితంబు లింపులౌః॥

ఉ॥ శైలి మనోహరంబగు రసంబులఁ జిల్కు వచఃప్రచారధా
రాళత యొప్పుటం గురులు రంజిలనే సిగ చుట్ట సందమూ
లీలను నీకృతు ల్మదిఁ దలిర్పఁగఁజేయవె ? మాధవాదృతిం
గ్రాలునభీష్టముల్ విజయరామకవీ ! రచితాంధ్రభారవీ !॥

ఆంధ్రభగవద్గీతపై శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు, శతావధానులు, 25-10 48 మీరు ఎంతయో ప్రతిభతో వ్రాసినగీతలు చూచి చాలనానందించితిని. భాషాంతరమునకు లొంగనటులు కనఁబడె డుపలు శ్లోకములు మీకండరువునఁబడి చచ్చవుకముగా తెలుఁగుమీాఱెను. మీయీకృతి నింకొకమాఱు కొండాడి విరమింతును.

శ్రీమద్భాగవతాంధ్రీకర్త యగు శ్రీమాన్ నుదుంబ సింగరాచార్య వర్యులుగారు. జగ్గయ్యపేట 3-5-49 విద్యార్థికిఁ బాఠముఁ జెప్పు సందర్భమున (మీ) యాంధ్రకిరాతార్జునీయమును జూచుట సంభవించినది. "భారవేరర్థగౌరవమ్" అను ప్రసిద్ధి తెలుఁగు కావ్యములోఁ బ్రత్యక్షము కావింపఁబడినది. (మీ) "భారవి" యను స్వతంత్రకావ్యమునుగూర్చి యెంత వ్రాసినను జాల దని నా యభిప్రాయము. పూర్వకవుల ఫక్కిలో సర్వాంగసుందరముగాను సర్వలక్షణసమన్వితముగాను ఉన్నదని చెప్పుటలో నేమియు సందేహము లేదు. మీ యాంధ్రాభిజ్ఞాననాటకమును జూచి మిక్కిలి సంతసించితిని. మూలమునందలి భావములను సరిగా నర్థముఁ జేసికొని చక్కని తెలుఁగులో నిర్దుష్టములైన పదపదార్థముల పొందికతో ఇది కూర్పఁబడినది.

కొవ్వూరు సంస్కృతపాఠశాలా ముఖ్యాధికారి శ్రీ కె. వి. నృ అప్పారావుగారు 6 5-49 మీ యాంధ్రాభిజ్ఞానశాకుంతలము నామూలాగ్రముగాఁ జదివితిని. ఇప్పటికే యిన్ని యనువాదము లున్నవే! ఇదియు నేల? అనిపింపక కొన్ని క్రొత్తపోకడలచే దనవిశిష్టతను స్థాపించుకొనుచున్నది. తమ యనువాద మిప్పటికున్న యనువాదరత్నములలో నొక రత్నమై ప్రకాశింపఁగలదని నా విశ్వాసము.

శ్రీ అడివము రామారావు పంతులుగారు, సీనియరు తెలుఁగు పండితులు. M. R. కాలేజి, విజయనగరం :—14-5-1949

మీ యాంధ్రీకృత శాకుంతలమును శ్రద్ధతో నోపికతోఁ జదివి యానందించితిని. అంకము తుదల మీరు పొందుపఱచిన స్వాంతపద్యములో నుడివినట్లుగ "సుపేశలోక్తిమధురవ్యాపార మేపా" రుచు మీ యనువాద మెంతయు హృద్యముగా నున్నదని నామనవి. అచ్చటచ్చటఁ బద్యములకుఁ బాఠాంతరములుగ వేఱుపద్యముల నిచ్చుచు వచ్చితిరి. అట్టిచోట్లఁ గలపద్యములలోఁ జిన్నపద్యములే కడుంగడు మిన్నగా నున్నవని నా యాశయము. 8 పేజిలో 15 వ పద్యమున "మంచియాకృతి కేదికాదు మండనంబు" ఈ పద్యపాద మెంతయు ముద్దులు మూటగట్టుచున్నది. ఇంక శిష్టజనవ్యవహారభాష యాలం

కారికమతానుసారముగ మీ రాచరణలోనికిఁ దెచ్చుట మీగ్రంథమునఁ జూపట్టుక్రొత్తందనము, గాని యది నిరక్షరాస్యుల వాడుకకు దగ్గరకాకుండ నచ్చటచ్చట సంస్కరింప నవసరమా యని నాయోచన, పండితప్రకాండులును గవితల్లజులు నగు బ్ర॥ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారును, మధ్వ శ్రీ కాశీకృష్ణాచార్యులుగారు మున్నగువారి యభిప్రాయములే చాలును. ఇంకమఱికొన్నిటిం జేర్చునగత్యము లేదనినా తలంపు ప్రాక్తనపుణ్యవిశేషముచేత మీకు నిస్తులకవితావిభూతి యలవడినది.

శ్రీయుత K. V. N. Apparao మహాశయులు M., A. Principal, Sanskrit College, Kovvur, 22-5-49 'తమ రంపిన' "అనర్ఘరాఘవము" నాంధ్రీకృతిని గృతజ్ఞతతో నందుకొని ఆమూలాగ్రముగఁ జదివితిని. తాము చేసినకృషియు, పడినశ్రమమును గ్రంథమున స్పష్టముగాఁ గన్పించుచున్నది. అనువాదమున్నదే కష్టము. అందునను, మురారివంటి ప్రౌఢకవి ననువదించుట కష్టతరము. అయినను దా మిందు సఫలులైరనియే నాతలంపు :—

మ॥ తతసారస్వతదుగ్ధవారిధికి మంథానాచలంబై సుధా
ప్రతిరూపంబు "ననర్ఘరాఘవము" నుత్పాదించె మున్నా మురా
రి; తదాస్వాదవినాకృతుల్ దనియ నాంధ్రీకర్తలై బల్సమ
ర్థత మీ రిచ్చితి రిప్పు డాసుధను నేత్రశ్రోత్రపేయంబుగన్॥

శ్రీమద్భాగవత 11 వస్కంధమును సమర్థతతో మనోహరముగఁ దెలిఁగించిన బ్ర॥ ఉభయభాషాప్రవీణ, వేదాంతపారీణ, మిన్నికంటి గురునాథశర్మగారు, ప్రధానాంధ్రోపాధ్యాయులు, హిందూకాలేజి హైస్కూలు, గుంటూరు. 31-5-49 ప్రతిభారవీ ! తమరుదయతో నొసంగిన శ్రీ మదాంధ్రాభిజ్ఞానశాకుంతలమునుజూచి, కవియైనవాఁడు రామకథంబోలె శాకుంతలముగూడఁ దాఁకవలయునాయేమి ? యని లోఁదలంచుచు నట్టె పుటలవిప్పి చదువుచుండగదా ! ఇఁక నేమన ? హృదయము గిజ్జుంనిండి పొర్లుచు దరుల నోరయుచున్న యానందరసము నట్టె భరింపలేక వాగ్ద్వారపుటలువుఁ జూపవలసివచ్చెను. మహాకవీ ! మీ

కవితాధార సుధాసారానుసారియనుట యమృతము తియ్యగనున్న దను టయే. సందర్భోచితశబ్దములతోఁ బద్యముండుననుట రాకాచంద్రబింబము కళలతోఁ గూడియుండుననుటయే. ఆరితేఱిన మీకలమున వ్యర్థపదము లురలంబడవనుట సూర్యగోళమును దిమిరపటలములు చేరవనుటయే. భారవి మున్నుగాఁ బెక్కుపొత్తముల వ్రాసిన మీరు చక్కఁగాఁ గవిత్వము వ్రాయఁగలరన్నచో నాబోంట్లనచార మొనర్చుటగాదే?

జిలిబిలి తెలుఁగుఁబలుకురవ్వల నెచటఁ బొదుగవలయునో, బంధుర సాంస్కృతిక బంధానుగంధము నెచట సంధింపవలయునో, యలఁతియలఁతి పదముల నెచటఁ జిలుకవలయునో, దీయని జాతీయముల నెచట నేయవలయునో, ఏవృత్తము నెత్తఱి నెత్తికొనవలయునో, ఏయవసరమున సమరసవిసరము బుసబుస పొంగులువాఱ విసరవలయునో, ఉభయకవిమిత్రా! మీకుఁదెలిసిన ట్లొరులకుఁ దెలియదనుట సాహసోక్తిగాదు.

అచటనచట నొకేభాగముగల రెండురెండు పద్యములుంటచే నేమోకాని, లేనిచో, మీ శాకుంతలమాంధ్రీకృతముగాఁగాక స్వతంత్ర కృతిగా నున్నదని యే కవితామర్మజ్ఞుఁడు తలంపఁడు? గీతానర్ఘరాఘవములు-సరే-వ్రాసితిరి. ఐపోయినవి. ఇటుపైఁ బూర్వులంబోలె 'నవారిత సత్కవికల్పనావిభూషావహ పూర్వవృత్తములు సొనలఁ దీఱినజాతివృత్తముల్'' గావుప నట్టి క్కావ్యములవ్రాయ దీర్ఘాయురారోగ్యములు మీకుఁ బ్రసాదింప భగవంతుని బ్రార్థించెదను.

అభినవసరస్వతి - 1937 జూను సంచిక

''భారవి:—ఇందలి కవిత్వము మృదుమధురభూయిష్టము. మిక్కిలి మనోహరము. లోకోక్తులనేకములు. అవధానమందలి యాకాశపురాణమున భారతకథ పలుపద్యముల బాగుగాఁ జెప్పించిరి. కవితాస్వరూపమునుగూర్చి పెద్దనాదుల మాలికలవంటి పెద్దపెద్ద మాలికలే అల్లించిరి. ఏ పట్టునఁ జూచినను నెంతయు రసముట్టిపడునట్టు వ్రాసిరి.''



శ్రీ సౌందర్యలహరి - మచ్చుపద్యములు

ఉ॥ పూలె ధనుస్సా? తేంట్లె గుణమో? విశిఖా లయిదేనో? చల్లనౌ
గాలియె పోరుతేరో? దరికాపు వసంతమొ? వీనితోన మే
న్మాలినవాఁడె యొంటరి సమర్థత గెల్చుటొ లోకమంతయున్?
శైలసుతా! ఇదెల్లఁ గృప చాల్గొను నీకడకంటి పెంపెగా!॥

ఉ॥ నీకడకంటిచూపు పడునే నతఁ డెట్టికురూపి వృద్ధు న
ర్మకజడుండునైనఁ బరుఁగెత్తుదురే బడి వేలజవ్వనుల్
రైఁకల కాపుపైఁట పడ, వ్రాలుచుఁ గొప్పులు తూఁగియాడఁ, గాం
చీకలనంబు వీడిచనఁ, జేలము లూఁడ, నెఱుంగ కీశ్వరీ!॥

చ॥ తిరుగుటయే ప్రదక్షిణము, తిండియె యాహుతి, నేల వ్రాలుచున్
బొరలుటయే ప్రణామ, మెదొ పొర్లగవాగుటయే జపంబు, శి
ల్పరచనలన్ని ముద్రలుఁ, నవాప్తమదీయసుఖాలు సేవలై
వఱలునుగాత నీకు సదుపాస్తి మదాత్మసమర్పణంబుగన్॥

మ॥ కవ గోమైన 'విశాల'గా, రుచులు నిక్కన్నేటి "కళ్యాణి"గా
కువలప్రోడి 'కయోధ్య'గాఁ, గృపకు నిగ్గున్ "ధార"గా "భోగవ"
త్యవతంసంబుగ, నిద్దమా "మధుర" ని "త్యావంతి"గా, నేల్పురి
ప్రవర జ్యేష్టత నీదుదృష్టి "విజయ" త్వ్రపౌఢ మా నీశ్వరీ!॥

శా॥ కెంపు న్వజ్రము నీలము న్దెగడు నక్షత్రికసౌభాగ్య మూ
హింప న్మమ్ముఁ బవిత్రుల న్సలుప నెంతే న్నీకృపాపూర్తి సిం
డింపన్ శోణగ, గంగగా, యమునగా నిల్పొందినట్లా విచా
రింపన్ మూడిటిసంగమం బట నె సిద్ధించుం గదా! ఈశ్వరీ!॥

చ॥ భవు బహుశౌర్యగాథల విపంచిపయి న్బలికించువాణి, నీ
"వపురవురా!" యటంచుఁ దలనాడిచి పల్కిన నాకలోక్తి నెం
తో వెలితిచే నపశ్రుతులతోఁ జెడుతంత్రులవీణె గొబ్బునన్
గవిసెనలోన దాఁచుకొనుఁగా! పెనువిస్మయ మూఁప! నీశ్వరీ!॥

—o—

శ్రీమదనర్ఘరాఘవము



శ్రీమద్రామ గుణాంబురాశి స్వమనశ్శ్రీఁజిల్కి పేరాద్భుత
గ్రామాపూర్వవచఃపరంపరితధారాళోరుధారాఝరీ
స్తోమావేశముతో మురారి కళఁబొందు ల్మార్ప నద్దాని కాం
తీమాధుర్య మిడన్గడంగునెడ నర్చింతుఁ దదౌన్నత్యముల్॥

ప్ర స్తా వ న ము — నాం ది

శా॥ శ్రీకామోదికి తోడుగాఁగ భగవచ్ఛ్రీమూర్తి యేకన్గనన్
గోకప్రీతిఁ జకోరపారణము వల్గుజ్యోతులన్గూర్చి నా
భీకంజంబున నర్థబోధ దరసుప్తి న్గంబుసాపత్న్యముం
బ్రాకట్టించునో, అట్టికన్గవను నిర్వ్యూహా మర్చించెదన్॥

మఱియు,

చ॥ ప్రళయ మడంగ బొడ్డునికిపట్టునఁ నాత్మభువుండు ముజ్జగం
బులతొలిశిల్పి సృష్టికని పూనఁదలంచి, యెదెందునుండికాఁ
గలదో వ్యవస్థయెట్లొ యెఱుఁగంగఁ బ్రతిక్షణ మేరిబొజ్జలో
పలికిని బోవు, నాసకలవంద్యజగన్నిధి కేను మ్రొక్కెదన్॥

సూత్రధారి:—ఓహో! ఏమందో! క్షీరపారావారతీరకాంతారవారం
బునకుఁ దమాలభూరుహకందళంబై త్రిభువనశిరోలంకారభూతమహా
నీలమణియై, లక్ష్మీకుచకుంభద్వయ కేళీరచితకస్తూరికాపత్రాంకూర
మైనశ్రీపురుషోత్తమభగవానునిరథయాత్రికోత్సవమునకై చేరినసభాస్తారు
లారా! ఎవిరోద్వీపాంతరమునుండి వచ్చినకలహాకందళుం డను
కుశీలవునిచే రౌద్రభీభత్సభయానకరసపూర్ణ మైనయేదో ప్రబంధము
నిత్యము నభినయింపఁబడుచుంటచేఁ బ్రజలెల్లరుఁ గంపితు లైపోయిరి
గదా! కావున, నెద్దియే నభిమతరసప్రసిద్ధ మైననాటకముఁ బ్రబద
ర్శింప ననుజ్ఞ నిచ్చి నాట్యవేదోపాధ్యాయుని యనేకనాటకములలో
నంతేవాసియై మధ్యమదేశవాస్తవ్యత న్బరఁగుసుచరితనాముఁ డగు
యీభరతపుత్రుని మీరెల్ల రనుగ్రహింతురుగాత!

గీ॥ ఏజనములకు రంగమే యెల్లఁబతుకొ
ప్రియమె వారికి సభ్యులప్రీతియనఁగ
దాని దొంగిలి చనినట్టివాని గెలిచి
యిట్లిదే తెచ్చుకొనువాఁడ నిపుడెదాని।

(వినుటనభినయించి) ఏమనియెదరు ? నీవు దేశాంతరమునుండి వచ్చినవాఁడవు. ఎందుకు వట్టిప్రగల్భములనియా ? (నవ్వి) పెద్ద లిట్లందురా ? తమబోంట్లసభను సేవించుప్రియత్నమే సంపూర్ణ పాత్రాసాదనసామర్థ్యము నొసంగుఁగదా ! కనుఁడు.

గీ॥ న్యాయమగుబాట విడువనియట్టివాని
కగునుబాసట తిర్యక్కులైనఁగాని,
చెడుగుదారిని బడిపోవుచెనటిజనుని
దవ్వుగా వీడిచను సహోదరుఁడుగూడ॥ 4

(వినుటనభినయించి) ఏమంటిరేమంటిరి ! అట్లైన నిదిగో చీటి నంపెద మనియా !

(నటుఁడు ప్రవేశించి చీటినొసఁగును.)

సూ:—(అందుకొని చదువును)

మ॥ తనియఁగ శాస్త్రసుధ ల్నతంబులుగఁ జేతశ్శుక్తిఁ బెల్లాని ప్ర
న్నన వాంతాక్షరమూర్తిమౌక్తికకళానద్ధోక్తిహారావళు
ల్తనర గూర్చినకావ్యము ల్వ్రిరిసి తత్తన్నాయకోత్కృష్టస
ద్గుణభూషాయుతమై సుహృద్గళముల న్దూగాడుచుండున్గదా॥ 5

కావున నెందు సమస్తపురుషార్థరసములుం జిప్పిలుచుండునో అట్టి,

క॥ వీరాద్భుతరసగంభీ
రారంభోదాత్తవస్తుహారిశుభకధా
పూరితమై జగదుత్సవ
నీరద మగునాటకొంటికె ని న్వ్రాయిడుటల్॥ 6

(వితర్కించి మందహాసమున) మారిషా ! వింటివా రామాయణ మనుదానిని ?

న:—అదియేమి ?

సూ:—భగవానుఁడును కవితావతరణమున కాదిమోపాధ్యాయుఁడు నగువాల్మీకిమహామునియొక్క వాణీనిస్సరణమునుమా! ఇక్ష్వాకుల కీర్తికాయమది!

న:—కాకేమి.

సూ:—ఆకథకు సంబంధించినదే సభ్యులయానతి.

న:—(నవ్వి) ఎల్లకవుల కవితావ్యాపారముల కీవాల్మీకిసుభాషితము సాధారణమూలధనాంగణమయ్యెఁగదా!

సూ:—మారిషా! ఏమనుచున్నావు!

ఉ॥ అమ్మొయిఁ రాక్షసేంద్రుఁడు మహోర్తి జగత్త్రయి నేడిపించు టిం
కమ్మొయిఁదా ర్క్ష్యకేతనుఁ డహర్పతివంశమునందుఁ బుట్టు టిం
కమ్మొయి మానివాక్కులు స్వయమ్ముగఁ గావ్యరసాప్తి వెల్లుటల్
ముమ్మరమై సమస్తకవిపుణ్యము లమ్మొయిఁ బండుటేగదా!॥ 7

అందుఁగూడ సదస్యజనాజ్ఞానురూప మగురూపకమునుగూర్చి యోచించెదను. (కొంచెమాగి) (జ్ఞప్తిదొఱకునుల్లాసమున) మాద్గల్యగోత్రసంభవుండును మహాకవియు నగుభట్టశ్రీవర్ధమానుని తనూజుండును తంతుమతీహృదయనందనుండు నగుమురారికృత మగు నూత్నమైన "అనర్ఘరాఘవ"మను నాటక మొండుకలదు. దానిం బ్రయోగించుటకు సామాజికులనందఱ వేఁడుచున్నాను. (యోచించి సంతసముతో) ఈపరిమత్తు నారాధించుట కెట్టిరమణీయసామగ్రీ సంపత్తుకుదిరినది.

చ॥ తగు రసపాకగీతిగతి దక్షుఁ డొకొక్కఁడె మానటాళి! యె
న్నఁగఁ గవి ముద్గలాన్వయుఁడు నవ్యగభీరరసామృతోక్తిపా
రగుఁడు! గుణోత్తరుండు రఘురాముఁడె నాయకుఁ! డాచరిత్ర ధ
న్యగతిగ దివ్యవాణిని బొనర్చెఁ బ్రచేతసూతి దక్షతః॥ 8

ఎంతమందిచేతనో యెన్నివిధములుగనో రచియింపఁబడిన యీ ప్రాచేతసకథావస్తువునే యీశ్రోత్రియపుత్త్రుఁడు నాటకంబుగ నొనర్చియు నపరాధి కాఁజాలఁడు. కనుము:

ఉ॥ ఎందఱో రాముగాథ రచియించిరటంచును వ్రాయమానఁ బృ
ధ్వీం దదమేయదివ్యగుణదీపితు డన్యుఁ డొకండు కల్గెనే!
చెందుదు రెట్లు తద్గుణవిశేషగభీరసుధోక్తిమాధురీ
సుందరవాగ్విరించనులు చొక్కముగాఁ గృతిసార్థకత్వముల్॥ 9

కావున, స్వయముగాఁ దనముఖమున నావిర్భవించినసరస్వతిఁ గలయాదిమగురు వగునల్లప్రాచేతసునివాణి నిక్కవి యీనాటకము రచింపంబూని యిమ్మోయి వినుతించెడి.

గీ॥ స్వర్గమందుండి పృథివికి నిర్గమించు
వాణి కధ్వశ్రమంబును బాపుకొఱకు
ఎవరు విశ్రామశాఖగా నెసఁగిరనతి
దూరమం దాఋషికి నమస్కార మిడుదు॥

మఱియు,

గీ॥ నాల్గుత్రోవలు గలిగిన నలువకంఠ
మనెడిచదుకంబున న్విహరణము సల్పు
జాణ, నిత్యప్రగల్భవాచాల యైన
దేవికి సరస్వతికి భక్తి సేవఁ గూర్తు॥ 11

న:— (సంతోషముతో) బావా! బ్రహ్మర్షులగు ముద్గలాన్వయులలో శ్రేష్ఠుండై "బాలవాల్మీకి" బిరుదమును వహించినమురారియొక్క సుధారసబిందువులఁ గురియువాఙ్మయమునకై నామానసము కుతూహలము గుబ్బతిలుచున్నది. ఉపక్రమింపఁబడుగాక!

సూ:— మారిషా! యుక్తమేసుమా నీయాకుతూహలము!

ఉ॥ అంతమహోజ్జ్వలం బయినదయ్య! కకుత్స్థకులంబు, తద్ది
క్రాంతయశఃపరీమళనిగాఢగభీరమనోహరత్వభా
స్వంతము లౌమురారి నెఱపల్కులో! నల్లికజాతువాక్సుధా
త్యంతనిగూఢకూపసవిధంబున గాఁబలుకావు టబ్బనే!॥ 12

(తెరవెనుక - ధ్రువాగానము)


క॥ మొగిడిన తమ్మియొడులలో
దిగులున భ్రమియించునళులఁ దిగుచుమహిమతో

జగమును మేలుకొలుపుదార
తొగరురుచులు దెసలఁ బెంపుతోఁ బ్రసరించు॥ (లేక)

గీ॥ ముకుళితాబ్జాంకపాళి సమ్మోహిత మగు
మధుకరంబు నాకర్షించుమహిమఁ గలిగి
జీవలోక ప్రజాగరస్థితి ఘటించు
దినకరారుణకిరణదీధితులు చెలఁగు॥ 13

సూ:—(ఆలకించి) ఇదియేమి! దశరథు నొడినుండి రామభద్రు లాగికొని కొనిపోవు విశ్వామిత్రుని ప్రవేశమునకై ధ్రువపాడుచున్నారే! (ముందుఁబరికించి సంభ్రమముతో) ఆహా! భగవానుఁడగుబ్రహ్మ మానసపుత్త్రివసిష్ఠుని యాశ్రమమునుండి తిరిగివచ్చిన ఋత్విజుం డగు వామదేవుఁడు వసిష్ఠుని యాదేశమును దెల్పుచుండ నదిగో మహారాజగుదశరథుఁడు వినుచున్నాఁడు. వారిమంతనములలో నితరు లుండఁగూడదు. మన మనంతరకరణీయముల నాయత్త పఱతము రమ్ము! (నిష్క్రమము)

ఇ ది ప్ర స్తా వ న ము.



శ్రీ మదనర్ఘ రాఘవము

— మొదటి యంకము —

రంగము:- సభ (ఆసనముల నాసీనులై దశరథ వామదేవులు)

ద:—ఆహాహా! ఎన్నిమారులో వినియుండియు వసిష్ఠభగవానుల యా యనుశాసన మెప్పటికప్పుడే క్రొంగ్రొత్తదిగ నన్ను సంతోషపెట్టు చుండును.

గీ॥ అల్లమధుకైటభుల మెదడగుట భూమి
మురిగి గాలీనుమాంసంపుముద్దసుమ్ము!
దానిఁ దమకీర్తిసురభిసంతతులఁ బోదివి
యనుభవింతురు భూపు లనాదిగాఁగ॥ 1

(వితర్క—యుతమందహాసమున)

గీ॥ ఆనఁ దలఁదాల్చి ప్రజనేలుటందె ముదిమి
నెరయఁగాఁజేసెఁ జెవులసన్నిధులకురుల,
నైనఁ బసివాని దిద్దెడునట్లు దిద్దు
నన్ను గురుఁడౌర! వాత్సల్య మెన్నదరమె! 2

వా:—మహారాజా! ఏమంటివి! సమానవృత్తి కలవారలఁగూడ నొక్కొ క్కని కొక్కొక్కనితోఁ దారామైత్రి యుండుచుండుంగదా! అట్టితే నీయం దమ్మహానుభావునకు,

గీ॥ రఘుకులోద్భవు లగునెల్లరకును గురుఁడై
తా నయినఁ జూచుఁ బక్షపాతమున నిన్ను
అందఱను దన్పుచుండియుఁ జందురుండు
కలువ తనసర్వమని కళోత్కళిక లిడఁడె। 3

ద:—వామదేవా! ఇంద్రియము లెట్లులాఁగిన నట్లు సంచలించు నాచిత్త సామజమునకు మద్గురూత్తమాదేశము నాలకింపవలయు ననునాశ యంకుశమై నివ్వారించినది. వా రింకేమి సెలవిచ్చిరి?

వా:—మహారాజా! అంతయుం జెప్పితిననుకొందును. అయినను, సకల సందేశముల సంగ్రహసార మైనయిద్దానిని మఱిమఱి నీకుఁ జెప్పుమం డెమ్మనిరి.

శి:—(ఆదరముతో) అవహితుఁడను వారియాన యేమని?

వా:—

గీ॥ అర్థు లెల్లను నీదుగృహంబునుండి
కోరికలు నిండుగాసమకూరఁ జనుట
నీదుకులధర్మము స్మృతిసీతపంబు
నీహితము నీదుయజ్ఞము నిశ్చయముగ॥ 4

శి:—(సంతోషమున) గురునానఁ జక్కఁగాఁ దలఁదాల్తును. ఎఱిఁగినదే కదా!

ఉ॥ మాకులకర్తభాస్కరుఁడు మాన్యత నేఁడు సురాగ్రగణ్యుఁడౌ
టేకత నేఁడు జన్మముల నే మొనరించుట, పూజ్యభూమి నేఁ
డే కుదురైనభర్తఁగను, టింద్రుఁడు నాబల మేను గొల్వఁ దా
నే కృతినా, నరుంధతి కధీశుఁ డిటు ల్మము నేలనేకదా!॥ 5

వా:—ఓ రాజర్షి శేఖరా! అదియట్లేసుమా! పుట్టుటతోడనే యంతులేని యైశ్వర్యవిశేషముగల మీబోంట్లే యిట్టికీర్తికిం దగువారు. మేమో! ఊరక నుపదేశించువారమే.

ఉ॥ శారదరాత్రి శాణపటుశాతమున న్బ్బర లూఁడకుండియు
న్నైరవమిత్త్రిఁ డక్కలువకాంతల లేపుఁగదా! ద్వితీయపం
కేరుహాగర్భుఁ డన్న పెనుకీరితిఁ గాంచువసిష్ఠమౌనిబృం
దారకుప్రజ్ఞఁ జెప్పవలెనా? కలనా? జతనం బొనర్చియుం॥ 6

ఇటుచూడుము!

ఉ॥ యీజుల నైనమీ రనుదినాభ్యుదయంబుల నేఁడుకాంచు టా
రోజుల నిష్టిపూర్తి సగరుండు మహార్ణవకర్తయాట, గం
గాజనయిత్రి మీపితల గాథయశంపుఁబతాక యాట, లో
రాజ! త్రిలోకసద్గురుతఁ గ్రాలువసిష్ఠుప్రభావమేకదా!॥ 7

మఱియు నొం డిటువినుము!

గీ॥ ఆన మీఱుతిశంకభూజాని కప్పు
డల్లకౌశికునండ సంధిల్లికూడ
నిలువఁగానైన యోగ్యత కలుగదయ్యె
స్వర్గమునఁగాని తుదకు నీవసుధఁగాని॥ 8

ప్రతీహారి:—(ప్రవేశించి) మహారాజుగారికి జయము! జయము! భగవాను లగుకౌశికమహర్షులవారు ద్వారముదరి కేతెంచినారు.

ద:—(సంభ్రమముతో) ఎట్లూ! కౌశికభగవానులే!

ప్ర:—అవును మహాప్రభూ!

ద:—ఎవరెవ రక్కడ!

వా:—నేనెదురేగి శ్రౌతవిధిపూర్వకముగ నాతపోధను నిచటికిం దోడ్కొని వచ్చెద! (నిష్క్రమము)

ద:—(సంతోషముతో)

సీ॥ తపము లనుచిత్రికల త్రుత్తితనువుఁ జెక్కి
మలిచి బ్రహ్మర్షి దేహంబు సలుపుకొనుచు
నమలసత్వగుణాగాధుఁ డైనగాధి
పుత్త్రుఁడట నాగృహాని కిప్డు డరుదెంచె!॥ 9

(వామదేవుఁడు విశ్వామిత్రునితోఁ బ్రవేశము.)

వి:—మిత్రమా! వామదేవా! చెప్పవూ! వసిష్ఠాశ్రమమునుండి నీ విప్పుడేవచ్చితివా? జ్యోతిస్స్వరూప యగునరుంధతీపతివ్రతతో మైత్రావరుణుఁడు కుశలియై యున్నాఁడుగదా!

వా:—అడిగెదరా! తనశిష్యులు యాజ్యులు నైనవీరియింటికిఁ దనచిరకాలమిత్రు లగుకౌశికు లేతెంచుటచే విశేషకుశలముగదా!

వి:—సఖా! వామదేవా! దశరథునిసి జాతమనునుత్కంఠ చాలకాలము నుండి యన్నిమనోరథములమించి యుండెడిదిసుమా!

వా:—(వినయముతో) భగవానుఁడా! తాముగూడ నింతటియనుగ్రహవంతులగుట నీభానువంశసార్వభౌముఁడు నిక్కముగ ధన్యుఁడు.

వి:—మిత్రమా! ఈతెఁడెట్లుసుధన్యుఁడే

ఉ॥ చాఁగిలుఁ తేండ్ల హాళిమణిచంద్రిక లొత్తుగఁబర్వ విస్ఫుర
ద్భాగము లైనతచ్చరణపల్లవము ల్భుజసంపదున్నతిక్
బ్రోఁగిడ, నశ్వమేధసవము క్రతురంగఖురాంకచంద్రిక
శ్రీ గడియించుమేదినిఁ బ్రసిద్ధములౌఁగద తత్పవిత్రతల్॥ 10

(ముందుఁజూచి, హర్షముతో)

చ॥ గురువిజయంబు నింద్రునకుఁగూర్పఁ ద్రిలోకములాక్రమించుబం
ధురసహజప్రతాపగతితో, సకలాసురభామినీకచా
భరణవిపాటనప్రసభభావుకదివ్యభుజాఢ్యుఁ డౌ గుణో
ద్ధురు, మనువంశజుక్ దశరథు, న్గనఁ గన్నులబెంగ తీఱెఁగా॥ 11

నేస్తుడా ! వామదేవా ! చల్లనినీటికణముల వర్షించుజలదమాలికను దూర్పుగాలి యెట్లనంతము లగుచిలువవలువల న్గొల్పునో అట్లే అమృతబిందుసందోహముల జిందుసత్పురుషసంవాదకౌతుకము నీలోకనాథుఁడు వేయిముఖములుగఁ గొనసాగించుచున్నాఁడో యు !

వా:—విశ్వామిత్రభగవానుఁడా ! ముల్లోకములకు సనాతనగురువు లగు తమ రీమహారాజుపై నిట్టిసదభిప్రాయముం గలిగియుంట నిశ్చయముగా నేఁటి కీదిలీపవంశకుశలమనుకల్పవృక్ష మనంతములగు చివురులం దొడిగి శోభిల్లుచున్నదనినమాటే. (ఇరువురుం బరిక్రమింతురు)

ద:—(వినయముతోఁ ద్వరగా గద్దియనుండి లేచి యెదురేగి) కౌశికభగవానుల కైక్ష్వాకుఁ డగునీదశరథుఁ డభివాదన మొనర్చుచున్నాఁడు.

వి:—నీకు నీపరివారములకు స్వస్తియగుఁగాత !

ద:—(వినయమున) విశ్వామిత్రభగవానుఁడా !

చ॥ కలుగదుగా ఉపద్రవము కానలఁ గ్రూరమృగాళిబాధచేఁ ?
దొలఁగదుగా సురక్రతుమధుద్రవమానక విఘ్నహానిచే ?
నెలయదుగా కుతూహలము సృష్టికి నీధరయొల్ల నీవిచే ?
భళి ! రఘువంశసంభవతపఃపరిపాకమె తెచ్చె మిమ్మిటుల్॥ 12

వి:—(నవ్వి) గీ॥ కడుపులోఁజల్ల నుంతయున్గదలకుండఁ
బరిజనులతోడ నంద్రు దిక్పాలురిండ్ల
నట్టినీయేలుబడి శత్రువనెడిమాటె
వినుపోకదు, భయమింక దేనవెలయు ॥

అదియునుంగాక,-

ఉ॥ వాసవు నోడకుండుమనుపాటి మహాద్భుతబాహుశక్తి నీ
వే సమకూర్ప, విష్ణు, వతివేలముదంబునఁ బాలవెల్లి ది
వ్యాసమసౌరభోచ్ఛ్వసితమానుచు నుబ్బెడి శేషుపైని మే
న్వైసి ప్రపంచరక్షణము వీడ్కొని నిద్రిలునట్టు లుండఁడే!" 14

వ:- (నివ్వెఱ నగవున) కౌశికభగవానుఁడా! సర్వజ్ఞుల రగుతమరే యిట్లు నన్నుఁ గొండాడిన నేనేమిచెప్పఁగలను! శత్రుసంఘముల నెదురొక్కను పురందరుసేనాముఖంబు నూఱకవ్వారించుమాత్రమునకైన నే నొకవేళ ధనువు నించుకయెత్తితినే యనుకొనుఁ డంతకే కలిగిన వట్టిజనప్రవాదమును తమరు నిట్లనువదింతురా! అట్టిది మీకును మెచ్చుఁగొల్పెనా!

వి:- (పరిహాసపుటెలనగవున) నీవటులుగా కెట్లుందువులే!

ఉ॥ ఐతివి పూటకాపు భువనావన మూని, సురేంద్రుఁ డందుచేఁ
జేత క్షణాబ్దభాక్ధనువుఁ జేర్పమిఁ దత్కళ విస్మరించి, నీ
వేతఱేఁ గూర్చుహవ్యముల నెప్పుడు మెక్కుచు ప్రేలఁబాఱు నై
మూఁతలకన్నదోయిఁ దడవున్నదబాటల నేఁడు భూవరా!" 15

వా:-(నవ్వి)మహారాజ! భూతలమహేంద్ర! కౌశికభగవానులు సెలవిచ్చిన దట్లుండ దేవసభలో నేను స్వయముగఁజూచినదింకొకటిటు వినుము!

శా॥ నీవర్థాసనమెక్కఁ గిన్నరవరు ల్నీవీర్యముల్పాడ నా
దేవేశుం డుడుకేచ రానిముదము న్దెప్పించుకొం చెల్లొపై
పైవిన్నాణముఁ గన్నులన్ బుడిబుడి న్బాష్పార్ద్రతన్ జూపెఁ గా
దే వే గగ్గురుదేఱునీకుడిభుజం బింతంత తన్నంటఁగన్॥ 16

వ:- (నవ్వుచు) వామదేవమహాశయా! మీరుఁగూడ భగవానులగు నిగ్గాధినందనుతోనే యేకీభవించినారే! కనుండు!

మ॥ పిడుగు ల్బుట్టువెలార్చువజ్రము చలద్భీమోరుహస్తంబునం
దడరన్ నిప్పులఁ గ్రక్కుదృగ్వితతు లెం దాగ్నేయబాణస్ఫురా
ల్వెడలింపన్ గదనాగ్రభూమిఁ గుదురై భీరేఁపు జంభారిముం
దిడుమైపాఱ కెదుర్చువైరి కలఁడే యీ రేడులోకంబులన్? ॥ 17

వి:- (సగౌరవముగా భుజాగ్రమున దట్టుచు) వసిష్ఠశిష్యుఁడవైన ఓరాజర్షి శేఖరా!

మ॥ అమరేశుం డిపు డంతరాయరహితం బౌ రాజ్యలక్ష్మిన్ ద్వదీ
యమహాబాహులనీడ నిల్చుననఁ గ్రొత్తా? వింతయా? నీయశం;
బమరీగండదళాళిపై మకరికల్ హత్తించు మేల్పాశుపా
ల్యము లైక్ష్వాకులు వ్రాసి వర్ణనలచే నార్జించిరే కాదొకో!॥ 18

హ:- భగవానుఁడా! సకలాద్భుతములకు నిధులరై సతముత్తో ననుసరించుటకు నేమెంత వారము. త్రిశంకుమహారాజునుగీర్తించునుపాఖ్యానము సారము నెఱింగినపౌరాణికు లిట్లుచెప్పుదురు గదా!

ఉ॥ పట్టుదలన్ శపించి ప్రతిభన్ ప్రతిసృష్టిని మీరొనర్ప నె
ట్టెట్టు! మఱొక్కయింద్రు సృజియించునొ యంచు సుధర్మ వేలుపుల్
జట్టులు వజ్రి తన్మకుటసన్మణిపుంజనవార్కభానుసం
ఘట్టన మీపదంబు వెలుఁగన్ శరణంబని క్రమ్మఱింపరే!॥ 19

(నవ్వి) అదియునుగాక,

మ॥ నినుశాంతింపఁగఁజేయ సర్వసురలు న్వేఁపర్వఁచో నంచతే
రున మందత్వరఁ జిక్కి నాకమలగర్భుండైన నాఁ, డట్టిచో
వినుతి న్మానుటయెట్లు మద్రసన మీవిశ్వాతిగప్రౌఢిమ న్నై
నను బీయూషఝురు ల్వెలార్చుభవదాజ్ఞ న్వింట కేవేచెదన్॥ 20

(అంజలింబట్టి) ఓభగవానుఁడా! దయాతరంగితాంతరంగుఁడవు కమ్ము! పురుషులమనంబు లధికాధికోత్సవంబు లమరుచున్నను దృప్తి నొకప్పుడేనిఁగాంచవు కావున నిప్పుడు తమరిందురాకచే సుకరముగ సంభావనాదిగౌరవముల నర్పించుకొనుట కనువగుటచే నామనము సంగీతనర్తకవ్యాపారదర్శనసాభిలాషమై తమయనుగ్రహమున కెదురుచూచుచున్నది.

వి:-ఓయిందుమతీనందనా! నియోగింపవలసినదితరమేమున్నది!

చ॥ పొర విడు శేషు నచ్చతెలుపుంబస, మంథనగానఁ ద్రచ్చుపె
న్నార నడిసీమఁ బొల్కుడలిఁ బర్వెడిసాంద్రసితాభ పెంపు, చం

దురు బహుళార్థకృత్తకళఁ దోఁచు మహోజ్జ్వలధౌతకాంతియ
ట్లుర వగుసీయశఃప్రభల నొప్పఁగ విశ్వము శోభనొందెగా !! 21

ఇంక నేమనిన:-

ఉ॥ అద్దిర ! పండువెన్నెల యటంచుఁ జకోరవిలాసినీమణు
ల్పద్దుగఁ గ్రోలరాఁ గొఱుకఁజాలనికీర్తిప్రథ న్గడింపుమా !
యొద్దిక నీప్రతాపమున కోడి తమంబఱ నాశలేలి మీ
పెద్ద దివాకరుం డుఱక వింటఁ జరించుహితంబుఁ గూర్పుమా !॥ 22

పరిస్తుతమున నాయుధసహితుం డగురామభద్రునిచే సన్నిహిత
మగుచున్న మావైతానికవ్రతరక్షణమునకై మాయాశ్రమమును
సనాథముగ నొనరింపవలయును.

ఉ॥ తా జలరాశి స్వీయజలదానము మేఘముఖానఁ గూర్చు,నీ
రేజహితుండు స్వాభల హరి త్తమమూర్చు సనూరు నిల్పి, య
ట్లే జగ మేలుమీవు స్వపటిష్ఠత మున్నుగ రాముసుంచి, యీ
రోజయె మిమ్ముఁ బోలినపరోక్షకృతీద్వ్యల నైజమౌఁగదా !॥ 23

ఇం కొం డిటు వినుము:-

సీ॥ సాక్షాత్కృతిగ నాకసార్వభౌముఁడు కాంచు
నతివేలముగ నెప్పు డసురవిజయు,
మవుర ! మాత్స్యన్యాయ మనుసరించును వారు
ణీదండనీతి, మానితగుణాఢ్య !
నిత్యానుషక్త పహానేకాదె పాతాళ
మం దైనఁ బరికింప నహిభయంబు,
మాపుణ్యఫలము సంభవమునా వీరరా
జన్వతి, ధర నీదు శాసనమున,
గీ॥ స్వర్గమునఁ జక్రధర నాగవసుధఁ గూడఁ
గలయ నేకదోషముల నొక్కలనమైన
వఱలకుండ మహాకీర్తి మనఁగి యేలు
దీవు కడుదూర మిటుచెప్ప నేటికయ్య !॥ 24

దః—(విషాదముతోఁ దనలో) సకలప్రాణివర్గములకుం గలుగుదుఃఖో
త్పాదకశల్యముల నిర్మూలించుటయే శీలముగాఁగలయీకౌశిక
పాదులనుండి, రామభద్రుఁడు ప్రవాసమేగవలయుటచే నాకుఁ జిత్త
వైకల్యము యెట్లుకలుగఁగలదు ?...దానికేమి ? ఎలరకానందముం
గురియుచుండు చంద్రకిరణసమూహములలోనేగదా పద్మముల
ముకుళింపఁ జేయుకళంకముండుట ! (యోజించి) ఏదిదారి ?

(ప్రకాశముగ)

మ॥ అదిరా ! ఈతఁడు కూర్మరా జనుచు, వ్యాళాధీశుఁడే యంచు నే
ల్కుదు రౌస త్తకులాద్రిసంఘ మని, కన్గో దిగ్గజాహ స్తిసం
పద యంచు న్వసుధాభరోద్వహనసామ్యత్వంబునన్ మాకులం
బెదిగించె న్ననుఁ నర్థిఁ గాదనుచు నౌనే నేఁటి కానిందకున్॥ 25

వి:—(నవ్వుచు) చూడుము

గీ॥ వాఁడిసూదుల తొలి తొలిబాధయొందు
సంతతము ప్రోయవలయుకష్టం బోకండుఁ
గాదె కుండలములు వీనుగవకుఁ గూర్చఁ
జెంతఁ జెక్కుళు లాసొంపుఁ జెంది కులుక॥ 26

దః—(విస్మయాన్వితమగు వెనుబాటుతో) భగవానుఁడా ! మీయిట్టిమన్న
నచే నేమతివేలముగ ననుగ్రహింపఁబడితిమి. ఐనను, మాయీ
కుఱ్ఱఁడు పల్గాఱుపసివాఁడనియేకాక ధనుర్విద్య నారితేఱనివాఁడు
నని యేమియుఁజెప్పలేనిముగ్ధుఁడ నగుచున్నాను.

వి:—(నవ్వి) సఖుఁడా ! మైత్రావరుణి యగువసిష్ఠబ్రహ్మర్షియే పురోహి
తుఁడుగా నీతఁడు బ్రహ్మచర్యవ్రతానుష్ఠానమున నారితేఱెనుగదా !
ఇఁక భృశాశ్వగురూపదిష్టమగు ధనుర్వేదమంతయు నాయధీనము
ననే యున్నదాయె !

దః—(వినయయుతమగు వెనుబాటున) రఘురాజకుమారులయూర్పులే త్వద
ధీనములన విలువిద్యాసాంప్రదాయములనుగూర్చి తిరిగి చెప్పవలసి
నది యేముండును. మాసహస్రకిరణుఁ డగుభానునికులముపైఁ
బొడసూపిన పక్షపాతవిశేషముననే భృశాశ్వు సహస్రసంవత్సరము
లుపాశ్రయించి దివ్యాస్త్రరహస్యముల నేర్చితిరనినమాట !

వి:- నీయవిశ్వాసమును మానుము రాజర్షీ! రాముఁడు కేవలమ్ము
బసివాఁడని తలంపకుము ఆకసమందలి సూర్యుఁడు మన కతిసూక్ష్మ
రూపిగ గనిపించుఁగదా! ఆయనప్రకాశమో! భూమిని రోదసిని
మలయుచీఁకటుల నిట్టె చిమ్మివైచుట లేదా!
ద:- (నవ్వి) ఓభగవానుఁడా! కౌశికవంశకేతుపు లగుత్రమ్ముంత వారే
కోరిన నెట్టినీచమగు వాంచాలునకైన హీనోత్తరము నీయమనస్క
రించునా! (చేయిముఖమునకడ్డుంచి) వామదేవమహాశయా! భగ
వాను లగుకౌశికు లిట్లనుచున్నారే?
వా:- ఓరాజర్షిచంద్రమా! ఇందు మేము చెప్పవలసినది యేమున్నది?

గీ॥ అర్థి కౌశికులట! దాతయంట తమరె
గొప్పక్రతువంట! రక్షణ న్గోరునంట!
రామభద్రుఁడె తద్యాగరక్షకైన
నిండుసమ్మతి మే మియ్యకుండఁ గలమె! 27

అదియునుగాక:-

క॥ అడిగినది నిండుగాజత
పడ నర్థిముఖానఁ బొంగిపఱచుముదము నే
ర్పడఁ జూచుటే కదా శ్రమఁ
మడఁచుట భూభారభృన్ను లగుమీబోంట్లన్॥

ఇంకొక విశేషమిందుఁ గలదు:-

గీ॥ కులగురుండు వసిష్ఠుఁ డెక్కుడుగ నీకు
యాచకుల వాంఛల న్దీర్ప నాన నిడఁడె!
తన సమాధి నియ్యఖిలంబుఁ గనియె యేమొ
తెలిపె నాకీతి నీ కుపదేశవిధిగ॥ 29

వి:- అది యట్లులకాదు-

క॥ ఈకాలం బీదేశముఁ
నా కన్నిట ధ్యానదృష్టి నడపఁగలుగు ని
ష్టాకలితులు తలఁచినచో
నేకథలు న్గనులయెదుటనే యగుపడుగా॥ 30

(విమర్శతోఁ దనలో)

ఉ॥ పంపనె చూడు రాముఁ గ్రతుపాలనకై యపు డేమియౌగాఁ గడుం
దెంపున నిమ్మహామహుఁడు దిగ్గన నింటికిఁ జేరుకొంచు లే
శంపుదపోవ్యయంబుననె చక్కఁగ విఘ్నములార్పి పూనికన్
నింపుకొనున్నఁడా! ఇఁకను నిల్చునె మత్కులకీర్తి సుంతయున్॥ 31

(విశ్వామిత్రునితోఁ (బ్రకాశముగ) త్రైలోక్యగురుండ వగునో భగ వానుఁడా!

గీ॥ యజ్ఞదీక్షఁ గొనఁగనాయత్తులైమీరు
నాకుమారు రాము నన్నె యడుగ
సీధరాపురంధ్రి యెపుడుఁ బతివ్రతా
నియతి మాయెడ న్గణించునటులె॥ 32

(తెరవైపు చూచి) ఎవరెవరక్కడ! దౌవారికుఁడు (ప్రవేశించి) మహా ప్రభూ! ఏమిసెలవు!

ద:- రామభద్రునిం బిలువుము వా॥ లక్ష్మణకుమారుఁగూడ

వి:- (నవ్వి) ఈతనింగూడ నిట్లు వేఱుగ నిర్దేశింప నక్కఱలేదు. వెన్నెల నెందోవదలి చంద్రుఁ డుదయింపఁడుగదా!

(ద్వారపాలుఁడు నిష్క్రమింప రామలక్ష్మణుల ప్రవేశము)

రా:- (హార్దజనితమందహాసమున)

చ॥ పలుకుఁ బురాణము ల్మఘువుపైఁ గినుకన్ బ్రతిసృష్టిఁబూని బ్ర
హ్మల నొకయేడ్వుర న్వలిపి, అంతనె శాంతిలి, సృష్టికర్తలై
విలసిలువారి నయ్యనలవీథికి వెల్పల నిల్పెనంచు, న
య్యలఘుయశఃప్రభావఘనుఁ డౌమహనీయుఁ డితండె లక్ష్మణా॥

ఆయీభగవానులను స్వయముగా నెట్లుపచరింపఁ గలమోగదా? (పరిక్రమించి ముందుఁజూచి సంతోషమున) వినయవినమితులై యున్న వామదేవులకు నాన్నగారికి దాఁపుగాఁ బ్రశాంతపావనమూర్తిమంతులైయున్నమాడవవారే భగవానులగువిశ్వామిత్రులై యుందురు.

ల:- (ఆశ్చర్యస్మితంబున) ఆర్యా!-

మ॥ ఇతఁడా! ఈతఁడ! నమ్మ నేరఁడగు నెంతేసాధుసద్విగ్రహుం
డతిరోషంబున నాఁడు ముజ్జగము లూటాడించె భీఁగొల్పి? సం

గతమే కాఁదగుఁ, జల్లనొమ్ప్రుడుమనోజ్ఞ శ్రీల జ్యోతిష్మతీ
లతలుౙ జీఁకటిరా హితార్ధతిగ జ్వాల ల్గ్రిక్కుచుండుంగదా॥

రా:—తమ్ముఁడ! లక్ష్మణా! తెలిసికొన నలవికానిగంభీరచరిత్రములు గలమహామహు లిట్టులే చిత్రముల కాకరములగుచుందురు.

ఉ॥ వీరితపంబును జైజుచు వేడుక నచ్చర లేగుదేఱ న
వ్వారలపై జగంబుపయిఁ బర్విన యీఘను రోషధూమతీ
వ్రారభటు ల్సమింప వాకయంతన, సర్వసురాళిమౌళిన
ద్ధోరుకిరీటరోచులు పదోపనతంబులుగామి నంద్రుఁగా॥ 35

వా:—(చూచిహర్షముతో) ఇడుగో రామభద్రుఁడు రానేవచ్చె. (విశ్వామిత్రునితో) భగవానుఁడా!

ఆ॥ బ్రహ్మతేజయొక్క పరిణామ మిట నాల్గు
సలుపుఋశ్యశృంగు చరువులందు
నాదిమాంశ మౌమహాభుజం డరుదెంచె
నయ్య! ప్రీతిమీఱ నరయుమయ్య!॥ 36

వి:—(హర్ష సంభ్రమములతోఁ జూచి) వామదేవా ఏమంటివి! ఋశ్యశృంగుఁడనియా? ఆహా! వనవాసు లందఱిలో నీతనిబ్రహ్మణ్యము కడుంగడుదొడ్డదిసుమా! ఈమహామహునిమూలమున బ్రహ్మర్షియగువిభాండకుఁడు పుత్త్రివంతుఁ డగుటట్లుండ నీదశరథుఁడుగూడఁ దత్కీర్తికిం దావలుండయ్యెఁగదా!

వా:—భగవానుఁడా! అదివాస్తవమే.

వి:—(వామదేవునితో)

చ॥ మనుకులజాతులై గురుని మాన్యుఁ బురోహితుఁ జేసి నైనయి
క్యనిఖిలకర్మపాళి వెలయంగ భవాదృశుల న్వరించి, మం
తునుగొను రాజుల న్దశరథుండెసుమీ కొన! ఋషి ఋశ్యశృం
గుని సుతపఃప్రదీప్తి నిఁకఁ గొల్కొనుగా రఘువంశసంపదల్॥ 37

[రామలక్ష్మణులు సమీపింతురు]

వా:—వత్సలారా! సమస్తభువనములకు మహనీయుఁడు భగవానుఁడు నైనయిమ్మునిశ్రేష్ఠునకు నమస్కరింపుఁడు!

రా॥ల:-విశ్వామిత్రభగవానులకు సూర్యకులజు లగురామలక్ష్మణు లిదే యభివాదనము నొనర్చుచున్నారు.

వి:-బాలులారా! మీ రాయుష్మంతులగుదురుగాత! (రామునిభుజములు చేతులంబట్టి సగౌరవముగఁ జూచి తనలో)

శా॥ తా్రడై శ్రీకుచకుంభసీమ నిలువ, న్నారాదుమత్తేభ మీ
నాఁ డీయింటను రాముతో నలువురై న ర్తింపఁ జేకూరుటల్
నాఁడు న్నాఁడు వసిష్ఠుఁడే వినుచుమంత్రప్రౌఢి యిక్ష్వాకులన్
న్నేఁడేగా భువనాళి కభ్యుదయము న్జేకూర్చునాఁడెం బిడన్॥ 38

అదియునుంగాక-

శా॥ ఆయాబుద్ధశకస్మృతిం గొనిన దీవౌదయ్య! నీప్రీతికే
శా యజ్వ ర్తనలో హవిస్సు నిడ నాహారించుఁ బ్రేతాగ్ని గ
ర్వాయత్తాత్ముల రావణాదులను ద్రోపాడంగదా శేషశా
యీ! యెత్తించిరి జన్మ మిందు నిను బ్రహ్మేంద్రము ల్బదా
క్రాంతులై॥ 39

దా:-(నవ్వుచు) బాలకులారా! ఈమహామహుఁడు మిమ్ముద్ధరింపఁ గొంపోవుటకే విచ్చేసినాఁడు.

రా॥ల:-తమకుఁ దండ్రిగారి కెట్లుసమ్మతమో అట్టులే.

ద:-(ప్రేమతో నిరువురం జేఁదీసికొని) కౌశిక... (అర్ధోక్తిలో శోకమున మూసుకొనుగొంతుతో వామదేవుంజూచును)

వా:-(విశ్వామిత్రునితో) ఈరామలక్ష్మణులు తమకర్పింపఁబడుచున్నారు.

వి:-(ఆదరముతో జేరఁదీసికొనును.) (తెరలో)

వైతాళికుఁడు: -మహారాజులకు మధ్యాహ్నసంధ్య సుఖమునిచ్చుఁగాత!

గీ॥ ఇనునియెండ లల్లెడవెల్గ మనుజునీడ
మెట్టతాఁబేలన న్బొట్టిపొట్టి దయ్యె
కరిముఖోద్గీర్ణవారిశీకరహిమాతి
శీతలస్నిగ్ధకచ్ఛము ల్చేరె లేండ్లు॥ 40

మఱియు,

చ॥ పలికెడి యక్షరాక్షరము భవ్యసుధ న్గురియుంగఁ గోరలన్
వెలయువిషంబుజన్ మిగుల వెల్గుఫణాంబులభోగిరాట్సుతల్

వలచి పటీరకోటరములన్ భవదీయగుణాళిఁ బాడుఁ గం
చెలల వినిర్గమించి పొరిస్వేదముసాత్త్వికహర్ష మీనఁగన్ ॥ 41

వి:—(విని) మిత్రమా! దశరథా! వైతాళికుఁడు మనోహరమైనసత్యముసే పలికినాఁడుసుమా!

మ॥ మణిభారాన ఫణంబు లించుక చలింపన్ దూఁగుచున్, సమ్మదో
ల్బణజస్వేదము కంచుకాంతరము లుబ్బన్బర్వుచుండ, స్భవ
ద్గుణము ల్పాడుచునుండు, వార్ధితటసద్గోత్రస్థలీభోగినీ
మణులున్ నాల్కలరెంట వర్ణములసంవ్యక్తంబులై సొంపిడన్॥ 42

ద:— (వినయవైలక్ష్యస్మితమున దలవంచి యుండును)

వి:— రాజర్షీ! దీక్షఁ జేకొను వేళ సమీపించుచున్నది. ఇంతటియానందమును బుట్టించునీసంభాషణమును మొదట నేనేనిలుపవలసినవాఁడనగుచున్నాను.

ద:— (రామలక్ష్మణులం జూచి కన్నీరు తొఁణుకాడునేత్రములతో విశ్వామిత్రునితో) భగవన్ (అర్ధోక్తిలో గాద్గద్యముచే నాఁగును)

వా:- (సంభ్రమముతో) కౌశికభగవానుడా! తాము వేంచేయుఁడు. తమకు రామలక్ష్మణులకు మార్గములు సుకరశ్రీప్రాపకములగుఁగాత!

వి:— మీరెల్లరిఁక నిలువుఁడు (రాలతో విశ్వామిత్రుఁడు నిష్క్రమించును)

ద:— (వేడినిట్టూర్పువ) వామదేవమహాశయా! మనయందువలెనే అకారణవత్సలుం డగునీకౌశికులయందుఁగూడ మనవాఁడు తనపైప్రేమను బుట్టించుకొనఁగలడా!

కం॥ మన యీయెడబాటున దా
మునుఁగుచు దుఃఖమున దుఃఖమునె మునికిడునో!
కనుచు నపూర్వవిషయముల
మునుఁగుచు సౌఖ్యమున సౌఖ్యమునె ముని కిడునో? ॥

వా:— (నవ్వి) రాజర్షీ! రామునిమధురతకు మనమని విశ్వామిత్రుఁడని తారతమ్యముండునా! ఎంతమాట!

మ॥ తనయుం డే జనియించెఁ జంద్రుఁ డనుబంధం బుంట సంద్రంబు చం
ద్రుని వృద్ధిక్షయపూర్తిఁ దాను గనుచుండున్ బోటు నా, వేల వి
ప్పను మోడ్పు న్గనుఁగల్వ యిందునుదయంబు న్గ్రుంకు సంధిల్ల? నెం
దును శుద్ధుల్ తమలో నకారణపు బంధు ల్సుమ్ము ప్రేమోన్నతిన్

పె — (విమర్శించి) అది యట్టిదే

గీ॥ ఆత్మజనకుండె సుమ్ము రత్నాకరుండు
అమృతకౌస్తుభపారిజాతములతోడఁ
గలిగినవె గొప్పవే, యైన వలపదేమొ!
తాను జాబిల్లి కుముదబాంధవుఁడెయయ్యె॥ 45

(ముందుఁజూచి) రామలక్ష్మలును కౌశికభగవానులు నప్పుడే కనుమాటైరే! ఇఁక మనము కుమారప్రవాసదుఃఖహత యగుచుండు పట్టపుదేవిని దక్షిణకోసలేశపుత్త్రి నోదార్ప వెళ్ళుదము (ఎల్లరు నిష్క్రమింతురు)

ఇది మొదటియంకము



శ్రీ మ ద న ర్ఘ రా ఘ వ ము

రెండవయంకము—మిశ్రవిష్కంభము

రంగము—తపోవనము—[పరి-దర్భలతో విశ్వామిత్రశిష్యుఁడు శునశ్శేపుఁడు]

శు:— (ముందుఁజూచి) ఇంకరాత్రి తెల్లవారఁబోవుచున్నట్లేనా?

ఉ॥ పండినచంద్రబింబసుధ పైకొని చీఁకటి సూర్యకాంతము
ల్నిండఁగముందు లేపుపొగమాదిరి దిక్కులరేగెఁ, బద్మినీ
మండలహృత్పుటి న్గలఁచుమాధుకరాఖ్యశిలాళినెల్ల మా
ర్తాండుఁడు సూదియంటుశిలరాణ వెలార్పఁగఁబూనఁ డింతకున్॥

మఱియు

శా॥ తారల్ప్రక్కపలాండుభస్యకళ నుద్భాసిల్లెడి న్నింట నం
కూరంబౌ నలినీహృదౌషధరుచు ల్కాంచెంబుగాఁ దూర్పునన్
సారం బంతరితంబుగాఁగ శశియు న్నాలీని గూఁడట్టులై
జా ఱుబ్బన్ బడి పశ్చిమాద్రిఁ గఱచెన్ జ్యావీథికి న్గూరుఁడై॥

(అన్నివైపుల న్జూచి)

శా॥ ఆశామాళికిరీటరత్నరుచిసామ్యాభన్ ఖరాంశుండు ప్రా
గ్వ్యాశాగర్భబహిర్గతుం డగుటలే, దట్లయ్యు, నాయీసగో
దేశంబు ల్సరసంబులౌఁ గుశలసుప్తి న్గాంచితే యంచు నా
చాశంఖారవ మానుబంధరములన్ జక్రాంగసంఘంబులన్॥

మఱియు:—

ఉ॥ ప్రాచివిలాసభూష యగుపద్మము తెమ్మదిరేకులం దదే
తోఁచెను రెండొమూడో యన ద్వ్యపధిఁ బుష్పనవార్ధగానులన్
గోచర మైనవిష్పనకె గుబ్బతిలన్గుతుకంబు, తుమ్మెద
ల్తాఁచి చెఱ ల్తొలంగుత్వరఁ దద్దయు విచ్చె సగోజకోశముల్॥

అదియుంగాక:—

చ॥ వెనుకటిమాపు సూర్యు వెయివెల్గులతోఁ దనరేకు లొంచెనం
డును మఱి మూఁడు నాల్గని ముడుంచుటఁగాఁడగు నేఁడు తమ్మియ

య్యానకిరణోదయక్రమమునే సరిపోల్చనా తా నొక్కరే
కున విడఁబర్చుచున్న దదిగో! యతఁడే, ఇతఁడంట తేలఁగన్॥ 5

ఇంక నేమనిన:-

చ॥ అటఁ గలవేల్పుటేన్గు శిరమందలి చందిర మొందఁ బ్రాగ్దిశా
తటమున సాంద్రతారుణతఁ దాల్చు ఖరాంశుమరీచిరేఖ వు
త్కటరవివిగ్రహం బులులఁ దద్దయుఁ ద్వష్ట తనూకరింపఁ జె
క్కు టెగయు నెత్తుదువ్వ పెనుగూఁడయి సూర్యునిఁ జుట్టి వెల్గెడిన్॥

(ముందుఁజూచి) పొడుపుకొండతలమానిక మగుదినకరమండల మిప్పటికిఁగూడ వినువీధి నలంకరింపరాదయ్యె. విపులతరముగ యజ్ఞము నొనర్చుచున్న మాగురువు లగుకౌశికభగవానుల యాజ్ఞచే బెంధలకడనే లేచి సమిధలకై యిట కరుదెంచితింగదా! ఇఁక నా పనికై ప్రవర్తింతును. (పరిక్రమించును.)

(భయముతో వెనుకకుఁజూచుచు నొకవటుఁడు ప్రవేశించును)

వ:-అయ్యా! శునశ్శేపుఁడుగారూ! అట నేదో అద్భుతం భయంకరం జరుగుతున్నది!

శు:-(చమత్కారముగఁ జుట్టివచ్చి) చెలికాఁడా! పశుపాలా! ఏమి టోయ్ ఆఆశ్చర్యం భయంకరం?

వ:—ఎవరో రాముఁడనే రాకుమారుఁ డొచ్చాఁడని విని కుతూహలంతో చూడ్డానికి పఱుఁగెత్తే నాముందఱకు తపోవనందగ్గఱ పాతుకొనిపో యినరాతిబొమ్మ మనిషై గబగబా యెదురుగ్గా లగెత్తింది. అది చూస్తూనే పైగుడ్డ పడిపోయిందికూడా యెఱక్కుండా పలాయనమై వచ్చా.

శు:-(నవ్వి) మిత్రమా! మంచిపనే. నీవదృష్టవంతుఁడవు గనుకనే తిరిగి రాఁగలిగితివి.

వ:—ఆరక్కసినుండి నన్నెట్లారక్షిస్తావో బాబూ! (వణఁకుచుఁ గాళ్లపైఁ బడును.)

శు:-(నవ్వుచూ) (లేవఁదీసి కౌఁగలించుకొని) నెచ్చెలీ! ఉచథ్యుని పుత్త్రుఁ డగుగౌతమభగవానున కీయహల్య భార్య, విన్నావా?

ప:—విన్నా! విన్నా! జనకవంశపురోహితు లగుశతానందుల తల్లిగాదూ! ఆఁ! అయితే?

శు:—ఆమె పూర్వము పురుహూతుముఖంబున దోషియగుటచే దీర్ఘతపస్వియగు నమ్మునికోపముచే నాపాలుమాలికకుఁ దగినట్లుగ నింద్రియవైకల్యము నిట్లురాయియై యనుభవించి యిప్పు డీరఘురాజకుమారుని తేజముచే నయ్యంధకారమునుండి తప్పించుకొనినది. తెలిసెనా? ఇఁక భయమెందులకు?

ప:—అమ్మయ్య! ఆర్యుల రగుతమదయావిశేషాన్న తిరిగి నేను మనుజుల్లో పడ్డట్లైంది. అయినా అనుమానపిశాచం నన్నింకా వదల్టంలే! ఒక్క ముహూర్త మిక్కడ విశ్రమిద్దాం!

శు:—బ్రాహ్మణులము గనుక భయము సహజమేలే. నిబ్బరించుకొనుము. (కూర్చుందురు.)

ప:—(తడవుయోజించి యాశ్చర్యముతో) అమ్మయ్యో! విషయసుఖాలనే యెండమావులహడావుడిలో భగవానులైన దేవేంద్రుఁడుగూడ లేడిపిల్లైపోయినాఁడంటె!

శు:—మిత్రమా! బాగుగఁజెప్పినావు. ఈలోకులు మిక్కిలియల్పులే సుమా! ఐహికసుఖములు మరిగిన వీరిచే రాత్రులెట్లు వ్యర్థములు చేయఁబడుచున్నై! నేత్రద్వయమాత్రులయ్యు నీమానవగజముల మనస్సు నాకర్షించుకొని వెంటఁదవులంజేసికొను విషయానుభవములకు లొంగి వివేకమనుసంకుశమున కుత్సుకులుగారనినచో వేయి నేత్రములుకలిగి యుత్కృష్టభోగపతి యగు దేవేంద్రుననసందున్నదా కన్నులకుఁ బండు వెపుడుదయించునో కామవలపులకుఁ దలఁపులప్పుడే బలుపు లగుచుండును.

ప:—(నవ్వి) రామభద్రుని యీప్రవాసం ఆమునిపత్నిపుణ్యపరిపాకమల్లేనే వుంది.

శు:—అది యొక్క కారణము.

ప:—ఇంకోటుందేం? చెప్పరూ! వినాలనుంది కుతూహలం!

శు:—సఖుఁడా! నీకుఁ జెప్పఁగూడని దేమియున్నది! కిష్కింధలో నింద్రునికుమారుఁ డగు వాలియనువానరనాయకుఁ డొకఁడున్నాఁడు. వానికి రాక్షసచక్రవర్తియైన దశకంఠునకుఁ బెరుగుచున్న స్నేహముం జూచి క్రోఁతులకు నెలుఁగులకుఁ గోలాంగూలములకు నాచార్యుఁ డగుజాంబవంతుఁ డెందఱుమంత్రులయనుమతితో నవ్వాలిమ్రోల నిట్లనియె.

ప:—(నవ్వి) ఓహో! ఏమన్నాఁడో?

శు:—ఓరాజా! రాక్షసజాతి అసలే మాయలమారిజాతి. అందులో నీ రావణుఁడు వంచనచే నింద్రునిజయించి యవక్రపరాక్రముఁడుగా నెగడుచున్నాఁడు. కావున, నీ కతఁడు పితృవైరికూడ. మఱొండే మనన, నీచంకలనిఱికింపఁబడి యభిభూతి నొందినవాఁడు. నమ్మఁ దగనివాఁ డనియే మాయెల్లర నమ్మకము, అదియుటుండఁగాక, మన కేమేనాపద సంభవింప వెంటనే సాయపడగలవాఁడా యనిన వానికి మనకు నడుమ పెద్దసముద్రమే యున్నది. ఈయీకారణములచేత పులస్త్యబ్రహ్మపుత్త్రుఁడైనను రావణునితో మైత్రి మనకుపకారశూన్యమైనదే. హరిణాంకశేఖరుఁడే యిందులకు నిదర్శనము.

సీ॥ ఆపులస్త్యసుతుండె ధనాధినాథుఁ
డెపుడుఁ జెలియై యొకింటనే యొసఁగు, నైన
త్రిపురజేత మైపూఁత బూది కయిసేత
యేన్గుతో, ల్బ్యన్కపే, రెద్దె యెక్కిరింత। 7

ప:—బలే! ముసలివాఁడైనా భల్లూకరాజు మంచిమాటకారి! నేర్పజీ! హాస్యగాఁడుగూడానే. ఆపైని?

శు:—ఆపైననా! నీవ్యాసమంతయు ముసలిసోదె యని వాలి నిరాకరించుటచే రహస్యముగా జాంబవంతుని యనుజ్ఞతో మహామాత్యుఁడైన కేసరిపుత్త్రుఁ డగు హనుమంతుఁడు సుగ్రీవకుమారు నెత్తుకొని ఋష్యమూకపర్వతదుర్గముఁ బ్రవేశించినాఁడు.

ప:—(సాభిప్రాయముగ) మారుతి యంటే త్రైలోక్యమల్లుఁ డని పేరొందినవాఁడేకాదూ?

శు;—అవు నతఁడే.

ప:—(విచికిత్సతో) ఎంతచెట్టా మెట్టాంటివాఁడైనా స్వామి స్వామే! వానికి వ్యతిరేకులవడం మంచిదనిపించుకుంటుందా?

శు:—(నవ్వి) మిత్రమా! ఈ ఆంజనేయుఁడు భగవంతుఁడగు సహస్రకిరణుని దగ్గఱ మునుపెన్నఁడో వ్యాకరణము నభ్యసించిననాఁడే యా సూర్యునకు వానరయోనిసంజాతుఁడగు సుగ్రీవునకు సాయమొనర్చుటయే గురుదక్షిణగ నిర్ణయించుకొనియుండె.

ప:—ఊఁహూఁ! అదా సంగతి? గురుపుత్త్రునికైగాని కోటివిద్యార్థిగాని తోడునీడగు టుచితమేగా. పిదప?

శు:—గృహకల్లోలములచేఁ దనమిత్త్రుఁడగు వాలిరాజ్యము జర్ఝరితస్థితిలోనికి వచ్చుచున్నదని గ్రహించి రాక్షసరాజైన రావణుఁడు తనముఖ్యమంత్రులగు ఖరదూషణత్రిశిరులను చతురంగబలసమన్వితముగ సముద్రమునుత్తరపుగట్టున వాలికి సాయపడుటకై నిలిపియున్నాఁడు.

ప:— బలే! అవడానికి రాక్షసుఁడైనా మిత్రధర్మాన్ని వదిలాఁడుగాఁడే!

శు:—మిత్రమా! ఏమిచెప్పను! వాఁడెవరనుకొంటివో! రావణుఁడుసుమా!

ఉ॥ ఏరికొ తృప్తినీఁగలుగులే యని మేన్నులకంచు కౌతుక
శ్రీ రహిఁ దొమ్మిదింటి నటుత్రెంపిన, నిట్లతిదీప్తిఁ బుట్టఁగా
నారసి చిన్నఁబోవుపది యౌతలఁ బొల్చిన సింహళేశువ్యా
పారవిలక్షణత్వ మది వానికెచెల్లు జగద్విచిత్రమై ॥ 8

ప:—అబ్బో! అట్లాగా! తరువాత! తరువాత!

శు:—సుకేశుఁడను రక్కసుని పుత్త్రికయు వేయిమదపుటేనుఁగుల బలము గలదియు నగు తాటకయను రక్కసి యమ్మూకనుండి వచ్చి మానుష్యులుండు భూములలో విహరింపవలయునను కుతూహలముచే మనపరిసరములనే నివసించుచున్నది.

ప:—అమ్మయ్యో! వేయేన్గులబలమే! అందుట్లో ఆడదే! యెప్పుడు వినని కనని సంగతే! పైన?

శు:— తదుపరి శ్రౌతవిధుల కీరక్కసిమూలమున విఘ్నమగుననెమో యని భగవానులగు కులపతులు శ్రీరామలక్ష్మణులను గొనివచ్చిరి.

వ:—రక్కసుల నుక్కడంచడానికే రామభద్రుఁ డనుపేరుతోఁ నీతఁడవ తరించాఁ డనుకుంటా !

శు:— అవు నోయిసఖా! నీ వనినదే సత్యము. రామభద్రుఁడన రాక్షస శిక్షకైన నాల్గక్షరముల సిద్ధమంత్ర మనవలసినదే! అదియునుంగాక, మరొకవిశేష మేమనఁగాఁ గౌశికభగవానులచే బ్రహ్మవర్చస్సాదృశ విప ర్తదివ్యాస్త్రపారాయణ మత్యాశ్చర్యకరముగాఁ జేయింపఁ బడియెఁగదా!

వ:—మంత్రమయము లైన యస్త్రదేవతలతోసహా బలాతిబలా అనే శక్తులుకూడా రామభద్రునందు సంక్రమించినవటగా ?

శు:—మరేమి. అదియుం జరిగినదాయె.

వ:— అయితే ! అన్నీసరేగాని, నాకు తెలియకడుగుతా ! శక్తేమో తనదేనాయె. అస్త్రవిద్యా తనదేనాయె. అటువంటప్పుడు, తన క్రతువిఘ్నాల నడఁచడానికి కౌశికభగవాను లీరామభద్రున కాధిక్యతను గూర్చుచున్నాఁడేమో అని (నవ్వి) నాకుఁ జూడ అతిథి చేత పామునుంజంపించేచందంగావుం దిదంతా.

శు:—సఖుఁడా! ఇంత తెలియనివాఁడ వైతివేమోయ్! గురువులు తమంతటఁ బ్రయోగించి కనుకీర్తికంటెఁ శిష్యులచేఁ బ్రయోగింపఁజేయుటచే విశేషయశస్సు నొందుచుందురుగదా ఇటువినుము:—

మ॥ ఉపదేశించినవిద్యఁ బ్రౌఢులయి శిష్యు ల్వెక్కుచందాల ని
క్కపుఁగీర్తి న్బలుచోఁ గనన్ గురుగుణోత్కర్షంబు మెండౌను దా
నుపయోగించిన యబ్ధినీ ర్మొయిలు నవ్యోద్యోగతన్ శుక్తివా
రపుటి న్ముల్కుటఁగాదె వార్థి యలరున్ రత్నాకరంబై భువిన్ ॥ R.C. 9

వ— ఆర్యా! అన్నింటికీ తగినట్లే చెప్పారు కాని ఒక్కసందేహముంది.

శు— ఏమిటోయ్ అది?

వ:— అన్నివిధాలా అతిగోప్యమైన వాసరరాజనీతి తమ కెట్లా తెలిసిందో?

శు:—దివ్యదృష్టిచే సకలభువనవృత్తాంతము తెలియుంగఁగల విశ్వామిత్రతాత పాదు లయోధ్యదారిలో సెలవిచ్చిన వింటినోయీ! (అంతటఁజూచి) ఓహో! ఏమి యీప్రభాతసమయమునందలి త్రిభువనలక్ష్మి!

ఉ॥ అప్పటి కప్డు సూర్యమణు లర్చులఁగొల్పి నివాళులెత్తఁగా
నొప్పిడెఁ బద్మరాగరుచు లొల్కు నవార్కకరాళి తూర్పునన్
గప్పగు కారుచీఁకటి వికారపుకూనము నీడసాకుతోఁ
జప్పునఁ జారిచె న్భువనసప్పము ఘ్రాళనఁ గోరకింతయున్॥ 10

మఱియు:—

మ॥ కడుపార న్నిశఁ గ్రోలియున్న తిమిరౌఘప్రౌఢవృష్టి న్గడా
దుడి నీ నీరజకుట్మలంబు లనుశుక్తుల్ నీలముక్తాళిగా
వెడలన్జేసెడినాఁగఁ దమ్మొదలు వెన్వెంట న్జెజల్మాయ వె
ల్వడెడిన్ బారులుగట్టి తమ్మిమొగడల్ వ్యాకోచము ల్పొందఁగన్

అహో!

క॥ ఇది విరిసి మొగిడి విచ్చెడు
నది, యిది నూత్నముగ విరియునది యని పోల్పన్
గుదుర, దదిం!, మూఁగెడి తు
మ్మెదకదపులఁగాక శక్యమే యెఱుఁగంగన్॥ 12

(పైకి జూచి సూర్యునభివర్ణించి)

చ॥ కటువులయియ్యెఁ జక్కవల కామకఠోరతరాగ్ని నెల్ల మా
న్పుట కురుశీతశైత్యమున శోభనము ల్సమకూర్పఁ జాలి, ని
క్కుట మయి మూఁగునా తిమిరము ల్పరత న్వ్రీడి, లోకనేత్రసం
పుటములు తేఱఁగాఁ బ్రభనముల్గాని వేఁడివెలుంగు లుబ్బఁగా॥

కావున, నింకఁ జెదుగులందే సన్నుఁ బోనిచ్చెదవా!

ప:— నాగ్గూడా నారాజకుమారుల్ను చూడాల్ననేసుచ్చట మిక్కుటమౌతున్నది. వారెక్కడవుపడతారో నాకు?

శి:—(నవ్వి) యజ్ఞశాలకు నుత్తరమున నున్న విహారభూమియందు నిశ్చయముగఁ గ్రీడించుచుందురు. తనివితీఱ యథేచ్ఛగాఁ జూచిరమ్ము!

(ఇరువురు నిష్క్రమింతురు) ఇదిమిశ్రవిష్కంభము

(రామలక్ష్మణుల ప్రవేశము విశ్వామిత్రాశ్రమపరిసరములలో)

రా:— భగవానులగుగాధినందనుల 'సిద్ధాశ్రమ' మను పేరుగల యీనివాస మత్యంతవిచిత్రముసుమా! గమనింపుము

చ॥ ప్రతిదిన మెచ్చు చొప్ప గొనరా శ్రమఁ బుట్టిన ద్వేష మూని “వ
త్సతరి! ఇఁకైతి మేధ్య”వని తా ర్వఁగువు ల్విశసింతు రల్ల దే!
యతిథులు ప్రాశనాశ లెగయ న్వెరిఁ బీల్వఁగఁ దూర్పుగాలితోఁ
బ్రతనుత నొంపసాగె మధుపర్కసుపాక మనోజ్ఞవాసనల్ ॥ 14

ల:— ఆర్య!

గీ॥ నల్లతొగయుఁ గింజల్కంబు నాఁ దనర్చు
వెడఁదవొమ్ము గౌస్తుభమును వెలసెడిహరి
కపటవామనుఁ డగుచు నిక్కడ నెగాదె
యలచి దేనికొ బిట్టుతపం బొనర్చె॥ 15

గీ॥ అట్టియీమహాతీర్థమధ్యమునఁ జేరి
యెట్టిభయ మేరిభయము మా కేమి యనుచు
గట్టినమ్మికతో ద్విజాగ్రణులు కనుమ!
యెటులు షట్కర్మములఁ జరియించువారొ!॥ 16

(మఱియొకవైపుఁ జూచి)

చ॥ అవె పశుబంధవేదినలయంబు లుదుంబరదంతురంబులై
హవణిలు, గృహ్యాలింత్రవిధు లన్వహము న్జరుగన్ గృహస్థు లిం
డ్ల వెలయు సొంపు యాగశిఖలన్ గృహమేధులు మాటిమాటికిన్
హవములఁ బిల్చి వేల్తురు గతాగతి నింద్రునిపేర మూఁగఁగన్॥ 17

వా:— (సంతోషస్మితముస) తిమ్ముఁడా! ఇటువచ్చి నీకనులసార్థకపఱచు
కొనుము. ఈబుషులసమూహ మెంతప్రసన్నముఁ బావనము నైన
దియో!

క॥ తనువులు నరములగూండ్లుగ
నొసరిచి, యిఁక మిగులుసిరల నునిచికొనిరొ యీ
మునులు శిరంబుల నన నొ
ప్పినజడల సదంబు చిత్రవిపిన మనఁ దగన్॥ 18

అంతియగాక:—

గీ॥ సృష్టికి న్మడిబొమ్మల న్జేసి నిలిపి
నటులు, తపములఁ గృశము లౌనంగములను

తేపుమాపును వీర లర్చింత్రు కనుము!
యతితరపవిత్రుఁడో సవనాగ్నిహోత్రు! 19
(పరిక్రమించి)

ల:— (నవ్వి) ఆర్య! ఇచట నొకచిత్రము జరుగుచున్నది!

చ॥ అనలగృహాన దాఁచినవి యాబలితండులము ల్గ్రసించెనే!
యనుచు నదల్చి సోమిదమ యం దొకదండము నెత్తి కొట్టవ
చ్చినఁ బయిఁదాఁకుభీతిఁగొని తర్లక దండమె మూరుకొంచు నం
దె నిలుచులేడిఁ గన్గొని మునీట్పతి నవ్వెడి మేల మాడుచున్॥ 20

రా:—(పరిక్రమించి) (కౌతుకానురాగములతో) సోదరా! ఈవింతం జూతువా!

ఉ॥ ఇంతకుముందె యీనియును యీమృగి యీవెలియజ్ఞవేదికిన్
జెంతల మేలిపచ్చిక గ్రసించుచునే తనదూడవైపు న
ల్లంతఁ దృణాంకురాళిఁ దనకందిడు పూనిను తాళివైపు సం
భ్రాంత మొనర్చుఁ జిందుతమి మాటికిమాటికి స్వాత్రుయుగ్మమున్॥

ఇచ్చో మఱొక్క చిత్రము.

చ॥ మునిసుతు లెందుఁ గుప్పలుగఁ బోసినచామల ముక్కుకొండ్లతోఁ
గొని పెనుబార్లుగట్టి పఱుఁగు ల్కొనుచీమలచేత నాశ్రిమా
వని సకలంబుఁ జిత్రబహుపత్రముల న్దగుభాజనంబు లే
ర్చి నిలిపినట్లు చిత్తమునఁ జేర్చు విచిత్రముదంబు లక్ష్మణా!॥ 22

ల:—అద్దిరా! పశువులలోఁగూడ బిడ్డలపై నెట్టిమమతలో! పసివాండ్రలోఁ గూడ మంచిపనులయెడ నెంతయభిలాషయో!

రా:—(ఇంకొకవైపుఁజూచి)

మ॥ ఉపయోగార్థము మున్మును ల్నఱకఁగా నొయ్యొ స్జిగుల్లెత్తు పాం
తపుగచ్ఛ న్గలశాద్వలస్థలిఁ గుశాగ్రంబు ల్ప్రరూఢంబులౌ
టుపలాలించెడితల్లుల న్విడచి మేయుం జెంగుచున్బోయి యు
చ్చపుఁగందు ల్కను! తల్లిలేళ్ళు వెనుక న్సాగన్ గురల్చిమ్ముచున్॥

ల:—(పరిక్రమించి మఱొకవైపుఁ జూచి) అన్నా!

క॥ పదపదమున గనుపులుగాఁ
గుదిరిసపాదులను వెలయు కుల్యల నింప

న్బొదలుట వడియే రిట శ్రమ
వదల నిలిచినిలిచి యెట్లు పరివహించెడినో!॥ 24

రా:—తమ్ముఁడా! ఎంతచక్కఁగాఁ బరిశీలించితివి!

గీ॥ పాదుల న్నిక్కటిలునిండు పర్వఁ దొనఁకి
యవలిచిఱుకాల్వల న్బడి యరుగుజలము
కేరళీఘనచికురభంగిమ హసించు
నెఱివడక దాఁట్లఁ జను స్థలాంతరపురక్తి॥ 25

ఇదిగో! భగవతి యగుకౌశికీనది! రమ్ము! దర్శించి పావనుల మవుదము! (పరిక్రమించిచూచి)

ఉ॥ చల్లన, నిర్మలత్వమును, స్వాదుత నైజము లీస్రవంతికిన్
చల్లక, చూడ, కానక పస ల్కనరా, నటుకాక వేతసో
త్ఫుల్లసుమానుషంగమునఁ బొల్చుపరీమళ మెల్లచోట్ల రా
జిల్లి బలాద్విధి న్జనులఁ జేర్చెడిఁగాదె తరంగిణీస్థలిన్॥ 26

ల:— ఆర్య! ముందు గనఁబడుకౌశికీనదీతీరముపొడుగునం గనుఁడు!

శా॥ శ్రీమేధాజనవ్రతాది వటువు ల్ప్రీతి స్తడింగట్టుచో
నాముం గాంచి పలాశపాళి మధునిత్యశ్రీల రాజిల్లి శా
ఖామూలిస్థలిఁ దోఁచుసింహకరజాకారంబు లాకోరక
స్తోమం బంకుశరాజిగా వనముఁ గాచు న్దోలి యేనుంగులన్॥ 27

[తెరలో - రామభద్రా! మాతపోవనప్రదేశములు కృతార్థములుగా నింకెంత సేపిట్లు నెను

శా॥ జ్యోతిర్వ్యాప్తి యజుస్సుల న్సరిణతిన్ శోభించు రుక్సాధుఁ డే
దో శోరంపురహస్యసూర్యజపమం దున్నారు పూనిందురి, ల
య్యా! తీర్పంబడ మధ్యమాహ్నసవనవ్యాపారముల్, కోరు ని
న్నేత్రత్రాంతముచందుఁ జేర గుమఁ డాయీకార్యభోగాప్తికిన్॥]28

రా:—(వినమిగా ననురాగముతో)

ఉ॥ స్నానము మూడుపూటల నొనర్తురు, తీర్తురు జీవయాత్ర వ
న్యానన, లేడిచర్మమెకదా మెయిఁజేర్ప, ధరింప నారలే
యైనను, జర్మచక్షువుల కందనిధామమె కాంతురి రాజసం
బేని దమంబునే నెఱుఁగ రెంతటిధన్యులో దేవమాన్యులో!॥ 29

[తెరలో - (మటల)

శా॥ జ్యోతిర్వృత్తి...భోగాప్తికిన్॥

రా:—(విని) (సంభ్రమముతో మిన్నుఁజూచి) వేఁడివేలు పవ్వడే నడి మింటి కెక్కినాఁడే! సోదరా! రమ్మిఁక! యజ్ఞవాటినధిష్ఠించి ఆహ్నికకలాపము లన్నియుం దీర్చినభగవానులగుకౌశికుల దాఁపునకుం జేరుకొందము॥

ల:—(అంతటంబరికించి) ఆర్య! చూచితిరా!

ఉ॥ మండెడిసూర్య చండకరమండలము ల్పయినిండఁబ్రొద్దు రా
తండము గుప్పుజ్వాలలకదంబముచేత జటాలమైనయీ
యెండులజాంగలంబున నొకింతయుఁ గూయవు ఓట్టిభ్రాళి, యీ
నిండుమరీచిక న్గనుతెనెగ్గ, విసీ! నడిప్రొద్దుసౌన్యతిల్!॥ 30

యజ్ఞభూమి చాలదాఁపుననే యున్నది గాన నీడఁ బ్రిసెడ నడిసీమఁ గూర్చుండియున్నయాజకులఁ బరీక్షించి యెంతే త్వరిత తగ్గనే భగవానుల దర్శించుకొందము.

రా:—అటులనే కానిమ్ము! (పరిక్రమించికూర్చుండురు.)

ల —(ప్రక్కకుంజూచి)

ఆ॥ వె॥ మండిమండి గగనమధ్యంబునకుఁ జెడి
బైసిమాలి వ్రేలఁబడ నినుండు
వృక్షములమొదళ్ళ విడలేక విసుఁ జాయ
లెవరో కదిసి పట్టియీడ్చినట్లు॥ 31

రా:—(అంతటంజూచి) తమ్ముఁడా! మధ్యాహ్నము దాఁటినదనిన చో నాదినమంతయుం గడచనిన దనినమాటే!

గీ॥ పొదుపుగుబ్బలి విడి మింటినడిమిశిఖర
మెక్కఁజాలక యెక్కినయినహయాళి
యిట్టె చులకన జాఱెడి నిపుడు కనుము!
ఆవియస్థలినుండి యస్త్రాద్రిదెసకు॥ 32

ల:—ఆర్య! నిజముగా నిది రాక్షసు లరుదెంచువేళ కావుననే భగవాను లగుకౌశికోపాధ్యాయులు శునశ్శేపునిచే వార్త నంపిఁయుందురు. మనల యాగవేదికపైకి రమ్మని!

శా:—(రోషముతో) హాఁ! వత్సా! అటులే యగునేడల,

గీ॥ క్రతువుఁ జెఱుపంగ దొడఁగువీరల నెకాక
ప్రళయకర్కశయమభయావహముగాఁగ
సకలభూమిని నీరాక్షసం బొనన్ప
నిడుతఁ బుణ్యాహమంగళం బీధనుస్సు!॥ 33

ల:—(నవ్వి) రాత్రించరుల నిర్మూలింపవలయు ననుమ్రదేక మన్నగారి హృదయమునఁ బుంఖీభవించి త్రికాలవేది యగుకౌశికభగవానులం గూడ నెట్లు లెక్కింపనట్టిదవుచున్నది!

క॥ సకలావిద్యాంకురముల
వికలముల నొనర్చుసత్త్వవీర్యుఁడు ముని త
త్ప్రకటతరదివ్యచక్షు
ర్నికటంబున వర్తమానకృతులె నిఖిలముల్॥ 34

రా:—ఏమనుచున్నావూ? విశ్వామిత్రులవిషయమేనా?

గీ॥ బ్రహ్మతత్త్వంబు నెఱిఁగినప్రౌఢుఁడయ్యుఁ
గేవలగృహస్థవిధులుగాఁ గీర్తిఁగాంచు
స్వర్గఫలదంబులైనయజ్ఞముల నుఱక
క్రీడగా నీమహామహుం డాడుఁగాదె। 35

మఱియు,

ఉ॥ నూతనభూతసృష్టికయి నూల్కొని యీఘనుఁ డంతలోనె స్వ
ర్జాత వినమ్రుఁడై తల ధరించిన దేవతరుప్రసూనమా
లాతతసన్మధుద్రవముల న్జరణంబుల నింప నార్ద్రుఁడై
యాతమి సున్నచుట్టి జగమందుఁ ద్రిశంకుచరిత్రిఁ జాటఁడే॥ 36

ల:—(ముందుఁ జూచి సంతసముతో)

క॥ ఆయిాకులపతి యీాయ
జ్ఞాయతనంబున స్వకీయయాగార్చనలన్
జేయుచు శ్రుతివాక్యుఁ గృతా
ర్థాయత్త మొనర్చు చింటె యగుపడు నదిగో!॥ 37

[ప్రవేశము:—దీక్షితవేషుఁడై విశ్వామిత్రుఁడు]

రా:—(పరికించి గౌరవముతో) తమ్ముఁడా! లక్ష్మణా! అటుచూడుము.

ఆ॥ శ్రౌతధర్మదీక్షకై తగునేపథ్య
ధారణమున గురుఁడు తనతపఃప్ర
సిద్ధతేజ మెంతో సిరులుబ్బకళలీన
సమధికోజ్జ్వలాభ నమరినాఁడు॥ 38

వి:—(పరిక్రమించి తనలో)

చ॥ అమరుల మిన్నగాఁ దనుపనైనది యీవిధి సొంతమయ్యెడిన్
సమసెడి నింక నిప్పుడె స్వనందనుతోఁ బడి తాటకాఖ్య, చం
ద్రమకుటువింటిఁ ద్రుంచుటె పణంబగుకన్య గ్రహించి, దేవకా
ర్యము లిల దిద్దుచుండు రఘురాముఁ గనంగదె సాఫల్య మాత్మకున్॥

(రామలక్ష్మణులు లేచి సమీపింతురు)

వి:—(రాముఁ జాలసేపు చూచి స్నేహకౌతుకములతో)

క॥ ఈవిధి విహారణశీలం
బౌ వేషం బిట రఘూద్వహార్చితహాటన్
లాపై నిశ్చయ మమృత
స్రావార్ద్రముగా మదంతరంగ మొగసెడిన్ ॥ 40

రా॥ల'—(సమీపించి) దాశరథులము నమస్కరించుచున్నారము.

వి:—(కౌఁగిలించుకొని) బిడ్డలారా! వేఱేమని దీవింతునోయీ!

క॥ ఆవాసవు యోగక్షే
మావిష్కృతి మీముఖాన నగుచుండుట న
ద్దేవేశు నాయుధమ్ములు
కేవల మైశ్వర్యమాత్రకృత్స్నము లగుతన్ !॥ 41

రా॥ల——(క్రిందఁ జూచుచు నూరకుందురు)

వి:—(నవ్వి) మాయీయాసన్నివేశమునంతయుఁ జక్కఁగఁ జూచితిరా? మాతపోవనవిహారభూములు మీకు రమణీయములుగ నున్నవియా? మాఋషుల గృహస్థాశ్రమములు మీమనముల స్నేహజనకము లయ్యెనా?

రా॥ల:—(ఇరువురు నమ్రకముగ)

గీ॥ అగును రమ్యము కాదు రమ్యంబటంచు
నెవ్వ రిట యోగ్యులో నిశ్చయించి తెలుపఁ !

జూడఁజూడ రజస్తమస్సులు నశించి
నిండె మామది సత్త్వ మఖండలీల॥ 42
(అందఱు యథోచితాసనములఁ గూర్చుందురు)
వి:—(భావగర్భితమందహాసమున) వత్సలారా!
క॥ కైతవవామనుఁ డనెడిపు
రాతనముని యిటఁ దపించి క్రమ్మఱు టాదిన్
మూఁతవడుమునులకను లిపు
డే తెఱచుచుఁ గాంతు రాతఁడే మీ రనుచున్॥ 43
రా॥ల:—(ఇరువురు నుత్సుకత్వసంభ్రమితు లవుదురు)
వి:—(తనలో) అహా! ఏగిపు రాజన్మస్మృతి నించుక రేపితింగదా! ఇంత చాలు నిఁక నితరప్రసంగమున దింపెదను. (ప్రకాశముగ) (పడమరం జూచుచు) సారువుకొండకాశ్మీరమునఁ గుంకుమపుకేదారమందలి ప్రభాతలతామతల్లికకు మొదటిపూగుత్తినాఁ బొలిచినవేవెలుంగు నాఁచేతినాచేత దిశాంగనలు తమితీఱ నందిపుచ్చుకొని వారుణీదిశకుం జేర్చిరి. ఈసమయమున,
గీ॥ ఆడుగాడిదచెవిపన్నె యూనపిల్ల
నించుక తలెత్తుచీఁకట్ల నంచులగులు
వెలుఁగు దివిసెడి రవి పిచ్చికల మదకల
నాంది వెలయుఁగుజాగ్రంబులంటునుండి॥ 44
మఱియు,
గీ॥ మంత్రసంస్కారపరమసంపన్నము లయి
వెలయుపడమటిమున్నీటిజలము లదిగో!
అత్రయామయుఁ డైనదివ్యప్రభాఢ్యు
స్నానమాడించు నాదిత్యనామమహాతు॥ 45
రా:—(దెసలంబరికించి) తమ్ముఁడా
క॥ మండించుతేజముబుకఁగ
మండి పిదప మంట లాఱ మసిరం గదె తూ
ర్పుండ నుదగ్దక్షిణముల
నిండి క్రమతఁ బశ్చిమాశనేన్ వ్యాపించెన్॥ 46

మఱియు,

మ॥ పవనాగ్నిన్ జనియించుధూమపటలభ్రుల్సాగన్ దిశ త్రిర్గన
ట్లవుచు న్నైఋతికోనె నాశ్రమస్థలి నవంటా నెద్దియోనింపు, మూ
డవజన్మంబున వేదగానమున జంటల్వాసిరి స్పర్థ స్వాను
ప్రవరు ల్సుస్వరము ల్క్రమోచ్చతగ విన్న స్వానువిందయ్యెడిన్ ॥ 47

వి:—వత్సా! రాఘవా!

మ॥ పగట న్ద్రావ్యజియించుఛాయలనె కస్పింబట్టెనో కంసుకం
బుగ ని ష్ఠంచనిపించు నీజగతి, చిమ్మంగాంఋ విలక్షన
ల్పగుభూకాంతయొ! రత్నసానువున సూర్యానల్పాంశు న్వేల్గులు
బ్బఁగఁ జిత్రాంగిగఁదేలి చూపఁగను భాసిల్లెసీ సంపంచెడిన్॥ 48

ల:—(విచారముతో)

గీ॥ ఎంతో తేజోమయములుగా నొసఁగువికృ—
లింతలోఁ గారుచీఁకట్లయింత యయ్యె!
బ్రహ్మదేవుని భువననిర్మాణ సరణి!
వింతల విచిత్రతరముగా నెలయుఁ గనఁగ॥ 49

అంతటంజూచి,

చ॥ అవె ఫణిరత్నదీప్తి తెఁగడున్ గనిపించెడి నల్మిగంబు, లా
రవిశిలలన్ ద్యజించుచుఁ జొఱంబడె నగ్ని సంగంగి వ్యాప్తితోన్
దివి నిశరాయుటన్ బడె మునింగిన సాంధ్యహుతాశ లేశనై
భవముల నిర్గడ న్తిమిరభంగులఁ ద్రోపుచు దీపికాంచితుల్॥ 50

రా:—(చూచి)

చ॥ కనుసకలంబు నత్తమిలె, గాఢతమం బెటులుండె నొండెవి
కృనదగె, నామమాత్రములె యయ్యె దిశాన్యలు పోల్ప లేమి, ద
క్షునకును క్షితిపేంటువులు చొప్పడె, వస్తువివేకమూడ్చె, స
ల్పిన దోకమాటనన్వాళియె చేకొన నీహారన సర్వంగన్॥ 51

(విచారమున)

గీ॥ పద్మముల మేలుకొల్పుదీప మగుభానుఁ
డయమొ చరమాద్రిశిఖరశయానుఁ డయ్యెఁ!

గల్గ లేఁక విప్పుమోముల నగ్గాలఁగలవు,
కొగ్గలఁగల వింక జ్యోత్స్నఁ జకోరకములు!॥ 52

మఱియు,

క॥ నీఁకటినుసిపు ర్వ్యకలది
శాకాష్టంబులను దొలిచి సాంద్రిత నక్ష
త్రాకరరంధ్రంబులఁ గిర
ణాకృతి నుసి రాల్చుచున్న నపసీస్థలిపై॥ 53

తెరలో – కలకలము (ఎల్లరు సంభ్రమముతోఁ జెవులనొగ్గుదురు)
(తెరలో)

శా॥ పబ్బాట స్థలక్రిందునల్లమిగ్రుడ్లన్ ద్రిప్పుచు న్నింగి నా
గుబ్బుస్సీఁకటి, యూప్పుమంటజడఁ జీకుంజెంద, దంతంబులన్
గబ్బంబొప్పుక నాల్క మూటికిని జిక్క స్వర్దుకోం, చుబ్బిత
న్బబ్బాగ్రిద్దలఁ, దాటకాసురి యిదే వెష్టించెడిన్ దాద్రతన్॥ 54

మఱియు,

సీ॥ అయమెు త్రేతాగ్నికుండంబులందు రుధిర
మలసుబాహుమారీచులు చిలుకఁ దొడర
వారితోడఁ గిలాచ్చక్రవ్యాదవితతి
తటిమెదరు పొట్టఁబెట్టుకోఁదలఁచి మమ్ము॥

వి:–(యోజించి) వచ్చినదా! తాటక! వత్సా! రామభద్రా!

సీ॥ మాగృహంబుల వేదోక్తిపులయుక్రియలఁ
జెఱచెదరట! యూర కటులుచూచెద వదేల?
కొనుము నీచాపము న్మన్నిగొనుము సోకు
మూఁకల సుబాహుఁ దాటక న్మనుముఁబట్టి!॥ 56

(తెరలో – అబ్రహ్మణ్యం!–అబ్రహ్మణ్యం! అయ్యో! తండ్రీ!
విశ్వామిత్రా! ఇట్లింకెంతసేపు మాకీరాక్షసులచేనవమానములు?
ఎక్కువింటితో దాశరథి నిటుపంపుఁడు పంపుఁడు!

రా–(తెరవైపుఁజూచి నవ్వుచూ) ఓఋషికుమారా! శునశ్శేఫ! ఒక
ముహూర్త మోపికఁగొనుము!

గీ॥ అంగలార్పకు మోయయ్య! స్వల్పమిద్ది
బలతరంబగువిధి నీదుపనుపె, గాధి
జాతునొరసుఁ డగుమదుచ్ఛందుఁ డొకటి
నీవొకటి కాదుమాకిదినిశ్చయంబు!॥ 57

వి:—(నవ్వి) వత్స! ఉత్తరప్రత్యుత్తరముల కటనవకాశము లేదు. ఆశ్రమ వినాశమే దాపరించినది!

ల:—(వ్యథతో) (తనలో)

గీ॥ ఇట్టికౌశికులే యానతిచ్చుచుండ
నన్నగారిమీమాంసకు నర్థమేమొ!
ఋషులు నోరారఁగావచియించునడులె
జగతి శాస్త్రములగుచుఁ బ్రశస్తిఁగనవె!॥ 58

రా:—(తనలో)

ఆ॥ గురువునాజ్ఞఁ బడఁతిఁ గూల్పవలయునాకుఁ
గలుగఁబో దధర్మగతి యొకింత
నేఁడు మింటికి రేపు నీల్గుమాబోంట్లు ల
జ్జను జయింపలేరె కనులమోడ్చి॥ కాని, 59

చ॥ ఇతరులలోప మెన్నపనియే పనిగాఁ గుతుకంబు నొందుచు
ద్ధతనభవిష్యదల్పజనతండము లీసడి గొప్పఁజేసి చా
టుతరుల రిక్కగా దివిఁ గడున్ప్రబలించుంబులదాఁటి నిల్చునె
వ్రతనువసిష్ఠుఁ బైకొనడె పల్కులు లజ్జ నిరంపరాభ్యసిక? ॥ 60

(తెరలో)

మ॥ ఎప్పుడో కాని యొసంగదక్షములుకా పీయూషము ల్స్వర్గముల్
ప్రదపలే కేటికి, మూర్ఖులారా! కడునాస్థన్యానిఁగాపింపు! ని
క్కపుస్వర్గభ్రమణేచ్ఛయే కలిగినన్ ఖడ్గంబులే యిందు మీ
కిపుడే! యిప్పుడె! స్వాభిలాష వడిఁ నెంతేరమ్ము (బ్రాస్తించెదన్॥

రా:—(విని, రోషసంభ్రమముతో) (వినయాంజలింబట్టి) భగవానుఁడా! జగత్త్రియుగురూ!

చ॥ దశరథునంతవానికి యథావిధినామాననాప్తిఁ బట్టి, పి
ల్లశరిమంజట్టి రాఘవులలోనఁ గళంకముఁ గొనిత్తినేమొ

స్తుశికతనూజ! యిప్పుడంతిఁగూల్పఁగఁ గొంకెద, మీయనుజ్ఞ యే
యశమిడుధర్మనిర్ణయపరార్థముగా నతినెంచి యేగెదన్॥ 61

(నమస్కరించి) ఓతపోధనులారా! భయపడకుఁడు! భయపడకుఁడు!

శా॥ ఈరక్షోబలమెల్లఁ గూల్పఁగొఱకే యీరామభద్రుం డిటు
లేసరస్వచ్ఛమనున్న వాఁ డితనివాసింగన్నచాపంబునన్
బ్రారంభత్వరఁ బర్వుబాణ మలవిశ్వామిత్రదర్భాంకురా
గ్రారూఢాంబుకణంబుకై వడి నమోఘాంభీలమౌ నమ్మఁడీ! 63

(విల్లునెక్కిడుచు నిష్క్రమించును)

ల:—(సాశంకముగఁ దసలో) అన్నగారికౌమార మదృష్టవశమున ధ్యాత్రి
ధర్మముతోఁ గూడిసదేయైనది. పనికిమాలినదికాలేదుసుమా!
(తెఱనైపుఁజూచి) కౌశికభగవానుఁడా! కనుఁడు! కనుఁడు!
పురోభాగమున నన్నగారు ధనుర్ధరులగుసరికి,

శా॥ వాయవ్యాస్త్రముసిర్గమించె, నొగుడైనట్టేది మారీచుఁ డే
దోయోరన్నదెఁజచ్చినట్టులు, సుబాహుండో గతించె, న్దెగన్
గాయంబుర్విని వ్రాల్చెఁదాఁటక మహాకారుణ్యభీభత్సహా
సాయత్తాద్భుతకోపభీచకితులై యం దెల్ల రీక్షింపగన్॥ 64

వి:—(చూచి) వత్సా! లక్ష్మణా! ఒకనైపు విస్మయము మఱియొకట
సంతోషము నన్నుఁ బరవశునొనర్ప మాటాడలేకపోవుచున్నాఁడ
నోయ్! అయినను, జెప్పుటకుమాత్రి మేఁత్రోత్తవిషయముకలిగినది?
నేఁటిదా యీమీప్రతిష్ఠ యంతయు?

ఉ॥ మీరఘురాజులా! దెసల మించెడికీర్తి మింటఁ జేర్చుధీ
రారభటు ల్మహోద్ధతు లహర్పతితేజులు! మీధనుస్సులా!
వారనిదైత్యనిగ్రహ మపారముగాఁ గొనునాటగాఁగ, జం
భారి శచీకుచాగ్రరచనార్పితుఁడౌటలు దాననేకదా!॥ 65

ల:—మహాత్మా!

సీ॥ వీరధర్మంపుఁబుటాధానవిధిగఁ దుటిని
రాత్రిచరసేననెల్ల మర్దనమొనర్చి

తావకీనపదాంతికస్థలికి మరలఁ
జేరుచున్నారు మాఅన్నగారి టదిగో !॥ 66

రా — (దూరానఁబ్రవేశించుచు వెల్లబాటుతో)

గీ॥ గాధిసుతుఁడు వసిష్ఠుండుఁ గంజహితుఁడు
ముగురుగురువులు రఘుకులోద్భూతులకును
ఈమహామహు లనుమతిమెసఁగు, నైన
నిడదు సుఖమింత స్త్రీవధ, యేమొనర్తు !॥ 67

(ఆశ్రమముం జూచుచు)

ఉ॥ చీఁకటితీవెగుంపులు నశింపఁగ జాబిలివెల్లు శోఁచె, నీ
పాకలగుత్తులత్తమిలఁ బర్విడిజన్నపుధూమవల్లరుల్
కైకొనరేపు వల్కలనికాయము లారఁగఁగట్టు బాలకు
ల్వాఁకిరి నిద్రనాగతులు సంయములిండ్లఁ గన న్ముదంబుగన్॥ 68

(ముందుఁజూచి)

ఉ॥ వెన్నెలపిట్టగుంపు మదవీక్షణయుక్తతు లూతమిూఁదు సం
పన్నత మించుజ్యోత్స్నలను [illegible] దోఁచె సుధాకరుండహో, కా
మోన్నతి బెట్టుమీఁడి ప్రియునొద్దకుఁ [illegible] చనంగ సాగుమే
లన్నుల సిగ్గుఁగాంచి యమృతాంశువు లన్నులమాటుఁ గొల్పుచున్॥

మఱియు,

శా॥ రాజన్యాత్మ [illegible]
తేజంబు న్మసిగించుచంద్రక [illegible]
[illegible] కలంప [illegible]
[illegible] నేత్రముల [illegible]॥ 70

(నిర్వేదము [illegible])

ఉ॥ [illegible]
[illegible] తమంబు, [illegible]
[illegible] సువాసులు ! [illegible]
[illegible]॥ 71

(సంతోషముతో)

మ॥ బయల న్గుంకుమఁబూసి, స్త్రీముఖతతిన్ ద్వైరాజ్యము న్గొల్పి వా
ర్మయముల్గా శశికాంతపున్నిరల నార్ద్రత్వంబుఁ జేకూర్చి దే
వయువత్యర్పితదూర్వము ల్మెసవుట న్బల్పొందు నేణంబుతో,
వియదుత్సంగము నెక్కుచున్న దుడురాడ్బింబంబు సోజ్జృంభతన్॥

ఇంతియకాక,

శా॥ పౌలోమీకుచకుంభకుంకుమముతో బాంధవ్యమున్గల్పు నీ
బాలాబ్జద్యుతు లింద్రపట్టణపు శోభ న్బెంపుఁజేకూర్చెడిన్
నీలం బౌతమము న్గ్రసించెడి దిశానీకంబును న్దేర్చెడిన్
నేలన్గప్పెడి నంతరంధతమ మంతానింగిన్ మహోజ స్సిదున్॥ 72

మఱియు,

చ॥ నభమున రెండుక్రోసులయిన న్బయిఁబ్రాకఁడు శీతరశ్మి, మే
ల్శుభమును గైరవాళి కిడుశుభ్రకరంబులొ! అప్పెయీసమం
పుభువి మథించుఁ జీఁకటుల, భూధరకాననపాళిలోనఁ ద్రో
యు భృశము వాని, నీడల మహోగ్రత నాశముఁగూర్చు నొక్కటన్॥

(వెన్నెలపెంపున్గమనించి)

ఉ॥ వెన్నెలచిల్లగంథమున వేగఁ దమోబ్ధిఁ దమంపుపంకముల్
చన్నవొ క్రిందికి, న్బయినిస్వచ్ఛత తేఱఁగఁ, గాక నీలపు
న్మి న్నటు వెల్గుబాడిసెల నేర్పునఁ జెక్కఁగ నీడబెత్తిక
ల్మన్నుతలాన రాలెనన మంచికళన్ శశిశోభ హెచ్చెడిన్॥ 74

(పరికించి, ప్రక్కలం జూచి)

సీ॥ చిక్కనై పత్త్రములెసంగు చెట్లక్రింది
జ్యోత్స్న తిలతండులితమయ్యెఁ జోద్యముగను,
మదచకోరాళి గుంపులై మలసి చంచు
పుటుల నెడనెడఁ గొఱికెనేమో యనంగ॥ 75

(యోజించి)

శా॥ ముల్లోకంబు దమం బడంచెడిఖరాంశువ్యాప్తి కోకావలీ
హృల్లేశంబులమాత్రమే మిగిలె, నిస్సీ! కృత్తమంబు ల్గడిం

ద్రెళ్లం జేయఁగఁ జాలుశీతకరుమేల్దీప్తు ల్సమూలంబుగా
జెల్లన్మ్రింగుఁ జకోరకంబులు కడుర్గా శీఘ్రప్రపడీనోద్గతిన్ ॥ 76
మఱియిప్పుడో,

చ॥ శశిమణు లెల్ల వైపులను జార్చుజలంబుల బిందుసంతతు
ల్విశదముగా గుహాన్గుహాను వెల్లువగా జతకూడిపాఱఁ బ్రా
గ్దిశఁ గలతెల్లకల్వమడిఁ గ్రిక్కిఱియు న్విలసిల్లుమొగ్గలన్
గశలయి వీడఁగొట్టఁ బోలిగాఁ బ్రసరించెడి జందురిడంశువుల్॥

(పరిక్రమించి పైకిఁ జూచి)

ఉ॥ పొందెను జందమామ తనువున్నడిసీమను లేదమాలమ
ట్లందపుఁగందు, మచ్ఛయని యందురు దానినిలోకు లుత్తద
య్యందుఁ దమోగ్రహంబు కబళించిన వాడిమికో ఆగాట్లు
మానం దుది నిల్చుతూట్లను గనంబడునవ్వలిమిన్నె రూపికన్॥ 78
మఱియు,

ఉ॥ ఇమ్మెయి రిక్కతండములు, నింకఁ ద్రసాణురుచు, ల్బొరిన్బొరిన్
భమ్మునఁ దోఁచుచుంటఁ గన, భాస్కరుఁ జక్రపుసానఁబట్టి పొం
క మ్మొనత్వష్టకూటమునఁ, గంజవిరోధినిగూడ నిల్పి, డం
కమ్ములు, బెచ్చులెల్లఁ దొలఁగ, న్సరిచేయు నటంచుఁ దోఁచెడిన్॥

ల:- (అంతటన్జూచి)

మ॥ అసితార్ధంబున నంబరంబునను సాంద్రాగోపితా ల్చుక్కా! నా
ర సితార్ధంబున బల్చనొట కతమేమా? నా స్మదిన్దోచు, నా
కసమన్మాసను జాలునన్ని గనురిక్క ల్దించి సంధ్యానల
శ్వసనబంధుఁ గఱంచి పోత నిఱుపో సాధింపసరం చీశనెన్॥ 80
ఇది ధర్మాను నారియోగదా! (నవ్వి)

చ॥ తిమిర మకాలమృత్యువును దే సుకఁ గన్నులనుస్గాంచువి
వ్యమహిముఁ డిట్లు తా నతిశయై యమృతాంశుఁడు ప్రొద్దుప్రాంకిరా
న్విముఖతఁ జూపుతమ్మిగృహిణి న్మకిపాపము పూన, నత్స జం
ద్రముసకుఁ గద్ని గౌరవనితాముఖసామ్యపుఁబుణ్యమంతఁగున్॥ 81

వి:- (అంతటంగలయంగని, (నవ్వుచూ) చూడరా! కేవఁ గల
మాధురిచేతనే విషయోపభోగులు నాయసోవ్రమందురిగదా!

ఉ॥ తేలినఁదేలుఁగా తొగలు దిక్కులు, వాపిరు తొచకోరము
లోఁగ్రోలినఁగ్రోలుఁగాక ముకుక్రోవుల వెన్నెలయిక్కరంభముల్
బోలుప నత్రికంటిపుసిపో! యుసిరో! అమృతాంశుఁడంచుఁ బ్రా
ల్మాలికఁ బెద్దఁజేసి తగులం బనురాగముఁ గొంద్రు వెంగలుల్॥ 82

(రామునింగూడఁ జూచి సంతోషమునఁ దనలో) ఏమిది! ఈపసివాఁ
డింతపిన్నవయసుననే విజయమునందియు తాటకఁజంపవలసెనే యను
జుగుప్సచే నాదరిం జేరరాకున్నవాఁడు! (లక్ష్మణుంజూచి) వత్సా!
లక్ష్మణా!

ఆ॥ రాత్రిచరతమంబు ప్రమందించి యెగఁజిమ్మి
సరవి నెదుట రామచంద్రుఁ డోలయు,
నాశ్రమమున నెట్టు లంతట మునినేత్ర
కుముదవికసనంబు కుదిరెఁ గనుమ!॥ 83

అదియు క్లేగదా!

చ॥ జనకుఁడు పాలయే, అయిన సప్తమహాబ్ధులఁ బొంగఁజేయు న
త్రినయనజన్ముఁడైన నలరించు జగద్బహునేత్రపాళి, నిం
దునమృతభాండమయ్యె సమరుత్తిన నెల్లరకంచమయ్యె నెం
తని కొనియాడనా కువలయప్రియుఁ జంద్రు సమంజసత్వముల్॥ 84

రా:— (లజ్జతోసమీపించి) కౌశికభగవానులకు నమస్కారము!

వి:-- (స్నేహబహుమానములతోఁ గౌఁగిలించుకొని) వత్సా! రఘు
నందనా!

ఆ॥ సలుపునట్టివాని సకలేప్సితంబులే
తగుక్రియాఫలంబులుగఁ దనర్చు
విధుల నిట్టు లేమువిస్తరింతుము, తండ్రి!
ప్రౌఢిమెఱయు నీదుపాలనమున!॥ 85

రా:— గురువాక్యము శిరసావహింతును.

వి:— (దొమ్మియుద్ధపుదుమ్ముతోనిండిన రామకపోలములఁ దుడిచి) వత్స! నాగాఢమిత్రుఁడగు శీరధ్వజుం డాచరించు నధ్వరము రాకాసిమూకలచే నెట్టియంతరాయములఁ జీకాకునొందునో యని నామనము కడుంగడు తల్లడిల్లుచున్నది.

రా:— (గౌరవముతో) భగవానుఁడా! త్రిభువనములలో దుర్లభ మైన గాథమిత్రశబ్దముచేఁ దాము తెల్పినయాశీరధ్వజనాము లెవరై యుందురో! ఇట్టియోగ్యత గలయాతఁడు మిక్కిలిమహానుఁ డనియెంతును.

వి:— కుమారా! వినుము! విదేహదేశమున మిథిలయనుపట్టణము కలదు.

రా:— ఎల్లరాజుల కెక్కిడరాని యిందుశేఖరునివిల్లును నాగంటి చాలున నయోనిజగాఁబుట్టిన స్త్రీ యు నంచద్భుతము లని జనులు చెప్పు చుందు రదియేనా?

వి:— (నవ్వి) ఇఁక నేమి!

రా:—(కౌతుకముతో) అయిన నందేమివిశేషమో?

వి:— ఆ॥ ఆనభోమణి యైనసహస్రకిరణు
దయను మును యాజ్ఞవల్క్యునొద్ద గ్రహియించె
"బ్రహ్మసంహిత" యనియెడిపరమవిద్య
నధికమగుశ్రద్ధ శీరధ్వజావనిపుఁడు। 8

జనకవంశసంభవుండును సన్యస్తశస్త్రుండునగు నప్పారాతిన రాజర్షికి దీక్షాలోప మగునేమోయనుశంక న న్నాకులపఱచుచున్నది. కావున, నాయాక్రతువిశేషము ముగించినయుత్తరక్షణమునందే సరాసరి మిథిలంగూర్చి వెడలుదము!

రా:—(సంతోషముతో) తమ్ముఁడా! లక్ష్మణా! బాలచంద్రశేఖరుఁడు కేలధరించిన యబ్బాణాసనముం జూడవలయు ననియెడినుత్సాహము చాలకాలముగ నున్నది.

ల:—(చిలిపిగా) అయోనిజ యగునప్పూర్వకన్యంగూడ ననరాదా ?

రా:—(రోషమున) ఇదొకటియా? నీవేపో చిత్రకథనం గల్పించుచున్నట్లున్నది. (విశ్వామిత్రునితో) ఇక్ష్వాకులగురువు లగుతపస్విప్రవరానుసారముగనే కానిండు. (పరిక్రమించి, నిష్క్రమింతురు.)

ఇది రెండవయంకము.



శ్రీమదనర్ఘరాఘవము



మూడవయంకము.

రంగము – రాజాంతఃపురపరిసరము

కంచుకి:–(ప్రవేశించి, ముదిమిచేఁ దూలుచుఁ దననుదా నిందించు కొనుచు)

శా॥ ఓహో స్పాటన్నుడి, యెల్లగాత్రమున సంధుల్ సళ్ళమైతూలుటన్
లెస్సానేలిక గేలితోఁ, బ్రహసనాళిన్ హాస్యపుఁబాత్రయ
ట్లుస్సుల్ కొట్టుట హెచ్చె, దీర్ఘ మగుచాయు స్సింకపై బూదిలో
బుస్సన్నట్టుల మార్చి యేరకపుదిప్పల్ ద్రిప్పఁగానున్నదో !॥ 1

(ముందుఁజూచి) ఆవచ్చునది సీతాపాదసేవకురా లగుకలహంసిక యేయనుకొనియెద !

క:–(ప్రవేశించి) పెద్దలకు దండాలు.

కం:–పిల్లా ! కళ్యాణివవ్వుదువుగాత !

క:–ఆర్యా ! బహుకాలదర్శనం ! ఎందుండి రాకయో !

కం:–(యోజించి) చెప్పఁగూడనిది యేమున్నది. అంతయు మీకు తెలిసినదే. అద్భుతులగు నిసువుకుమారులతోఁ గౌశికులవారు సీరధ్వజ మహారాజులదరికి వచ్చిరట !

క:–విన్నదే. అయితే స్వామీ ! వారిపుట్టుపూర్వోత్తరాలు నామధేయాలు తెలుసుకోవాల్ననుంది కుతూహలం.

కం:–పిల్లా ! అదియుం జెప్పెద.

ఉ॥ ముప్పదిమూఁడుకోట్లసురపుంగవమూర్తులమూర్తి భానుఁ, డా
గొప్పకులాన, బంక్తిరథగోపతిచందురుఁ డెసంగు, వానిడా
తెప్పనియస్త్రవిద్యఁ గలదైత్యశతంబినులందు నూర్పులా
ముప్పు ఘటింప, వజ్రమును ముట్టనెముట్టఁడు వజ్రి భోగియై! 2

గీ॥ ఆత్మజులువీర లావసుధాధిపునకు
రామలక్ష్మణు లన పేరినాసుతులగు

భరతశత్రుఘ్నులని వీరిభ్రాతలుందు
రిటులు వా ర్వీరు జంటలై యెటఁజరింత్రో 3.

క:—మనయింట మనరాచపడుచు లగునూర్మిళాసీతలను మాండవీ శ్రుతకీర్తులు నుండునటులనేనా ?
(ఇంచుక యోచించి) (సంతోషముతో) ఎట్టిగొప్పకులస్థు లీగా మాళ్ళు (వేడినిట్టూర్పుతో) మరి! మనవంటివారికా అంతటి అదృష్టం !

కం:—ఎందుకుకాదు ? విచారింపకు ! దేవబ్రాహ్మణప్రసాదమున నన్నియు ననుకూలములే కాఁగలవు.

క:—ఆఁ ! తరువాత !

కం:—తరువాత నంతిపురిలోని వృద్ధరాణులు వేడుకొనగా నానూర్యవంశ. రాజకుమారులం జూచివచ్చుచుండ బురోహితు లగుశతానందులవా రగుపడి పనుప రాజపుత్త్రీసౌభాగ్యదేవతారాధనమునకై వెళ్ళు చున్నాను.

కం:—(సంతోషముతో) స్వామీ ! ఈశతానందులవారివచన మందటి యాశయాలతో నేకీభవించిందనుమా !

కం:—అమ్మాయి! అదిఅట్లేకా కెట్లగునసుకొంటివి బ్రాహ్మణులు లోతు లేనిమాట ననేయరఁడు.

క:—అయితే, బాబూ ! జనకమహారాజులప్రతిజ్ఞానుసారంగా నీరఘునంద నుఁడు శంకరచాపా న్నెక్కు పెట్టాఁడనేఅంటావా ?

కం:—అమ్మా ! ఆవిషయమే నన్నుఁగూడా కలవరపెట్టుచున్నది. చూడుము!

చ॥ తనసవనంబుఁ గాచుపని, దైత్యులధాటి నడంచు కార్యముల్
బనుపడె సానుకూలముగ ప్రాణసమానుఁడైన వీరి నా
జనకునియింటి కంపకయ, చాపము నెక్కుడ కిష్వకులు. వుం
టనెఱిఁగియు న్మునీశ్వరుకు డింత యెదో యిటు నేఁడు దెచ్చునో॥ 4.

క:—(స్మృతినభినయించి) (విషాదముతో) అయ్యో ! జరుగుచున్న సమాచారాలు విని వికలమనస్కులైనను సన్నని బాహ్మణపంక్తి సెంతో దేచ్చుకోఁ జూచే రాజపుత్త్రీ ఘనకష్టఁ గనిపెట్టి తనవారిపంగతు

తెలుంగవచ్చి మీదర్శనంతోనదంతా మఱచేపోయ్యాను! మీ
రొసర్చురాక్షసప్రస్తావనచే మళ్ళీ జ్ఞప్తి కొస్తున్నది.

కం:—(విషాదముతో) పిల్లా! ఆసమాచారమేమిటో! అటులు రాజ
పుత్త్రికనే కలవరపెట్టినదిగా!

క:— వినలేమీరు ? సీతాదేవి నడగడానికై రావణపురోహితుఁ
డొచ్చాఁడు!

కం:—(అదిలెక్కసేయక) (సంతోషముతో) ఉస్! దానికేమిగాని!
ఈవార్తచే వ్యాకులపడునంతటి తెలివిగలిగేయీడు వచ్చెనా మన
జానకికి. అటులయిన నిజముగా నామెయంగములు మంగళాచార
ముల సందెపుచ్చుకొని యౌవనమున కుబలాటపడుచున్నవనిన
మాటే!

క:—తాతా! కాదామఱి! సిగ్గువిడిచి పకసంగతిజెప్తా విను నాకూ
యింతకుముందే తెలిసింది. ఆకళ్యాణి,

చ॥ ప్రియసఖులైనబాలికలు వేడ్కకు నర్థమెఱుంగలేమి, “నీ
రెయి మనబొమ్మలాల్లగలు ప్రీతి శయించెద రొక్కశయ్య నా
యయము గనంగర” మ్మనఁగ నాయన దూయన దేమొకాని ని
శ్చయముగఁ జెక్కిళుల్పులక సందడిఁ దొట్రిలసాగ బిట్టుగన్॥ 5

కం:—(సంతోషముతో) ఇంతకాలము బ్రతికియున్నందుకు నీకై దేహ
యౌవనదశంజూచి సంతసించుటకైగా (నవ్వి) తరువాత!

క:—తరువాత ముద్దరాండ్రగునబ్బాలికలు మఱిమఱినిర్బంధిస్తే మొదట
సిగ్గుపడ్డందుకే మఱలసిగ్గుపడింది!

కం:—(నవ్వి, కుతుకంతో) పిల్లా! ఈయీడనంగా బాల్యయౌవనసంధి
కాదటే! అందుకని,

క॥ మూడవకన్గవ కలయ
న్నాడనిషాద్గుణ్యకళ నిగూఢుఁ డనంగుం
డీడేఱుఁ దనదుమనము
న్నాడ నమ్మలేనిముగుదకొమిరెల మదులన్॥ 6

క:—ఆర్య! మీవెప్పుడు శుభరహస్యాలేగా! అందఱి అనుభవాలకు
సూటిగాకూడా వుంటై.

కం:—పిల్లా!

మ॥ ఉబుకుఁగ్రొమ్మతతోడ నంగముల నెన్నోబింకము ల్రేగ న
య్యబలాటంబులకుప్ప పోకుచయుగం బుబ్బూతలూఁప న్గగా
గుబిగా, నవ్రత దార్ఢ్యము న్దెలిలుగా గొండ్లి న్నసింపూనఁ దో
సబుసల్వాఱు వయస్యమేళ్రసము మించ న్వేల్బసం బున్న దే॥ 7

క:—(నవ్వి) సరేకాని. మీరువిన్న దేంలేదు. నేనుచెప్పిందేంలేదు. ఏం!

కం:— ఇప్పటికిఁగూడ నీసంగతి మహారాజుగారికి తెలిసియుండదనియా నీయూహ? తెలిసియేయున్న నీయీప్రార్థనమునకుఁ బ్రయోజన మేమి?

క:—వీఁడియూసమండ! రావణుఁడా! దేవిని పెండ్లాడ్డం?

కం:—(నవ్వి)

గీ॥ ప్రళయబలశాలికైనను బ్రాణగొడ్డ
మగుచు నలికాక్షుకార్ముకం బద్దుకలుగు
నిట్టిమిథిలేశతనయను జెట్టఁబట్టఁ
నెట్టిత్రైలోక్యవిజయియు నెంతవాఁడు!॥ 8

ఉత్తమక్షత్రియుం డగునీవిదేహరాజు దనకంటెను బలవంతముం డినను దనప్రతిజ్ఞను మార్చుకొనువాఁడు కాఁజాలఁడు. ఇది కేవల మసంభవము.

క:—అదల్లే కావాలె మీ నోటివాక్యాన్న. ఇప్పు డారాములక్ష్మణు లెందున్నారో?

కం:—ఆదేవాలయపుతిన్నె మీదనే,

క॥ మును లగుజనకుశతానం
దుని విశ్వామిత్రుఁ గొల్వ దారకొని "కానుమీ
నను నను" నను మోక్షస్వ
ర్గనిరూఢిని జ్ఞానకర్మరతి నిల్తు రదే॥ 9

మనము వచ్చి చాలసేపైనది. కన్యాంతఃపురమున కరుగుదము

పెద. (ఇరువురునిష్క్రమము)

ఇదిమిశ్రవిష్కంభము

రంగము—జనకుని దేవిడి.

ప్రవేశము:—జనకుఁడు, శతానందుఁడు, విశ్వామిత్రుఁడు, రామలక్ష్మణులు.

జ:—(సంతోషముగ) విశ్వామిత్రభగవానుఁడా!

క॥ భవదాగమనానందం
బవశ్య మగుపడనియల్లు సగుపఱచుచు మా
దివులు న్వడల్చి కడును
త్సనమై సుదినం బొనర్చితి న్నే డనఘా!॥ 10

మఱియు,

ఆ॥ అద్దిరా! ప్రదక్షిణ ర్చిర్వితానుఁడై
కొను హావిస్సు లగ్ని జనపదముల,
నాంగిరసుని స్రుక్కునలయదు శాంతిక
పౌష్టికముల, నీప్రభ ల్వెలుంగ॥ 11

వి:—మిత్రమా! సీరధ్వజా! చాలకాలమునుండియే నీయీజనపదములు శాంతములుఁ బుష్టములు నగుట నేనెఱుఁగనిదియా?

గీ॥ బ్రహ్మమీమాంసలోనితత్త్వం బెఱుంగు
నీవెకా దండధారివిగా వెలసెదు,
ఆంగిరసుని ప్రపౌత్త్రుఁడు నంతఘటకుఁ
డీశతానందుఁడే పురోహితుఁడు కాదె॥ 12

(నవ్వుచు) అల్లుఁడు దొరుకునా యనునాందోళన మొక్కటియే మాసాయమముం గోరుచు మిగిలియున్నది. కాకున్నను, నీబోంట్లకు దుఃఖసంతోషములన లోకసంగ్రహార్థమే కదా!

ఆ॥ అల్లతైత్తిరీయయాజుషంబుల మూర్తి
మంతములుగఁ బలుకుమంత యెవ్వఁ
డట్టియాజ్ఞవల్క్యుఁ డగుఁగాదె వేదాంత
సారమెల్ల నీకునూఱిపోసె!॥ 13

ల:—(రహస్యముగ) అన్నగారూ! "విదేహపతియన సామాన్యుఁడుఁ గాఁడు. ఆతనిచరిత్ర మతిపవిత్రము నపరిమేయము నాశ్చర్యకరము" ననిగురువుగా రెప్పుడుననుచుందురే, ఆయనఘు లీయనయే కాఁబోలు!

రా:-(ప్రమోదానురాగములతో) వత్సా ! వారేవీరోయి ! శతపథము.
లనఁబడువాజసనేయబ్రాహ్మణములలో నధికారిగ ముందు వీరిని
జెప్పి మఱొకరిం జెప్పవలయును. యాజ్ఞవల్క్యభగవానులే వీరికి
శుక్లయజుర్వేదముం గఱపినది. (కొంచెము తేఱిపాఱఁజూచి)

సీ॥ యతులనోడించి, తనగురువైనయాజ్ఞ
వల్క్యునకు వేయిగోవు లర్పణమొనర్చి,
వేవెలుంగుప్రశిష్యుఁడై వెలయునాతి
థేయు మైథిలునకు సేవ సేయువాఁడ॥ 14

జ:-తాము సెలవిచ్చినయన్నింటిలోఁ దమరేసమర్థులు. వేవెలుంగుశిష్యు
లగుయాజ్ఞవల్క్యునొద్దఁ జదువుకొంటి ననుటొక్కటియే నాసకల
యశస్సులకు మేలిపతాక.

వి:-ఓహో ! యోగీశ్వరా !

ఆ॥ ఇంతవాఁడుజనకుఁ డిట్టిఁడుయాజ్ఞ వ
ల్క్యుం డటంచుఁ గవులె కొలువలేరు,
మీప్రవాహనిత్యతాప్రబంధముఁ బాసఁ
గాదె వేయినోళ్ళ వేదచయము॥ 15

శ:-భగవానుఁడా ! ఇట్టివారేకదా ! మూఁడుభువనములలో మహనీయ
మగుమహిమ గలమనీషులు !

జ:-(లజ్జనైనచిఱునగవున) భగవానుఁడా !

క॥ తమనుఁడు లఘుమర్షణాబు
క్షమముగఁ బాపంబు లణఁగలవని బహుకా
లముగా వినవలతును, దుః
ఖమె పెనుచు మదర్థవాదకల్పన మేలా ?॥ 16

ఇఁకఁ దాని దయచేసి మానుఁడు. (లలాటాంజలిం బట్టును.)

వి:-(నవ్వుచు జనకునియంజలిని నదలించుచు) మిత్రమా ! సీరధ్వజా !
చేమోడ్పు లేటికయ్యా ! ఇఁక మే మామాటలనేమొత్తము. సరియా!
శివునివిల్లు నెక్కువెట్టఁగలనేర్పరి యగునల్లునిఁ బడయుటచేఁ బరి
పూర్ణప్రతిజ్ఞుఁడ వౌదువుగాక !

ల:—(అపవారించి) అన్నగారూ! వీర లొకరినొకరు పరస్పరోత్కర్షముల నెన్నుటెంతేనిరమణీయముగ నున్నది. ఈఋషిసంఘ మెంతపావనమైనది!

రా:—సోదరా! నీపలికినదే వాస్తవము.

సీ॥ లోకసంగ్రహానమే యాత్మలోఁ దలంచి
శ్రుతులక్షిలముల నీఋషుల్ స్మృతులొనర్చి
కీర్తిఁగని, రొండొరులమహోత్కృష్టమహిమ
మొండొరులకే సువేద్య మన్యులకుఁ దరమె?॥ 17

జ:—(సంతసముతో) మిక్కిలి యనుగ్రహింపఁబడితిని.

శా॥ ఆసామాగమసారమో! వెలిని లో నౌపాపము ల్వ్రాల్చుబు
గ్వ్యాసంగంబొకొ! యాజుషం బయినమూలార్థంబొ! నా నెందు మే
లై సాక్షాత్కృతిగా ఫలంబు లిడునీయాశీస్సు నాబిడ్డ సం
తోసిల్లన్ పరుఁ డింటె యెందొ కలఁడన్వ్యాఖ్యార్థము న్నేపెడిన్॥ 18

వి:—(వ్యంగ్యమందహాసమున) మిత్రమా! సీరధ్వజా! నిజమే.

మ॥ బహుదుష్ప్రాపముకంటె మిక్కిలియుదుష్ప్రాపం, బిహాముష్మికా
ఘహరం, బధ్యయనంబులేమి శ్రుతుల క్లోఁజూ క్షణాన న్నిలం,
బహహా! లోవెలిపాపహారి, శ్రుతిమాత్రావాప్యమున్, శుద్ధి క
న్వహామున్ శుద్ధిని గూర్చు విప్రునుడి, వహ్వా! తప్ప టున్నే
యెటన్॥ 19

శ:—(తనలో) నిజముగ రామభద్రునే అల్లునిగా నిర్ణయించుకొనియే యీమహాత్ముఁ డీసీరధ్వజుని మాటిమాటికి వ్యంగ్యాలాపములచే భ్రమపెట్టుచున్నాఁడు. కానిమ్ము! ఈయనకనుకూలముగ నే నేమియు నెఱుఁగనట్లుగ నడిగెదను. (విశ్వామిత్రునితో) గరుడకేతనుని శ్రీవత్సకౌస్తుభములవలె నున్నయీకుమారు లిరువు రెవరి బిడ్డలో?

వి:—(తనలో) వత్స! శతానంద బలే! ప్రస్తావనమునకు మంచి త్రోవను గల్పించినావోయి! (ప్రకాశముగ) కుమారా! గౌతమా! వీరిరు పురాకాకుత్స్థకులోద్భవులు!

శ:—(గుర్తించినటుల) ఓహో!

చ॥ సవనపుఁ దీక్ష నంటుకొని యాంఘ్రికమైన స్వతంత్రకీర్తితో
భువి దుగదోయి హోతలకుఁ గొల్వఁగ నిచ్చి, సుతృప్తి సర్వదే
వవరులఁ దృప్తిగా సలిపెఁ బంక్తిరథుం డనురాజమౌళి, వి
ష్ణు వట స్వయంబుగా ఫలమును స్ఫలభోక్తయు నయ్యెఁగాదొకో!

ఏ రింతకు నా దాశరథులని సమాట? రామలక్ష్మణులే కాదూ? తాటకా రాక్షసిని జంపునట్టి మంగళమును సంపాదించు నిమిత్తమై భగవానులగు తమరు వీరిచే దివ్యాస్త్రమంత్ర పారాయణమును జేయించుటయు నందుకు గురుదక్షిణగ వీరు తాటకావదన యాగమును నిరంతరాయముగ రక్షించి మిమ్ము సేవించుచుంటయు వాస్తవము లేగదా!

వి:- కాకేమి.

జ:- (అనురాగబహుమానములతో రామలక్ష్మణులఁ జూచుచుండును)

శ:- మఱి, వీరిలో రాముఁడెవరు లక్ష్మణుఁడెవరు?

వి:- (రాముం జూపుచు) వత్స!

చ॥ రవికులజాతులై వెలయు రాజుల సంతతినీవె వాసుశే
యవృపడఁ బోని మంజువుల స్వచ్ఛపరంపరలోన నల్వురు
ద్భవమును గాంచి, రగ్రజుఁడు తాటక పేరిటి కాళరాత్రి వే
కు వితఁడె రాముఁడయ్యా! చెలఁగు నృకథాంకురమూలకందమై॥ 21

(లక్ష్మణుం జూపుచు) ఇక నీతఁడో! లక్ష్మణుఁడు.

శ:- భగవానుఁడా! ఆవసిష్ఠప్రభావమున నీ రాజవంశ మభివృద్ధి నందుచున్నదన్న మాట.

జ- (నవ్వి) స్వామీ! బాగు! బాగు! తాము మానంటివారితోఁ గలసి మెలసి వినోదముగఁ గ్రీడించుచున్నారు. లేకున్న

మ॥ కొన కౌశిక్రుఁడు "హు" మ్మటం చనమతి న్నూర్ప స్త్రిశంకుండు సి
గ్గునఁ గాటాంచుచు నేతియాహుతిగఁ ద్వాహో(-)ధాగ్ని విశ్వంబుఁ గా
ల్చునో నాఁ డేఁగఁగఁ దాటుచిన న్గవిసి తోస్సుక్షాన్యవృద్ధచాటూ కులక్
మనవిక్ బద్మభవుండె సల్పుటగదా మా నెక్ ద్రిలో కావదల్!॥

అట్టి భగవానులగు తమకా యాగయాజమాన్యమున నన్యుల సంరక్షణము?

శ:- రాజర్షీ! అది సమంజసమే. ఇంక నేమనిన, దీక్షఁగొన్నవారు కోప
గింపరాదు కావుననే రాజులు రక్షణక్రియ కెన్నుకొనఁబడుట.

జ:- (సంతోషమున రామలక్ష్మణులఁ దడవుపలక్షించి రహస్యముగ)
శతానందభగవానుఁడా!

మ॥ పరమాత్మానుభవైకనిష్ఠ చలియింపన్లేదుసూ మున్ను భా
స్కరశిష్యు న్గురుఁ గొల్చువాఁ డయిన, విశ్వామిత్రుఁడే తానె యీ
వరుస న్నాయిలు జేరినాఁడనిన, వహ్వా! యేప్రభావంబొకో!
మఱితోఁ గా సర్వసుఖంబు లీదశరథక్ష్మాపాలు సంతు న్గనన్॥ 23

శ:- ఓ రాజర్షిశేఖరా! విదేహాధిపా! అటులనే కనుపడుచున్నది. నాకుఁ
గూడ నీరాజపుత్త్రిద్వయదర్శనమున సీతోర్మిళలు మనసునకుఁదగిలి
యచటినుండి తొలఁగుటయే లేదు.

జ:- (విశ్వామిత్రునితోఁ భగవానుఁడా!

క॥ ఈనయనుబింకము మనో
జ్ఞానయనముఁ బొందు వీరమద్భుత మగుగా
ధావిపులాంకూరంబట
ఈవీరులఁ గనుటఁ గృతిన యేననుకొందున్॥ 24

వి:- (చెప్పుడు నగవున) సీరధ్వజా! ఎటులు కృతార్థుఁడవో నీమనసునే
తెలిచి యడిగికొనుము.

జ:- (విచారముతో)

చ॥ రవియట, సర్వతేజములరాజట వీరలవంశకర్త! బ్ర
హ్మవిదుఁ డరుంధతీప్రియుఁడె యాచార్యుట వీరల ధర్మనిర్ణయ
ప్రవరుఁడు! నచ్చె నీమనువు త్వన్మది నామదినైన; నేమిసే
యవలయు శుల్కసేతు వొకఁ డడ్డము దారుణమై చెలంగెడిన్॥ 25

రా:- (రహస్యమున) మనకథల నేటికో తడవుచున్నారు?

వి:- (నవ్వుచు) శుల్కమనునది యొక్కటియే యంతరాయమైనచో
నదియెంతమాత్రపుదిలెమ్ము!

జ:- (ఖేదముతో వితర్కించి యపవారించి) శతానందభగవానుఁడా!

చ॥ పరమమునీంద్రుఁ డీజనకుపట్టికరగ్రహణంబు బదెంతోడు
ష్కరతరమూల్యసాధ్య మనుసంగతి సర్వముఁ దాను రూఢిగా

నెఱిఁగియెఱింగి తెలికగ నిట్లువచించెడిభావ మేమియో
గుఱుతిడలేక నామనము కుమ్మరసారె యసంభ్రమించెడిన్ ॥ 26.

అదియుంగాక విచారింపఁగా

గీ॥ స్థాణు వంతటివాఁడు హస్తమునఁ దాల్చు
దీని నెక్కిడు టంతపైఁబైనిగలదె !
యేనొనర్చినప్రతిన నేనేనిరంధ్ర
మొనరునే సాకుతోఁ దప్పుకొనెడిరీతి !॥ 27

శ:- పాపము శాంతించుఁగాక! శాంతించుఁగాక !

గీ॥ హరునివిల్లు దుర్లంఘుహా టదినిజంబు
నీప్రతిన మార్చరామియు న్నిశ్చయంబు
అయిన, రాఘవశిశుసహజానుభావ
దీప్తియు గభీరతయుఁ దేటతెల్లమొకద!॥ 28

జ:- (విశ్వామిత్రునితో) కౌశికభగవానుఁడా! ఎంతవితర్కించుకొనియు నీవాక్కుల కర్థ మెఱుంగలేకున్నాఁడ!

వి:- (నవ్వుచు) అయినచోఁ జంద్రకిరీటుకార్ముకరాజమును జూపెట్టుము. రామభద్రుఁడే వలయునర్థమును వివరింపఁగలఁడు.

రా:- (సంతోషమునఁ దనలోఁగాం తెమకోర్కులతో నన్ను నే నెట్లు వినోదపెట్టుకొనుచుంటిని! నాకుతుకముల దీర్చుకొనఁగనే గురుండైశ్వరమగు కార్ముకముంచెమ్మనుచున్నవాఁడు. (జనకునిజూచి విమర్శతోఁ దనలో)

గీ॥ బాలునకు నింతపని యసంభావ్యమనుఁడా!
గట్టినమ్మిక మునినుడి న్గలుగుననుఁడా!
తనదుమది నెన్ను నిజమ యీధరణివిభుఁడు!
ఏమనునో యంచు బెదరు నాహృదయ మిపుడు॥ 29

జ:- (ఇంచుకయోచించి) నిట్టూర్పుతో) భగవానుఁడా! తమంతటివారి ప్రాపు దొరకునదృష్టమును మైథిలి నీరఘురాజకుమారున కొకప్పటికైన నీఁగలుగునదృష్టము మావంటివారి కేనాఁ గల్గును? అట్టిచరితార్థత మాకుండునా

రా:- (సిగ్గుపడును)

జః— (శివుని విల్లువంకఁ జూచుచు)

చ॥ తనభువనావనవ్రతవిధానము నిండ్రిధనుస్సదేమహా
జనపతికార్ముకంబుల కొసంగి తుది న్నొక్కఁడయ్యె నట్టితేం
డ్లును, ముడివింటి దీనిఁగని, లోఁగడఁ గల్గిన జ్యాకిణాంకమో
హానమృగనాభిసౌరభితహస్తములున్ వృథగాఁ దొలంగరే!॥ 30

విః— మిత్రమా! మహాపుణ్యరాశివగునిన్ను నీవే యవమానించు కొందువా?

ఉ॥ అంతయుఁ గూర్పఁగాఁ గలుగునంతటిదేసుమి నీదుభాగ్య, మా
వింతలశోభనంబులకుఁ బ్రేక్షకు లౌదుము మేము, భూమి న
త్యంతము నుంద్రదు సర్వభువనాభయదానసమర్థధారుణీ
కాంతులు, రామభద్రులసఁగా దగువారొకొ వార లందఱున్॥ 31

లః— (తనలో) నే ననవలయు ననుకొనినది గురువుగారే సెలవిచ్చిరి.

జః— భగవానుఁడా! మణిమంత్రౌషధాదులందువలెనే యీరఘురాజకుమారులందుఁగూడ నచింత్యప్రభావమున్నదనినమాట. ఈసంగతి వినుఁడు.

చ॥ దివిజులశక్తు లన్నిటినిదీసి విరించి సృజించెఁ, బార్వతీ
ధవుఁడె సమాదరించె, హరి దాన శరంబు, ఫణీంద్రుఁ డల్లె, యీ
భువనము లన్నియుం గెలుచుప్రోడ, పురంబులుమూడె లక్ష్య, మ
ట్టివిలు మహాద్భుతంబును గడిందికి నేనిఁ గడిందిచేసుమా॥ 32

శః— ఇట్టు లీపినాకధనుర్విశేషతల నెన్నుకొను టెంతసేపని? విశ్వామిత్రభగవానులనే విశ్వసించి గౌరవింతము. అదికాకున్నను రామభద్రున కశక్య మగుపని యొకటికలదా!

శా॥ ఏదో రాక్షసకోటిహోమ మని యెం డేర్పాటుగాఁబూని, క్రి
వ్యాదిం దాటక నాదిమేంధనముగా నాసామిధేనీప్రతా
పాదాయంబునఁ బొల్చె బాలకుల యల్పప్రౌఢబాణాలనే,
కాదే స్పష్టము రావణుం గెలుచు నీకం దంచు నిద్దానిచేం॥ 33

[ప్రవేశము:— తెరప్రక్కఁగాఁ దొంగిచూచుచు నొకపురుషుఁడు.]

పుః— దేవా! దశాననపురోహితుఁ డగుశౌష్కలుఁడు రాజుగారిం జూడఁ గోరుచున్నాఁడు!

శ:- (ఉద్వేగముతో) ఆఁ!...రానిమ్ము! (పురుషుఁడు-నిష్క్రమము)

రా — (వ్యథతో రహస్యముగ) తమ్ముఁడా! లక్ష్మణా! ఈరాక్షసరాజ్య కామారికార్ముకరాజపరిచర్యామహోత్సవమున కంతరాయమయ్యెనే!

ల:- ఉత్సవ మొక్కదానికే కాదనుకుందును. (నవ్వును)

రా — (ప్రేమయుతరోషహాసములతోఁ గ్రీగంటఁ జూచును)

శా:- (ప్రవేశించి, అందఱఁ బ్రత్యేకముగఁ జూచి తనలో) జనకశతానందులతో విశ్వామునకేకాక మాకును శత్రువగువిశ్వామిత్రుఁ డీఁదుండు లేలచెప్పుమా! (యోజించి) ఉన్న నేమగు నుండనిమ్మా హాతకుని! (చేయిదక్షిణమునకుఁజూపి) ఈ క్షత్రియబ్రహ్మచారు లిరువు రెవ్వరో!

గీ॥ మౌంజి దండంబు మొదలైనవ్యంజనములఁ
దోలఁకుశాంతరసం బొక్కదోహదముగ
వెలయ విల్లంబుల న్బొల్చు వీరరసము
గిలుపుచున్నారు పుణ్యలక్ష్మీకరుచుల!॥ 34

ఈబాలకు లిద్దఱు సహజోద్రగులుగ నున్నవారే!

గీ॥ ఋగ్యజుస్సామముల మూటికే వమూర్తి
మంతములుగాఁగ వెలుఁగొందుమంత్రవిధుల
నయ్యథర్వాగమంబొకో! యనఁగ వీరి
ముగురిచెంగట నుడివిమాన్మ తేజముల వసింత్రు॥ 35

(విమర్శించుకొని) నిశ్చయముగా లక్ష్మణద్వితీయుఁ డగురామహాతకుఁడే ఐయ్యుండవలయు! విశ్వామిత్రుననుసరించి యీమిథిలం బ్రవేశించియుందురు. (క్రోధశోకములతో) అయ్యో! బిడ్డా సుకేతుకుమారీ! తాటకా! ఇట్టిమానిసినిసుఁగులచేతిలోనా నీ శ దైవదుర్విపాకము! అనరణ్యవంశజాతుఁ డగుసీక్షత్రియబ్రహ్మచారి యింత యొడలెఱుంగనిశివమా! ఎంతకష్ట మెంతకష్టము!

ఉ॥ కౌశికయాగబాంధవుఁడుగాఁ జనుదెంచియు వీరసుందరై
త్యేశకుమారరక్తమధుతృప్తి మదించుశరాళిచే దురా
వేశము నొంది, భ్రష్టసువివేకత నాఁడు దశాస్యవంశపా

కానిమ్ము ? ఇతనిభుజబలపరాక్రమములు చూతుముగాక (సవిూపించి (ప్రకాశముగ) జనకమిత్రులండఱుం గుశలముకద ?

జ:—రావణపురోహితులకు స్వాగతము! ఇట నాసీను లగుదురుగాత!

శ:—(కూరుచుండుదురు)

జ:—ఏమి! మీరావణరాజునకుఁ గుశలమా? ఏలకాదులే!

గీ॥ అయ్యధర్మాగమోపాయహానదక్షు
లయినతాదృశు లెందఱో అండెసంగి
యెట్టియాపదనే న్నట్టుపెట్టుచుండ
నతఁడు కుశలమ యనివేఱ యడుగనేల?॥ 57

శౌ:—(నవ్వి) మహాశ్రోత్రియా! సీరధ్వజా! ఆతనికేనా ఆపదలు? మేమా వానినిగాపుట? కాపురే! తనభుజదండములను మదపు టేనుంగులచేతఁజట్టుకొనఁబడినవక్షస్థల మనుసౌధముననురక్షితముగ నున్నత్రిభువనలక్ష్మీమహాంతఃపురమున వేంచేసియుండు నాలంకా నాథున కెట్టియాపద ముట్టఁగలదు? ఇటువినుము!

ఉ॥ భీతిలి పాఱుచోనయిన వీపుఁగను ల్కఁడువిచ్చి యేనిచే
ష్టాతతి నాజి వేగనులసామి కను న్దనమౌళి నున్నటుల్!
పాతు నగల్చి వెండిమల పైకెపఁ డింతనె యెత్తె నాగలో
కాతతజైత్రయాత్ర కన! నట్టిరు ముట్టునె యెట్టియాపదల్?॥ 38

ల:—(కోపముతో) (రహస్యముగ) అన్నగారూ! వాలిచేతను వేచేతుల హైహయరాజపకాళిచేతను నాశమొందింపఁబడిన శౌర్యసారము గలరావణుఁ బ్రశంసింతురేల?

రా:—తమ్ముగుఱ్ఱా! అట్లనరాదు! తాదృశు లందఱుం గొప్పవారే సుమా! ఏమనిన?

ఉ॥ ఆతనియుద్ధసుస్థిరతయంతును వాలియె, కార్తవీర్యభూ
జేతయె కాంచిరన్నఁ గడునిష్ఠుర మాతనిమూపు పెంపువి
ఖ్యాతి! సరిల్న గొంతు నఱుకఁ దరిఁ జిందిన యెముమ్నెతుంపులన్
బీతి స్వకేభచర్మమున వే మృదుఁడే తోలఁగించు టెన్నరే?॥ 39

మ॥ కలనన్ వాసవుఘోరవజ్రమును మొక్కల్లోవన భంగించి, మొ
క్కలుఁడై మూఁడుజగాల రావణుఁడు, స్వర్గం బేలుచున్నాఁడు! చం
చలయై యెప్డు భ్రమియించు శ్రీలలనకున్ స్వాస్థ్యంబు నాత్మీయశా
హులతా కేళివనంబున గ్కాలిపినాఁడో హాహా! సామాన్యుఁడే!

శతా:—(శౌష్కలునితో) విప్రుఁడా! నిజముగ సింతగట్టివాఁడే మీ రాక్షసరాజు!

శౌ:—జనకరాజర్షీ!

మ॥ భుజకండూతిని గోసి ఖాల్చినశిరంబు ల్తుష్టిఁ బ్రత్యక్షమౌ
గజచర్మాంబరు సత్కృప న్మెలిచి వేడ్కన్ గోర్కి యాచింప ల
జ్జజనింపన్ దమలోన "నీవడుగు! మజ్జా! నీవె! నీ"వంచుఁ గో
రె, జగజ్జాణతనాన! నట్టిఁడు దశగ్రీవుం డెటుల్చెప్పనే?॥ 41

గీ। అట్టియాతం డయోనిజయైనకన్య
నీశతానందగుప్తి నీయింటఁ బెరుఁగు
దానిని వరించి యాచింపఁబూని యిటకుఁ
బయన మొనరించి న న్నిట్లు పనిచినాఁడు! ॥ 42

వి:—మిత్రమా! సీరధ్వజా! చూడుము! చూడుము!! శివునివిల్లు నెప్పుడు చూతునా యనునుల్లాసముతో నాకులితమనమున నున్నట్టు లున్నాఁడీ రామభద్రుఁడు!

జ:—(నగి)

గీ॥ ఏల? భగవానుఁడా! మీర లిటులు మాటి
మాటి కేరక పలికినమాట పలుక?
నీవిదేహాలు నిక్ష్వాకులేని నెపుడు
మీ విధేయులె కాపుట మీ రెఱుఁగరె?॥ 42

యికుశధ్వజా! మే మాకసమునా అడుగుచుంటిమి? లేకున్న నీదో యపరిహార్యమని యెఱిఁగియు నేల ప్రతివచనము నీయవు?

ఉ॥ ఎవ్వనికో యొకయ్యకిడ నేవలయున్గద కన్య! నట్టిదోఁ
జివ్వ, భుజాబలోద్ధతి వశీకృతలోకుఁడు రావణుండె ని
న్నివ్విధి వేడ మాఘగతి నేటికి జూతు? మరీచిముఖ్యులం
దెవ్వగ సాత్త్వికుండె నను నెన్నక గోష్ఠుల నీకుఁ గల్గెనో?॥ 43

శ:—బ్రాహ్మణుఁడా! మేము చాలకాలము క్రిందటనే ప్రతివచనము నిచ్చియుంటిమి.

శా:—ఏమీ! రాజపుత్త్రిని సమర్పించుట కా కింకెట్టి దా ప్రతివచనము?

శ:— క॥ హరువి ల్లెక్కిడి మము నె
న్వాని సంతోషింపఁజేయువారలా, కననా
దును వారె బహుమతిగ నీ
ధరణీసుత మైథిలిని యథార్థముగాఁగన॥ 44

శా:—హర! హర! పాపము శాంతించుఁగాత! శాంతించుఁగాత!
మీవంటివారుఁగూడ నిట్టిచుక్షరములనా ఉచ్చరించుట? ఔరా!

చ॥ ఎవరికరాగ్రము ల్పతము నెత్తి కుబేరగిరిని గళోక్తిగాఁ
గ వెస గడించెనో కులిశకంఠళిసామ్యదృఢత్వకీర్తి! నా
ప్రవరమహేశ్వరుం డయినరావణుఁ డేడ? ననార్య మీదృశం
బవుపనిఁ జేయుటేడ? వినినంతనె మానస మోకిలించెడిని॥ 45

శ:—(నవ్వి) బ్రాహ్మణా!
గీ॥ ఉత్తమక్షత్రియత జన్మమెత్తినాఁడు
ప్రతినఁ దప్పడు జనకాధిరాజితండు
ఎక్కిడఁడుకాదె దశకంఠుఁ డీధనుస్సు?
నెఱుఁగఁగాలేవె? మూఁజవాబేమొ నీవు! 46

శా:—(హసించుచు)
సీ॥ అంగిరసుఁడును మఱిపులస్త్యమునికూడ
నబ్జసంభవుపుత్త్రులైనందున, కహ
అంగిరసుఁడవు పౌలస్త్యుఁ డగుదశాస్యు
నందు విడవైతి జ్ఞాతివైరానురక్తి॥ 47

(రోషమున)
సీ॥ ఈదశాననుఁడేమొ మాహేశ్వరుండె!
ఇతరనృపు లెంచఁ గడుక్షుద్రులే ధరిత్రి!
నీపినాకం... కాకిడుటేమొ శుల్క!
మయ్యయో! సీతగతియేమియౌనొ యింక?॥ 48

శ:-(రోషంపువ్యథతో) బ్రాహ్మణా! ఈరీతిగా నీతనుస్సు నీచే వినయ
ప్రబంధంబు పాటింపం జేయుచున్నదా! పాప మిప్పు డిప్పుడే యీ
మీఁదశకంఠుఁడు వీరమాహేశ్వరుం డయ్యెనేమి?

గీ॥ శంభునకు విల్లు సండయూ శైల మెత్తఁ
గుతుకమున మూఁపు లెగిరించుకొనియె మున్ను!
ధనువు నెక్కిడవలసివచ్చిన దశాస్యుఁ
డౌర! వీరమాహేశ్వరుం డయ్యె నేఁడు॥ 50

(శౌష్కలుఁడు తక్కనెల్లరు నగుదురు)

శ:—(రోషమునుమాటుచు) రామభద్రా! రామభద్రా!

గీ॥ ఈశు ముంజేతిభూతి వహించు నారి
కలుగు నీచాప మెక్కిడ నగుఁగు మింక!
వీరగర్వితుల మొగాల వెలయుఁగాత!
వారి జ్యాకిణకాళిమాగౌరవంబె!॥ 51

శౌ:—(క్రోధముతో) ఓరీ! శతానంద! ఒడలుతెలియకుచున్నవా యేమి?
నాముందఱనే మహారాజకుపౌలస్త్యుని ధిక్కరించుచున్నాఁడవు!
లేకున్న, మాణిక్యమును బరిత్యజించి మసిరాతిని బరిగ్రహించు
నటుల రావణునవమానించి మానిసిననుఁగునం దనురాగముం జూపవా!
నీతల్లి యహల్య మాన్యలలో నుత్తముఁడగుగౌతముం ద్యజించి
తాబెళ్ళంతటి వేగన్నులయింద్రు నంటుగొనినటుల.

శ:—ఓరీ! నాయెదుటనే యేమనియెదవు!

వి:— (ప్రణయరోషముతో) వత్స! శతానంద! పనికిమాలినజగడము
లెందులకోయి? మానుము! దశగ్రీవోపాధ్యాయుఁడైన శౌష్క
లుఁడు మనకతిథికదా! (వ్యథనొందు రామలక్ష్మణులం జూచి)
వత్స! రామభద్ర! జనకపురోహితుఁడు నిన్ను ధనుస్సున్నయింటి
కేగ ననుమతించెఁగదా!

రా:— గురునానతిచొప్పుననే యరిగెదను! (వినయలజ్జాకౌతుకములతో
లక్ష్మణయుక్తుఁడై యేగును)

శౌ:— రాజర్షి! సీరధ్వజా! నీవెంతధన్యుఁడవు! తొల్లి పరమేశ్వరపరి
చర్యకై తొమ్మిదితలలు నఱకఁబడఁగా

ఉ॥ ఇట్టిమహాద్భుతం బయినయాపరిచర్యకు దీటుగాఁగ నే
నెట్టివరంబు నిత్తు ననుయీశ్వరుమోమున విస్మయంబు గ
న్పట్టినఁ జూచి దాని నుడువఁ భువనత్రయిమాత్రమే వరం
బట్టులు కోర నేనిదశమాస్యము నిన్నదె కోరు జానకీ!॥ 52

శ:— (లేచి తెరవైపుఁజూచి) (హర్షాద్భుతములతో తమ రెల్ల రటు
చూడవలయు!

చ॥ ఆలజగదేకధన్వి యగునాభగవచ్ఛివమూర్తి కల్లయై
నిలచి యహీశ్వరుండు, తెగ నిండునలాగినఁ గర్ణభూషయై
తోలఁపఁగఁ గంకణంబయి ప్రతోషము మున్నమకూర్చియుండఁడే!

జ:- (ఉత్సేకమున)
భళిర! కకుత్థ్సుఁ డెక్కుడిడి భార్గవదేశికచావ మయ్యహా॥ 53

[తెరలో-కలకలము-అందఱుం గలవరమునఁ జూతురు]
(మఱలఁ దెరలో)

చ॥ అలశివు సప్తమూర్తు లొకటై కదియుంబడె, నష్టది క్కతుల్
పలపలమ్రోఁగె, నల్వచెవుల న్గడుగింగురు సోఁకె, నెన్మిదా
కులగిరు లయ్యెను, గ్గురగకోటికులాష్టక మత్తు లాఱె, దో
ర్బలరఘురామకర్షితపురాతనకార్ముకభేదనధ్వనిఁ॥ 54

జ:—(హర్షవిషాదాద్భుతములతో) అహా! విఱిగినదికూడ!
శ;—

ఉ॥ సీతకుఁ బెండ్లికై ద్విజులు చెప్పెడియాజుషమంత్రనాదమో!
నాతులు పాసు శోభననినాదపరంపరితోరుగానమొ
కో! తతవైరినాశ మొనఁగూర్చు నుపశ్రుతిపెంపొ! మింటసం
పాతిలె రామభగ్నశివభవ్యశరాసనవజ్రరావముల్!॥ 55

శౌ:—(విషాదాద్భుతములతోఁ దనలో) అహా! ఈరాచమిణుగురుపురు
వన్నిట సమర్థమెనదిగ నున్నదే!

జ:—(సంతోషమున వి:-పాదముల(వ్రాలి) భగవానుఁడా! గాధినందనా!

క॥ కొన్నాఁడు, రాముఁ డాత్మగు
ణోన్నతినే జగ మెఱుంగ నుర్వీతనయన్

గన్నియ నాయూర్మిళ ల
క్ష్మణునకు నేధారవిడుతు మాకులసీతికిన్॥ 56

వి:—(నవ్వుచు) మిత్రమా! సీరధ్వజా! నీకట్లభిరుచియైనా అట్లు తే
చేయుదుపుగాత!

శ:—(జనకుచెవి నేదియో చెప్పి) కౌశికభగవానుఁడా! చంద్రశేఖరు
విల్లు నెక్కిడినసంగతిని మొదటఁజెప్పిననా కేమిబహుమానమో?

వి:—(నవ్వి) వత్సా! కోరుకొను మడ్డమేమి?

శ:—స్వామీ! కుశధ్వజునికూతుం డ్రగుమాండవీశ్రుతకీర్తులకొఱకు
.. భరతశత్రుఘ్నుల నడుగుచున్నాఁడను!

వి:—(శతానందు చేతినిగ్రహించి నవ్వుచు) అంతయు మనచేతనే
కావింపఁబడవలసినదేగదా! ధశరథు రావింపుఁడు!

జ:—అటులయిన భగవానులగునాంగిరసులు కోసలేశ్వరులఁ గొనివచ్చు
టకుఁ బ్రియసుహృదు నంపఁగలరు!

వి:—ఆప్రికారమే కానిండు!

శ:—(లేచి) భగవానుఁడా! ఇంకఁజెప్పవలసిన దేమియుంటును?

వి:—అన్నియు నీకుఁ దెలియనే తెలియునులే పద! (శతానందుఁడు వెళ్లును.)

వి:—(సంతోషముగుపడఁ దనలో)

మ॥ శివువింటి న్విదళించి విక్రమము వాసిన్ బొల్చి పూర్ణప్రతి
జ్ఞు విదేహాధిపుఁ జేసె రాఘవుఁడు, నాకున్ జూడనౌ నింక రా
ఘవనైదేహసుహృత్కులాల కగుమాంగళ్యోరువైవాహికో
త్సవముల్, నేఁటికి నాదుదీవెనలు పూజ్యశ్రీలంతోఁ బండెఁగా!॥ 57

శ:—(విన్న బాటురోషమున నెలనవ్వుస) మనుజునకుఁ బేరుఁదెప్పింపఁ
గలిగినది విద్వాంసులసంసర్గమే కాని కేవలవయస్సే కాదుసుమా!
అదృష్టవశమున సంప్రాప్తయగుసీకన్యను బెండ్లియాడఁ గోరి వచ్చిన
పులస్త్యకులసంభూతు నదలుకొనుటలో వయోవృద్ధుడయ్యుఁ బిల్ల
తనఁపుమందప్రజ్ఞనే వ్యవహరించితివే! (విశ్వామిత్రునితో) ఓ
ఋషీ! కౌశికా! ఇప్పటికైన నంతగామించిపోయిన దేమియు లేదు.
తాటకావధచే నీవు లంకాపతి కొనర్చినయపరాధము దీర్చుకొన
నిదియే మిక్కిలి మంచియదను!

జ:—(అసడ్డచేసి) భగవానుఁడా! రమ్ము! స్వయముగ రామభద్రుదరి కేగి వాని వదనచంద్రచంద్రికాప్రవాహమువ దోంగవిల్నేర్పరుల మూలమున నైనసీతావిషయకప్రార్థనముల నింతవఱకు వినుచుండ మఱఁగి దుఃఖిత మగునామానసమును జల్లఁబఱచుకొనియెదను. చండకరువేడికిరణములచే వాడిపోయినకైరవాకరమునకుఁ జల్లని చందమామవెన్నెలకాక మఱొకమందు కలదా? (లేచి పరిక్రమించుచుండ)

శ:—(విచారముననాకసముఁజూచుచు) అయ్యో! తపస్వినివగునో సీతా! పౌలస్త్యునంతవాఁడు ప్రార్థించినను వినక మీనమేషముల నెన్నుచు నిన్ను హింసింపఁజూచుచున్నారుకదా!

ఆ॥ వె॥ భూమి ప్రక్కలించి పుట్టితివేచూడు
మస్వతంత్రవైతి! వఖిలభువన
విజయలక్ష్మికెలన వెలయ సపత్నిగా
సలుపుస్వజన మెవరుఁ గలుగరైరి॥ 58

(రోషముతోజనకునింగూర్చి)

ఉ॥ ఏరిపరాక్రమంబు వచియించుఁ బురాణములెల్ల నట్టియిం
ద్రారి భుజధ్వజాశనిభయాన మదం బఱు దేవహస్తిపై
జేరులుగాఁగ నెప్పుడు వసించుమధువ్రతపాళి చింద నా
వారణ మన్నియేనుఁగులపాటిదె యయ్యోఁగదా గతోన్నతిఁ॥ 59

అట్టిరావణభుజాస్తంభము లుంటుండఁగనే, ఓజనకరాజా!

క॥ అంధవృధాసజ్జనసం
బంధపరత సంభవించె వంచన నీ, కే
రంథిని నీవెసఁగిన దశ
కంధరహస్తగత సీత కాఁగలదుసుమీ॥ 60


(సాక్షేపముగఁదెరవంకఁజూచి)

శా॥ చేరంబాఱుచుఁ జుట్టు నచ్చరలె చేఁజే పీవఁ దద్వాయుభం
గారూఢి న్నిజబాహుదివ్యపరుషవ్యాపారసౌగంధ్యము

లక్ష్మిం బొల్చుదశాస్యుఁడే స్వయము కామించె న్నమీ ! జానకీ !
ఓరీ ! రాముఁడ : పెండ్లియాడఁగలవే మో ! మాను మీపూనిక !

(వితర్కించుకొని తనలో) ఓహో ! ఈవిషయము మిగులగొప్పదిగ పరిణమించినది. కావున మంత్రియగుమాల్యవంతునితోఁగూడ సంప్రతించుకొని వారినింగూడఁ బురస్కరించుకొని లంకేశ్వరునకు విన్నవించుకొనవలసియున్నది. (నిష్క్రమము)

ఇది మూఁడవయంకము.



శ్రీమదనర్ఘరాఘవము



నాల్గవయంకము.

మిశ్రవిష్కంభము

రంగము - లంకాపురి, మాల్యవద్భవనము.

మాల్యవంతుఁడు—(ప్రవేశించి ఆవులింతతోఁ గన్నులఁదుడుచుకొనుచు) అరే! రాత్రి యప్పుడే తెల్లవాఱినట్లే యున్నదే!

చ॥ రవివెలుఁగించుకించుకగ రానదె వెన్నెల మాయసాగెఁ, గో
కవితతి కాఁపురాల నెడకం దఱ దిక్కులు తెల్వినొందెడిన్;
దవిలినభీతి యిప్పటికిఁ దగ్గమిఁ గాకులు గూటికొమ్మపై
చివరలనుండి "కా"వనియుఁ జేడ్పడు వీనిడి మాఱుకూయికిన్॥ 1

మఱియు,

చ॥ వలపున దిక్తతిప్రియుఁడు వానకసజ్జిక యైనప్రాక్సతిన్
గలిసెడివేళ యంచు నినకాంతముల న్పొగలూఱఁజేయువె
ల్గులు, నిశ భోగనిద్రలిడు లోకనిరంకుశసౌఖ్యము న్క్రమా
కలనగఁ గోకులన్ గుముదకాంతలఁ దాఁచెడిబో నిధానతన్॥ 2

(అన్నివైపులం జూచి, సంతోషముతో) ఔరా! దశవదను భుజార్గళముల నిరంతరపరిపాలనమునగదా పౌరుల యీనిర్భరామోదసంభృతసంభోగపారవశ్యము!

చ॥ రవి తనవెల్గుకొన్నినల రాత్రితమంబును దూర్పునుండి మా
న్పువరుస వెల్లడించెడి మనోభవకేళివిలాసగేహము,
ల్నవరతి కందుఁ జేరఁజనునారులు నాధుల జొమ్మటిమ్మల
ద్దవులు స్వపత్రభంగరచన ల్తమకొంగుల దీర్తు రల్లదే!॥ 3

మఱియు,

చ॥ మృదునలినీవను ల్తెలుచు మేలివిదూషకుఁ డైనభానుఁ డి
ట్లుదితుఁడు గాఁగ నాయకుల యుబ్బులఁజొమ్ములఁ దారుమారుగాఁ

బొదలు నిజాంగనక్రకదళము ల్కానుచుండెడి యుత్పలాక్షు లా
ముదితలచన్నులందు దళము ల్గానెడి న్పులక ల్గారింబోరికా॥ 4

ఇదిగో! ఈవైపున-

క॥ ప్రియునిల్లు వదలి తమచెయి
చెయికలుపున నిండ్ల కరుగుచెలిగమి కడునొ
త్తయి పులకలు గంట్లుండని
మెయిఁ గ్రిమ్మ రహస్యకథల మేలమెగపుఁగా॥ 5

మఱియూదిక్కునఁనో! -

ఉ॥ కాఁదగుఁ గొర్రి త్తశోభనపుఁగాంత, "రహఃకథఁ జిత్రిమేమి టే?"
నాఁ దననెచ్చెలుల్, తిరిపపెనంగఁగ నుత్తరమీఁక వాల్చు మో,
మూదటఁ బత్రభంగముల నాచెలు లద్దుచు గోటిగంట్లపై
నూఁద జమత్కృతి న్దెలిపె నొందునిశాసుఖపారవశ్యముక్॥ 6

(ఇంచుక యోచించి) సీతావరణముసకై పంపఁబడినపురోహి
తునివలన నక్షకుత్సకుమారుని మానవాతిశయమగునట్టిమాహా
త్మ్యమును విన్నప్పటినుండియు నామనస్సు క్షోభిల్లుచున్నయది.

ఉ॥ ఏలజనించు వింతలిదు నింతటిజేజు మనుష్యులందు? రాఁ
బోలు నెదో ప్రయోజనపుఁబూనికలో, నిజమెన్న సమ్మోయిక్
గ్రాలుగదా చరిత్ర లిట; రావణుపా లిట నెన్న నాదునే
త్రాలిటు విప్పియుండెఁగనె రాత్రియు వేఁగఁదొడంగె నిస్సిరో!" 7

మఱియు

చ॥ వినఁ గటువైన యీమిథిలవింతెఁ గుముల్గనుమానసంబు నే
ర్పునఁ బయిమందహాసము గుబుల్గప నద్దనఁజూండ్కఁ గప్పియుక్
నను నిపు డాదుకోవినఁడు నాబుదుతండు దశాస్యుఁ డోర! నం
దనసుమబద్ధ దేవవని తాకబరీరసహాస్తుఁడేనియుక్॥ 8

(విమర్శించి మిన్నుఁ జూచుచు) అయ్యో! మాయాచింతవిత్వ మెంత
దారుణ మగుచున్నది!

చ॥ ఇతరులనుండియే యభయ మిమ్ముని కోరితి ప్రితుఁడైన గి
ష్పతిని "మనుష్యులెంత" యనుపంబినగర్వము పేర్మి నాఁడు! నేఁ

డతితరమహాచు మర్మములనంటెడి నాపొరపాటు, శాంతిక
ల్గుత! మదిగాక నీకు వఱలున్గద, వత్స! దశంబు శీర్షముల్!॥ 9

(విమర్శించి) అహో! మిథిలాపతి యెంతయుచితజ్ఞతాశూన్యుఁడు!

ఉ॥ కౌశికపుత్రు మామనువుఁ గాదనెనే నననిమ్ము, పూర్వపూ
నీశపుల స్స్వవంశమనియే న్మది నెన్నఁడె! వారు వీరు నే
లా? శతమన్యుదొట్టి సకలావనిపాలకిరీటరత్నపా
లీశుభజుష్టపాదుఁడె భళీ! తగునల్లుఁడు కాకపోయెనే?॥ 10

(ముందుఁజూచి) మిథిలావృత్తాంతముకొఱకుఁ బంపఁబడినశూర్పణఖ యింకను రాకాలసించు టేటికో?

శూ: (ప్రవేశించి) అహో! మనోహరంగా సీతావివాహంకొఱకై చేయబడినసింగారాలతో జిగజిగనిమెఱయుచున్న రఘుకులకుమారుల ముఖరాజీవాల చూస్తూంటే, అసహ్యమైనప్పటికీ నేనప్పుడున్న మనుష్యాకారం నన్నుఁ గృతార్థురాల్ని చేసింది. విరోధులందే వైనా ఆగుణాలు నట్టిప్రకృతి యెంతో బాగుందనిపించిందే!

మా:- (చూచి, ఆదరముతో) ఏమి? అమ్మాయి శూర్పణఖేనా! ఇందున్నాఁడ నిటురా' అమ్మ!

శూ:— ఇదుగో! ఈ ప్రాకారశిఖరా నున్నగృహోపరిభాగాన్నే ఉన్నాఁడే నాపిన్నమాతామహుఁడు! అహో! దుర్భర కార్యము లెంత దురనుసంధేయములో! కాకున్న, నిద్రమత్తుకనులతోఁ బ్రతీక్షణ మావలించుటతో నాస్వరంగాన పెంపెఱలాడు మనసులోని కఠినకార్యాల్లో నెవరో మఱొకఁడుగాఁ గనిపిస్తున్నాఁడే! సామాన్యులొద్ద మంత్రిగనుండడమే గొప్పసంగతనవచ్చునే. అట్టాంటప్పుడు మితిమీఱినసాహసకార్యాల కుతుకుచుండే ప్రచండచరిత్రుఁడైన మారాజురావణుదగ్గఱమాట చెప్పాల్సిందేముంది? నాకోసరంగానే కనుపెట్టుకున్నాఁ డనుకుంటా! ఇఁక దగ్గఱకు వెళ్తా! ఆర్య! నమస్కరిస్తున్నా!

మా:— ఓలా! నీకుశుభమగుగాక! ఇక్కడఁ గూర్చుండుము. భరతశత్రుఘ్నులతో దశరథుఁడు జనకునింజేరినాఁడా?

శూ:—(కూర్చుండి) తాతా! దశరథుఁడొచ్చి గోదానమాంగల్యాదు
లన్నీ ఐంతర్వాతే మిథిల న్నేను చేరడమైంది.

మా:—(నిట్టూర్చి) దీనియర్థము తెలియుచునేయున్నది. జానకివివాహ
మైనదనినమాట.

శూ:—మఱిఅంతే?

మా:—(విమర్శగా) ఓహో! దురాత్ముఁడైనకౌశికుఁ డగురాచబాపని
దుర్నాటక మేమనవలయు?

మ॥ సవరక్షార్థము కోసలేశసుతు బిచ్చం బెత్తినాఁ! డస్త్రవి
ద్య విశిష్టం బొసరించి వాని, దనుజధ్వంసంబుఁ జేయించినాఁ!
డవనీశిఁ విఱిపించి శంభువిలు సీతావాప్తి నొందించినాఁ!
డెవి మాయానటనామూర్తిచే నికను జేయింపగనున్నాఁడో? ॥ 11

శూ:—తాతా! అదంతా నిజమే, ఆమాయదారి బాపఁడుఁ గూడా వసిష్ఠ
మహర్షి ముందర్నే వెలుగిపోతూ కనబడ్డాఁడంటే!

మా:—బిడ్డా! తపస్సులచే వీనికిఁ బ్రహ్మర్షిత్వము వచ్చినను క్షత్రియ
కార్యనైజమును విడిచినాఁడుకాఁడు. క్షైగాఁ బుట్టుటచేతను, నుప
నయనముచేతను, బ్రహ్మణ్యప్రాప్తిచేతను మాయకుపుట్టుక తెత్తిన
యీమునిదగ్గఱ నధ్యయనము నొనర్చుటచే, సహజమధురాచారుఁ
డనఁదగు నాక్షత్రియబ్రహ్మచారిగూడ భ్రష్టాచారుఁడుగ గడిదేఱు
చున్నాఁడు. అదియటులనే జరుగుచుండును విను!

చ॥ జననముచే మదోద్ధతుల జ్ఞానవిహీనుల దిద్దు విద్య, యై
న నది స్వభావకృత్రిమమునఁ జతికూడ కలస్వాసిద్ధినే
పొనరుచు, జీఁకటి ద్రుతమ పుచ్చెడినాగమము ల్క గ్రసన
ర్తనముల సర్వభీతులకుఁ దద్ద భయంబును బంచునేకదా! ॥ 12

కానిమ్ము! దాఁటిపోయినది త్రిప్పుకొనుచుండు నే? తానేచని
సీతం దెచ్చుకొందు ననువైశ్యేశు వారించు టెట్టు?

శూ:—ఆర్య! బలాత్కారం తప్పితే యింకో దారి కనపడ్డంలే?

మా:—బిడ్డా! అటులకాదు. అంతఃకన్యాపియుఁ డైనవరకన్యాబాల
కన్నచేఁ బరిగ్రహింపఁబడినదైనదేమైన బలాత్కారమున దీసికొని
వచ్చుట గొప్పదోషమగునుజుమా! చూడుము!

మ॥ ఇది దోస్తంభయుగంపు సత్త కమఠంబే యంచు భీతిల్లుటో!
ఇది సీత న్గ్రహియించుసూచనము యౌనో నే యంచు సిగ్గిల్లుటో!
హృదిలోఁ బొందమి తెల్లమం చలరి మౌనీంద్రాళి యీ నానతిన్
బొదివెన్ గైకొనె నెక్కునెట్టి విరిచెన్బో! సాంబువింటిన్ ద్రుటిన్॥

శూ:—(నిశ్వాసించి) తాతగారు నిరూపించినట్లే వుంది. అబ్బా! కాల మహాత్మ్య మేమనాలె? ఈవిధంగాఁ ద్రిభువనలక్ష్మిని బందిగా నొనర్చికొనినమహారాజగు రావణుని యెడనా మీ రిట్లువిచారించడం?

మా:—మంచి మనుమరాలా!

ఉ॥ తా మునియయ్య దివ్యవివిధప్రదరాస్త్రగురుండుగాఁడె? ఆ
సోమధనుర్విభంగమున నుత్సవ మయ్యెఁగదా సురాళి! కీ
ర్తి రాముగుణావళుల్ వెలిచె రాఁగఁ ద్రిలోకములన్! ప్రభుత్వపున్
దీమసమూనఁగా మనకుఁ దేలుఫలం బొకదుర్జనత్వమే!॥ 14

శూ:—దానికి సందేహమా? ఆవివాహమహోత్సవాల్లో సంతా నాకు ప్రత్యక్షమే ఐంది.

మా:—ఇంక నేమి? ఒక్కనికిఁ జాలమంది విసురురాలచే మృతి కాదా? మిథిలానగరమును బ్రవేశించి బలాత్కారముగా భార్యనపహరించుచుండ నారాజపుత్రు డెట్లోర్చియుండఁగలఁడు? ఎగయు నాతనితోఁ బ్రజలు, జానపదులు, మంత్రిప్రభృతులు నందఱుం దోనెగయకుందురా? ఇంక దేహాసంబంధులమాట చెప్పవలయునా! అనినట్లు లరణ్యాగ్నివలె కోపముతోఁ బుట్టిన భరింపరానిదుఃఖము పురుషునిలో నొకవిశిష్ట మగు తేజోద్రేకమును కలిగించుంగదా! మండల మంతయు నట్టివారినే యనుగ్రహించునుసుమా!

శూ:—తాతా! అయితే యిప్పుడు చేయదగ్గదేమిటో?

మా:—బిడ్డా! కార్యసంబంధము నెఱింగినదానవు వినుము చెప్పెదను. వానరులమంత్రి జాంబవంతుఁడనువాఁ డొకఁడు కలఁడు. ఆతఁడు మతంగాశ్రమవాసులతోఁ గలిసి యచ్చటఁ బరివ్రాజికయు సిద్ధురాలు నగుశబరి యనువనచరమనుష్యజాతిసంభవురాలి నాశ్రయించినాఁడు. ఆవాలిచే నిరసింపఁబడినక్షీణులు లుబ్ధులు పట్టణము నుండి వెడలఁగొట్టఁబడినవారు నగుప్రాకృతజనములు కిష్కింధకు

సుగ్రీవకుమారు నభిషేకింప నుద్దేశించి రామభద్రుని సహాయమును
గోరుచున్నారు.

శూ:—(అడ్డమువచ్చి) ఏమేమి? ఆరాచనిసుగు వాలింజంపడానిగ్రాఁడా
సహాయుఁడుగ యాచింపఁబడుచున్నాఁడూ! ఆఁ!

మా:—తనసహపాఠి యగుయాజ్ఞవల్క్యు సేవించుకొని నిముసమ్ముక్రిం
దనే యటకుఁజేరిన సూర్యశిష్యుఁడగుహనుమంతుఁడు తెలుపుచు
న్నాఁడట! అయోధ్యనుండి భరతునివార్తతోఁ బంపఁబడినమంథర
యనుముసలిదాసి మందుటెండచేఁ గడుంగడుడస్సి యూపిరిచెడి
మిథిలాపురీపరిసరములఁ బడియున్నదట! "ఓశబరీ నీశరీరము హను
మంతునిరక్షణమున నునిచి పరకాయప్రవేశవిద్యచే మంథరాదేహ
మునఁ బ్రవేశించి నమ్మకము పుట్టునట్టు లీవార్త దశరథునితోఁ
జెప్పుము! ఈవిధమైన తంత్రిడియాజ్ఞాసందర్భముచు విని నిసుమకంటక
వృక్షోరగపంకాదులతో నిండియుండు దండకారణ్యమునకైన యీ
విదేశ రాజపుత్రులను సర్వవిధములఁ గావ్యగౌరవము నన్ని మార్గలఁ
బ్రతిసహాయలబ్ధి కనుగమునుగు ర్తించి వాలిని వధించిసుగ్రీవసఖుండు
కాని"మ్మని,

శూ:—ఇంతకూ ఆవార్త యేమనో?

మా:—(చెవిలోఁజెప్పును)

శూ:—బలే! ముసలిభర్తృకం కార్యమశలరు కౌశల్యం యెంతెంది!
తరువాత?

మా:—అంతట నాశబరయోగినిగూఢ సుగ్రీవుని గుణములందని యను
రాగమున సర్వము నట్లేచేసి సమ్మతించి యగ్ని గ్రవ్వపురుష యయులు
దేరినదని జనస్థానసిశాచారులు నచ్చిచెప్పిరి. ఈయరణ్యమంతయు నఘ
లముఁకాఁగల యీభ్రాంతిచే విరాధాదులచే సుక్షిప్తములైన
వింధ్యాపర్వతగహ్వరములలో భార్యాసహితముగ మునిగణముకాఁ
గలదు. దేవాసురయుద్ధమునందు ప్రసిద్ధుఁడగు విబుధపతిచే
నుపదేశింపఁబడిన మాయాసురమహాశస్త్రమంత్రాధారియునగు దశరథుని
దాఁపున మనమాయ లెక్కపుగదా!

శూ.—(విచారముతో) గృహచ్ఛిద్రమైనదిగదా! ఇప్పుడేదర్పుడు?

మా:-(నవ్వి) అమ్మాయీ! పెద్దలకుండఁదగు మేలివివేక మున్నది సుమా నీకడ! వినుము! పెద్దలేమనిరి? దరిఁజేరినవాని యాలుబిడ్డల నపహరించువాని రాష్ట్రము చెడుననికదా! సహజతేజస్వియగునితఁడు మనయాశ్రయమునకై రాఁడుగదా! పెద్దల వాక్యము.

శూ:-ఊఁహూఁ! అమ్మా! ఇంకొకటి చెప్తావిను! రామభద్రుఁ డిట్లానే చేస్తాడు సడానికేముంది?

మా:-దానికి సందేహమా? కీర్తిశాలు లగుక్షత్రియమహానుభావులు రాజ్యోపభోగముల ననుభవించుచు నగళ్ళనే నిలిచియుండఁగలరా?

శూ:-ఇంకో టేదైనా సంభవిస్తేనో?

మా:-అదెట్లగు?

శూ:-జనకునిపట్టణమునుంచి వస్తూవిన్నాలే శంకరుని విల్లు రామభద్రుఁడు విఱిచినప్పుడు క్రోధాగ్నిచేత మండుచు బద్ధమత్సరంతో సకలరాజకులాలపై యమస్వరూపుఁడైనపరశురాముఁ డక్కడకు వచ్చాఁడని!

మా:-ఇఁక నేమి! అంతయు ననుకూలముగనే యొనఁగూడినది లెమ్ము!

మ॥ తన వేచేవెల సన్నన స్నెలుపుసందర్భానసక్రాళిచే
సినగాయుంబులఁ గిర్కశంబయిననే స్సిద్ధించె నెవ్వాని కా
ఘనుఁ డెట్లు స్సనుఁ దేసిగాడలికిఁ బ్రాగ్గ్రాసంబుగాఁ బోయె నా
మునియోగ్యాంగలఁబో స్వదైశికఘనుర్యాగ్నార్ధ్యభంగక్రియన్॥ 15

శూ:-(అసూయచే) అమ్మా! పాల్గాయముఖంగల అబ్బాలరాకుమారు నా యింతిగా స్తుతిచేయుచున్నావు?

మా:-(నవ్వి) అమ్మాయీ! నీకర్థము కాదులే! ఏమనిన?

ఉ॥ ఎంతటివేటిగా వాలను నేనియుఁ దేఱకనంగరాని భా
స్వంతముసైన సమస్తసుసంఘుకళాపరిపూర్ణసారసం
క్రాంతిఁ నెసంగు శంకరుని కార్ముకరాజము నెప్పుడాతఁ డిం
తింతలుగాఁ ద్రుంచె నప్పుడే గెలిచెన్ జుమి మూఁడు లోకముల్॥

అట్టివాఁ డిప్పుడు,

సీ॥ ధరణీనాయకరుధిరసాగరమునందు
త్రిషవణస్నాన మొనరించె దీక్ష నెవ్వఁ

డాఘనుం డగుపరశురామాఖ్యమహాని
తారసిలె నేమగునో సుంత నేర మెఱుఁగ॥ 17

సరె! పద! రాజగృహమునకే వెళ్ళుదము! (నిష్క్రమింతురు)

మిశ్రవిష్కంభము.

రంగము:- జనకుని సదనగృహము.

(తెరలో) ఓహో! జనకాగ్నిహోత్రగృహపరిచారకులారా! పాద్యము పాద్యము అర్ఘ్యమర్ఘ్యము!

ఉ॥ ఆజననంబును న్వటువనై నిజబాహుశిలాద్వయంబుపై
రాజిలు నల్లెగీరలహార ల్దర గెల్చినకీర్తిగాథ తాఁ
గా, జిగి పేరురంపు శరఘాతలకాయల నల్గునూఱునాఁ
డాజమదగ్నిపుత్త్రుఁడు నృపాటవి వేటరి యొసఁగెం జెడిగ!॥ 18

మఱియు,:-

ఉ॥ రాణుల చెక్కుకుంకుమపు ప్రాంతల శౌర్యసిబాహుపీఠిపై
రాణ సమస్తరాడ్విజయరావనుపాంచితచాప మూనుచున్
దూణయుగంబు జాఱఁ దనదోపతి లాగినబాన్పుపోఁగు మేల్
శ్రేణిఁ బొరిస్పృగించుమను జేరెడి భార్గవుఁ డింపురాముఁడై॥ 19

జా:- (చింతతో) మృష్టభోజనుఁ డగుకృతాంతునకు నానాఁ డెంతటి యుద్ధోద్ధతులు దొఱకుచుండెడివారు! ఇప్పుడో?

శా॥ స్రగ్గెన్ బూర్వకథానకంబెలదు ము శస్త్రాస్త్రయుద్ధం బహో!
తగ్గెన్ వీరుల స్వర్గమార్గ మిఁకనై! [illegible] ఘోరాలుగా
వగ్గె యుద్భటశూరుల స్తన!, దిసీ! భద్రేభ[illegible]
మొగ్గౌ తేటులతో [illegible] సిరి చేయు [illegible]॥ 20

(విమర్శతోఁ గూడిన యట్టహాసముతో)

మ॥ చెవిసోకెన్ హాసుఁ డత్తెఱంగఁ (గవుకత్త్రి) [illegible]!
శివుఁ డంత [illegible] కట్టుఁ [illegible]!
లవురా! అట్టిపురా[illegible] [illegible] ఘాలకుం
డవు నీ దాశరథిప్రయుక్తమునసే! [illegible] మొం[illegible] దే?॥ 21

(రోషవికటముగాఁ బరిక్రమించి)

మ॥ అలుకన్ ద్రుంచిన కార్తవీర్యభుజసాహస్రప్రసధారాళి జి
హ్వాలుగా క్షత్రియజాతి నెల్లఁ బొరినాహరించెఁ బూర్ణాహుతిన్,
గాలఁగ న్బాలిశక్షత్రభూపతుల నెంతోయొంటికన్ నాదుగొ
డ్డలి యిట్లెన్నిక లేనిదై నెరసుఁ జెందెన్ జండవహ్నిక్రియన్॥ 22

రా:- (ధైర్యసంభ్రమములతోఁ బ్రవేశించి)

ఉ॥ స్కందునితోడ శంకరముఖంబున సామము నస్త్రవేదమున్
బొందుగ నభ్యసించి మునిపుంగవులందును గౌరవయ్యాలం
దుం దగుమాన్యతం బసఁగ నుద్ధయశంబు గడించు తేజమున్
బొందిన పూజ్యభార్గవులఁ బున్నెముకల్మిని గాంచఁగంటిగా!॥ 23

జా:- (ఖేదమును నాత్మనిందతోఁ దననుగూర్చి)

ఉ॥ బింకపుస్పర్థచే గరిష్ఠక్షత్రియుల రోషమదాంధవృత్తి ''భ
ద్రాంకుర!'' యంచు నే నలమ డాసను దిట్టినఁ గూడ మందహా
సాంకురము ప్రసంప నను నారసి రే శివమూర్తి! లిప్పినో!
యింకనిగుంటికో వినెద నే నిపు డాశివచాపభంగమున్!॥ 24

(విమర్శతో) నే నేయడవియందో యుండుటను జెలింగియుంటచే నిద్ధ
రాత్మ్యఁ దగు రఘుకులసంజాతుని యూహ్వలు చెలరేఁగినవి. (బిగ్గ
రగా) ఓహో! కాకుత్స్థులారా!

మ॥ అపచారుల్ పిత్రుహంత లౌ దొరలపై నా కోపము న్దీర్చి సా
యపడెన్, ద్రుంచఁ ద్రిసప్తవారములుగా జ్యాపాలకాంకూరముల్!
నృపనారీజనగర్భము ల్చిదిపి చెందె న్మాంసరక్తాదిగం
ధపరామర్శము మత్కుఠారము, వినంగా లేదె తత్సారమున్?॥ 25

రా:- (చూచి సంతోషబహుమానములతో) ఔరా! ఏమి యీ భార్గవ
రాములు!

మ॥ గెలిచె న్నా డశకంఠు సర్వభువనక్రీడాజయశ్రీకిగా
దలిచె న్బాహు మెక్క వేయికరము ల్శ్రేణిగా, నట్టిదో
ర్బలు జంపె న్మతివీర్యనేకలన స్పర్ధన్ రేఁగుసేనాని, పో
రులనెన్నిచ్చిన, వైరి మోముఁ గనుధీరుం డీతఁడే ధన్యుఁడో!॥ 26

(ఇంచుకనిరీక్షించి మందహాసమున) ఈయనశరీరాలంకారవిశేషములే.
యనేకరసముల జూపరుల మనంబుల విజృంభింపఁజేయు గంభీరతతోఁ
మనోహరములుగానున్నవి

చ॥ తల జడచుట్టు, మూఁపులజరిగ విలు గొడ్డలి, చేత దండమం
బులు, మణికట్ల నక్షసరము, ల్భయదాద్భుతబాణఘాతసం
కులకిణయుక్త వక్షమునకుఁ శమ మీనెడి జింకతోలుక
ప్పోలయు, నహో! మహాత్ముఁడితఁడొప్పెడి వీరఘోరమూర్తియై॥
(స మీ పిం చు ను)

జా:– (చూచి, తనలో) వినుచున్నదాని కనుగుణమగునాకారము
తోడనే యున్నవాఁడీదాశరథి! (ప్రకాశముగ)

మే లోరీరాచకుఱ్ఱఁడా మేలు!

శా॥ హేలామాత్రముగా సమూలముగ భూమీశాన్వయస్తోమము
ల్మూలంజేసిననా కుఠారమునకున్ నేనున్నాఁక కంఠస్థలా
ల్వీలం గొట్టెడి వాడిగొడ్డమును [illegible] [illegible] ముల్
మ్రోలన్ లేడివిధానఁ జేరి, భళిరా!, మోదంబుఁ జేసి [illegible]॥ 28

రా:– భార్గవభగవానుఁడా! ముమునకు [illegible] [illegible] [illegible]
మిక్లేకదా!

మ॥ కని వేసెన్నెడఁ బోగు నా భృగుమహోత్కర్షంబు!, వి[illegible]నే
ర్పినదో? ధూర్జటి!, [illegible] [illegible] [illegible]
[illegible] గశ్యపముఖ్యవిప్రులకు నీ[illegible] [illegible]
[illegible] [illegible], [illegible] వే[illegible]రముల్॥ 29

జా:– రాజబాలకా! నీ [illegible] ముల [illegible] [illegible]ము
లోలోన [illegible] [illegible]

చ॥ అలక[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] సుంత శాం
తిలు [illegible] [illegible] మహా[illegible] [illegible]
[illegible] నీ [illegible] [illegible]॥ 30

రా:– (నవ్వి) భగవానుఁడా!

సీ॥ బాల్యమైనఁ జాన సులభత న్బరఁగుతమిని
శిష్టు లెన్నవి శ్లోకిం తెక్కపెట్టఁబడియె
నంతటఁ దనంత వినిగినదయ్య! విల్లు
మఱిఁ దగులదయ్యె నప్పుడు నీమాటె సుంత॥ 31

జా:— (సకోపముగ) ఓరా! రాచనినుగా! ప్రమథనాథుప్రథమశిష్యుఁ డగుపరశురాముఁడే నీమదిఁ దగులలేదుగా?

ఉ॥ ఏపులమ్రుత్యుదంష్ట్ర లగునేరిశరంబులు వీడఁ దేరి దా
దాపుగ నార్మ్నగాలనగా తా మఱల న్బరజన్ముఁడయ్యె!, రా
రాపుల నిర్వదోక్క పరి గావ్యజకాననదుర్గదుర్గమ
శ్రీప్సగవి ప్రాణంచె బలశేముపి. నెవ్వఁడు? వీఁడె కాఁడో కో!॥ 32

రా:— శాంతిల్లుఁడు! శాంతిల్లుఁడు! భగవాను లనుగ్రహింపఁజూడ వలయు! విమర్శలేమిచే గర్వించినైతిని. గర్వమునమాత్రముకాదు

చ॥ శయముల నీసెఁగిన్క నవిశాఖుముఖంబులఁ జూచి సిగ్గుపో
చ్చియు మెడఁద గ్రహింప నచలాత్మజయే స్వయ మెంచె నాత్మఁ గా
నయితిన నేను రేణుక నటంచును స్త్రీతతులందు నీదుమా
తయె తగు నీరమాత యనుదానికి మిక్కిలినూటి! భార్గవా!॥

జా:— (నవ్వి)

సీ॥ మాటికి కేటికి మానుతి? మాను!, మింక
నగునటులుపరమ్ము గాధేయు నస్త్రవిద్య!
నీవిల నోర్పఁ జేరఁగాఁ బాహుపరశు
ఘ్రాసునా చేయి జాగేమి యోర్వ దిపుడు!॥ 33

రా:— (తనలో) అరరే! భగవానులగు విశ్వామిత్రులపేరుఁగూడ నెత్తెడినే! కానిమ్ము! (ప్రకాశముగ ధైర్యమవలంబనగపున)

చ॥ ఇటునదినూరక్క మారులు జయించి పయోధిపరీతభూమినేఁ
దోఁచఁగ నలఁ!, నిట్టిఘనదోర్బలనీరుడ! వోర! నీవు!, నేఁ
జెఱుతిను, గాన్ర తాస్త్రుఁడను! చెడ్డది వీరులదీక్ష! క్రోధముఁ
గ్రాంచి ప్రాణహానమ్ము! నీకు సుపూజ్యుఁడవౌదు జాతినే॥

జా:— (తనలో క్రోధముగ) ఓరా! దురాత్ముఁ డయినయీక్షత్రియ పోతము ననుక్షత్రియత్యక్తుల మహావీరులు నడిచిన మార్గమును

సుంతయుం దొలఁగుటలేదే! ఏమిబ్రాహ్మణ్యము? (ప్రకాశముగ)
ఓరీ! పాపీ! ఈపరశురాముఁడు బ్రాహ్మణమాత్రముననేనా పూజ్యుఁడు!
ఇంకను నిలుచునేవేటి కాయుధములు గైకొనక?

ఉ॥ నాకడ నేగదా యక్రమము సత్యముగా నెలిఁబుచ్చి నాపున
శ్శైకదుసత్ప్రమవాక్యముల నచ్చికబుచ్చిక లాడు నీ నుశీ
గాకలుపైకొనన్ గ్రకచకల్పకృతాంతకఘోరదంష్ట్రిపా
ళీకటమూకుశాంకము పలీలగ మత్కుఠరమూనెఁ జూడవే?॥ 36

(బిగ్గఱగనవ్వి) ఓహో! ఎల్లను వ్వినుఁడు!

చ॥ త్రిజగము లేలునేర్పరి విరించిభుజంబులఁబుట్టుక్షత్త్రియు
ల్గజిబిజి నేనిబాహ్వోసిఘాతలఁ జచ్చి, రతంచు శీతలై
లజకును ధర్మపుత్త్రిఁకు జ్వాలత్రపశియాగ్నిశిఖాగ్నిమొక్కొ యం
చు జడత రక్కసుల్సురలు సూరెలఁగాఁగ రేఁగుఁ గ్రమ్మఱన్॥

(తెరలో) ఓహో! భార్గవభగవానుఁడా! భార్గవభగవానుఁడా!

గీ॥ సలిపితివి క్షత్త్రివధ మహాసత్త్రముగ
మొసఁగితివి దక్షిణగ మున్నె వసుధ నెల్ల
నప్రవృత్తికిపిపిఁదచే యయ్యె క్షాత్త్రి
మే ఫలముతే దివ్యునకై దునేల? విప్ర?॥ 38

జా॥—ఓహో! ఎవరి దీప్రశాంతగంభీరస్వరము? జనకుసదే యానా!
(జనకునివైపు జూచి) ఓరాజర్షీ! ఓస్వామీ! భగవానుఁడు సూర్య
శిష్యుఁడు పురాతనవాజసనేయియు యాజ్ఞవల్క్యునొద్ద బ్రహ్మ
సిద్ధాంతము నభ్యసించి మహావాక్యములు సంగ్రహించుకొనినవాఁ
డవు నీవు సామాన్యుఁడవు కావు. అయినను, శిష్టుల ననుసరించు
సమయము కాదిప్పుడు నాకు,

ఉ॥ మూఁకలనేకముల్ నృపులు మూర్ఖులు గర్వమొనర్చు బాహులు
ద్రేకిలి చెంది ధారుణి హరించి సమాంతముఁ గాచ్చి భూసురా
నీకము పాలుగా నొసఁగనేర్చెనె! ద్వంద్వసహోక చిత్ర మే
లా కన, కీడుగాని సుఖము న్ననఁగల్గుఁ, బ్రసిద్ధసారమై?॥ 39

(తెరలో) గీ॥ ఓభృగూత్తమ! సతి! కోపము సుడియ్య!
మానసశోంత! దయ న్నిల్పు మానసమున!

సభఁజేసి మీఁగల్గు జగముల్ కట్టినీభు
జంగ సూతసుతరాముపై శరముఁ గొనుటె ?॥ 40

జా:—(రామునిఁ గాంచి) ఎవరవీ యతిధీరకంఠశ్వరము!

రా:—(వినయముతోఁ) భగవానుఁడా! మాతండ్రిగారు రఘురఘుపతులది.

జ:—(చింతించి) హా! హా! అన్నివోట్ల క్షుద్రక్షత్రియోద్భవమేనా ?
(రామునివైపు) సీతారా ! రామా ! దశరథా ! నాపేరే కలుగుటచే నాకు మిత్రసమునఁబైన సీకొనుకుసమాలముస నీవు మర్యాదార్హుండవైతివి. కాని, వీరుల వ్యవహారములుమాత్ర మింకను దెలియనివాఁడవుగనే యుంటివేల ?

సీ॥ శివుసవి ల్లగ్ను త్రుంచుటచే జనించి
సుంతఁ దే క్రోధాగ్ని మాఁపు రేపు
కోరిసింతిఁ జల్లాఱునే వీరజనక
రాఘువహోజంబ బాష్పపూరములఁగాక ? 41

(ముఖాలఁ జూచి) ఓరీ! జామదగ్న్య ! అతిప్రసంగముచే సన్యస్త శస్త్రులచేఁగూడ బలవంతముగ విల్లునుబట్టింపం జూచుచుంటివా ?

జా:—ఓరీ ! విదేహాధిపాంసనా !

సీ॥ అహీనుకరశిష్యశిష్యుండ ననుచుఁ దపసి
ననుచు, వృద్ధుండనని, యోర్చినందులకటె !
విల్లు వీ కేట్టుటల్ ? రమ్ము చెల్లుక్షత్రి
యూనసుగ నోదు నాయజ్ఞ మంత మొంద !॥ 42

(తెరలో) భార్గవా ! భార్గవా ! చ్యవనుఁడు మొదలగువృద్ధ వాక్యములందలి గౌరవముచేత సమరసాభిలాషమును వదలుకొని పరబ్రహ్మానుభవసంపాదనమున వర్తించుచుండిన నీకు మఱల విల్లు బట్టవలెనంటేల ? విరమించవయ్యా బాబూ ! ఈయుద్ధపిశాచ మింకెంతకాలము ప్రాకృతునట్లు నిన్నాడించుట ?

జా:—(సవిస్మయముగా) పౌరోహిత్యసంబంధముచే శతానందుఁ డాకులపడుచున్నాఁడు. కాని మిన్నకుండఁజాలను.
(శతానందునివైపు) ఓయీ ! ఆంగిరసా !

గీ॥ పశుపురోడాశరసికులు పలుమ, మాకుఁ
గలరు సహజోద్భటభుజప్రగల్భరఘుసు
లాముకొనువీరివంశమ్ము నణఁచి పిదప
భృగుపతి యొనర్చు నీవుకోరినయదెల్ల ! ॥ 43

(తెరలో) ఓరీ! పాపీ! క్షత్త్రియాపుత్త్రకుఁడా! రాజన్యభ్రూణహత్యామహాపాతక! నీ వెట్లుచెడినను ఐక్ష్వాకుల ప్రాణములు నీవయిం బ్రసరింపకుండఁ జేసికొంటివి. బ్రహ్మతేజఃపూర్ణుల మగు మాబోంట్లంగూడ నతిక్రమించి పలుకుదువా?

శా:—(రోషముతో హసించుచు) ఓరీ బ్రాహ్మణబంధుఁడా! వ్యభిచారిణీపుత్త్రకా! గౌతమగోత్రముచెడఁబుట్టినవాఁడా!

చ॥ మనుకులమర్త్యపోతములు మాటలనే శరగాథలెన్ననీ!
కనఁ బయిచిన్నె బ్రహ్మగణగామిగ నీవు యజింపనీ! ఇనీ!
జనపతులన్ సమిత్కుశలఁ జక్కొనరించు కుఠారధారణ
స్థన గుణధర్మకర్త ణాణాస్రజ మీఁకరి మెంచనేటికిన్? ॥ 44.

(తెరలో) భార్గవ!

చ॥ చదివితి వెల్ల వేదములు, జ్ఞాతివి మాగురుమూర్తి బ్రహ్మయం
దుదితుఁడు నోపసిష్ఠున, కహో! విధిపుత్త్రుఁడె నీదుతండ్రి, కా
న దయఁదలంచి నీపయి మనంబు సహింపదు కాక యెంతకేన్
వదలుము. తండ్రి! నీబహుళెవ్రతతలన్ఁగయు [illegible] ॥ 45.

జా:—(బిగ్గరగనవ్వి) దశరథ! ఏమంటివి? ఇప్పటికిని మాటను వినుగ దశరథా? ఈగండ్రగొడ్డలి తెలంగుకొ[illegible] [illegible].

(తెరలో) [illegible]! [illegible]! మా తండ్రిగారినిఁగూడ ధిక్కరింతువా!

ఉ॥ తమ్ముఁడు[illegible] [illegible] [illegible] [illegible]! ప్రసి
ద్ధ మ్మగు రాఘవ[illegible] [illegible] !
[illegible] !
[illegible] ! 46

జా:—([illegible]) [illegible] కాఁడటే?

రా:—(వెఱసంచుకనవిల్) స్వామీ! అనుగ్రహింపుఁడు! అపరాధమన నెద్దియో పోల్చలేనిమధురబాల్యవయస్సున నుంటచే నెద్దియో యనినాఁడు.

జా:—(నవ్వుచు) ఇంతమాత్రమునకే నేను కోపగింతు ననుకొందువా? నీతరువాతివాఁడుగదా వాఁడు. (తెరవైపుచూచి) ఓరీ! లక్ష్మణా! మేలుమేలు! చిన్నవాఁడవయినను నీవే శ్రేష్ఠుండ వనిపించుకొంటివి. వీఁడా పేరునకేలే పెద్ద!

మ॥ నలిఁ గ్రౌంచంబనుహస్తి యుబ్బుదలము న్నస్త్రంపుపెన్గోటఁ బ్ర
ద్దలుగాఁ జీలిచి యంచముత్తెములఁ దత్స్రానమ్మునన్ జిమ్మ సం
ధిలెఁ గంకీరవమస్త్రశస్త్రి, యయిన న్దిండ్రించునాపై సవా
ల్గొలుప న్సాహసమూని యైతివి భటాంకూరంబ వేపుణ్యమో!॥ 47

(తెరలో) భార్గవ! భార్గవ! వట్టిసాహసమో! గట్టిసంగరమో! ఇప్పుడేమి తెలియునులే డీకొనినంగాక!

రా:—(రోషముతో) ఆఁ! ఆఁ! వత్సా! ఎన్నఁ డెఱుఁగనియీయదరిపాటు నీకెక్కడినుండి వచ్చినదోయి! ఈపూజ్యులపైనికే ప్రేరేపించుచున్నదియా!

(తెరలో) అన్నా! ఇఁక నే మాటాడనేమాటాడను! ఓజామదగ్నిగారూ! క్షమింపుఁ డన్నగారియానయైనది!

జా:—(నవ్వి) ఓరీ! రాముఁడా! ఎత్తిపొడుపుల సత్యప్రియములగు మాటలచేతనే నన్ననునయింపం జూచుచున్నాఁడవా? కవచముం దొడిగి యింకనాయస్త్రముల కస్త్రములతోడనే ప్రతిక్రియంజేయఁ జూడుము!

సీ॥ పుట్టినాఁడవు రవికులభూపులందుఁ
బట్టినాఁడవు కౌశికుపంచవింటి
నట్టినీ విద్య క్షాత్రంబు నంటవదల
ముట్టదే నిన్ను జోడిగా గట్టిదాఁలు ?॥ 48

రా:—(గర్వానవ్వుచు) స్వామీ! మీరనినదినిశ్చయమే.

సీ॥ నవిపులశ్రోత్రియక్షత్రరాజిఁ బొడమి
యంటుఁ గనుఁగొంటి గాధేయునస్త్రవిద్య

యశమొ, దుర్యశమో, వారె యస్త్రలెన్న
విప్రుపై బాణమెత్తనే వెఱతుసుంత !॥ 49

జా:—(క్రోధముతో) ఆఁ! పాపీ! దుర్ముఖుఁడా! వసిష్ఠవిశ్వామిత్రుల వలె స్వస్తివాచనబ్రాహ్మణుం డయ్యెనా నీకీపరశురాముఁడు? ఛీ! ఎంతకష్టమెంతకష్టము! ఇట్టియుచ్చావచ వాక్యముల నీరాజులవలన పడవలసివచ్చెనే (మిగులక్రోధమునఁజూచుచు) ఇదిగో వినుఁ డోహో!

క॥ కొడుకుల నలువుర దశరథు
గెడపి జనకకులకబంధకీలాలలతల్
కడఁకఁ బతాకలుగా నే
ర్పడ రణభువి రుద్రుచట్టు రౌద్ర మొనర్చన్॥ 50

రా:—(రోషమున) ఆఁ! జామదగ్న్యీ! నీబెదిరింపుమాటలు మేరమీఱి పలుకుచున్నవే. ఐక్ష్వాకులకైన నొకప్పటికైనఁ గోపము రాక మానదు!

జా:—(బొమముడితో) ఆపైనేమి?

రా:—(గరువముతో) తెసవాతనా?

చ॥ ఇరువదియొక్కమా ర్నృపుల నెల్లర గెల్చి భుజధ్వజంబుపై
బఱపితిఁ శోరణా. ల్తనివిబాఱక యిర్వదిగంటి కెట్టు త్రాం
దరపడుచుంటి నీధనువుదర్పమ దెంతయొ చూతు రమ్ము! శం
కరువిలు నెక్కువెట్టఁజనఁగా విఱిగె న్మదిఁదృప్తికల్గునే ! ॥ 51

జా:—(సంరంభముతో) ఏమంటివిరా? ఏమంటివి? "చూతునీధనువు దర్పమెంతో?" (తలపంకించుచున్నట్లు) అయ్యో! అన్నివైపుల కెగఁబ్రాకఁజూచుచున్న యీనాగరీకపానకున కొకవి దేవాదిలీవ వంశము లెంతమాత్రసు టాపఁగలవు? ఓహోహో! సప్తద్వీపసప్తకుల పర్వతసంవాసిసమ్రాట్టులారా! జాగ్రత్త.

ఉ॥ తల్లినిగూడఁ గోసి వసుధాపతిరక్తసుధారుచు ల్కడుం
గొల్లగ మెచ్చు నేనిపుడిగొడ్డలి నిర్నృపయయ్యె ధాత్రి, యే
భల్లముచేతఁ గ్రౌంచమున బిల్వనగాడుమునుండె నేటికన్
ద్రెళ్ళెడి నస్త్ర లంచలుగ! రేఁగుసుమీ! యది నేఁడు క్రమ్మఱన్॥

రా:—(పరిహాసముగ)

మ॥ ఎనుబదేన్ని నృపాలశేఖరులపై నేలాప్రతాపా ? ల్పురే !
గురునితోఁ బ్రమోదమున బాలకేళి హరువిల్లే త్రుంచినాతండు ! దు
ర్మదమున [illegible] కార్తవీర్యుని సహస్రస్థూలహస్తాళిపైఁ
బొదిం[illegible]నేసిన నీ భుజాబలము పెంపు న్జూపుమా ! నాపయిన్ । 53

జా:—ఆఁ ! పాపీ ! సగాధ్యకులకళంక ! మరలమరల హరువిల్లువిఱుచు మాట నుడ్వుచుంటివా ? అహో ! కార్తవీర్యుని గెల్చిన యీనా భుజాదండము నొకక్షత్రియడింభకుఁడే నెమకుచున్నాఁడే ! ఏమి కాలమాహాత్మ్యము ? వినరానివి వినునట్లు కనరానివి కనునట్లు చేయును గదా ! ఇదె నా [illegible] చెప్పుము !

చ॥ తెలియుము నీవు నాజనకుధేనువుఁ గైకొని హైహయుండు నా
విలు చిటిపాలఁ జేసెఁ బృథివీవరకర్తనవిద్య, దానసే
విలసిలు మీకు మాకుఁ గడువైరము సాజ, మదట్టులుండఁగ
న్బలిపియిప్పుడేగా గురుధనుస్సును ద్రుంచుట ప్రోదిఁ గూర్చెగా !॥

రా:—జామదగ్న్యుఁడా ! ఎప్పటిదియో యగునీక్షత్రపతాక మిప్పుడు జీర్ణించినది. దానిబిగు విప్పుడుచూడవలసియున్నది. (తెరవైపుఁ జూచి) లక్ష్మణా ! విల్లు !

జా:—ఓరీ ! నీతరమెంతయో యెఱుంగని క్షత్రియబ్రహ్మచారీ !

గీ॥ శంకరుఁడు బిట్టువాడుట నారమెడలి
తొలఁగవిల్లు నిమిత్తమాత్రుఁడవు నీవు !
వైష్ణవం బిది రాజన్యబహుళయుద్ధ
సాధనం, బేది ! యెక్కిడు ! చాలుదేని !॥ 55

ఎక్కిడి యీధనుస్సుతోడనే మమ్మెదుర్పుము ! రాజవధసత్రయాగమున జిరకాలము హోతగా నుపచరించిన యీగంగ్రడగొడ్డలి మాకుఁ గలదులెమ్ము ! (రామునిచేతులలో ధనుస్సు నుంచును.)

రా:—(అందుకొని) భార్గవా ! ఈస్థలము నిమ్నోన్నతమైయున్నది. యుద్ధయోగ్యమైనసమతలి కేగుదము రమ్ము !

జా:—(రోషముతో వికటముగ బరిక్రమించి) క్షత్త్రతేజస్సులమని బ్రహ్మతేజస్సులమని స్వోత్కర్షలం బల్కుకొనినవారలారా !

గీ॥ శరణ మగుఁగాక నిఖిలాస్త్రసారమెల్ల
నెన్నయో గెల్పుదీవెన లెద్యుఁగాక!
నతికుపితరోహిణేయుముం దగుధరిత్రి
యదశరథము నరామంబు నజనకంబు॥ 56.

(నిష్క్రమించును.)

(తెరలో) ఓహోహోహో! పురవాసులారా! దేశవాసులారా!
మంగళవాద్యములు మ్రోఁగింపఁబడుఁగాక! జరుగుచున్న వైదేహీ
వివాహమహోత్సవముతో జామదగ్న్యవిజయోత్సవముఁగూడఁగలిసి
కొనుఁడు!

ఉ॥ ఇప్పు డికొక్కక న్నె వణమే మెుకొ యన్నయసూయఁ జప్పనన్
గుప్పిన సీత క్రేకనుల కొందునఁ గందినమోముచాయ లా
యుప్పరమెక్క విష్ణువిలు నూఁపున నెక్కిడి సూసమర్చి రా
మప్ప పగిల్చె భార్గవవిహాయసమార్గ మమోఘబాణుఁడై। 57

(రామ పరశురాములు పునఃప్రవేశము)

రా:- భార్గవస్వామీ!

శా॥ వోర నైర్వరులు పిల్వఁ బోనయుటేపో సీత, సాజంబుగాఁ
గా రైక్ష్వాకులు విప్రసత్తములతోఁ గచ్ఛ న్గృతాస్త్రి, ల్కడున్
దూరం బాచియు బాల్యచాపలము. న్గొన్నాఁడు రాముం డిటు
ల్నారాచంబును, మేటితాపసిపై శాంతిం బెంచి మన్నింప వే। 58

జా: (నవ్వి) వత్సా! నీపు మాయెడల వినీతునవుచు రాధ మేటుకలదు!

ఉ॥ నే నెటు వైష్ణవంబయిననీథువ తేజముఁ గాంచెనంచు నే
ల్పానిక నెన్న పోకడలో పోవుచుఁ బెంచితి నీదుకోపముక్,
లో నిలుకొందియున్న నెగులు ల్సకలంబులు నీకృతంబు గా
మానుట నిర్భరుండనగు చూపితిశాంతి నహంతను నింతపన్॥ 59

రా:—స్వామీ! ఇటు! ఇటు!

జా:—(చమత్కరించి నవ్వుచు) అరణ్యవాసుల మగుమాబోంట్లకు
జనపదములలో నెక్కనాళ్లు ముంచు ట్రుచిత మగునా! అట్టిచో
మరల నన్నట్టి ... నెట్లు సెలవిచ్చెదవు?

రా:—భగవానులగు యాజ్ఞవల్క్యనిగ్రహమున నతిథిమర్యాద కను
వులగుద్రవ్యములన్నిటితో మానాయనగారును జనకమహారాజుగా
రును మీకొఱకై వేచియుందురు.

గీ॥ ఆసనముతోడ నర్ఘ్యపాద్యములతోడ
మహితమధుపర్క మచట నమర్చుకొనుచు
వేచియున్నారు తమరటువేగవచ్చి
సలుపుఁడు పవిత్రల విదేహసవితృకులుల!॥ 60

జా:—వత్సా! (శ్రోత్రియ క్షత్రియుల యాతిథ్యము త్రోయఁదగినది కాదు
న్ననువైఖానసయోగ్య మగునాచారమునుండి తొలఁగితినే యనుభి
డియముచే ధర్మాచార్యులయినయాజ్ఞవల్క్యుల సమీపించి దర్శింపఁ
జాలకున్నాఁడను. మరియాద దవ్వునుండియే యొసంగఁబడినను
జేరినట్లు. (తెరకై బిగ్గరగా)

గీ॥ ఎవనిస్మృతికయి యెప్పుడు నెదురుచూతు
రలచతుర్వర్గచరమనీషు లగువార!
లట్టియోగికి యాజ్ఞవల్క్యపరమాత్మ
కాచరింతు నమస్కార మధికభక్తి॥ 61

(తెరలో)

గీ॥ త్రిపదగాయత్రియనుపరాదేవి నీదు
పాపసంచయముల నెల్లఁబాపుఁ గాత!
నిన్ను గోవమాన్యములు పునీతుఁజేయుఁ
గాత! శమవృద్ధి బ్రహ్మ మీఁగాంచుఁగాత!॥ 62

జా:—స్వామీ! సిగ్గులముకొనుటచే భగవాను లగుమిమ్ము దర్శింపలే
కున్నాఁడను. నావనగమనమునకు సెలవిండు!

(తెరలో)

ఉ॥ సీచనుదార్లమేలగుత సీయిలునుండియె చేరు నీయిలుకా
వాచక మన్యమున్నె? తలపైవిరిదండవు, కూర్తుముజ్జగా
ల్లోఁచిచెలంగబ్రిఁగఁ గుశలుం డగునామధువైరినుండి యా
కాఁచును భార్గవాన్వయమునం దిటు లాడెదు చిద్విలాసివై॥ 63

జా:—తండ్రీ! రామభద్రా!

రా:—ఏమి సెలవు ?

జా:—ఇఁక నిలువుము ! ఇప్పుడు కళ్యాణమంటపమున సుంగళోపచార ముల సిద్ధములొనర్చుకొని నీకొఱకు నీమామలు వేచియుందురు.

(నిష్క్రమింతుదు)

రా:—(ఉద్వేగముతో) ఎట్లు ? స్వామి వెళ్ళనేవెళ్ళిరే. నేనుఁగూడ నింక నాయనగారికడ కేగెదను. (పరిక్రమించి ముందుఁజూచి) ఇదిగో ! నాయనగారు జనకులు నిటే వచ్చుచున్నారు. (ఎదురేగును) (జనక దశరథులు ప్రవేశించి ప్రత్యేకముగ రాముఁ గౌఁగిలింతురు)

జ:—

మ॥ ఇతిహాసంబుల వ్రాయువారి విడిపోనేపోదుసూ ! నేఁడు నీ
సుతుఁ డీబాలుఁడు హేలగా నడుపు మెచ్చున్నచ్చరిత్రంబు; చూ
చితివో లేదొకో ! భార్గవోత్తముని వాసింగన్నగోష్ఠింటనుం
డి తనంత జ్జయశీలమైనప్రభ చెందెన్ రాము నాకృష్టమై॥ 64

ద:—(ముందుఁజూచి) రామభద్రుఁ డప్పుడే రా నేవచ్చినాఁడే

జ:—మిత్రమా ! దశరథా ! చూడుము !

మ॥ నిలిపెన్ క్షాత్రముఁ జాలకాలమున కేనిన్ ముజ్జగా స్తోత్రఁగాఁ
గొలిపెన్ వంశభృతాళి నగ్రశిగ నమ్మన్, నాల్గునిక్కంబులన్
వెలయింపన్ బ్రిభువయ్యె భార్గవభుజాంభీలత్వముల్ రాచి, యు
జ్జ్వలవీరుం డమృతంబుఁగన్నులను నింప న్వచ్చె, నుశ్రీకుఁడై॥ 65

ద:—(ప్రేమతోఁజూచి) చెలికాఁడా ! నీరవ్వజా ! ఈబాలుఁడుతేఁడు పసివాఁ డయ్యు రఘురాజులధర్మపరిపాలనమునం దెల్లభారము వ్వహించి నిర్వహింపఁగలవఁడుఁడునునూ ! కావునఁ బద్ధాసనముచే నేను మోయలేని యీవర్ణాశ్రమపాలనాభారము నాతనిపైనునిచి యే యడవియందో దిలీపకులముపకుఁ జనినవిధిగో మిగిలియున్న యాయు వును వెళ్ళఁదీయుదును !

జ:—నేస్తుఁడా ! దశరథా ! నీహృదయము మెప్పనుము మంచిమార్గమును గలిగినదియే. ఇది క్రమముగ నొనర్పంచగు.

రా:—(సమీపించి నమస్కరింతును.)

జ:—బాలకా ! రమ్మురమ్ము ! (బిగ్గఁగౌఁగిలించుకొనును.)

ద:—(ఆనందముతోఁ గౌఁగిలించుకొని) రాము నభిషేకింప జామదగ్న్య విజయకాలనే యిక్కలి యోగ్యము. కాలహరణమేల ?

లక్ష్మణుఁడు:—(ప్రవేశించి) ఇదే అయ్యలకు మంథర తెచ్చిన కైకేయీ మాత యుత్తరము !

జ॥ ఏ:-(ఒకరి నొకరు చూచుకొందురు.)

రా:- (సంతోషముతో) తమ్ముఁడా ! లక్ష్మణా ! అమ్మగారికి సపరివారముగా కుశలమని మంథర చెప్పినదా ?

ల:—అటులే చెప్పినది.

రా:—మనప్రవాస మమ్మగారి నెంతి యుమ్మలింపఁ జేసినదో!

జ:—(ఉత్తరము నందుకొని చదువును) స్వస్తి మహారాజు లగుదశరథులకు కైకేయి విజ్ఞాపనము.

గీ॥ అడిగెదను మున్ను నాకు మీ రిడినరెండు
వరము లిప్పుడు మీ రాజ్యవైభవంబు
భరతుఁ జేలుత, ననుజుతో భార్యతోడ
నేగ రాముఁడు పదునాలుఁగేండ్లు వనికి॥ 66

జ॥ ద:—(ఇరువురు మూర్ఛిల్లుదురు)

రా:—(ఉత్తరమును దలధరించి) తమ్ముఁడా ! లక్ష్మణా ! అయోనిజయు నన్ను సేవించుటలో నీకుఁదోడగునీవది నె న్దీసుకుని ముందుపద !

(లక్ష్మణుఁడు నిష్క్రమించును.)

రా:——నాయనలారా ! ఊఁజడిల్లుఁ డూఁజడిల్లుఁడు. (పైకొంగుతో విసరును.)

జ:—(తేఱి, నింగిఁజూచుచు)

గీ॥ చెట్టబట్టెనదే రఘుక్షితిత లేశుఁ !
దరణి ప్రాచీన దేవుఁడే తనకుమామ !
స్వయము జనకుండె కేకయచక్రవర్తి !
ఇట్టికర్మమ తన ? కయ్యో ! ఏమిచెప్ప ?॥ 67

రా:——(విసరుచుండును.)

ద:—(తేఱి నిట్టూర్చి)

గీ॥ మంటమండుచు ముంచెడి మైకమందుఁ
జెప్పనూహింప, నిదియని విప్పరాదు
అనుభవించుచు నావంతు ! అయ్యో ! రామ !
ఇట్టి నను పీడ నెటు లుత్సహించితయ్య॥ 68

(విమర్శించి) బిడ్డా ! జానకీ ! నిశాచరుల కతిథివగుట కేనా యీ దశరథునిల్లు నీవుప్రవేశించినది. (మూర్ఛిల్లును.)

రా:—తండ్రులారా ! ఊఱడిల్లుఁ డూఱడిల్లుఁడు.

జ:—(తేఱి మిన్నుఁజూచుచు) మంచిది ! మిత్రిమా ! కైకేయీ ! విశ్వంభరాపుత్త్రిక యగునాకూనకుఁ బతియను గమనము నైనఁ బ్రసాదించితివి

మ॥ విలుకాండ్రేక బసివాండ్రు పంక్తిముఖదుర్వీర్యంబు... సింహంబ్రో వలు, మాసీతయె లేఁతకూన, బహుళాపత్పూర్ణము ల్కానలు, నీభర్తయె యీయకీర్తిఁ దుడువ న్ప్రాణంబుల న్వీడఁడో ? చెలియా ! కేకయునింటఁ బుట్టియు ననౌచిత్యంబు నెట్లోర్చితో !॥

కష్ట మతికష్టము. కైకేయిమూలమున కలిగినయీదుర్యశము పెచ్చు పెఱుఁగుచు రాఁగల భరతయావరాజ్యలక్ష్మికర్ణమ్ములకు దమాలపల్లవంబై చెలంగుచుండ నేనుమాత్ర మీజనపదంబుల నెట్లు తలయెత్తుకొని తిరుగుచు లోకులముఖంబులఁ జూడఁగలను ?

రా:—(లేచి) మామగారూ ! మాతండ్రిగారిక్షేమము నాకుఁ దెలియుచుండునట్లు లానర్పుఁడు ! (నిష్క్రమించును)

ద:—(తేఱిలేచి) బిడ్డఁడా ! రామభద్రా ! నన్నురక్షింపవేయీ ! (జనకుఁడుపట్టుకొన నిష్క్రమించును.)

ఇతి నాల్గవయంకము



శ్రీ మదనర్ఘ రాఘవము



అయిదవయంకము.

రంగము (కిష్కింధావనపరిసరము)

ప్రవేశము — శ్రమణయు, జాంబవంతుఁడు.

జాం:—తరువాతఁ దరువాత ?

శ్ర:—అంతట మిథిలనుండి బయలుదేరి మంథరశరీరమును వదలి మారుతి సంరక్షణమున నున్ననాబొందిలోఁ బ్రవేశించి గంగదరి శృంగిబేర పురమునకు వచ్చియుంటిని.

జాం:—అటుపైని ?

శ్ర:—నే నటఁగాలువెట్టఁగనే "యిరుగో ! రామలక్ష్మణులు ! నిదిగో ! సీత !" అనుచు నెల్లెడ వినవచ్చెను.

జాం:—(సంతోషముతో) ఆఁ ! ఆఁ !

శ్ర:—అటుపిమ్మట సీరామలక్ష్మణు లెవరని యోడనడపువాండ్రిదార సన్నడుగగా నిట్లుచెప్పితిని

గీ॥ దశరథునికోర్కి మానీంద్రుదయయుఁ గలియ
నాదిపురుషునికళ నాలుగై జనించె
నందు గుణమయుఁడగు సీతఁ డగ్రజుం డ
తండు ధీరోద్ధటుఁడు తృతీయుండుసుమ్ము !॥ 1

జాం:—శ్రమణా ! చక్కగఁజెప్పితివి. తరువాత ?

శ్ర:—పిదపఁ గలసివచ్చినబందుగు లుదకాంతానుసరణమున మఱలి పోవఁ దత్తఱముతో గుహుఁడు తెచ్చిననావ నెక్కి

చ॥ ఇవుతలపూవుదండ సురసింధువు గంగను దమ్ముఁ డాలి తాఁ
మువురె తరించి, కే వనుజుఁబోలినమైత్రిగ నావికుఁ గృప
ద్దవిలిచి, బోయెత ల్పత్రఘలతి న్బడవ్యామకుచాళి రొమ్ముచుఁ
మిపిలడివేడ్క వెన్కన గమించెను జిత్రసగాన కాత్రుటిఁ॥

జాం:—ఔరా! ఎంతకరుణాజనకము!

శ్రీ:—స్వామీ! తమకు దుఃఖాకరమగుననియే వారచట గారచెట్టు క్రింద జడలదాల్చినవైనమంతయుఁ దెలుపమానుచుంటిని.

జాం:—శ్రమణా! ఇదియంతయు వారి భావికళ్యాణమునకే కాఁగలదు లెమ్ము! ఆవెనుక నేమి జరిగె?

శ్రీ:—నేనుమాత్రము బోయరాజును సంతోషపెట్టుటకై అందే ఆఁగితిని. అంతఁ బెక్కురాత్రులుగడచినతరువాత మంత్రిసామంతపరిజనపరివృతుఁడై దశరథుని రెండవకుమారుఁడు తండ్రిస్వర్గస్థుఁడగుటను జెప్పి రామభద్రు నయోధ్యకుఁ దోడ్కొనివెళ్ళుట కాతోవనే చిత్రకూటమున కేగెను.

జాం:—(సందేహముతో) ఆఁ! తరువాత?

శ్రీ:—అంతనో స్వామీ! "ఏవిధిదుర్విపాకముననో కేకయుల కపయశమువచ్చుయోగముండి కాఁబోలు తండ్రిగారిటులమోసపోయిరి. అవిశ్రాంతముగ సొంతముగఁ దలఁచిచూచి తమరు మఱలివచ్చి రాఘవరాజ్యముం గైకొనుఁ"డని భరతుఁ డెంతోప్రార్థించినను, రాముఁ డాతనిమేనునిమిరి "కా"దన జటాకలాపము తానుగూడ ధరించుకొని శరభంగప్రేరణమున రామపాదుకలు లభింపఁ గొని చని, భద్రాసనమున వాని నునిచి, ప్రజలపురోవృద్ధి నరసికొనుచు నల్లభరతుఁ డానందిగ్రామముననే నిలిచెను.

జాం;—(సంతోషమున) అబ్బ! నాప్రయత్నము నీప్రయాసము గట్టెక్కినవి లెమ్ము! తరువాత?

శ్రీ:—మైలవచ్చినప్పు డాయుధములఁబట్టుట తగదని, ఛిద్రములనే వెదకుచుండెడి జనస్థానవాసులగు ఖరదూషణాదులచే క్రూరుఁడగువిరాధుఁ డటకుఁ బంపఁబడియెను.

జాం:—ఛీ! మూర్ఖులు. ఆఁపరానికార్యము లమరినప్పుడు రాజుల కప్పటికప్పుడే శుద్ధికదా! పిదప నేమియయ్యె?

శ్రీ:—విరాధుని జంపుటలో సుంతమఱపింపఁబడిన పితృమరణదుఃఖము పెద్దపెట్టునఁ దన్నలముకొన నట్టిలో యపరక్రియల నిర్వర్తించి, నాలుగుసముద్రములజలంబులుఁ బుక్కిటం ధరించినట్టియు, వింధ్యా

గర్వము సంతాపించి మెలిసట్టియు, వాతాపినంతమునొందించిన, మంగళ కలశమునందును, ఘటజన్ముఁడగు నగస్త్యమహర్షి నివసించునరణ్యమునకై రామభద్రాదు లరుగుచుండ ధారాధరుఁ డనుకాకాసురుం ... హాసించి వైదేహి వెంటఁ బడియెను.

జాం:—(తనలో) ఎట్టిదుర్నీకునము? (ప్రకాశముగ) ఆవెనుక నేమి జరిగినది?

శ్రీ:—ఏమి జరిగినదనుచున్నారా? వినుఁడు!

చ॥ దనుజవరూథినీ ... క్షారకభాండమనంగఁ బొల్చు నా
జనకజ మేనుచూచుకొనఁ జట్టనఁ గాకము చీఱ, వైళ మ
య్యనఘుఁడు ... దీసికను గ్రహించి మహాస్త్రము మంత్రితంబుగా
నొనరించి వేసి తన్నయనమొక్కటి గ్రుడ్డిగఁజేసె నీసునన్॥ 3

జాం:—తరువాత?

శ్రీ:—తరువాత, నోస్వామీ!

క॥ క్రమత సుతీక్ష్ణుఁడు మొదలగు
ముని శేఖరులకును సేవసలిపి యగస్త్యా
నుమతిన్ రఘూద్వహుఁడు తా
నమరెన్ బంచవటీ వాసమై స్థిమితముగన్॥ 4

జాం:—(సంతోషముతో) అసురులయినచో మనచేతులలోఁ బడినటులే, ఋశ్యమూకమునకు జనస్థానమునకు నడుమ నెంతోదూరమా?

శ్రీ:—స్వామీ! ఇంతవఱకు వినవలసినముఖ్యాంశ మింకనూ విననేలేదు తమరు!

జాం:—అవహితుఁడ నేమియది?

శ్రీ:—అచ్చటఁ గాముకియై చుప్పనాతి రసముంగూర్తునని పతిచింతకుం బొల్పడి యప్పాపమునకుఁ బ్రాయశ్చిత్తముగ ముక్కుఁజెవులునుం బెదవులను మూఁడాహుతులుగ లక్ష్మణుకోపాగ్నిని వేల్చికొని పునీతయైనది.

జాం:—(సందేహముతో) అయ్యో! పెద్దబెడదయే సంభవించెనే! చెల్లెలి యీభంగపాటు నెఱింగినఖరాసురాదు లేమయిరి?

శ్రీ:—ఏమయిరా? రామభద్రుఁడు విల్లందుకొన నేమగుదురో అదియే!

జాం:—(నవ్వుచు) వారికి సహాయముగఁ జేరినవారుఁగూడ విరాధునివలె
కచే నలిగినమార్గమునే పట్టిరా?

శ్రీ:—మఱేనండి.

జాం:—శ్రీమణీ! ఇప్పుడుగదా! రామరావణులకు శత్రుత్వము బాగుగ
ముదిరినది.

శ్రీ:—(నవ్వుచు) ఆర్య! ఖరదూషణాదుల వృత్తాంతమంతయుం జెప్ప
టచే నీచుప్పనాతినోరునొవ్వసక్క-జాలేకుండఁ దానిముఖముంజూడఁ
గనే రావణున కంతయును బోధపడఁగల దన్నుగా నిప్పుడేమైనదను?

జాం:—(నవ్వుచు) శ్రీమణీ! నంతలోవచ్చుకీడును బోల్చుకోలేని
ముగ్ధుఁడ నగుచున్నాను.

ఉ॥ కౌశికయాగమే మొదలుగా పగ రాఘవసూనులందు లం
కేశున కిప్డు బంధువులునే న్నతులైరి? త్రిశక్తిసంభృతా
వేశుఁడు మాయలాఁడు బలవిశ్రుతుఁ డెమ్మెయి ముక్కు-లుంజెవు
ల్వాశిలు చెల్లి మోముఁ గనినన్ మని నైచున చేఁగకుండఁగన్॥

మెల్లమెల్లఁగా వీరియిరుపురిమధ్యమున విరోధము పెఱుగుచుండ
నసహాయతలోఁ దుల్యులై యున్న రామసుగ్రీవులకు సంధి చులకన
గనే పొసఁగఁగలదు లే!

శ్రీ:—స్వామీ! ఇప్పుడు చేయఁదగిన దెయ్యది నాశిష్యుఁ డిప్పుడు మారుఁ
వేసి బోయవాఁడు నగుచున్నాఁడు. లక్ష్మణస్వామికి సత్యాంతమైత్రి
కుదిరినదిగదా! ఈమెట్టుసాయమున రామసేతువము నెక్కఁగాదా?

జాం:—(సం[illegible]షము[illegible]) (నవ్వుచు) శ్రీమ[illegible]! [illegible]జనమే! నీ వప్పుడు
సుగ్రీవపక్షపాతివే! [illegible], సత్యాని మే[illegible] [illegible] లక్ష్మ[illegible]దరి
కనుపుము! [illegible] [illegible]ంచును.

జాం:—[illegible] సన్ని[illegible] [illegible]

(తెరలో) [illegible]! [illegible] నే[illegible]సుకొంటివి?
నై[illegible]కంద[illegible]ంచి[illegible]! [illegible] [illegible] [illegible]చ్చితి!
సీరాము [illegible] [illegible]!

(తెరలో, [illegible]) [illegible]! [illegible]! [illegible]ప్రాణానికీ
ద్రాఁచుపాము న్ను జపించుచు[illegible] [illegible]మా?

జాం:—ఆహా! లక్ష్మణునకు సన్న్యాసికి జరుగునీసంవాదమునంతయు వినవలసినదిగనే యున్నదే (చెవియొగ్గును.)

(తెరలో మొదటిచెంపనుండి) ఆఁ! లక్ష్మణా! నేను సర్వవిద్రావణుఁడనుసుమీ! అట్టులగుట నేనెవానినోర్చి గౌరవపూర్వకం గావింతును ?

(తెరలో నొకఁడు) నీ వారావణుఁడవా ?

(జాంబవంతుఁడు విస్మితుఁ డగును.)

(తెరలో మొదటిచెంప) ఓ! చమత్కారీ! "సర్వ+విద్రావణ" అందఱం బాఱద్రోలించువాఁడ ననుపదార్థమును "సర్వ+విత్+రావణ" అని వేఱుగునర్థమును బల్కనెపమున నెదురగునిన్ను నిగ్రహించితిని. భిక్షుకు నన్నుఁబోవనిమ్ము!

(తెరలో-నొకఁడు) నీవుగాని రావణునిఁగాని నాకేమిపని ? మదుద్దిష్టమునకై త్వరగనరిగెదను.

జాం:—ఔరా! ఇదియేమిగొడవ ? పర్యవసానము తెలియుటలేదే! ఒకవేళ రావణుఁడే సన్న్యాసివేషమునవచ్చి రోషమునం బేరుఁదెల్పుకొని పిదప మఱుఁగుఁబఱచి చనియెనా ? (చుట్టునుంజూచి) ఇదిగో! నాచిరకాలప్రియమిత్రుఁడు జటాయువే యనుకొందు నీదక్షిణదిశ నుండి వచ్చువాఁడు ? ఆతనిరాక వేచి యుండేయుండెదను, గ్రద్దలు కడుదూరముచూడఁగలవుకదా! ఇతనికి తెలిసిన తెలిసియుండవచ్చు నాలంకావృత్తాంతములు.

జటాయువు:—(ప్రవేశించి) ఇదిగో! పంచవటి! అన్నట్లు గోదావరియలలతెంపురులచే నలవడిన సుకుమారతాసౌరభ్యములతో దీపించు నడప్పల పగిసరములుగలజనస్థానభూము లవే!

ఉ॥ తేనెమఱంగఁ గోయిలలు తేపకు మావిననల్కదల్పఁ దో
ఠ్ఠ సలిరాలు ప్రస్ఫోదులదువ్వాలు, లుబ్ధకభీతి నెట్టిచం
దానవొదాఁటులేళ్ళకుఁ బదక్షతము ల్వాడిఁగప్పి క్షేమసం
ధానమొనర్చు, ముచ్చటలఁ దన్పు ధునీతటభూము లద్దిరా!॥ 6

జాం:—(కొంచెముసమీపించి) ఇంతవడిగా నెటనుండి మిత్రమా ?

జటా:—(చూచి) ఏమీ ! జాంబవంతుఁడే ! మిత్రమా ! నమస్కారము ! ఇప్పుడు నిన్ను లరింప నిలువఁజాల. మలయాద్రిపైని గూటినుండి మా యన్న సంపాతి కేరఁగివచ్చుచు, మారీచుఁడు తోడుగా నీయరణ్యముల సంచరించుచున్న రాక్షసరాజుం గంటిని. దీనివలన నెద్దియేనీడు కలుగునేమో యని రామభద్రునందలి నాస్నేహము నన్నుఁ త్వర సెట్టుచున్నది.

జాం:—(తనలో-నేనెఱుంగఁగోరినదిదియే!) (ప్రకాశముగ) మిత్రమా ! త్వరగఁజనుము ! (నిష్క్రమించును.)

జటా:—(పరిక్రమించి) అగుపడునదియే పంచవటి ! (వితర్కించి)

ఉ॥ బంగరులేడిమాయఁబడి పర్వెను దవ్వుగ రామభద్రుఁ డ
న్నంగన వేగమేగె జతనంబున వెంబడిఁ చిన్నవాఁడు; భీ
తింగొని మెల్లగా నుటజదేశముఁ దూఱెను భిక్షుకుండు; లో
నం గొనెస్వస్వరూపముఁ; గన ద్దశకంఠుఁడెవాఁ ! ఛీఛీ ! యిసీ !॥ 7

అయ్యయ్యో !

క॥ హా ! నాథా ! నాథా ! యని
జానకి యదె కురరివలె వెసన్గోయిడఁగన్
మానక రథమం దిడుకొని !
ఛీ నీచుం ! డెందుఁబోవు నే నిందుండన్ ?॥ 8

(ఆటోపముతో) (పరిక్రమించి) ఓరీ ! ఓరీ ! రావణా ! నిలు ! నిలు !

శా॥ ఓరోరీ ! దశకంఠ ! అంటువడ నీయుక్వీసుతన్ రామభా
ర్యారత్నంబును దాఁకి తేజము నెదన్ గ్రాపించుకొన్నాఁడవే !
ఛీ ! రోయన్వాలదే భవత్కులము వాసిన్, ద్వాద్గుదా త్తంసదు
ర్వారస్థైర్యుల నాపుల స్త్యముఖసత్బ్రహ్మలన్ ! నీచుఁడా ?॥ 9

ఓరీ ! రాక్షసాధమా ! పట్టియట్టహాసము లనుపొగలతో నీపది మోములనుపుట్టలు ధూసరితములుగ నేమిచునుమన్నాఁడవు ?

క॥ సకలజగద్బహుసమో
హాశ మగుసీతాఖిం ...

మకరాలనుండి త్రాఁద

న్నుకొనెఁదల చె ముసలిగ్రద్ధ! నొత్తునా యేమో!॥ 10

పానియా? ఓఁపాపీ! ఇదియా నీయిచ్చుప్రతివచనము! నిలు! నిలు!

క॥ కనులఁ గానవు భుజబలగర్వ మెనసి!
దొంగ! యనిపిల్వఁ బాఱిపోవంగఁజూతు!
కిటిలసఖపాలి నెంతయుఁ గ్రూరకర్మ!
జటాయువు! నీహృది నెట్లుఁజీల్చు!॥ 11

(నిష్క్రమము)

ఇతి శుద్ధవిష్కంభము

లక్ష్మణుఁడు:-(ప్రవేశించి) అయ్యో! దశ యెట్లుమాఱెనది! అడంపరాని కఠినమైనక్రోధమునకు శోకమునకు లజ్జకు నాస్పదమై గహనము విషమము నైనదిగదా! ఇదిచేసిన బాగన పిలిచుటలేదే!

ఉ॥ అంతటిసంస్కారకంఠుఁడే దురాత్మత వంచనఁజేయఁ గ్రోధధూ
మాంతరితంబు లోపదము లక్షరము ల్పగమాడునన్న! యా
యింతిజటాయు నీల్గెనన నేర్పడువంత రుషాగ్నిహోత్రిభా
స్వంతిము నైనసాయిషువు లిడుఁ జాపముపైనిఁ గడుఁ స్థిరంబుగన్॥

రా:-(ప్రవేశించి మిన్నుఁజూచుచు కన్నీటితో)

మ॥ కులమా! శౌర్యమ! బాహుసంపదయ! నిగ్గున్నిష్ఠయా! మున్ను రాఁ
గలకాలంబుల నీవలెన్ యశముకల్గన్ గాంచరెవ్వారు! నే
బలవద్యత్నము నెంతకాలముగ సల్పన్ జాలి విరాధ్వసం
చలనన్ గూలితి నేఁ చేతిమీఁదుగ! దశాస్యా! ఛీ! భ్రమాధీనతల్॥

(విమర్శించి, ఖేదస్మితమున) అహో! పౌలస్త్యుఁడా!

మ॥ తొలినో నాచెవినాచెవి న్వినినసిద్ధు ల్నీదుదుర్వృత్తముల్
వెలుగ్రోఁ దెల్పఁ బులస్త్యుఁ డొక్కఁడువినా, విన్నట్టిదేవర్షిభా
స్వదులెల్లన్ స్నగ నీదుతాతపిత విశ్వగ్వృత్తిచే నల్వయే
తోఁగిగ యాతలవంపుల న్గనుచునో దీపించులజ్జాభృతిన్॥ 14

(క్రొంచెముధ్యానించి) హా! ప్రియా! విదేహరాజపుత్రి!

(దుఃఖము నాపుకొనుటఁ జూపును)

ల:–(సమీపించి) అన్నగారూ! ఈశోకము మీయంతవారింగూడ నాక్రమించెడినే!

గీ॥ గుండె వ్రీలంగఁ జేసెడిక్రూరగతిని
దైవవశముగ వ్యసనము ల్తారసిల్లఁ
గనె మహాత్ములమనములు కడఁకఁగొనవె
ధైర్య మనువజ్రకంచుకధారణంబు!॥ 15.

రా:–(నిట్టూర్చి) తమ్ముఁడా!

గీ॥ కట్టుబడి యుండుహృదినిదుఃఖంబు రుషయు
సహజధైర్యంబు గలయట్టి చతురమతుల;
నిచట న న్నియపత్రప యెంతయేసి
నొంచి చెలరేఁగు నేమొనరించువాఁడ!॥ 16.

ల:–(ముందుఁజూచి) అన్నగారూ! జనకసముఁ డగుజటాయువునకు వీరలోకము నొసంగినసిద్ధక్షేత్ర మగుఁదగునరణ్యప్రదేశ మిదియ కనుఁగొనుఁడు!

మ॥ సొరిది న్బిద్దల తాతవక్రనఖచంచుక్షేపము లావటా
సురు తేరుల్ బహుభిన్నభిన్నముగ నిచ్చోఁ గూల్చె వీక్షింపుమా!

రా:...(దుఃఖమున)
తరుణీ! హా! కడుధన్య వీవయిన సందర్శించి తాపం త్రికం
ధరమత్తేభదశాస్యభేదనహరిన్ ధైర్యాబ్ధిఁ బక్షీంద్రినిన్!॥ 17

(లక్ష్మణుఁడు నానుకొని ధ్యానించుచుండును)

ల:–(తనలో) అహో! మనస్సంతటిని మిక్కిలిగ నాక్రమించుకొనిన యీశోకము మహాదోషమునలె బహుళానర్థదాయక మగునుగదా! ఇతరములపై కీయన మనముం ద్రిప్పఁజూతును (ప్రకాశముగ) అన్నా! అటుచూడుఁడు పటుచూడుఁడు!

సీ॥ వింధ్యశుద్ధాంతకన్యలై వెలయునదులు
పక్షులు గ్వాను లొంటంటెడుఁ బుడుపుడల
సితవాఙ్యవృత్తంబుల నాత్మముగఁ
గొనుఁ బుఱకెపునరాఖ్యతి ననుపమముగ॥ 18.

రా:–(కన్నులెఁదెఱచి. నిట్టూర్చి)

ఉ॥ కేఁ దలవర్లుగా నుపచరించి తొగల్మెడుఁగ న్విశాయ మ
ర్కోదయబోధఁ బద్మతతు లూని ఘోనర్చెడియామికాన ని
త్లోదయివాలు వీనుల మ దేభచయంబులతాళము, ల్మయూ
రాదుల నృత్యవిభ్రమము, లన్నిసరిత్తులనే న్మనోజ్ఞతన్॥ 19

ల:—అన్నా! మాల్యవంత మనుపర్వత మిదియే!

ఉ॥ దొమ్మిగ దుండగీఁడడవిదున్నలు కొమ్ములఁజిమ్మ దొర్లి గుం
డ్లిమ్ములఁ గూర్చు చూల్మృగుల కెప్పుడు గర్భనిపాతముల్! గుహా
గ్రమ్ములఁ బ్రౌఢభల్లుకవరమ్ముల హిక్కల కుల్కి కాననాం
తమ్ములబోయలేని గళితమ్ము లొనర్తురు విండ్లునమ్ములున్॥ 20

రా:—(చాలసేపు నాంచికన్నీటితో)

ఉ॥ చుట్టు నెమిళ్ళుగుంపు లెటుచూపెడినో తమయాదరంబు లే
తట్టునఁ దేంట్లజోడులు కదంబవిభూతుల నెట్లుకోరిలునో!
పుట్టల భోగిదంపతులభోగము సత్ఫలదంబుగాఁగ నీ
గ ట్టిటు నూత్నమేఘములఁ గార్చెడినో నవనీతతోయముల్!॥

తమ్ముఁడా! లక్ష్మణా! న న్నానుకొనుము! మనసు నిలఁబట్ట లేకున్నాఁడను!

ఉ॥ ఉస్సులఁ దంపులేదు, మొగమో కడుఁస్రుక్కె, నెలుంగు రాచె, మై
డస్సెనయంగము ల్సుడివడన్ జెడి పాలె, ముసించె జాడ్య, మం
భస్సులు నూరెఁ గన్నుఁగవ, బ్రమగ్గె నహో! స్మృతి, జానకీవ్యథన్
బుస్సనుపోక మిప్పటికి పొందెనుమీ పరిపాకతీవ్రతన్॥ 22

(లక్ష్మణునిఁ బానుకొనియుండఁగనే కన్నులు మూసుకొని) హా! ప్రియసఖ! దండకారణ్యవిహారసబ్రహ్మచారిణీ! (మాటి కిట్లు పలవించు చుండును)

ల:—(చింతాక్రాంతమనసలో) దేనిచేత నీకరుణారస మింకొకటిగ మారు గలదో...! (తెరలో) ఆ! పాపీ! నీచ కబంధా!...వీఁ డుండఁ గోవఁడు!

రా:—(విస్మితసంభ్రమములో) తమ్ముఁడా! దురాత్ముఁ డగు కబంధరాక్షసునితోఁ బోరు సలిపెడు నీప్రియమిత్రుఁ డగు గుహుఁ డనితోఁ జున్నది

రాక్షసు లనేకమాయలుగలవారు కావున, ద్వారగనేగి యీతని ననుగ్రహింపుము! (లక్ష్మ.ణుడు నిష్క్రమించును)

రా:— (ప్రక్కలం జూచి సకరుణముగఁ గన్నీటితో) దేవి! వామశీలా! జనకరాజనందినీ! నీయఖిలరహస్యములకు సాక్షిభూత మగు నెట్లు గన్నెరుపొదలవరుస యిదిగో! ఇచ్చటనేకదా!

ఉ॥ నామెయి నానఖాంకురము, నాసఖ! నీకృతె మంచు నీసఖీ
స్తోమముతో వచింతుననుమాట భయపెట్టఁగ, నూని యంకిలిన్
నామదిఁ దృప్తినొందఁగ ననంగపరీమళముద్ర స్వేచ్ఛ నే
నేమొనరించినన్ సయిచితే అలనాఁ డెటువిస్మరింపెసునో?॥ 23

(విల్లుఁబూని లక్ష్మణవృత్తాంతము వినుగుహూహాలమున నిల్చును) (గుహునితో లక్ష్మణునిప్రవేశము)

గు:— దేవరవారికి జయము జయము!

మ॥ అసురత్వం బొనఁగూర్చుపాపములు మాయన్ స్వర్గమున్ జేర రా
క్షసుమ్రిందించె, జగద్విచిత్రచరితన్ప్రార్థించె, గర్విష్ఠులం
దు సమర్థుం డగుశాస్త్రగా, నమరులందో? భీతిఁబో కార్చుదు
ర్గసమానుండుగ నీసహోదరుఁ డహో! ప్రాథిన్విరాజిల్లెడిన్॥ 24

రా:— మంచిపనియే జరిగినది. వానికి దేవలోకమార్గములు శుభములగుంగాక. అబ్బాయీ గుహుఁడా! మింట నెదియో పెనుకొండవలెం గనుపట్టినది. అది యీయామడచేతులవాఁడు ధరించినయాయుధమే ననుకొనియెద.

గు:— గీ॥ అసురనాథుని దుందుభియనెడివాని
వానరాధీశుఁడగువాలి పట్టిచంపె;
వానిమెముకలగూ డది బాలుడితఁడు
కాలనెగజిమ్మెఁ, దమ రదికాంచియుండు?॥ 25

ఇయ్యది వాలి పోయినకుం గాల్దివ్వ నొక్కకారణం బయ్యెడినే మో!

ల:— అయిన నేమి?

రా:— తమ్ముఁడా! అటులనకుము! పురాతనవీరు డయినయాయింద్రసూనుఁడు మాననీయుఁడు సుమా! (గుహునితో) బిడ్డఁ డెందుండి వచ్చువాఁ నీయోజనబాహు నడ్డగింపు కలిగినది?

గు:— ఆకాశయానమున పడిగా రావణుఁడు సీతాదేవి...

రా:— ఆఁ! యేమైనది?

గు:— ఉత్తరీయము పడుచుండఁగా హనుమంతుఁడెగిరి యందుకొనియెను. గుణాగ్రగణ్యులైన వారలు పగు సుగ్రీవకుమారుఁడు మిమ్మును సంతోష పెట్టువారైయుగాదీనిని మీకుఁ గానుకగా నాచేఁబంపెను (రాకిచ్చును)

రా:— (అందుకొని హృదయమునకొత్తుకొనికన్నీరుకార) అయ్యో! జీసీ! విదేహసంజాతసీ! ఈయుత్తరీయ మొక్కటనే నాకు నిన్నుఁజూడ మిగిలెనా? (కన్నులు మూసికొని లక్ష్మణునానుకొనును)

ల:— గుహాంఁడా! సుగ్రీవుఁడు కుశలియేకదా?

గు:— అతనిసేమము నీవెప్పు డపుడు దలఁచితివో అప్పుడే యాతఁడతి కుశలి.

రా:— (తనలో)

చ॥ ఏఁగ దశాననుండు చనియె న్గొని సీతను, మున్నె చంద్రశే
ఖరుఁ గొలునట్టి దనంతఁ దరుగండె శిరంబులదండ? దీనిపై
నుగ్రవగు శిక్ష వేఁడొకటియున్నదె వానికిఁ? జంద్రహాస సం
చరితపథాననే నడుమ సమ్మతిఁ జూపునె నాశరం? బిసీ!॥ 26

ల:— అన్నగారూ! మనయెడల నీవనచరులుగూడ మంచితనమునే యవలంబించుచున్నారు.

రా:— ఏమంటివి? మనకు సుగ్రీవుఁడుజ్ఞాతికదా! మన యిక్ష్వాకురాజర్షి వంశమూలపురుషుఁడగువేవెలుంగుదొరయేసుమా యాతనిజనకుఁడు. (ఎదపైనున్న యుత్తరీయముంజూచి), సోదరా! గుహుఁడా! సుగ్రీవహనుమంతులఁజూడవలయునని యున్నదోయీ! ఋశ్యమూకమున కేగుదారి నగపఱుపుము!

గు:— (సంతోషముతో) (దనలో) జాంబవంతుని యాలోచన యెంత శీఘ్రముగ ఫలించినదీ! (ప్రకాశము) ఇటే! ఇటే! మతంగాశ్రమము మీఁదుగా (అందఱుం బరిక్రమింతురు)

గు:— చూడుఁడు! చూడుఁడు!

ఉ॥ క్రోంబురదంచుమంకెనలు గుత్తులపూ ల్దొడుగంగ, నిత్యనా
ట్యంబులఁ గేకులాడఁ, గగురట్టులు జంబువు లీనఁబండ్లఁ బా
ర్వంబుల గుప్పుడు ల్శబరభామల మన్మథదీప్తి రేఁపఁ జో
ద్యంబుల వింధ్యపర్వతపుదారులు కన్నులఁ గొల్పుఁబంపవుల్॥ 27

రా:— (అంతటంజూచి, వగతో)

ఉ॥ అంతటఁ బుట్టుపెక్కులల నంగఁగొనంగలనేర్పుతో వడి
న్గంతిడు పంపగాలికి వికాసము లేలకులొంది చుట్టు నీ
చెంతలఁ దావులుబ్బఁగ, విశీర్ణమతి న్వెయిమాయసీతల
న్భ్రాంతిని వ్రాయునన్నుఁ దెలుప న్వనభూము లొసంగునూఁతముల్

ల:— అన్నగారూ! ఇటుచూడుఁడు!

చ॥ కలిసెడిపోతు భీతిఁ జనఁగా విరహాన నహంబుఁదక్కి బె
గ్గిలుహరిణి న్గన న్గరుణఁ గేళ్లుఅుక న్నశ్రు గద్గదోక్తుల
"న్జెలువుఁడ! చాలు నేయ!" కనఁ జెం చపరాద్ధతకు న్దొలంగఁ డా
ములికిమె నూటితప్పఁ జనెఁబో! అపరాధము లేనిపోబడిన్॥ 29

రా:— (కన్నీటితో) అయ్యో! దేవీ! వైదేహీ!

గీ॥ అల్లమారీచువేఁట నత్యంతదృష్టి
నునిచి నేనేగియుండ రావణుఁడు రాఁగ
నీవిభీతాంబకంబులు నిజమ యిట్టి
హరిణినేత్రంబు లట్లుండె ననితలంతు॥ 30

ల:- (తనలో) అన్నగారిహృదయమును వినోదపెట్టుటకు వేఱొకయు
పాయ మేదిచెపుమా'

(తెరలో) ఓహోహో! వానరులారా! చెప్పుఁడిప్పుడు ! నాకీర్తికామినికిఁ
గ్రీడానగమనఁదగు నీదుందుభికంకాళము నెవఁ డిట్లుచిమ్మినవాఁడు!

గు:- (చూచి సంభ్రమమున) దేవా! కనుఁడు! కనుఁడు! జందెముగా
ధరించిన కనకమయసహస్రదళకమలమాలిక కాంతులెగప, సహ
జారుణదేహకాంతి దుందుభికాయము నెవ్వరోయెగఁజిమ్మి రను
తామసోద్రేకమున ముమ్మొనంగులుగ జేవురింప వానరపట్టభద్రుఁ
డయినవాలి యిటేవచ్చుచున్నాఁడు!

ఉ॥ చంకి దశాస్యు సంగములు జూనట నల్పి క్షణాన స్వర్గమే
కాంక్షితము న్బ్రసన్నబభుజాధికవీర్య సతంబుఁ జూచుమే
ల్పొంక నమ్మకైకినుల్వోయియుఁ బత్తడితమ్ములమాలగా నిరా
తంకత సంపర్కిఁ శ్రీఘనుని దాఁగయిసేసె నటంచు నెంచెదర్॥ 31

ఈమహానీయుఁడు దేవరవారి ఋశ్యమూకయాత్ర కించుకవిఘ్నము కాఁగలదేమో! అందుచే నేను ముందువెళ్లి సూర్యపుత్త్రునకుత్సవ ముం గూర్తును.

రా:- అట్లులే యొనర్పుము

గు:- ''మిత్రుఁడనుపదముచాటున నీసేవఁ జేయఁగోరుచున్నాఁడ'' నను సుగ్రీవువాక్యమును మఱువకుఁడు!

రా:- (అవధారించి) తమ్ముఁడా! లక్ష్మణా! నీమిత్త్రుఁడగుగుహుఁడు నిట్లుచెప్పుచున్నాఁడు. అదిగాక పోయినను, మంత్రోత్సాహశక్తిసంపన్నులుగూడ సిద్ధులగువారు ప్రభుశక్తినే కోరుచుందురు. అందుచేత నే నీసుగ్రీవుని వాలిస్థానమునస్థాపించి యతనికోశదండము లూఁతగా సమగ్రశక్తినొంది పగఁ దీర్చుకొందును.

ల:- (నవ్వుచు) పరిబలోపయోగ మొనఁగఁగల యింద్రసూను మపేక్షించి రిక్తుఁడగు సుగ్రీవుసంధి నుపయోగించుకొని సిద్ధినొందుదు మనుకొనుట వంకతిరుగుడుగాదా?

రా:-(నవ్వి) తమ్ముఁడా ! నీవనినదికాదనను కాని,

ఉ॥ రావణునంతవానిని బరాజితుఁజేసినవాలి సంధిఁ దా
నేనరియించునే ? యుదుగ నిచ్చునె ? సాయము రూఢిగాఁగ సు
గ్రీవుసమైత్రి గట్టివడఁ గీశపతి వ్యథియింతు, నవ్యదా
రానన బంధ పుత్త్రుఁ డనిక్రాఁగుశచీపతి వంతఁ దీర్చెదర్॥ 32

ల:-అన్నగారియాలోచన లెప్పుడుఁ గార్యజ్ఞతనే వెల్లడించును. అదియునుంగాక, శాపమోక్షమునుంబడసి స్వర్గమున కేగునారాక్షసుఁడు గూడ గుహునిమాటచొప్పుననే దేవర నిర్ణయింపఁగలరనియె.

రా:—అందుచేత నీగుహుఁడే యెదురురాయభారము నడుప నర్హుఁడు.

ల:—(గుహునితో) సఖా ! నామాటలుగ నీవాసుగ్రీవునితో నిట్లు పలుకుము.

మ॥ నినుఁగన్నట్టియినుండు మాకులగురుండే ! మామనుత్త్వాపుఁ డ
య్యెను దా నీకును మాఋదల్లినుశేషుఁ డిట్లైన్నంగ సాజంబ నీ
కును మాకు న్గలమైత్రి; క్రోత్రిప్రకృతి గ్రుంకింతువా దాని, వా
లిని బోకార్చుశరాళి కొంకవు నిను న్లేహంబుగా మాన్పఁగ ! ॥ 33

రా:—బాబా ! గుహా ! మాలక్ష్మణుఁ డెప్పాలయ్యమీాదికోపముచేత
నేమినేమియో యనుచుండురులే ! ఈరాముఁడో ప్రతిక్షణ ముజ్జ్వ
లితమగుచున్న యీజానకీవిరహానలము సాక్షిగ నగ్ని మోల సుగ్రీ
వునితో సఖ్యమునొనర్ప సుముఖుఁడైయున్నాఁడు.

గు:—(సంతోషమున) సూర్యపుత్త్రుఁడు దేవరవారిచే మిక్కిలిగనను గ్ర
హింపఁబడినాఁడు, (పరిహాసముననవ్వుచు)

శా॥ ఆసుగ్రీవుని బక్షపాతమధురం బౌచూడ్కిఁ దా మాదుకో
మానేమం బనుకొంద్రో యేమొ! సుతుఁ డిమ్మాద్రిఁ బ్రభుండౌట కెం
తోసంతోషముతోఁ దదీయజనకుం డుప్పొంగఁ దద్భానుపా
ళీసాహస్రిమహోత్కటోష్ణములు నల్లి న్వాలి మన్మోన్చుఁజూ ! ॥ 3.

ల:—(నవ్వుచు) ఏమిది ? సుగ్రీవునకు రాజ్యప్రదానముంగూడ నేమంగీ
కరించిన ట్లిప్పుడే యీగుహుఁ డనుకొనుచున్నాఁడే !

రా:—(నవ్వుచు) వత్స ! గుహుఁడా ! ఇప్పుడే రాజ్యప్రదానవిషయము
నే నెనఁదలపన.

గు:—(వినయమున నవ్వుచు) మహాపురుషులమార్గములిట్టివే.

క! సంకల్పమె సత్పురుషుల
నుంకింపఁగఁ జేయుఁ గృతుల నుత్సాహమునన్
బంకజముల కేపగిలిన ను
టంకించె నినుండు ? తెల్పుడా ! సిరిఁగూర్పన్ ॥ 3

(మఱలఁదెరలో) ఓహో ! సమీాపవానరులారా ! వేగమవెంట?
చెప్పుఁడు ! దుందుభిమెముకలగూడు నెగఁజిమ్ముటచే స్పష్టమగు
చున్నగర్వమున నంధుఁడగు నెప్పఁ డింతకాలమునకిప్పుడు నాభుజ
కండూతిం దీర్చుకొన గుదికాఁదలఁచెనో ?

గు:—(తనలో)

ఆ॥ ...గస్త్వ ...గ...ధ మెంచుచు సత్య
కోపియైన ప్రసన్నకుంజరుండు
...ప్రేరణంబున నుగ్రుడై
వచ్చినాడు ... బట్టె॥ 36

అంపినాడే నేను ...కముపు...కాల మీవీరవిహారసుఖము ననుభవింతును

వాలి:—(ప్రవేశించి, ముందుజూచి) అం రే! ఎవరీ ప్రసన్నోజ్జ్వలాకారులు! రాక్షసకులాశామల్లిగిరిపడుటకు వీరే కారకులా? (జ్ఞప్తి నభినయించి విశ్వాసముతో) నాప్రియమిత్రుడగు లంకాపతి చెప్పనే చెప్పినాడు.

గీ॥ "జనకుడు త్యజింప మాతభాగ్యమనుజుడొక్క
యలదీవోర పెద్దబిడ్డడింద నుజుతోడ
భాగలబ్ధం... కాంతారవాస మూని
బ్రమిసి...యించు దండకారణ్యభూమి॥ 37

వారిమువ్వురు వనులం జరించుచు మననిశాచరుల దోచుకొనుచు దొంగవృత్తి నవలంబించియున్నారు వారిని వారింపం జూడు"మని. వీరును మఱివారును వారే యైయుందురు.

రా:—తమ్ముడా! ఈమహావీరుడేమి చెప్పునో!

ల:—(కొంచెముసమీపించి) చూచితివయ్యా యిచటిమమ్ము?

వా:—ఓహో! ఈమీరెవరు?

ల:—మేము క్షత్రియులము రాఘవులము.

వా:—ఆయుష్మంతుడా! ఆకారమే ఆజాతింజెప్పుచున్నది. విశేషమున్న జెప్పుము.

ల:—రాఘవుల మనియుం జెప్పలేదా?

వా:—(అసూయతోవలె) ఆ!

ఆ॥ రూపములె క్షత్రియత్వంబు జూపగలవు
రాఘవపదంబొ వంశంబు క్రమమె తెల్పె
నామము లెఱుంగదలచిననాకు గులము
తెలిపినంతనె కోరిక తీఱగలదె?॥ 38

ల:—(ధైర్యసంభ్రమమున) మే మారామలక్ష్మణులమోయీ !

వా:—(సవిత్కరముగఁదనలో) ఆ యనుదానిచేఁ బ్రసిద్ధుల మనుచు
న్నాఁడు. శివునివిల్లును విఱిచినవాఁడు వీరిలో నొక్కఁడయియుం
డునా ? కాని మ్మనిచూచెద. (ప్రకాశముగ నవ్వి),

శా॥ వేషాలో ? సమరార్థసాధనములో ప్రేయస్స్వరూపంబులో !
భూషాతుల్యగభీరసత్త్వములో ! సమంబు లున్నాడ మీలోన భూ
యోషాధీశవధవ్రతు న్భృగుపతిన్ వ్యర్థాక్రాంతదీక్షుండుగా
నీసద్వీరు నొనర్చు రామపదుఁ డేఁడీ ? చూడఁగా వేడుకౌ !॥ 39

ల:—(వినయమున) ఆర్య ! సంక్రందననందన ! నేను లక్ష్మణుఁడ !

వా:—కుమారా ! ఈయింకొకఁడే దాశరథియుఁ గౌశికశిష్యుఁడు నగు
రాముఁడా ?

ల:—కాకేమి ?

వా:—(సంతోషోల్లాసములతో కొంచెము బిగ్గరగ)

మ॥ ధర త్రైవర్ణ్యమె చేయుభార్గవమహాస్త్రక్రాంతిలోనుండి భూ
వరజాతి న్దొలగించినాఁడవట ! సెబాసు ! సుప్రభాతంబు ! క
క్ష్యరసం బార్చిన పంక్తికంఠసమరోత్కం బైసకంఠపాటికిన్
దొరకన్గల్గితి, నేఁడు నాకనులు నెంతో తేజు రా ! రమ్మిటుల్ !॥ 40

రా:—(చూచి, హర్షమున) ఈమహాబాహుఁడేనా సంక్రందననందనుఁడు ?

క॥ ఈవీరవరుని రక్తిం
జేరనకిష్కింధనైన శ్రీవసుమతి యా
రావణపరాభవంబుల
హావడికి న్దొలఁగి యూర్పులాడ నెసంగున్ ॥ 41

(పరిక్రమించును)

ల:—ఓమహాభాగుఁడా ! వీరే మాయన్నగారు రమ్ము ! ఇటు ! ఇటు !

వా:—(సమీపించి) రామభద్రా !

గీ॥ ప్రాణమొడ్డి పోరాడుసురాసురులకు
సభికుఁ డైయున్న నారదసంయమీంద్రుఁ
డిపుడు నీవు నాభుజముల కింపుమగ్గ
పరాక్రమపు మేలిసంతోషి నందుఁగాత !॥ 42

రా:—ఓమహాప్రభుండా! ఏమనుచున్నాఁడవు? యుద్ధమందు నిరర్గళ వ్యాపారు లగువారి మూర్ధాభిషిక్తుఁడవుగదా!

మ॥ అమరీవే ఖల నేఁచు వైరితతిపై నత్యంతమై రేఁగు ద్వే
షముచే నెల్లెడ శీఘ్రదం బయిన తేజం బొప్ప నింద్రుండు దే
హమున గ్గాఢటీతూపు లుజ్జ్వలవణాలై వేకను లోఘ్రపగూ
క్షములై మండఁగ నిన్నుఁ బుత్త్రికునిగాఁ గాంచె న్గదా! వానరా!॥

మఱియును,

మ॥ జగము ల్మూఁటి జయించు బాహుపరిఘు ల్పందీనిరక్షోపతిఁ
వగ చెంద నిజకక్షఁ బట్టి తతితో వారాశుల న్సంధ్యవా
ర్చ్యఁగఁ, బ్రత్యక్షముఁ గా ర్తవీర్యుని ప్రతాపం బెన్న రేవ న్విడఁ
జగము ల్చక్కనసంద్రము ల్నదులు నాశ్చర్యంబున న్దోఁగవే!॥ 44

వా:—(వికటముగ, నవ్వి)

క॥ రక్కసిపీనుగుమూకల
నుక్కడచెడి మేటివ్వంద్వయుద్ధంబునఁ జే
రెక్కి యిటుఁ బెక్కునాళ్ళకుఁ
దక్కితి, నీ తేనెనుడులఁ దనిసి విడుతునే?॥ 45

వినుము!

శా॥ దేన స్సర్వనృపాలమారకధనుర్దీపంబుఁ గైకొంచు, శం
శాన జ్ఞానగురుకు భార్గవుకయి న్సంధిల్లఁగాఁ జేసి త
ద్దాసి, స్వీరుఁడ! ముమ్మడులోకముల హృన్మాలిన్యము ల్దీర్చుమం
డా నీతేజుఁ గన న్జిరంబుఁ గుతుకంబందుండె నీహా స్తముల్॥ 46

రా:— (నగుమోమున)

సీ॥ దనుజకులలక్ష్మికి న్మూలమును హరింపఁ
గడన జడసంఘముల నిడఁ గాణయాచి
నారి సంధింపఁబడియె యున్న యది నిజము
కనుమ! కుటిలిఁగాఁ నాదు కార్ముకంబు! 47

కావున, మహాభాగులగు తమరుఁగూడ శస్త్రముంగొనుఁడు!

శా:— (నవ్వి) బళా! మహాక్షత్రియుఁడవు. కాన, బాగుగఁ బల్కితివి. ధర్మానుసారముగనే యున్నది. కాని,

గీ॥ బాహుబలశాలు లగు యుద్ధభటులలోన
నాత్మజాతికి ననుగుణ మాయుధంబు,
ఇనుపముక్కలు కైదువులే కపులకు ?
గోళ్లుఁ, దలములు, ముష్టులు న్గదిరియుండ !. 48

ల:— ఆర్య ! ఈ మహాభాగుఁడు చక్కఁగ వచించినాఁడు. తిర్యగ్జాతికి స్వాంగాయుధములు సర్వసిద్ధములే గదా !

రా:— (నవ్వి, ధనుస్సుసారించి) అహాహా !

ఉ॥ గౌతమశాపదీప్తి భుజగర్వము మాసినయింద్రుఁ, నెన్నిమే
లూఁతము లొప్ప రావణియె యోరిచి దుర్యశమీ న్దశాననున్
స్వీతగఁ జంకలన్నలిపి, వీరుఁడ!, తంద్రిడపగ న్దాలంచి యు
త్పాతతసౌఖ్య మిచ్చితి మహాత్ముఁడ ! పుత్రుఁడునన్న నీవకా ! 49
అంతటి నిన్నె దైవము నాశరము భారిం గూర్చెనె !

వా:— (రోషమున) ఆఁ! కాకుత్థ్సా !

శా॥ అడ్డాదిడ్డిగఁ జేతు లిర్వదియుఁ గీళ్ళార్తిన్బడ స్డంకలం
దొడ్డారింపఁగ లేమి నార్చెఁ గొనవయ్యా సర్వజద్భ్యాతి సం
చుద్దాటన్బడి రావణుండు!, ఘనమా ! యోడెండె ముహ్హైహాయుం
డడ్డ ! న్భార్గవు గెల్చు వాని న్గెలువ కౌనా నాకు నేయున్నతోల్ ? 50
కావున, సమరమునకుఁ దగిన తావున కరుగుదుము రమ్ము !

(వాలి, రాముఁడు నిష్క్రమింతురు.)

సు:— (తనలో) అదృష్టముంగుటచేతనే నాయభీష్ట మీడేరుచున్నయది.

ల:— (తెరవైపుఁజూచి) ఇదియేమి ? ఇంకొక వానరులజంట అన్నగారి వెనుకఁ దగులుచున్నారే ! నేనుగూడ ధనువు నెక్కిడుకొని సిద్ధముగ నుందును. (అట్లొనర్పనుంకించును).

సు:— (చూచి, సంతోషమున) లక్ష్మణకుమారా ! తత్తఱపడకు ! రాముగుణములపై ననురాగాధిక్యతచేతను వాలిపైకసిచేతనే నిజముగా రెట్టించిన యుత్సాహముతో సుగ్రీవుఁ డిట్లు పొలికలనునకు దూఁకుట.

ల:— ఓహో ! ఈతఁ డల సూర్యపుత్త్రుఁడా ? మంచిదే. ఆరెండవవాఁ రెవరు ?

సు:— అతఁడుగూడ కిష్కింధేశ్వరస్కంధావారమునకెల్ల నేకవీరుఁడని పేరొందిన హనుమంతుఁడు. భగవానుడగు వాయుదేవుని పుత్త్రుఁడు సుమా!

ల:— (సంతసమున) ఎట్టెట్టూ? ఆంజనేయుఁ డనఁగా నీతఁడా!

ఆ॥ బలుని శౌర్యబలము నన్నలావుఁ దా
నెఱుఁగ లేనిజడత నెసఁగియుంట
జానకి నారసిరి మగతనా ల్చెల్లంగఁ
దనుగాసియట్లు తనరు నితఁడు॥ 51

నిశ్చయముగ నీతనికౌశల్యముచేతనే మామనశ్శల్యంబులు విడిపోఁగల వని యెంచుచున్నాను. అదిగో! జరుగుచున్నదే వాలికి నన్నగారికి ద్వంద్వయుద్ధము! జయలక్ష్మీపరిగ్రహోత్సవమున నీయనకుగాని నాకుఁగాని పాలిభాగము దొరకునట్లు లేదు.

సు:— (సంభ్రమమున) కుమారా! చూడుము! చూడుము!

క॥ సాలము లేడును వసుధ
స్థాలుచుటయెగాక వాలిఁగూడఁ జదిపి పా
తాలమ్మున దూఱెమ్మన
వ్రాలె నదిగొ రామకరపరామర్శితమై॥ 52

ఆహాహా!

ఉ॥ దిక్కులఁ బిక్కటిల్లి జగతిన్ వ్యయిపొంగుయశంబు వెల్లితో
నక్కొను నాదిమూర్తి యగు నేర్పరి వాలి యసుర్గమేలిమి
న్నిక్కఁపుఁ దమ్మిదంపమెడఁ జూన్ప్రి మహాతిథియైన రామునిన్
జక్కఁగఁ జన్పి నీరశయనంబున నొందెడిఁ బెద్దనిద్దురన్॥ 53

ల:— (అనుతాపమున) అయ్యో! దేవా! సంక్రందనా! వేకన్నులుండియు నింతటిమహావీరపుత్రకాండు నింకెందుఁ గనఁగలవు!

తెరలో - దుందుభిధ్వని-మంగళగీతములు

ల:—(హర్షమున) ఏమిది! ఈనీలుఁ డప్పుడే జాంబవత్ప్రముఖులచే నభిమంత్రితంబులైనబంగరుకలశములతోఁ గుమారసుగ్రీవు నభిషేకమునే చేయుచున్నాఁడే! దాశరథియు స్వయముగ నతనికంఠమును బంగరుపద్మములచే నలంకరించుచున్నాఁడు!

ల:—ప్రియము! కడుంగడుప్రియము!

(తెరలో) వానరసేనాధిపులారా! భల్లూకచమూనాధులారా!
గోలాంగూలవాహినీనాయకమణులారా! ఆలకింపుఁడు మీ మెల్లర
నీసుగ్రీవమహారా జాజ్ఞాపించుచున్నాఁడు. సమస్తయువరాజోపకరణ
ములను సిద్ధపఱపుఁడు! సీతయునికి నెఱిఁగివచ్చుట కీహనుమంతు
నసిపి నేనీపైమాహూర్తముననే యంగదకుమారు యౌవరాజ్యమున
నభిషేకించెదను.

ల:—

గీ॥ ఎల్లవిధముల మనముల కింపొనర్చు
చున్న దీయుత్సవంబు మా కున్నపాట
వాలి లేకుండెనే యనువంతయొకటె
కలఁచుఁ గాఁబోలు నొకవేళ నలశచీశు!॥ 54.


అంతరిక్షమునుండి పుష్పవృష్టి - తరువాత

తెరలో - జగత్పతియగురామభద్రునకు జయము! జయము!

శా॥ ద్వైరాజ్యంబున సౌఖ్యమేమి యనుచింతం గొన్నవైరాగ్య మా
స్వారాజాత్మజు పోకచేత శమియుంప న్దాను గిష్కింధ దే
శారాధ్యుండయి సూర్యసూతి సిరి డాయఁగ యౌవరాజంగదుం
డై రాజిల్లుట నింద్రు వేకనుల ముత్యాలయ్యె మోదాశ్రువుల్॥

ల:—ప్రియము లన్నిట నిది మాకు మిక్కిలిప్రియము! మిత్రమా! పద!
మనముగూడ నియ్యుత్సవములలోఁ బాల్గొందము! (నిష్క్రమము)

ఇ ది అ యి ద వ యం క ము.



శ్రీ మదనర్ఘరాఘవము



ఆఱవయంకము

లంకలో (ప్రవేశము) మాల్యవంతుఁడు

మా:—(అంతటను బరికించి, దుఃఖముతో) అయ్యయ్యో! ఎంతకష్ట మెంతకష్టము!

ఉ॥ ఆచెనఁటి క్రోఁతి యాహనుమ యట్టిటు సోఁక క్షణంబు బొంకితగా
వీచినమాత్ర సంతసముగోని విస్మృతి నొక్కటెనిప్పుకొండగా
లేఁచి యగ్ని ముంచుకొన "రి" వ్వనుహారున మండి లంకఁ జే
రొచ్చి స్తైఁడిమేడనగరు ల్చెడి ముద్దలుకట్టె నక్కటా!॥ 1

మఱియు,

క॥ పల్లము మోఁకయు రూపము
తెల్లపసలెనములవిధము లేర్పడక మణి
ప్రోల్లసితసౌధముల శిఖ
లల్లఁగ వేండ్రింబె తెలిపె నవి జ్వాలలుగన్ 2

(విమర్శించి) ఆహా! కానున్నవిధి నాఁపలేమి యిట్లేకదా!

చ॥ ఘనకరిపాశ్రింపఁ ద్రిజగంబులలక్ష్మి విధేయగాఁగ లేఁ
గునతిశయాన వెండిమలఁ గూరత నెత్తుదశాననోరుర
క్షణ యమరానతీప్సితకె సైతము వంద్యగఁ బేరుమ్రోఁగు లం
కన? (దివిస్పృక్ద్రి) వానరము కాల్చుట! లిస్సిరో దైవభావ్యముల్!

రావణు మన్ణయముల కిది యణుమాత్రముంగాదు (చింతతో మిన్నకుండి మదనలో) అయ్యో! పౌలస్త్యా!

ఉ॥ నాలుగు నాముఖాలు పదునాలుగువిద్దెలఁ దాల్చుకర్తకి
న్నాల్గుగుశేషికి కంచు మునిమన్మతి ని న్నదిమోము లిచ్చుచున్
స్తోత్రించె నల్వ, మిడిమేలప్రజడ్డమునింగిసీ విట
స్థాలి ఈ మాల స్థలఁపుఁగొంటి! విదెచ్చటినుండి వచ్చెరా?॥ 4

(ఇంచుక ధ్యానించి) మానవుల మేల యీలీల వీలిపోయెడినో?

గీ॥ రాముచేత ఖరాదిమారణము కలిగె
మారుతియె చంపె నక్షకుమారు నిండె,
స్వయముగా రావణుఁడె విభీషణుని నింటి
వెడలిపోవంగఁ దరిమెనే కడలిదాఁట॥ 5

దుర్బుద్ధియగు రావణు నెంతదూఱిన నేమిఫలము ? సముద్రపు టుత్తరతీరమున స్కంధావారము నేర్పఱచికొనినదాశరథి యేమేమి చేయుమొదలిడెనో యెట్లు తెలియుట ? (ముందుఁ జూచి) ఇదిగో ! రాఘవప్రారంభంబుల నెఱింగిరాఁ బనిచినశుకసారణులలో సారణుఁడే ముందువచ్చుచున్నాఁడే !

సా:—(ప్రవేశించి) చిన్నతాతగారికి జయము ! జయము !

మా:—(అగ్గించి దగ్గఱఁ గూర్చుండఁ బెట్టుకొని) అబ్బాయీ ! సారణా ! సుగ్రీవు శిబిరమునుండి యిప్పుడేవచ్చుచున్నట్టులున్నదే !

సా:—అవును తాతా !

మా:—అచ్చటి నీయనుభవ మంతయుం జెప్పుము !

సా:—వనేచరులచే రాఘవున కెంతపాటిసాయమో నీకుఁ బలుమాఱులు వినిపించియే యుంటినిగదా ! ఇప్పుడు సేతువును నిర్మించుటకై చేరిన సైనికులలో నేనుఁగూడ వానరరూపమున నుండ మహారాజుగా రగువిభీషణకుమారులు (అర్థోక్తిలో భయమున నటునిటుచూచును) తాతా ! చాలకాల మటనుంటచే రామరాజధానిలోఁ బ్రబలిన ప్రవాదము నన్నలముచున్నది.

మా:—ఆచిన్నతమ్ముఁడు రాఘవునిచే నభిషిక్తుఁ డయ్యెనా యేమి ?

సా:—నిజమంతియ.

మా:—(ఇంచుక సేపుమౌనివడి, నిట్టూర్చి) కుమారా ! నిశ్చయముగాఁ జెప్పుము !

సా:—విభీషణరాజకుమారుఁడు నన్నుఁ బోల్చుకొని బంధించి రాము నెదుటంబెట్టెను.

మా:—(శంకతో) తరువాత ?

సా:—తాతా ! తరువాత నాదాశరథి తనమంత్రులకంటె మిన్నగా నన్ను గౌరవించి బహుమతులనొసఁగి పోయిరమ్మనియెను.

మా:—(హాస్యమున) ఏమంటివి? జయశీలు రగువారి కీర్తిఘనగుణ మాజన్మాంత ముండునదియేగదా! అందులో నట్టిది రామభద్రుని కడ విశేషముగ నున్నట్లున్నది.

చ॥ తనమొకలోనినే యనుచు, దాయసరోజమునుండి లేచివ
చ్చినపని భేదమెన్న కౌక చెన్నునఁ దేటులనెల్లఁ దేర్చక
ల్వనిచయతి సాధు రెట్టఁ దనవా రౌరులం చెడసెయఁబోవకే
సినుతురు సేవ నెవ్వరికి నేని సుధామధురక్రియాంఘ్రురిక్‌॥ 6

అదిసరియెకాని సుకుఁ డెందున్నాఁడు?

సా:—నాకును వానిజాడ తెలియలేదు.

మా:—(వితర్కించి) కుమారా! విభీషణుఁడు రామునిపక్షము నవలంబించుట మనకులమున కేహాని యని క్రుంగిపోవుచున్నాఁడను.

సా:—తాతా! అంతటిధర్మదృష్టిగలవాఁడే! ఆర్యసంతానమే! విభీషణ కుమారుఁడు! మాకే జనకసముఁ డగుపెద్దన్నగారిని బరిత్యజించి శత్రువులఁ జేరనలసివచ్చు టెట్లు?

మా:—ఏమా! ఆదశగ్రీవునే యడుగుము! (నిట్టూర్చి) లేకున్న నాదైవమునే యడుగుము!

సా:—అదికాదు తాతా! వినఁదగినచోఁ దెలుపుదురని.

మా:—పిల్లఁడ! విను! కేసరిభార్యయందుఁ గాలిదేవునకుఁ బుట్టిన వాఁడున్నాఁడే-హనుమంతుఁడు - వానిచేత ధ్వంసముచేయఁబడిన యశోకవనింగని రావణుఁడు విభీషణునితో “కుమారా! చూడుము! ఆమనుజబాలిశద్వయముచే దగ్గఱకుఁ దీయఁబడినక్రోధపు ర్వెట్లు విజృంభించినదో! అనియెను.

సా:—తరువాత! తరువాత!

మా:—ఆమాటమీఁద విభీషణుఁ డన్నకు నమస్కరించి యిట్లనియెను.

మ॥ నరజాతి స్మరియింపు! హైహయునిజన్మంబింత లోనెంచి, వా
నరజాతి స్మరసింతె! వాలిభుజబంధంబుల్‌ స్మరింతింగొన్న! న
శ్వరిపే! ఏ న్నిటు వేడుకొందును, పులస్త్యబ్రహ్మపుత్రా! త్వరన్‌
నరనేపుత్రి నొసంగుమీ! దివిజసంఘంబుం జెఱ ల్బాపుమీ!॥ 7

సా:- (బహుమానముం గూడిన వింతతో) తాతా! వాలిభుజమున
జ్ఞప్తికి వచ్చినది.

ఉ॥ సేతువుఁగట్ట మోసికొని చేర్చెడి శైలశిఖాళి రావుముం
జేతుల రోమహీనములఁ జేయఁ జరించు ప్లవంగవీరవి
ఖ్యాతభుజాఢ్యజాళి బరువైనను సైఁపదు మేరువై రవి
ద్యోతితకోమలోరుశిఖరాగ్రము వింధ్య మదేమి సెప్పుదున్॥ 8

(భీతితో) తరువాత! తరువాత!

మా:- ఆవెనుక రాక్షసేంద్రుఁడు కన్నులుగాననిరోషాతిరేకమున బరుషము లాడి విభీషణకుమారుని విరోధులనేనిఁ జేరునట్లొనర్చెను.

సా:- (ఖేదమున నింగిఁ జూచుచు) అయ్యయ్యో! మహారాజా! పులస్త్యనందనా! వైధర్మమునందు నిన్నే దృష్టాంతముగఁ గైకొని జను లిక ముందు తమకు మూలచ్ఛేదనముం గూర్చుననునుమానముం గల పను లేనిఁ జేయకుండఁగల రనుకొందును. (ప్రార్థనముగ)

క॥ సిరి యనుభ్రమరికిఁ జరణము
లరిషడ్వర్గములె యగుట నం దొకదానిన్
విఱిచి వెసఁ గుంటిదానిగఁ
బఱప గదే! తండ్రి! స్థిరతఁ బడియుండునటుల్॥ 9

(మంత్రితో) రామునిచేఁ బన్నఁబడినవానరవాహినిం గనుంగొనిన తరువాత మనకులమున కిఁక విభీషణుఁడొక్కఁడే మిగిలియుండఁగల యంకురమనుట సత్యమనిపించుచున్నయది.

మా:- (నిట్టూర్చి) వత్సా! రెండుకటకములసంగతి నీ వానుమట్టుగ నెఱుంగుదువుగదా! ఇపుడుచితమెద్ది?

సా:- నాతలంపిది. రాజపుత్త్రుఁడైనయంగదుఁడు పసివాఁడు క్రొత్తకుండ వంటి బుద్ధికలవాఁడు. చెప్పినదెల్ల నమ్ముఁగలఁడు.

మా:- అయిన నేమగు.

సా:- రావణునాజ్ఞగా రహస్యముగ వేగువానిచే నంగదున కొకవార్త. ఏమందువా? వానితండ్రికిం బగవారైన రామసుగ్రీవులఁ జంపి కిష్కింధారాజ్యమున కింతటికి నతనినే యేకచ్ఛత్రాధిపతి నొనర్తుమని చెప్పి ప్రలోభింపఁ జేసినచో నతఁడు సుగ్రీవుశిబిరమును విడిచి

రాఁగలఁడు. సుగ్రీవుఁడో తనయిల్లే యహింభయభేదశిథిలితముగఁ
దలంచి రామప్రయోజనము నుజ్జగింపఁగలఁడు!

మా:- (నవ్వి) కుమారా! నీయూహ చక్కఁగనే యున్నది. కాని. యంగదుఁ డత్యంతముం బసివాఁడై యున్నాఁడు. యౌవరాజ్యసుఖాదికములచే బందుగులచే మిక్కిలిగ నుపలాలింపఁ బడుచున్నవాఁడు. అట్టివాని విడదీయు టసాధ్యమే గదా! అందుపైని వీనిమాతాపితృబంధువులు సుగ్రీవునకుంగూడ దగ్గఱబందుగు లగుటవలంపవలదే! వీఁ డొకవేళవిడిపోఁబ్రయత్నించిన జూచుచు నూఱకుందురా?

సా:- తాతా! తమ రనినదియు వాస్తవమే. దండనీతి నుపయోగించుటకుఁ గాలముఁగూడ ననుకూలముకావలయునుగదా! కపివీరుల సేతునిర్మాణోత్సాహము నలంచినచో నీపాటికే రాముఁడు మహార్ణవమును దాఁటి సువేలాద్రిసానుప్రదేశములలో విడిసియుండు ననుకొనవలసియున్నది.

మా:- (విమర్శఁదగులు నద్భుతమున)

ఆ॥ ఓహో యబ్బురముగ నొకనరమాత్రుని
బలవ నుదధి దాఁట వలనుపడిన
నెట్టిమనుజుచేతనే నదశకంఠుప్ర
తాపమెల్ల నింక దాఁటగాదె! ॥ 10

(దుఃఖమున)

మ॥ మును దేవాసురపూజ్యరావణపదంబు ల్నేఁడు నిర్మాల్యత
న్గనఁగా రాముఁడు సేతునిర్మితిని నెగ్గన్గలెనే దీప్తి హె
చ్చ్చిన సూర్యుం డలరించుఁ బద్మవితతిన్, జొక్కంబుగా నూరసా
గు నసీనేంహసుఖ న్ యధేచ్ఛఁగొని త్రాగు న్సర్వదేవౌఘముల్॥

(విమర్శించి) హాయనా? సారణా! మునుపే వాలిని సంహరించి తనసేనను వెనుకపాటునఁ జెనకువా రెవరు లేకుండఁ జేసుకొనియెంగదా! లెక్కింపరాని యుక్కుతునియలవంటి మర్కటసైన్యములకు నాయకుఁ డగుసుగ్రీవునకు యూపిరాడనీయని సాహాయమునొనర్చి తనకత్యంత మిత్రునిగాఁ జేసికొనియెంగదా! తన కత్యావశ్యకుఁ డగుహానుమంతునిచే నిచటి యానుపానులన్నియు మూలముట్టుగ.

నెఱిఁగికొన్నాఁడుగదా! ఇఁక నాతఁడు దాఁడివెడలుట కిదిగాక మంచిసమయ మింకొకతఱి యుండునా?

సా:— నిజమే తాతయ్యా! అదిఅంతియ. ఆత్మవిద్యామాహాత్మ్యసంపన్నులగువారెప్పుడును జయసమృద్ధిఁ గలవారగుదు రనువాక్యమునకు నీదాశరథియగు రఘురాముఁడే ప్రథమోదాహరణముగనున్నాఁడు.

మా:—(మ్రాన్పాటునభినయించి)

ఉ॥ పెట్టనికోట వాలి పడఁ; బెంపఱినుండెడిమాకు, నంతకు
న్నిట్టము వార్ధిసంవృతముఁ దేఱె నంగనురానిదుర్గమే
పట్టగునన్న! లక్ష్యమ? ప్రపంచవిలక్షణసద్గుణాఢ్యుఁ డా
జెట్టికి రామభద్రునకప్! శతయోజనవార్ధి దాఁటుటల్?॥ 12

(వేడినిట్టూర్పుతో నింగిఁ జూచుచు)

శా॥ రెంట న్స్తన్యయుగ్మదుగ్ధముల నార్త్తి న్ద్రావించో నాలుగా
జంట ల్మస్తము లేడ్చుచు న్గెలనల న్జాల్నాల్కల న్నాక వా
ల్గంటీ! కేకసి! పెంచి తీదృశగుణగ్రామ న్దశగ్రీవు! నా
కంటఁన్నే డెది, వీరసూ! భగవతీ! కాంచంగనౌనో కదా!॥ 13

సా:—(డగ్గుత్తికతో) పాపము శమించుఁగాక! శమించుఁగాక! అమంగళము ప్రతిహతమగుఁగాక, ప్రతిహతమగుఁగాక! బంధుహృదయము లెప్పుడు నాపదల శంకించుచునేయుండు నూఱడిల్లుఁ డూఱడిల్లుఁడు! ఇదియునుంగాక,

గీ॥ బాహుపురులెల్లఁ గావడిబద్దలగుచు
గుణగణంబుల ప్రాపు నెక్కుడుగ నిగుడఁ
బటుధురీణతఁ దానె రావణుఁడు మోయ
జాలెనే రాజ్య మది దాని సాజమయగు॥ 14

మా:—(కన్నీటినాపుకొనుచు)

గీ॥ తెగి నశించెను నాభాగధేయ మింక
నాది యొకప్రజ్ఞ యని యెట్లనంగఁగలను?
నీళ్ళు వదలంగ నొక్కఁడే న్మిగిలిన, నది
విశ్రవసు సత్తపోబలంబే యగుఁజుమి!॥ 15

శుకుఁడు:—(తెరఁజిమ్ముచుఁ దత్తరతోఁ బ్రవేశించి)

గీ॥ అలమహోదరు, ధూమ్రాక్షు నాప్రహస్తు
సచివవరుల, సేనానులఁ జక్కడంచి
వసుధ కప్యేకజలధిగాఁ బఱపి బిట్టు
ముట్టడించెను లంక రాముండు నేఁడు॥ 16

మా:—అనుకొననే యనుకొంటిమిగదా! అట్లే జరిగినది?

సా:—తెలియవలసిన విషయములెల్ల నద్దములోని ప్రతిబింబములవలెఁ బెద్దలబుద్ధికి దేశకాలస్వభావములు ముందే తోఁచుచునే యుండునుగదా!

మా:—(వితర్కముతో మిన్నుఁజూచుచు) రామభద్రా! మంచిది! మంచిది! జయశీలు రగువారికార్యసానుకూలత కదీర్ఘదర్శిత్వమే కదా ముఖ్యము!

సా:—శుకా! రాక్షసేంద్రుం డేమొనర్చుచుండెనో చెప్పుదూ?

శు:—(దుఃఖస్మితమున) మిత్రమా! ఏమనిచెప్పను?

ఉ॥ చిత్తమునందు సీత కుచసీమలఁ బత్రము నుంప నేర్చుపై
స్మత్తున రావణుం డమరిన న్వినవచ్చె సువేల రాముపై
రొత్తిడి, సంభ్రమానఁ గరయుగ్మములం దొకకొన్ని దూసెఁ బె
న్గత్తులఁ, గొన్ని మీటెను గుణంబులఁ దక్కిన వల్లె దిద్దఁగన్!॥

మా:-(ఊపిరిఁబుచ్చుకుని) అయ్యో! సారణకుమారా! ఇప్పుడుగూడ హృదయచంచలత్వము సడలఁగూడదా (శుకునితో) నాయనా! శుకా! పురద్వారముకడఁ గాపుంచఁబడిన శౌల్కికయూథాధిపతి నరాంతకుఁ డేమెంచెనో?

శు:—(నిశ్వసించి) ఆకుమారుఁడు ద్వారమర్యాదను జేయనే జేసెను. కాని అంగదునిచే (అర్ధోక్తిలోఁ దలవంచి కన్నీటితో నిల్చుచు.)

మా:—అయ్యో! బిడ్డా! దశగ్రీవకుమారా! ఇట్టివన్నియుం జూచుట కేకాఁబోలు నాకీచిరాయువు.

నేపథ్యమున-ఓహో! మహాపార్శ్వుఁడు మొదలగుసైనికులారా!

శా॥ జ్వాలాస్య జ్జనని న్మహాస్త్రమయి నాస్థ న్గొల్చి మర్దుం డిసీ!
గోలాంగూలపశు ల్కనందగునె మీకోలెమ్ములు, న్లక్ష్మణు

స్థూలందో్రియఁగ మేఘనాథుఁ డడె కైకొన్నాఁడు దీక్ష, స్థసి
న్వాలు నైకొనెఁ గుంభకర్ణుఁడు, భయంబా! యింక నారాముచేఁ॥

సా:—(విని, సంతసమున) తాతా! మనబలముల కిపుడు మంచియవ
లంబనము లభించినది. తనంతట మేల్కొనినకుంభకర్ణకుమారుఁడు.
మేఘనాథుం బురస్కరించుకొని శత్రువుల నెదుర్కొనుట కలిగెఁ
గదా!

మా:- (నిట్టూర్చి) జయింతుర్గాత రామలక్ష్మణుల కుంభకర్ణ మేఘ
నాదుల!

శు:- (వగపుతోఁ దనలో) అయ్యో! అమంగళము శాంతమగుఁగాక
శాంతమగుగాక! కర్తృకర్మభేదము స్పష్టముకాకుండ పలికినాఁ
డేమిగతి?

మా:- (దుఃఖముతో) శుకసారణ కుమారులారా! ఈరాక్షసరాజ్య
లక్ష్మి కుంభకర్ణునిపై నాధారపడియున్నది నేఁడు.

గీ॥ అన్వయవ్యతిరేకంబులందు బలియుఁ
డెవరి నభిషేక మొనరించు నెఱుఁగరాదు
తనకు నగ్రజుఁ డైనయీదశవదనునొ?
తన కనుజుఁ డైన యావిభీషణునె యేమొ?॥ 19

(నేపథ్యమున)

ఉ॥ రావణ నాన! యోకమకరాజ! భుజంగపతీ! భయంపడ
నోప్పకుఁడయ్య! యిప్డు పడఁబోఁడదు పెద్దభరంబు భూమిపై

శు— (సంతసమున) నిశ్చయముగ మనవా రెద్దియో విశేషపరాక్రమ
మును జూపియుందురు

మా:— (అవధానమున చెవి యొగ్గును మరల నేపథ్యమున)
లావు కరాదుర్లోకాక టిలన్నడ, మిన్నల చొచ్చెఁ, దేలికై
మావరకుంభకర్ణు మెయిమాత్రమె యల్లన ధారుణింబడెఁ॥

మా:— అయ్యో! కుమారా! (మూర్ఛిల్లును)

శు సా- (కన్నీటితో) ఊఁడిల్లుఁ దూఁడిల్లుఁడు.

మా:—(తేఱి) కుమారులారా! రాముఁడు బ్రతికియుండఁగనే సీత యెప్పు
డపహరించుకొనిరాఁబడినదో అప్పుడే యిట్లగునని దివ్యదృష్టి
నెఱింగియుంటిని. ఇఁక నూఱడిల కేమున్నది?

సా:— ఛీ! యెంతకష్టము దాపురించెను! కుంభకర్ణుని యొడలు పడుసను
వార్త కూడ రావణప్రభునాజ్ఞయా?

మా:— వత్సా! సారణా! ఇట్టివంటిచో రావణునాజ్ఞ యేమిటోయి!
హాస్యపరులుగు నేకపులో రావణు నిర్లిప్తి పొడిచియుందురు

సా:— ఏమియిట్టి నీచత!

గీ|| వీర్యముండిన నుండనీ!, చర్య యొకటి
గాదె లోకాన దాని ప్రకర్షఁ దెలుపు,
ఓంకి మామేఘనాదు జయింప కపుడె
ఛీ! ప్రహాసవిభీషిక నేపసిద్ధి?|| 21

(నేపథ్యమున:— ఓహో! సేనానాయకులారా! లంకాపట్టణప్రాకార
తోరణములం ద్రెంపి వేయుఁడు!)

శా|| ఏదుష్టగ్రహ మడ్డుగా దొడరఁగా నిన్నాళ్లు నింద్రాయుధ
ప్రాదుర్భ్యాతిని దేవనాయకసునర్షం బాగుట ల్కల్గెనో!

మా:- (భయమున) అయ్యో! ఇవు డింకేమి వినవలసివచ్చునో! (చెవుల
మూసికొనును)

మఱల నేపథ్యమున: —

ఆదర్శాంధుఁడు మేఘనాదుఁడు హతుండయ్యె న్నరాపూర్ణ మా
నేదోయిప్టిసి వీరయజ్వాయగు నాయీలక్ష్మణస్వామిచే|| 22

మా:— సింధుగముసింగినఁ జలి లేదన్నట్లు దుఃఖాతిశయము దుఃఖమే
కాదనుట సిద్ధ్యమే. దుఃఖ తెగునంతటి యిట్టియాఘాతమునఁగూడ
నాయూపిరి యాఁగుట లేదే!

శు:— (పైకిఁజూచుచు) గగనచరుల విమానశ్రేణులచే దిశాగ్రభాగము
లన్నియు నాక్రమింపఁబడుచున్నయవి. అణఁపరాని దారుణక్రోధానల
ముచే ప్రేరిపోయిన దుఃఖసముద్రము గల రాక్షసేంద్రుఁడు దాశ
రథి జయముకోఱకు సన్నాహపడుచున్నవాఁ డనుకొందును.

మా:- (లేచి) అటులయినచో ముసలితనమనుదున్నలో మునిఁగిన నాయొడలును సయితము గడిగికొన నస్త్రధారాతీర్థము దొరికినట్లే పద! (ఎల్లరు నిష్క్రమింతురు)

ఇది శుద్ధవిష్కంభము

(రంగము:- రణరంగముపైని యాకసమునఁ (బ్రవేశము-విమానములలో నిరువురు విద్యాధరులు హేమాంగద రత్నచూడులు)

ర:- ఆహా! ఎంతకాలమునకు మరల నిరాతంకముగా నాకసమున సంచరింపఁగలుగుట సంభవించె!

ఉ॥ వాసవనందనోరసుమ భాసితతోరణ! రావణాంకవి
ద్యాసక్తి! లంక! దానఁ గను! మంతట రథ్యలఁ బోరుఁజూచును
ల్లాసము మీరఁ బౌరసతుల న్దల కేళిరథాల నిండు! నౌ
రా! సరినిండుతో దివియు రాజిలు దేవవిమానపంక్తులన్ ॥ 23

(వగచుచునట్టురేఁగుచు) సఖా! హేమాంగదా!

ఉ॥ ఏవదినీటఁగాక దివిజేశసహస్రదృగ్రసవారి నే
పూని నవాభిరామగతి నున్న పలాదపురోపకానన
శ్రీ నటుచూడు! వైరిబల శేముషిపైని వితండవాదనా
స్థానముగాఁగఁ గ్రస్తనుపసైన్యజయం బట నాడు డింభకుల్ ॥ 24

హే:- మిత్రమా! రత్నచూడా! ఏమంటివి?

మ॥ దనుజేంద్రుం డిన్నినాళ్లు మాఱ్పడల స్వర్గాప్తి నిత్యాపద
న్మునుఁగన్జేసిరె [illegible] విక్రమకళాసంప్రాప్తి స్వాహావిరత
ఘ్నునుఁ దౌరావణుఁ డింక? దిజ్జయమయగ్రంథాక్షరప్రాయలా
తనవేకన్నుల సింప్రుంఁడే గెలునఁగనే ద్రావ్యగాన స్తంభాకృతిన్ ॥ 25

ర:- చెలికాడా! చూడుము! వినుము! పౌలస్త్యపట్టణవీథులలో యుద్ధసన్నాహమునకై మ్రోగించుచున్న దుందుభిధ్వనుల!

సీ॥ దిగ్దంతిదంతపుష్కలికమయద్వారస్తంభ
తోరణాళి సరాలఁ దొడగువారు,
మనసురాధన్రనకేస్దనరెలే సిగళంబు
లని చెఱ న్బడుదుఃఖ మాఁగువారు,

పటునీరలక్ష్మీసంబంధంబుఁ బొందు కే
 ళీసుహృద్గతిగ హాళిఁ గొనువారు,
మండోదరీబంధుమహిమ గర్వితదైత్య
 వనితల గుణగౌరవములవారుఁ,
గీ॥ గలుగు రాక్షసవరగృహాంగణములందు
 భయదదుందుభిశతకృతోద్భటనినాద
మన్నిరథ్యలనుండి పెల్లగుచు రేఁగ
 నెంతవింతసంక్షోభ మందెఁగసె నరరె !? 26

సే:—(నవి) నిజమేనోయ్! ఇపుడిచటనో!

మ॥ దనుజారణ్యముఁ గాల్ప రాముఁడె స్వయందావానలుండంచు వి
 న్ననుఁ, బ్రేమాతిశయాన సీత నెపుడుం గాంక్షించునాత్మేశుఁ గ
 న్నను, మండోదరి ముగ్ధయై గెలుపె యానా! నాశమేయాన! యం
 చు నెద స్ఫూర్తియుతో గ్రాచేతఁ గను మచ్చో నార్తి నెట్లున్నదో !॥

సే:—(జాలింగూడిన చిఱునగవున) దేవతాసార్వభౌమునిపై గెలుపుం గొనిన మగటిమిచే విలుచఁబడిన చిత్తము గలవృద్ధప్రపితామహుఁ డగుసుమేష్టిచే నామావశిష్టుఁడైన యింద్రజిత్తునంతటివానిని కొడుకుంగాఁ బడసియు, దుఃఖభాగిహాతిచేఁ జేష్టలుఁదక్కియున్న దియ్యది! విరోధియే యనుకొనుము. అయినను నీయిట్టిపరిహాసము మిక్కిలి యనర్థముసుమీ! (ముందుఁ జూచుచు) మనకు దక్షిణముగ సనతిదూరమున నున్నయీజనసమూహ మేల రెండు పాయలుగ విడఁబడుచున్నదో? (పరీక్షించి, భయకౌతుకములతో) మిత్రమా! నను గుడుమాటుచూడుము!

సీ॥ గనుగొనరో! నడుగడ్డునకు భారభీతిచే
 బ్రోఁత నించించుక భూమి గ్రుంగ॥
చంద్రహాసము దూయుసంరంభమున నొక్క
 సారి యుర్వీకరాల్చంక్రమించి
నిరవకాశంబుగా నిండి దిక్చక్రవా
 ళాంతరంబుల నెల్ల నాక్రమింప

గోత్రిధము న్గాత్రగత న్గరియు నిర్వాదికన్ను
లరుసోత్పలసరంబు నాకసంపు
గీ॥ దోరణంబున నిడినట్లు తోఁపఁజేయ
జేవురించినపది మొగా ల్చేపమించఁ
బగ మార్గోను బెడిదంపువడియు హెచ్చ
భయదగతి రావణుం డదే బయలు దేఱె. 28

హే:—(పరిదానించిచూచి) సఖుఁడా ! ఇదివఱకు చూడఁబడినవాఁడే
యైనను నవనవస్ఫూర్తిచే నతిభయంకరుఁడుగ నున్నాఁడుసుమా !

చ॥ మఱచితె ! నగజ మొక్కతుత్రిటి మాత్రిమొగా మిసిమింతుఁజేసె ను
ప్పరము నుదగ్రనైజబలభాక్కగ గ్రుంగెడివీనిజో మ్ముపై
నోఱసి, సురేంద్రలక్ష్మిని భుజోగ్రవనంబున సంచరించుభీ
కరకరిణి న్బొనర్పఁడె! సఖా ! యిపుడెట్లయినాఁడొ ! చూచితే !॥

ర:—మిత్రిమా! చెప్పుటకుసాధ్యమా ! మహిమాఢ్యులం దెల్ల నీరావ
ణుఁడు మొనగాఁడుగదా !

మ॥ అనయం బిందుద్రిఁడె కొల్వఁడే ? అసుకరవ్యాజంబు లౌకల్పవృ
క్షనికాయాభరణాళి నిత్య మిడుచుఁ; గ్కందోవనే యోరుస
న్మాఘుల న్మాటికొసంగుచు న్జలధి దీనత్వంబుతో వట్టిపో
యినరత్నోదధి దండభీతి నెమకండే మించువొల్లాసలఁ॥ 30

హే:—ఔరౌరా ! ఈమహావీరుఁడు మాఱులేనిపోరుసంబరాన వనాయు
జానేయంబులు దండధరుతత్తడి యగుమహిషంబునకుం జీదరంగొల్పి
దీర్ఘహేషలతో రథము న్గడువడి లాఁగుకొని పర్వెత్తుచుండ ధరు
ష్పాణియై యేతెంచెఁ జూచితే !

ర;— (భయవిస్మయములతో)

సు॥ ప్రకటదిగ్దాహక్కన్వాలె మండనాస్యములు, ద్వంద్వం బిస్సి మర్త్యాళిన
గ్గలమా నాకని యుబ్బుశౌహుణతుల న్గర్వాన గన్గొంచు ది
వ్యులశౌర్యానకు మెచ్చక ల్లగుదశాస్యుం డాజిరంగంబు వై
రుల నాత్మీయుల సంకులాస్త్రసమరికూత్రిరంబుగాఁ జేసెడిఁ॥ 31

హే;—(కౌతుకముతో) రత్నచూడా ! అటు దక్షిణముగాఁ జూడుము !

ఉ॥ ఆన నగస్త్యుఁడీ న్బెఱుఁగ నాఁగుట గొగ్గితె యైనవింధ్య నె
త్తాని శిఖాళి సేతుసుపథంబునకు న్దగవంట నొందుచో
వానిని వైచుఁ గ్రోఁతిగమి, వచ్చు దశాననుఁ జూచుకౌతుకం
బూని, ద్రుతాన డగ్గఱె, సముద్గతభీతిఁ బలాయనించెడిన్ ॥ 32

ర:—(చూచి, హర్షముతో) అదియేమంత విడ్డూర మిటుకనుము !

శా॥ రక్షస్సైన్యముపైనిఁ జందనతరుగ్రామంబుల న్వానరు
ల్లక్ష న్దండడినేయఁ దద్గతమహోగ్రవ్యాళరాజంబు లా
పక్షంబం దురగాస్త్రభూతభుజగప్రాయంబులై కిన్కతో
దీక్ష న్దానవదేహయష్టులను బంధించు న్పటాత్పూత్కృతిన్॥ 33

హే:—ఇచట నింకొకవింత !

చ॥ వలచితి ని స్నటంచు బలవంత మొనర్చ నరాదుపూన్కికి
న్దొలఁగి సుమప్రిపూర మగుదోయిలిఁ జిమ్మదు వానిపై నిలిం
పలలన, యారా ! వానరులు వైచినవృక్షహతి న్గతించుదై
త్యులపయిఁ దత్సుమప్రితతు లుంచుచుఁ గౌగిలి గౌరవించెడిన్॥ 34

ర:—(తడవు పరికించి)

చ॥ తమతనుదీప్తిచేఁ బవలు తద్దయు దీర్ఘ మొనర్చు వానరో
త్తములను నీలరాక్షసవితాన మకాండతమస్వినీసమా
క్రమణ మన న్బడ [illegible]బలకప్యనలోపరి దైత్యధూమచం
క్రమణావిజృంభణం బనఁగ రాజుచునున్నది చూడు మద్దెసన్ !॥ 35

హే:—(నగుచు) మిత్రమా !

శా॥ చెక్లే శస్త్రములయ్యె నీకపికులశ్రేష్ఠు ల్పొరిం గూర్చు ని
క్కట్లు న్నెల్ప నశక్య, మట్లుకను ! మాకాశాంతరా లన్నపె
ద్ద్వస్టి న్గస్తత్ప్రత్యు లుర్వింబడఁ నిండంజేయఁగాలేక న
త్తట్లు న్బర్వినుగ దశాననుని మాద్యత్కీర్తిసందోహముల్॥ 36

ర:—(సంభ్రమముతో) అయ్యయో ! అట నెంతదారుణస్థితి దాప
రించినది !

ఉ॥ క్రొంజూపు దాలుతే విసరుకొండల దైత్యులు పిండిఁజేయు సం
పాతిలుపిన్ని నుల్కలక్రమంపు దశాస్యరుపాట్టహాసవి

ద్యోతితవహ్నిలో మెఱవుత్రోవ నిగుడ్చుశరాళి రావణా
ఖ్యాతపయోద మంథతమ మంతట నించుచు దాఁచె నింగికిన్॥ 37

హే:—(క్షణమునిదానించి, చూచి) ఓహో! క్షుద్రులనేకులు కలిసినచో నెంతటిఘటకునైన వంతలన్బాల్పఁజాలుటొకవింతకాదు. ఎందులకనిన వినుము!

ఉ॥ దర్పపుదిక్కరేనుఁగు మదంపుఁబ్రవృష్టి కవగ్రహంబులై
యేర్పడు కన్నుఁతారకల నిట్టటుత్రిప్పుచు దిగ్విదిక్కులం గ
న్నార్పక, అట్టుసాచుచు దశాస్యుఁడు కన్గొన, సేతుసృష్టికి
న్గూర్పనికొండలూని ప్లవగుల్వడిదాఁకెద రుత్తరాశకున్॥ 38

శ:—(విషాదమున) అమ్మో! కఠినతర మైనయాపదయే వాటిల్లునట్టు లున్నది! దయారహితము లగుకృపాణములచేఁ బగతురరొమ్ములు పగిలి నెత్తురులు ప్రవహించునపుడెల్ల సంతోషాతిశయంబున బుల కించుచుండు కపోలపాళితోఁ దమదెబ్బలచే నెఱతెగక పడిపోవువిరోధి సైనికుల నెత్తురుటేర్లచే నపారముగఁ బెరుగు వీరపానగోష్ఠీమహోత్స వమున నెల్లెడం దామయై యీరక్కసు లెల్లు ప్లవంగసేనాధిపతుల మీఁదికిం దుముకుచున్నారో!

హే:— (ఆనందమున) మిత్రమా! దుఃఖ మిం కేటికోయి! ఇదిగో!

గీ॥ అల్లదశకంఠు శరపీడ కాఁగలేక
తోఁకలాడించుచు న్పారిపోక నెన్ను
కపుల నోదార్చి ధైర్యంబుఁ గఱపి వైరి
నెదురుచున్నాఁడులే! వాన రేశ్వరుండు॥ 39

క:— (చూచి, హాసఖేదాద్భుతముగ)

ఉ॥ ఏసెను గొప్పచెట్టుఁ బ్లవగేశ్వరుఁ డస్త్రముగా, దశాస్యవ
క్షోజసమపీఠిఁ దాఁకె నది, మాపెను ఆపడి చిచ్చునం దదే
మూసె; నయారె! పెద్దగిరి మంటను వానరనాథుఁ డేయ రా
కాసులరేఁడు వేశఁబిసుకన్ దనసీటనె పిండమై చెడెన్॥ 40

హే:— (నవ్వి) సఖుఁడా! దశకంధరునంతవాని కిదియొక గొప్పపనియా?

శా॥ ఆకైలాసమునే యెట ధ్ధరణి కేఁచుంబైన లేకుండఁ బె
న్వ్రేఁక న్బ్రేఁకఁడె మున్ను రావణుఁడు! తద్వ్యాచ్ఛిత్తినే కాదొకో

శ్రీకంఠుండటఁ దాండవించుటకుఁ గా ల్చిందించి చిందించ కే
రేకెత్తు స్ఖలనంబు లన్యగిరుల రెట్టించు న్కుదేకతః ॥ 41

క్రౌంచెము విచారించినచో

సీ॥ కపివరుఁడు శస్త్రముగ నేయుకడిఁదిచెట్టు
పడియె బిసకాండమృదుత రావణునురానఁ
దద్గతసుమాళి నాసుమధన్వి పెలుచ
మోదె సీతావియోగప్రముగ్ధు నతని॥ 42

ర:— (నవ్వి) సఖుఁడా! రావణుంగురించి కొల యేమిచెప్పఁగలము? మహాసత్వసమేతుఁడుసుమా!

ఉ॥ వేల్చిన యాత్మశీర్షములు పేలి వెలిన్బడ దేలుమోముల
న్బొల్చిన దేవతాలిపిని మున్నె యెఱుంగఁడె రాముగాథ?, లోఁ
దాల్చెనె భీతి! హెచ్చుతమి ధాతను గొల్చెనెకాని; వీరుల
న్గెల్చినయట్టి వీరవరు గిట్ల కెదుర్కొనువాఁ డెవం డిలన్? 43

మిత్రమా! అటు చూడుము! చూడుము! భయానక మైనయద్భుతవిషయము!

సీ॥ విశిఖతతిచేతఁ గొండలు పిండిగాఁగఁ
దోమరాదులచేఁ దరు ల్తునిఁగిపడగ
రజనిచరనాథునకు కపిరాజునకును
చేఁజఱచు సంకులమహాజి చెలఁగెఁ బొలిగ॥

ఇప్పు డిదిగో:

చ॥ కపిపతిపాదఘట్టనల ఘాతల నూపిరియాడమి న్గళం
బు పెలుచనుబ్బ హారమణిపుంజము త్రెస్సి పడ న్ఫణాళి ర
త్న పతనభీతిచే భుజగనాథుఁడు, కర్ణము లుండమి న్నిరా
ల్నిపుణతమైఁ గదించి ధరణి న్దల లన్నియువంగ మోసెడిః॥

న:— (విషాదముతో) అరరే! బాహుయంత్రముచే సుగ్రీవుం బీడిం దశగ్రీవుం డేమోయనుచున్నాఁడు.

సీ॥ ఓరి శాఖామృగుఁడ! నీనియుద్ధగతుల
మిగుల డస్సితికాఁబోలు వగవఁబోకు?

దొరకదులే! నాదుభుజవనాందోళమందు
సులభముగ నీకుఁ దగుమేలుఁ గొలుపుఫలము॥ 46

ర:— (హర్షముతో) మిత్రమా! ఉపాయములమెలకువమేలిమిచే దనను దా వదిలించుకొని పగతుని యెత్తిపొడుపులచే నులుకుఁగొను హృదయముతో వానరేంద్రుఁడు హృదయంగమ మగునుత్తరము నే యిచ్చెవినుము!

ఉ॥ పట్టదశంబుఁ గోయఁబడి ప్రౌఢకరంబు లెసంగియు స్థల
ల్పొట్టి తొకొక్కటే, కొసకుఁ గొట్టవుగా తుదిదాని!, నిప్పుడే
న్బట్టి పదింటి నాదుపదివాఁడినఖంబుల నొక్కమాఱుగా
నెట్టనఁ ద్రుంతు!, నేనుసుఖనే యెవుడే, స్థడవంగనేలరా?॥ 47

అదియునుంగాక, ఓరీ! రాక్షస!

సీ॥ రావణవధాంత మాపత్రికరణమునందు
సూత్రధారుఁడు రాఘవసూనుఁ డైనఁ
బారిపార్శ్వకుఁడను నేనె లేర! సుఫల
బీజభావుకామృతభుజప్రీతి కిదిర!॥ 48

ఇటులు దానవునంతరంగం బుచ్చిపోనాడి యొక్కయెగురున నిర్గమించి రావణశిరంబు లదర బోడువ రథధ్వజదండంబు నూఁతగొని దశవద నుం డెట్టకేలకు స్థేలుకొనుచున్నాఁడు

హే:-(అంతటంగలయంగని యానందమున) నెచ్చెలీ! ఈచుట్టు జూడుము!

ఉ॥ కల్పసుమాళి రావణునికైఁ జనఁ జిక్కనవాని మాలగా
సల్పి దశాస్యకీర్తి మును చాటుగ సింద్రుసిగ న్బిగించునా
వేల్పులమాల కార్లసురవీరు దొసంగుల కాదిసూచిగాఁ
గొల్పు తలంటుచే భయముక్రుంగ విమానపథాళిఁ గిరెడిన్॥ 49

(విషాదముతో) తేఱుకొనఁ దశకంఠునిచేఁ గొట్టంబడి మూర్ఛిలినసుగ్రీవుని హనుమంతుఁడు నీలుఁడునోదార్పుమాటలతో వేఱొకచోటికిం గొంపోవుచున్నారు!

ర:—చెలికాఁడా! యుద్ధమందునతొలి తాఁకున మహావీరు లనేకపర్యాయము లోడుచుందురు, గెలుచుచుందురు. ఆమాత్రమునకుఁ జింత యేల?

హే:—(ఇంకొకచోఁ బరికించి) నీయదృష్టము నీకుఁ బెంపునే చేకూర్చు చున్నది. ఇపు డిట కెవరు వచ్చుచున్నా రనుకొందువు?

మ॥ ధృతిమైఁ గౌశికుఁ గొల్చి నేర్చుకొనియె న్దివ్యాస్త్రమంత్రంబుల,
వ్రతిమై భార్గవుతోడ డీకొనియెఁ బోర, స్వీరభాగీణబా
హుతతి న్భానుకులైకకేతు వగుచు న్యోధస్తుతుం డైనవాఁ
డతికౌతూహలియౌచు విల్గొనినవాఁ డై రామభద్రుం డదే!॥ 50

రః—(సంతసమున రాముంజూచి రావణు నుద్దేశించి) అహో! రాక్షస రాజ!

ఉ॥ బాలుఁడుగాఁ ద్రిశూలివిలు భగ్న మొనర్చె. భుజోష్మఁ జెమ్మట
న్దోలి మనోహరార్జవము దూఱిచె భార్గవమాని, కిప్పు డి
య్యాలమునందుఁ దారసిలె నన్యము లెయ్యవిమాని నిన్ను న
వ్వాలిసమానుగాఁ గెడప! వహ్వారె! యెంతటిధన్యజీవినో!॥ 51

హే:—(కౌతుకమున) నెచ్చెలీ! కొంచెము నిశ్శబ్దముగ నుండుము! రావణుఁ డేమనునో వినదము.

రః—(చెవియొగ్గి) ఏమియిది? రావణుం డిట్లుపలుకుచున్నాఁడు? "ఓరీ! క్షత్త్రియబాలకా! బాగు! బాగు!

చ॥ హరగిరి నెత్తి డింపితి బలాఢ్యున కాముదివి ల్లదెంత? శం
కరు నెఱభక్తి సీతపయిన న్గలభ్రాంతియు వీడి మాఁటితి
న్వ్రీడుప; నికెంతకాలమొ యుపేక్ష నినుక్ క్షమఁ గావఁ బోవు ది
క్క రిమదవారకాస్త్రదురుకాండశిఖ! ల్కను నీపస న్దురిటిక॥ 52

హే:—(విస్మయముతో) ఔరా! త్రిజగంబులనేని గడ్డిపఱకగఁ జూచు వీనిదురహంభావాధిక్య మిప్పటికిఁ గూడ నశ్శేయున్నదియే!

రః—(విస్ఫూరముతో) చెలికాఁడా! ఇంతమాత్రమునకే నీవు విస్మయము నొందుచున్నాఁడవా?

చ॥ ఒకతలమాత్రమే మిగిలియుండినవీనికి నర్ధనారిగా
నికటముననుండు శంకరుఁడె నిల్చిన, వీనిమదంబుచావ, గౌ
రికతనయుఁ డుమ్మ్మకాల్చి వ్యాపిచి హ్రీఁగొన కుబ్బున దక్షిణంపుఁగా
లా కేతికే పండమిగా న్వడఁడెటోయి! హరుండును వింతఁ జూడఁగన్॥

(పైకిఁజూచివితర్కించుచుఁ) బలే! భగవానుఁ డనువాసవుని తేరు వలెనున్నది! దాశరథిం దఱియుచున్నది!

హే:—(చూచి, సంబరమున) నెచ్చెలీ! నిజముగా నదియే నోయీ యిది! చూడుము! ఇంద్రుని వేగన్నులకు సగపడున ట్లమర్చఁబడిన రంధ్రములే నెమిలిపురికన్నులుగ నగపడఁజేయుకవచముతో నతఁడే మాతలి! (కొంచె మభివర్ణనాదృష్టి నరసి)

శా॥ పైనఁ గ్రుక్కులఁ దేరుచప్పరమున న్బద్ధంబు లౌ వాల్పుర
త్నానేకంబుల యునికి వేతరబడి న్వ్యాపించు బింబాళి నా
లోన న్దోఁచెడి నింద్రుని ల్లుచిత మాలోచించి మేఘాస్ఫూర్తి నా
రా! నిండుంబసఁ జూపె వజ్రి. కసిమర్యాదల్విజృంభింప గన్. 54

(చెవియొగ్గి) రావణప్రతీహారికాఁబో లెద్దియో యనుచున్న వాఁడు? "ఓరీ! ఇంద్రసారథీ!

శా॥ ఆ దేవాసురసైన్యబాహుసంకరవ్యాప్తోరుకంఠానిషం
బీదైత్యేంద్రభిషక్కు పల్లడించునాఁడే నీపనిం బట్టమిన్
న్నీదర్పంబటరా! యిదెల్లఁ? దొడుఁగు న్నే రైచుచున్నాఁడ, న
బ్బో! దీనార్భకుఁ జెప్పె? ద్రోహి! గతు లేమో యింకనీస్వామికిన్॥

ర:—(వినుటనభినయించి) రామభద్రుఁ డేమియనునో? (వి:) వింటివా? "యథారాజా తథాప్రజాః" అనులోకోక్తి నిజమేసుమా! కావు ననే తమతేని మూలచ్ఛేదనముల నొనర్చుదుర్ణయములఁ బొగడు కొనుచు దుర్నీతిఁ బలుకుచున్నారు.

హే:—రావణుఁ డేమిచెప్పునో దీనికి? (సింగికనేనుండి దిప్పి) "ఓరీ! అరణ్యములనుండు తాపసబాలుఁడవు. నీ కేమి తెలునునురా నయానయములు?

ఉ॥ ఓపసవానికోప మఘోఘ్నము చే టనువట్లు నాను ఋ
ష్టేపనయింద్రుతా మునసు చిందెను వేఁగనులాయ్చునగ్రములన్,
ఓపి త్రిలోక జేతలయియుండి నయూపనయూళి దిక్కులన్
బ్రాపగునామదీయభుజపంజర ముండ నసాధ్య ముప్పు దే?॥ 56

ర:—(నగుచు చెవియొగ్గి) రామభద్రుప్రతివచన మది:నో! "ఓరీ! రాక్షసీపుత్రా!

మ॥ భుజశక్తి న్ననుముజ్జగంబులిసి మెప్పు న్నీకెవ్వా నంటయే
నిజమైన న్నీవు నేల గొట్టినతల ల్నీ వట్లుమాపించితో?
అజపౌత్రప్రభవుండవే! సృజనఁజేయన్నేరవే? యిప్పుడా
భుజసంఘంబె యొసంగునంటివి యగుంబో తెల్ల మావీర్యముల్॥ 57

సీ:—(వినునట్లుండి) రావణుఁ డేమనునో! "ఓసీ! రాచనిసుఁగా!
నీముత్తాత యగుననరణ్యునకు మున్ను తెల్లము కానేమైనది. నీకి
ప్పుడు బహుళముగాఁ దెలియఁగలదు!॥

సీ:—(వినినగుచు) ఎట్లుండునో రామభద్రు ప్రతివచనము! విను మదిగో!

ఉ॥ ఈవనరణ్యు నాజి వధియించితి వంటకుఁ జింతలేదు, యు
ద్ధావని గెల్చుఁజావు మగలం దవమానమె? దానికేమి? ము
న్నావున హైహయుండు నిగళంబుల నిన్నెజనుంపు హీనభి
క్షావిధిగాఁ బులస్త్యుఁ డడుగన్ననుట ల్వ్యథ బెట్టుకూర్చెడిన్॥ 58

సీ:—(విని) రావణుప్రత్యుత్తర మెట్లో? "ఏమిరా! క్షత్రియ
వటువా? వాఁగుబోతా! ఏమినీయపూర్వశిల్పము? రాక్షసేంద్రుని
చరిత్రచంద్రమండలముననే మలినముల నైక్కడవా? ఇంక నీవుం
చెవు!" (సంభ్రమమునఁజూచి) అరరే! మండోదరీభర్త అప్పుడే
మొదలుపెట్టనే పెట్టినాఁడు శరసహస్రప్రయోగమున దినము న్నుద్ది
నంబు నొసన్నుట.

సీ:—మిథిలాకుమారీభర్తయుఁ ప్రతిప్రయోగముల సాగించినాఁడులే
(నవ్వి)

గీ॥ రామభద్రుండు పనుపుశరములవలన
నరకఁబడినట్టి రావణునారసముల
ములుకు లున్నముందటిసగా ల్మొందుపడఁగఁ
గెలఁదెఱయాఁ కెలసగము లావెనుకరాలు॥ 59

మఱియు,

క॥ ఇమిసిగిసియు నైందాల
స్వాలుగపలపైని, నూతనరుపై, మఱియు
స్థపసంబులపై విడువని
తెఱుచున రఘుపంశవరు పత్రతము లాడున్॥ 60

హే:—(భయమున) అయ్యయ్యో!

ఆ॥ మిన్ను నెల్ల నాక్రమించి చీఁకటిఁగూర్చు
రావణీయపటుశరప్రవృష్టి
రాముఁ డెక్కియున్న రథరాజ మైందమ్ము
పొడయె కానరాక మునిఁగిపోయె!॥ 61

(చాలసేపుచూచివిస్మయమున) మిత్రమా!

గీ॥ బహువిధము లగు బాణపరిపంచములను
బహువిధవిశేషబాణప్రపంచగరిమ
వీరు ప్రతిహతిఁ గూర్చుచున్నారు పోర
హెచ్చుఁ గుం దొక్కయింత యెం దేని లేక॥ 62

ర:—సఖా! సత్యమే! కాని,

క॥ ఇరువదిచేతుల రాత్రిం
చరుకృతి నిరుచేత రామచంద్రుఁ డొనర్పన్
సరి యని సగటున దోఁచిన
నరవరుపనితనము దశగుణం బనవలదే!॥ 63

హే:—(నవ్వి) నెచ్చెలీ!

క॥ ఇరువదిచేతులతో నీ
యిరుచేతులబాలు నరుని నెదిరెనయేని
నరభోజనుఁ డగుదశకం
ధరుఁడు తొలగనట్టివాఁడె ద్వంద్వాజి మితిన్॥ 64

(దుఃఖభయముల)

గీ॥ కడిఁదిచేవలఁ డెక్కుపున్గడను వెలయు
లాంఛన మ్మగుమాయూరసింఛ మింద్రు
నరదముననుండి యర్ధచంద్రాంబకమునఁ
బటుమదోద్వేగరావణుం డెటుల నణికె!॥ 65

ర:—(సంతసమున) సఖుఁడా! కనుము! కనుము! రామభద్రురణకేళి!

మ॥ పడెనే కేతన మన్నలజ్జ రుమఁ బెంపంగా విజృంభించు రా
ముఁడె కెల్వొందుట నిక్కమంచు దిగిభంబు ల్వెన్నదాసారము

ల్లడిఁ గూర్ప, న్నురభించువాయువులు రెచ్చంగా, శచీబాష్పము
ల్మొడుఁగ, న్దైత్యులజ, న్దదీశుతలకావు ల్ప్రబ్బంగ, నేసె న్నెలల్॥ 66

హే:—(ఖేదాద్భుతమున) కిరీటపతనావమానము నోర్వలేనిరాక్షసరా
జిట్లు కుంభీపాతముగా శరవృష్టిం గురియుచున్నాఁడో !

క॥ అగరే ! తొలుతటిజన్మం
బరిచితమై సీతబిగువుపాలిండ్లకు సి
బ్బైమైనసాక్షి కౌస్తుభ
మొఱపెడి రఘురాము నెదనె యొకతూపు పడెన్॥ 67

(చక్కఁగఁజూచి ఖేదమున)

ఉ॥ ఎవ్వరినామమే జగతి నెల్లఋణంబులఁ దీర్పఁజాలునో
యిక్ష్వాకువంశ్యు రామునుర, మద్దిర ! నాటిన దొక్కబాణమే
స్రెవ్వన వేయిగాయములఁ జిమ్మెడి రక్తము ! లిందువర్మమం
దన్వెడ వేయితూఁటుల, దశాననుశస్త్రవిశేష మట్లనన్॥ 68

ర:—(సంబరమున) రాఘవుపనితన మేమియసదా ! కనుము !

చ॥ పరమపవిత్ర సీతకుచపత్రము మాయఁ గవుంగిలింపఁ ద
త్తఱపడుపాపి రావణునెద న్మను పింద్రగజంబు దంతము
ల్గ్రోఁబడ నాల్గుగాయలుగఁ జొప్పడుగుర్తుల మధ్యమందుఁ గ్ర
చ్చుఁ రఘురాముబాణము పసందుగఁ దూఱెఁ గనుంగొనన్గదే!॥

హే:—(చెవిగ్రుగ్గివిస్మయమున) ఎడమపదిచేతులలో నొకదానితో డనే
వచ్చరముం బెఱికివైచి రావణుఁ డేమియో యనుచున్నాఁడు !
“ఓరీ ! మనుజపోతమా ! బాగు ! బాగు !

తే॥ దానవాశి నవిద్యకుఁ
నానటర ! గమూ త్తిలిపి సుదర్శన ? మదియే
యీనిపక్షమునఁ దుసఁగి
నానాట్యతిర్విభూషణం బయ్యెఁజుమీ ! 70

అట్టి నావక్షస్సమంగూడ నెత్తుఱుఁ గాఱఁజేసిన నీచేతిచఱుకు
సురాసురస్తోత్యముల మించినది.

ర—అహాహా ! విరోధి వాక్యముల బయలగుచున్న గర్వాతిశయముచే
మిక్కుటికోపమెక్కు,

క॥ ఘనచంద్రహాసమే చే
సినపరిణాముల కిణాములన్ హసించెడి హారా
ళిని రావణగళముల రా
మునిమార్గణగణము లొక్కమొగిఁ బడుఁ గనదే!॥

హే:—(చమత్కృతిగ) నెచ్చెలీ! చూడుము! సరిజోడైనవానితో యుద్ధము లభించెఁగదా యని రెట్టించిన మదోద్రేకమునఁ ద్రిభువనముల సంక్షోభింపఁజేయు దశగ్రీవునిచే నిరంతరాయముగఁ బ్రయోగింపఁబడు శరజాలంబులే పంజరముగ నెలయ రామభద్రుఁడు దంటసెంపుడుచిలుకవలె నైనాఁడు.

మ॥ భుజకేళి న్వడిదాఁటు రావణు పదప్రోద్ఘాతల న్గ్రుంగి లే
చు జగచ్చాలన హాళిరత్నములరోచు ల్మెర్పుచందంబులై
నిజ మానాగధరల్ క్షణంబె తమము న్జెండ న్మణుంగున్గొనల్
బ్రజ లార్తింబడ రోజుచుండవలయు న్నాతాళశేషేంద్రుఁడున్॥ 7

ర:—(భయముతో నరసి) నెయ్యుఁడా! అది యట్లుండనిమ్ము చూచుచున్నయది

చ॥ అసురుని దాఁట్లపెన్గుఱుల కబ్ధిజలం బెగయంగఁ దోఁచుపె
న్మొసళుల నీటిమేనుఁగులఁ బోఁగ దిక్కురు లేగ భూధరం
బుసకల మొక్కశేషుపయి మొగ్గిన గుజ్జగునంగ యష్టిచే
ముసరువళు, ల్ఫణాళిపస బోఁ బెనులావయి మోసెడి న్ధరన్॥ 7

(పైకిఁజూచి) విమానము లిటునిటుం బర్వెత్తుచున్న వెంద వలననో!

హే:—(చమత్కారసహితముగ) అహో! మహావీరుల ద్వంద్వయుద్ధము త్రిభువనభయంకరముగఁ దేలుచున్నయది!

గీ॥ అహాహా! కౌశికదత్తదివ్యాస్త్రవిద్య
ధ్యాన మొనరించుచున్నాఁడు తపసికులుఁడు
దేవతారాతి బ్రహ్మోపదిష్టమైన
శస్త్రవిద్యను గోరెడి జ్ఞప్తిఁ గానఁగ॥ 7

కావున, మనమును దటఁజేరుకొందము! (అంతటంజూచి) మిత్రమా! సకలభువనసంక్షోభ మగునట్లున్నది. రామరావణుల సంకులసమర మెటు సందీక సాగుచున్నదియో కనుఁగొనుము

చీఁకటియలుగు, సూర్యాస్త్రమునఁ జెడ, సూర్యాస్త్రము రాహవీయాంబకమున, నియ్యది వైష్ణవసాయకమునను, వైష్ణవంబు పౌష్పకేతమున, నియ్యది పాశుపతమున, నిట్లీయాయస్త్రంబులు నాయాయస్త్రములచేఁ బ్రతిహతంబు లగుచున్నయవి.

ర:—నేస్తుఁడా! ప్రయోగించుటలో నుపసంహరించుకొనుటలోఁగూడ హెచ్చులొచ్చులు గమనింపఁబడఁజాలకున్నయవి. రాముఁడో గెలువవలయు ననువట్టుదలతోడనే ప్రయోగించుచున్నాఁడుగదా! అటు రావణుండో రాముం బిలుకుమార్చు తెగువతోడనే విసరు టగపడుచున్నదిగదా! కాని, యుభయాస్త్రాధిష్ఠానదేవతలలో నీయుక్రోశములు కనుపించుటలేదే!

గీ॥ రావణశరాధిదైవము ప్రేముపైని
స్నేహభరమున మృదురీతిఁ జేరుచుండ
రామభద్రాస్త్రదేవత రాక్షసేంద్రు
భీతిచే నల్లన స్నమీపించు నతని!॥ 75

(తెరలో)

చ॥ ఒకతలఁ గోయ దాసప్రభ లున్నశిరంబులఁ జేరుచున్న వా
కొకకచెయిఁ గోయఁ దద్దక్షిమ మున్నకరంబులఁ జేరుచున్నదో
పిక సమునందనుం డిటులు బట్టు శిరాలుఁ గరాలుఁ దెంచుచో
సఁకఁ జెగకున్నవే మొదటిమేపును మించి పరాక్రమించెడిన్॥ 76

ఇరుపురు:—(సంతోషరోమాంచము లడర విని) అహో! ఇట్టిశబ్దజ్ఞాన ప్రవర్తకముచే నెవరయా సకలలోకశ్రోత్రానందంబు సమకూర్చు పుణ్యాత్ములు? (తెరలో) కలకలము.

ఇరుపురు:—(భయోద్భ్రాంతములతో) అమ్మయ్యో! ఏమి యీప్రచండధ్వని? మాయానారసింహుం డైనను నారాయణదేవు కఠినకంఠకాహలకోలాహలముతోఁ దుల్యమై యిట్టి యకాలముననే బ్రహ్మాండభాండమునే పటాపంచలుగఁ బగల్చునట్లు పొడముచున్నది!

ఉ॥ ఉగ్రహలాహలాంబలము నొండొకమాఱు గ్రసించి యుద్ధతిన్
వ్యగ్రమహోగ్రవృత్తిఁ గొను భైరవమూర్తి యజాండభాండస

మృ(గటుస్ఫురత్కహకహారృటిమా ? యని (బహ్మాకచ్చనోc
(బా(గమునన్ (గమ(క్రమవినిర్గతరావము రేగె నద్దిరో!। 77
(తెరలో)

మ॥ అహిమర్త్యామరలోక భీకరుం దివ్యాస్త్రాళిc బోర్కల్పి శా
ణహతి న్నెస్సు నభంబుc జొచ్చుతలల న్నవ్వార్క లేకాదశ
స్పృహc జేర్పు న్సరయోగపీఠక సమాకృష్టాజదివ్యాస్త్రస
న్నహ నైష్ఠ్యాకుc (సియ రావణకఠంఠం ఖండితయ్యన్నడెన్॥

ఇరువురు:—(సంతోషసంభ్రములై చూచి విస్మయముతో)

ర:—సంగడీcడా! కనుము! కనుము! (పపంచమంతయు సంతరించు సమయమందలి భయంకర ప్రళయాగ్నిహో(త్రజ్వాలాకలాపమట్లు పింజరితము లసురావ ళితలలు!

హే:—(త్వరతో సమీపించి క్రిందికిc జూచి జాలితోc గూడినవిషాదాద్భుతములతో) అక్కటా! మహావీరుండ నగునోలంకేశ్వరా! కడతేతితివా!

శా॥ మత్తైరావణనాగకుంభతలము ల్మర్దించు వాcడు మే
లుత్తంబు ల్కని పెక్కులోకవిజయంబు ల్కావ్యము ల్కూర్పవే!
సత్త ర్మించుభుజాళి నాకనలినాస్యాగండకాశ్మీరప
త్రాల్ఖ్రశీల హరింపవే! చనితె! యంత్యం బందు మన్మన్నతిన్॥
(ఎన్నికతోcజూచి) మిత్రమా! రత్నచూడా!

మ॥ కడుc బర్వాదశకం మొండె మటు మొత్తిగ్గ న్దానిభారాన కే
నడుమ న్దెప్పగ నేల(కుంగcగc గ్రమాన న్జుట్టుగ ట్టెంతోప్పె
కొడయ స్టూడుమి! యర్థకుండలితదేహుం డేచు శేషుండు వే
పడగ ల్నిక్కcగcజేసి తోక త్రిసcగ భూభాండం బెటు ల్మోయునో!

ర:—నెయ్యుcడా! ఈరావణుని శరీర మొక్కటేకాదోయి యిట్లతిశయమైనవి వానిచేష్టలన్నియు నంతియు తెలియదా!

మ॥ మను లోకా గ్గెలువ న్బయలెడలు నిమ్నార్ధన్యు పాదాహతిక
బెనుకొండ ల్చలియింప నమ్మొదలిరా ల్బిట్టొంచుటుం దాcకిమోత్రి
సిన సన్దీనుస్వపనా రత్నముల తో, సిబ్బందిళీతిక బెనం
గినమేస్సంపముతో నహేం(దుcడు ధరన్ గ్లేశంబుతో మోయcడే॥ 81

ఇప్పుడు; ప్రాణములుగూడఁ బోవుటచే మిగులబరువెక్కిన రావణుని బొందికట్టె నిజముగా మోయశక్యముకాని దే.

హే:— ఇంకొకవైపు దృష్టిసారించి) అబ్బా! శోకవైక్లబ్యముతో, దశకంఠుకబంధము దెసకు వచ్చుమందోదరిని రాక్షసవనిత లెట్లువలికింగొంపోవుచున్నారో! (నింగికిచూచి) ఎంతకష్ట మెంతకష్టము! చపలులగు కోకిలమూఁకలు కొంకుతనాన వెక్కిరింపఁ గరుణాకాకుస్వరంబునఁగాతరభావంబు గడలెక్క నేడ్చుచు నేమియోయనుచున్నది, యీమహావీరాగ్రణి యగురావణుని పట్టమహిషి యగువరవర్ణిని!

శా॥ ఓలంకేశ! సతీత్వభంగ మెదిలే కోనాథ! ఆప్యాయతన్
నీలావణ్యపుమోముల న్బదిటి నేనే ముద్దుల న్దేల్పఁ బె
న్బాలి న్నికరవింశతి న్బొదువుచు "న్నాగాస్యకుంభస్థము
న్గాళు ల్నీ కొక పేట" నావె? నిదురా! ఆముద్దుఁ జెల్లింపవా!॥ 82

ర:— (దుఃఖమున) మిత్రమా! ఇది కనుటకు వినుటకైన దుర్భరమయ్యెడి. విరోధులయందైన నత్యంతదుఃఖముఁగూడ హృదయమర్మము లూఱక వ్రీలకుండునా! (వితర్కమున) అయ్యో! కాలునకుఁ జేయలేనిది యని యెక్కడేనిఁగలదా?

గీ॥ పూజ లిడెఁదకు వేల్పుగుంపులను గలిసి
బందిఁ బడినమందారాల ప్రసవతతుల
నుబుకు మకరంద మల్లమందోదరీప
దముల దువ్వాలతోడఁ గర్దమముగాదె!॥

అట్టిమందోదరికిం గూడ నిట్టిదశపట్టవలయునా?

(తెరలో)

మ॥ చనుచున్నా ర్వనదేవత ల్దివిజవృక్షా ల్గొంచు నానందనంబునకు, న్నాసికాశ వేల్పులాయమునకు న్బుత్తెంచు నుచ్చైశ్రవంబును, స్వస్త్రీ ల విభీషణానుచరు లాప్యూహార్మ్యమును ల్బంది మాన్పిరి, కాంచ గనలేక వాసవ్రుకును వాల్చె న్మోము లజ్జాభృతిన్॥

ర:— (ఆనందమున) నెచ్చెలీ! పదవోయీపద! లంకేశ్వరుని కారాగృహములలోఁ జాలకాలమునుంచి పడియున్న బందుగుల నందఱం జూడఁగలము

(ఇరువురుం బరిక్రమించి—చూచి-హర్షముతో—నొండొర్లతో)

సఖుఁడా! కనుము! కనుము! యుద్ధమునఁ దగిలినదెబ్బలతోఁ దబ్బిబ్బు
లగుచున్న వానరుల గొండముచ్చులఁ గోలాంగూలముల, నెలుఁగు
బంట్ల నొక్కచోఁ జేర్చి తేర్ప సుగ్రీవునింబంపి, విల్లులక్ష్మణున కంది
చ్చినవాఁడై విభీషణుని కైదండతో, విజయలక్ష్మి చేకూఱుటచే
నెంతయేని నుబుకు రమణీయత వెలుఁగు చున్న రామభద్రుఁడడుగో!

శా॥ ఆపౌలస్త్యుని శక్తిఘాత నురమం దాగాయపు న్గాయలన్
మోపౌలజ్జ శమింప, దేవవనిత ల్పుష్పాళి వర్షింప, లం
కాపట్టంబు విభీషణుండె కనునుత్కర్షన్ బులస్త్యుండునే
నే పొందన్, మనరామభద్రుఁ డదె లోకైకాభ రాజిల్లెడిన్॥

(అందఱు నిష్క్రమింతురు)

ఇ ది ఆ ర వ యం క ము



శ్రీమదనర్ఘరాఘవము



సప్తమాంకము

(తెరలో)

ఉ॥ శ్రీరఘువంశకర్త, నిశఁ జీకటిచేఁ గడుమూర్ఛ ముజ్జగా
ల్కూరుకునొందఁ దెల్వినొసఁగూరుచు వె, జ్జుదయించి, దిక్పతు
ల్చేరఁ, బురస్థితి న్వెలయ, సీత పరాంగణవాసభాషణాం
గారము నిప్పుగుండమునఁ గల్పి పవిత్రిత మీఱి వెల్వడెన్ 1

మఱియు,

మ॥ తన తేజోఽనలమం దొక్కొక్కఁడుగ దైత్యస్వాముల న్వేల్చి, గొ
బ్బున నాపై దశకంఠుమస్తకతతి న్పూర్ణాహుతి న్సల్పి, నిం
డినస్వస్తి న్బరిపూర్తిఁ గాంచి కడు బందిన్వీడి యేతెంచు సీ
తను గన్గొ, వగ సిగ్గు రేఁగ, జడత న్దట్టాడెడి న్రాముఁడేన్॥ 2

క్రమముగా,

గీ॥ సరస సుగ్రీవుఁడును విభీషణుఁడు గొల్వఁ
గెలన సీతయు లక్ష్మణుం డెలమి వెలయఁ
బోవుఁ బుష్పకమునను రాముఁడు రవికుల
వృత్తిమేధ్య కయోధ్యకు వేడ్కనిగుడ॥ 3

(ప్రవేశము:— విమానారూఢులై సీతారామలక్ష్మణ సుగ్రీవవిభీషణులు)

సు:— (రామునితో) రామభద్రా!

చ॥ జలధి, దశాస్యకింకరత, జల్లుల నించు గృహోపకాననం
బుల, నదె!; లంక, క్రొంజిగురుమొత్తములన్ రఘురాము విక్రమం
బులఁ దమిఁ జూడు!, నొక్కతలపోవ శతాక్షుల లెక్క వేయిక
న్నుల శతమన్యుమోదము మనోహరమా దశకంఠు చావునన్॥ 4

రా:— దేవీ! విదేహతనయా! కనుంగొను మల్లసువేలాద్రిపదమటను, లంకకుఁ దూర్పునంగూడ

ఉ॥ వానరదైత్యసంచయకబంధము లేగతి నిప్పుడైన లో
ానకు ఘీప్రపజస్థితులఁ గన్పడునో! వెయి నెత్తురేరు లం

భోనిధి క్రొత్తభార్యలుగఁ బొర్లునఁ బాయునో! వేలవేలుపుం
జానలు నూత్నవీరవరసంగతిఁ గాంచునో! నీకతంబుగన్! 5.

మఱియు,

ఉ॥ తోఁజ్జల మాళిరత్నములె తోఁచఁగఁ బాపపుడింతు లుండుచో
సజ్జన గంధవృక్షములసంఘము లూడ్చి గ్రహించి వానరు
ల్బుజ్జున మింటఁబర్వ నెడ, మూఁగిన రావణియిర్లుటమ్ముపై
న్బిజ్జునఁ గమ్మచీఁకటుల వెల్గె మిణుంగురులట్లు లమ్ముఁణుల్॥ 6

సీ:— ఈసీతకై యిచట నేకాఁబోలు మీకు భుజగపాశబంధనము కలిగినది?

రా:— అవును మిధిలాకుమారీ! అవును

గీ॥ నాగతతి నెల్ల నమలి యానల్లఁదాఁకి
కటకటన మాళిరత్నసంఘముల నుమిసి
భుజగబంధవిమోచనంబును బొనర్చె
మాకు నపు డొక్క త్రుటి గరుత్మంతుఁ డిచట 7

(వితర్కించి:— ఎలనగవున) ఈపాముజాతిస్థితి లోకసామాన్యమున కెంత విరుద్ధముగ నున్నది?

చ॥ అవయవ మొక్కటేన విన నారయఁ? దండిన రెండు నాల్కలా?
కవియ నురంబ? కాళ్లచటఁ గన్పడకుంటయు? ఉన్న యెనొక్క వా
యువుల జగత్త్రాణము నె యుగ్గిటఁ గొంటయు? తల్లి సాధుక
ద్రువ! కనునీదు కాన్పు లిట్లఁ దోఁచుట యేనియు నీప్పృశంబెకా! 8
(ఎల్లరు నవ్వుదురు)

సీ:— (స్నేహాస్మితముగ లక్ష్మణుంజూచి రామునితో) నాధా! లక్ష్మణుని విలక్షణకీర్తికి స్థానభూత మైనక్షేత్ర మెటనున్నదో?

రా:— (ఆనందాశ్చర్యమాంచమున) దేవీ! మైథిలీ ! నాకుడిచేతికి సూటిగ నున్నసువేలాద్రిప్రాంతభూమిం గనుము! ఇయ్యది మనసేనలకు నటుదను జవాహీనులకు నైకకసీను లగుచుండగా లక్ష్మణమేఘనాదుల కచటనే ద్వంద్వయుద్ధము జరిగెను.

సీ:— ఆర్యపుత్రా! మగస్సైఁగల క్రేమాతిశయముచే గరుర్వాటుతో వెడలువెంటజలముచే చితాగ్నికిఁ గ్రమముగ శమనము నుద్దీపన

ముం గలిగించుచు నెవరో నిశాచరవనిత లనుగమనవిధిం దీర్చు
కొనుచున్న వారు. ఆదిక్కునసేనా?

రా:— అవును. జానకి! అవును అదియే లక్ష్మణుని వీరలక్ష్మి వరించిన వివాహమంటపము మఱియు, నచ్చటనే

గీ॥ మూర్ఛ మునింగినలక్ష్మణు ముంపుఁ దేర్పఁ
జాలు సంజీవిగిరి నిమిషమునఁ దెచ్చి
కించల వదల్చి జగము దక్కించుకొనియె
వింతమూర్ఖన్యుఁ డగుహనూమంతుఁ డపుడు॥ 9

సీ:— (స్మృతి నభినయించి అనురాగమున) నాథా! కిష్కింధాపతిస్కంధావారమున నేకవీరుఁ డనంబొల్చునాంజనేయుఁ డెక్కడ నగుపడఁ డేల?

రా:— దేవి!

చ॥ దశవదనుండు కూలినపదంపడి భాస్కరబింబవర్తి యా
దశరథరాజు, నాదుపిత, తానె దయన్గనిపించి యానతీ
య, శుభతరాభిషేకసమయార్హమ్మవిధు ల్సమకూర్ప నేగె నీ
నిశ రఘునాథకీర్తిపరిణీత కయోధ్య కసాధ్యవేగియై॥

(విమానవేగమును నటించి) ప్రియా! ఈమహాంబురాశి కంజలింబట్టుము

చ॥ హరియురమందు సుస్థిరతనందియు వీరభుజాంతరంబుల
న్మెఱగెడిలక్ష్మియీవనధిమధ్యమునందు జనించినట్టిదే!
హరు శిరమందు మేలిమణియయ్యెను లోకమలంకరించు చం
దురుఁడును వార్ధిమధ్యజనితుం డెసుమీ! కను మబ్ధి మేలిమిన్! 11

(విమర్శించి)

మ॥ అయిన న్గాఁడనంతే సుధాప్రకృతి యీయంభోధినీరంబు, విం
త యొకింతేనియు లేదు దాన, సిరియు న్జాబిల్లియు, న్వేల్పుగి
డ్డియు, ధన్వంతరి, కౌస్తుభాదు లటుఁ బుట్టెన్నాఁగఁ, ద్రైలోక్యవి
స్మయమానామృతగాథకాదె! మహిమ న్సంద్రంబు సామాన్యమే॥

నాఁడియు నా దేవి!

చ॥ ఇల మొద మిూస్త్రమే కనుచుఁ దక్కనదేహము కానరామిచే
నలినభవుం [illegible] దజ్జలజో పరిస్థితి

న్నిలిచి యనేకబుక్తతుల నిష్ఠురనిష్ఠ నుతించు నేరి నా
ఫలదుఁడు పద్మనాభభగవానుఁడు నిందె శయించు నెప్పుడున్॥ 13

సీ:—(నమస్కరించును)

ల:—ధర్మక్రియాచరణముచేత మహామనసులు వడయును త్తమసిద్ధి సర్వత్ర
సమస్తాతిశాయి యనుట సత్యమేకదా!

చ॥ అడఁపఁగనీ జగంబుఁ బ్రళయంబున, మబ్బులఁ దాఁపనిమ్ము, పా
ర్లెడిబడబాస్యవహ్నిని ధరింపఁగనిమ్ము, సురాళి నోమనీ,
కడునిడుపైనవ్యాప్తింగనుఁగాక సముద్రి; మఱి నగస్త్యునో
త్తడి నొకగుక్కగా! మనకు ధన్యతపంబులె ముఖ్యవంద్యముల్॥

రా:—(సబహుమానముగ) తమ్ముఁడా! మేలాడితివి!

చ॥ సరసుఁ డనుద్ధతుం డుసుమి సాగరుఁ డెందునఁ జేతిగుంటకే
సరిపడె, నట్టులుంపుమది, స్వర్థ వియత్తల మడ్డగించుచు
న్వైరిఁగెడివింధ్యమే ఘటజు వేడుకఁ దీర్ప నడంగెఁగాదె! త
త్పరమమహర్షిసత్త్వము ప్రభావము మించు ననన్యవేద్యమై॥ 15

మఱియు, నంతు నెఱుంగలేనిగాంభీర్యముల నెసంగియు మహా
నీయుల చరిత్రము లత్యంతమధురములుసుమా!

ఉ॥ ఇంతటిగొప్పవారినిధియే ప్రళయంబగుచో క్షణాన భా
స్వంతుని వేకరాల్పొలిచి వారినిబీల్చఁగ నుప్పుకుప్పయా
నంతటఁ గాలరుద్రు భయదాగ్నికిఁ బెట్లుచు నుప్పు చూర్ణమై
వింతయుగాంతవాయువులు వీవఁగ ఘూళిగ లేచి మాయమౌ॥ 16

సీ:—ఆర్యపుత్రా! కడలినడుమ విడంబించు నాలంక యనునోడకు నేరేడు
దీవికిం గట్టుతాటివలె నక్కడ నదియేమి?

రా:—దేవీ! మేదినీనందినీ! అయ్యది పడినరావణుని జగద్విజయ
స్తంభము! అదియునుంగాక కాకుత్స్థకుటుంబదుఃఖమునఁ బాలి
భాగస్వామియగు భాస్కరపుత్త్రుని సుగ్రీవుని కీర్తిమయమగుమహా
సేతువు!

సీ:—(ఆనందమున) ఆర్యపుత్త్రుని గనుంగొనవలయు ననునాశావృక్షమునఁ
దునిఁగినయంకురముల నుజ్జీవింపఁజేసిన మహౌషధమగు నిమ్మహా
సేతువుం గని ధన్యనైతిని (చేమోడ్చి) మహాత్మా! వందనములు!

రా:— దేవీ! విశ్వంభరాసంభవీ!

శా॥ నింగి న్దవ్వయి చూచు దేవతరుణీనేత్రాళికే న్వాయిఁ జూ
డంగంజాలుఁ బయోధి మౌక్తికపుదండ న్బోలి యీసేతు వం
దుంగన్పట్టెడి నాయకోరువమణిదీప్తు ల్బించుచు న్సర్వర
త్నాంగీనాద్రిశిఖానుబంధరచనాధౌరేయపారీణమై॥ 17

ఇది నిర్మింపఁబడుచుండఁగా

మ॥ ప్లవగేంద్రు ల్పెదపెద్దకొండల గుబేల్పాతంబుగా వేయ ను
ద్భవమౌ నుగ్రతరంగమాలికలచేత న్మిట్టుగాఁ దాడితం
బవుచు న్వెన్కకుఁ బాఱు నేల్లసముదాయం, బౌర! తత్సర్వసం
భవమూలంబు సముద్రమౌ యనెడిసంభ్రాంతి న్బకల్పించుచున్॥

(సుగ్రీవునితో) వానరరాజా!

ఉ॥ సేతువు గట్టుకౌతుకముచేఁ గపిముఖ్యులు వేయుపర్వత
వ్రాతముచేతఁ బొంగిపడి వార్ధి నదీగతి నట్లు మళ్ళిత
ర్వాతిక్షణాననే గిరినిపాతజగర్తము గుంజ నష్టగ
ర్వాతిశయంబున న్మరలడా? పొనుపాటున? జ్ఞప్తినున్నదే!॥ 19

సు:— దేవా! మచ్చిత్తచిత్రఫలకమున భవచ్చరితతఁ చరిత్రమం దెద్దియేని వ్రాయఁబడనిది కలదా! అదియునుంగాక,

మ॥ నడవ న్గట్ట నగంబుల న్బఱపినంత న్వార్ధి శూన్యంబుగా
నుడుమార్గానకు నుప్పనీ రెగయఁగా, నుడ్డాడుచుండ న్దిము
ల్గడుశీఘ్రంబున నిమ్నగ త్తెఱపి నెల్ల న్నిండి, తియ్యందనం
బిడి, సంద్ర బొకనాఁడు న్వాదుజలమౌ టేర్పాట రూపించెఁగా॥ 20

వి:— దేవా! మనువంశమాణిక్యమా!

మ॥ పడుపాట న్గుహాల న్జలంబు సుడియ న్బార్శ్వాన మైనాకుఁడు
న్బొడసూప న్గని బంధుదర్శనసముద్భూతాశ్రుధారాతతు
ల్జడిగట్ట న్గడునుబ్బు పెన్దొనలతో జ్వాలాళి రే నోషధు
ల్దొడి దంతు న్శిబిరంబులై నెగడఁ బొల్చున్ సేతుశైలౌఘముల్॥

సీ:— (నవ్వుచు) నాథా! పార్వతీజనకుఁ డగుపర్వతరాజునకు యువరాజగు నీ మైనాకుఁడు తాను రెక్కలఁ దక్కించుకొనియు నీసముద్రాంతర నివాసముచే స్థానుఁ డేయయ్యెనగదా!

రా:- (నవ్వి) అవును జానకీ! నిజమే

గీ॥ తండ్రి హిమగిరి సంగతి న్దలఁపఁబోక
తనయుఁ గ్రౌంచుని రక్షించుపనికి నీఁక
తనదు రెక్కల గాచుకో దాఁగె వనధి
దాఁగి మొఱఁగించుకొనిన దింతయును లేదు॥ 22

సీ:- (నవ్వి పుష్పకమున్జూచి) అహో! విమానరాజమా! ఆకసమున నెగురుకౌతుకముతో మానస ముబలాట పడుచున్నది అందుచేత నింకఁ బై కెగురవమ్మా!

రా:- (కౌతుకస్మితమున) వైదేహీ! కనుము కనుము!

గీ॥ ఏకొలంది విమానంబు పైకిఁజనెడి
నాకొలఁది దవ్వుదవ్వగు నాశ, లినుని
కాకఁ బైశుష్కత న్దేలు కంధరములో
పుష్పకాహతి లో చెమ్మగాంగఁజేయు॥ 23 24.

మఱియు,

చ॥ దడదడ మ్రోఁగుగర్జనల దంపడిఁ గోడ భయంకరంబుగాఁ
గడఁగిన కాఱుమేఘములు కంటెపస న్దొరియించు చీఁకటి
న్గడికొనఁజేయ, మబ్బుపయి గుత్తగ వెన్నెలపోఁత నిండ, ని
య్యెడుతల మెన్ని చిత్రకళలూనెనొ! తావుల వెల్వరించుచున్॥ 25

సు:- (క్రిందఁజూచి కౌతుకమున రామునితో) దేవా! ఇపుడు కడు నెడమయిన పుడమిం గనుఁడు!

చ॥ కడు నెడబూకొలంది మొరక ల్మఱి పల్లము లంతరింపఁగాఁ
బుడమి తదీయదీప్తులనె పాల్పడిగా మణికుట్టిమంబుగా!
జడధి భుజంగవేష్టనవశంబగుచుఁ దత్ఫణామై జగాల నె
క్కుడు విలువై నరీసన నె కంఠరక్నురత్నము నొందినిక్కగా॥

సీ:- (ముందుకుఁ జూపుచు) కల్పాంతసమయమునఁ బ్రజ్వరిల్లు ప్రళయాగ్ని శిఖలచే నుడుకు సముద్రమున లేచు సలసలగుత్తులవలె నాక సముపంటు వేలతరబడి స్ఫటికాచ్ఛశిఖరాల సొప్పు యీయెదుటి పర్వత మెద్దియోగదా?

వి:- దేవ!

ఆ॥ మంచుకొండసుమ్ము! మనముందరిది, దీన
మున్ను శివుని చిచ్చుకన్నుమంటఁ
జనినమదనుకొఱకు సంజీవనీపర
మౌషధముగ దుర్గ యవతరించె॥ 28

సీః- (కౌతుకముతో) అయిన నిచటనేనా చంద్రకిరీటు నిటలనేత్రానలమునకు భగవానుఁడగు మన్మథస్వామి యాహుతియైనది?

విః- అవునుతల్లీ! అవును అయ్యసమశరుని దుర్మరణమున కయ్యుత్తరముగఁ గనఁబడు దేవదారు వనములవరుసయే సాక్ష్యము.

ఆ॥ మూడుకనులవేల్పు మువ్వంచకనుసీమ
రోస మెక్కఁబిగిన కాసె, నైనఁ
బైది దగదగనుచుఁ బ్రజ్వరిల్లినఁ క్రిగింది
రెండు పొగనె సైఁపకుండె నహహ॥ 29

రాః- చెప్పఁగలమా!

గీ॥ నీలలోహితు నొసటికంటిని జెలంగుఁ
జెప్పఁగిప్పగరా కొక్కఁగొప్పనిప్పు
భువననాశమున కందుమూసిదాఁచు
దాని కింధనమయ్యె నాత్మభవుఁ డట్టు॥ 30

సీః- (రామునితో) ఆర్యపుత్రా! అట్టివయారహితుఁ డైనమహాదేవుఁడు దేవిపై నెట్లు మనసు ద్రిప్పుకొనఁగల్గెనో?

మ॥ స్మరుఁడే అట్లునశింపఁ దత్సహచరు ల్సంగీతలావణ్యనా
ట్యరసాదు ల్తన కేసహాయమును జేయన్లేమి గుర్తించి, భూ
ధరరాట్కన్య యసహ్యమార్చి శుభ మొందంజేయు దీవ్యత్తప
శ్చరణ [illegible] తపించి యీశు మెయిలో సామెల్లఁ దా నయ్యెఁజూ॥

విః- (సహాసముగ)

ఉ॥ నందిమొ, [illegible] వచ్చినభాగ్యముగా నెసంగ న
[illegible] నెన్నియుగంబులో కొల్చి పార్వతి
సుందర [illegible] మాతని మేనిలో సగం
బొం[illegible] [illegible] మొం[illegible] [illegible] యేకత॥ 32

సీః- ([illegible]) [illegible] [illegible] మిం[illegible] జరిగినది?

వి:- అదిగో! ఆముందు గనుపడునదియే యోషధిప్రస్థ మనునది. అదియే నగరాజు నగరము

గీ॥ ఓషధీమయుఁడై నహిమోర్విధరుఁడు
ధారవోయఁగ శశిఖండధరుఁడు శివుఁడు
తనదు ముంజేతి భుజగకంకణము దాఁచి
భీతి విడుపార్వతి న్వాయిఁ బెండ్లియాడె॥ 33

రా:- నిక్కమే దేవీ! నిక్కమే

ఆ॥ తండ్రి హిమముకలిమిఁ దద్దయు హేమంత
కళల మెండుగాఁగ వెలయఁజేయ
శివునిచేతి మదముచెల్లి నయహిభూష
భయము వీడి చెట్టవట్టె గౌరి॥ 34

సీ:- (నవ్వుచు) నాథా! మన్మథునంతవానినే యిచటమండించినాఁడీఘనుఁడని యాతని నమ్మలేక కాఁబోలు గౌరి తదర్థశరీరమందే తననుం జేర్చుకొనినది.

రా:-(నవ్వి) అవునుజానకీ! అదియొకవిచిత్రమే.

చ॥ హరుమెయి దక్షిణంపుసగ మాసతి డాపలిమే న్సగంబుతోఁ
బరఁగుట నామెనెచ్చెలులు పంబినమేలపుఁజూడ్కిఁ జూచుచు
న్బరిగిన తక్కుసాములను జోకగఁ గూర్పఁగ నర్థనారు లి
ద్దఱయి ముఖాముఖి న్వడిగ దాఁటిరి పెండిలిపీఁటఁ జేరఁగన్॥ 35

మఱియు,

మ॥ కుడివైపే తన కేలరా దనెడికోర్కి న్గౌరికి న్దీఱఁ బ్రే
ముడి నద్దంబునఁ దారుమారుపసతో మూర్తి న్బ్రదర్శించి, యె
ప్పుడు సంశ్లేషమొసంగుట న్సమత సంభోగప్రలంభంబు లో
ప్పిడ నన్యోన్యత మించు నాల్గుగల కి శ్లేషమొందు హస్తద్వయిన్॥

వి:- దేవీ!

మ॥ తనయిచ్ఛ న్స్తనమొక్కటై యుభయపథ్యంబై తల న్జందురుం
డు నెసంగ న్భుజగుండు సవ్యభుజమందు న్వ్రేలఁగా, నెన్నొసం
టను మూఁడౌనయనాన సాము నెఱమంట న్సాము దాక్షిణ్యపూ
ర్తిని చుంయ్యుం యనఁ బొల్చుదైవ మఖలశ్రేయాళి మాకీయుతన్॥

మఱియు,

ఉ॥ వామకుచంబుఁ బత్త్రిమునఁ బర్వినచెమ్మట భస్మరేణుసం
క్రామితదక్షిణాంగులి సుఖమ్మ్గఁ దీర్చెడిదైవ మాఁడురూ
పా? మగరూప? పేడియననౌన? భళీ? యివియేవి కాక వే
ఱౌ మఱియేదొయా శివు శుభాంగము మా కొనఁగూర్చు సంపదల్॥

(మఱియొకవైపుఁజూపుచు)

మ॥ అదిగో మంథరపర్వతంబు! మును దైత్యధ్వంసి కేయూరవ
జ్రదళప్రోద్ధతి నైనపెన్వలయవిస్తారంబుల న్వింతయై
పొదలు, న్గూర్మము వీఁపురాపిడిని దనూ్మలంబున న్గొంతపో
వదయే నింతకు మించునున్నతినె నిల్వన్వచ్చునం చెంచెదన్॥ 39

శా:—(పరకాయించిచూచి, నగుచు)

శా॥ రెక్కల్తున్గిన మోరుకాయలు పోరి క్రేఁగంగ మంథాద్రి యె
ట్లాకోర్కె సైఁచెను నాగరాణ్మథనరజ్జుగ్రత్వ? మీఁదుష్టుఁడే
యుక్కీఁడై జలధి న్గలంచి సిరి నెంతో పాపిఁ బుట్టించి పె
న్జిక్కు న్గొల్పె జగాన లేమికలుము ల్పేర్చి, యేగొప్పయో!॥

సీ:—(ఆవేగముతో) ఇతఁడేగదా క్షీరపారావారమును మండమాత్రి
(మీఁగడయే) శేషముగా నొనర్చి చంద్రుం బుట్టించి విరహిణు
లగుస్త్రీలపై దుముకువానిగఁ జేసెను! (అందఱునవ్వుదురు)

వి:—(రామవాక్యముంబురస్కరించుకొని) ఆహాహా!

ఆ॥ వనధిలోన లక్ష్మిఁ బడవేయవలయునం
చెగయుచుండుఁ బూన్కి యేమి ఫలము?
శ్రోత్రియఁ ద్రోయఁ జందురుం డందె యుండక
మరలమరలఁ బైకిఁ బరుగు లిడెడు॥ 41

(విమర్శించి)

మ॥ కపటార్థంబుగఁ గైటభారిపృథువక్షఃపీఠ వాతల్లి! మా
ఖ్యపరాంబా! కినుకొంద వేని, నతి, నిన్నర్థింతుఁ దెల్పంగ, నీ
కెవ్వ డి ల్లాజలజంబ? విద్యకొఱకా యీ వందులో నుంట? సం
ద్రవు టాచార్యక మొక్కొ? నీచపదవిన్యాసంబ నీనేర్చుటల్?॥ 4

ల:—(నగుచు)అయ్యయో ! అటు దేవతలలో నిటురక్కసులన్గూడ శ్రేష్ఠు
లగువారి వీరరసోద్రేకమునకు సూచకము లగువాద్యవిశేషముల
నృత్తంబు లాడునట్టియు, సకలరాజసమూహములలో దుర్వృత్తి
నుద్రేకింపఁజేయు ఖర్జూరసప్రబోధిని యైనట్టియు, సాహసికుల
శస్త్రాంధకారముల మిణుంగురుల వెలుంగులఁ బ్రకాశించునట్టియు,
మధుదమనుఁ డగువిష్ణువక్షస్థల మనుమేఘమున మెఱవుదీవెగా
స్ఫురించునట్టియు లక్ష్మీదేవినా యిట్లుపాలంభించుట ?

గీ॥ దొడ్డపే రొందునట్టికౌతూహలమున
మహితగుణు లగువారిసమాశ్రయించి
వీరు లగువారి కరవాలవీథి నెపుడుఁ
దనరుగా యసిధారావ్రతంబుఁ బూని!॥ 43

సీ:—(అనూయతో) తమతమ దురదృష్టములచేఁ గలుగునాయాసముల
నలుగులోక మిట్లే లక్ష్మిపై నపకీర్తిగీతముల నాలపించుచుండును,
(ముందుఁజూపుచు) పగటియందే ప్రోగుజేసిన వెన్నెలవలెఁ బ్రకా
శించు నాపర్వతేంద్రుఁ డెవరు ?

వి:—దేవీ !

మ॥ ఇదె కైలాసము ! దీని యచ్ఛ తెలుపు స్ఫీరప్రదేశాళియం
డ దినేశప్రభలుబ్బ వృక్షములనీడ ల్మానసియు న్దోఁచు న
ల్లదె ! యం దొప్రతిబింబరూపములఁ ! ఇద్మానీకమో ? విస్ఫురమో
డ్పుఁదగ న్భాసిలు శైవమౌళిశశిసంభూతంబు లౌజ్యోత్స్నలో !॥ 44

రా:—ఔరా ! శతవిధములుగఁ బరికించినను గనుల కింకనుం గౌతుక
మునుం బెంచుచునే యున్నదే !

ఉ॥ అల్లదశాస్యు శాహువుకులందలి రవ్వల సత్త్రిరాజిసం
ధిల్లిన యొత్తుగుత్తులవె ! తేటగ స్ఫాటికకూటపాళి వ
ర్తిల్లెడి కిరిలో భుజగదేవుపురంబు చరిత్రికూడెఁ గో
కొల్లగఁ జూచుచుండు రదిగో ! కను ! యక్షులు పొల్లుమూఁకలై॥
మఱియు,

చ॥ మును పదికంగిళుల్ పెఱపి మోపుగ వింశతిబాహుఁ డొత్తునా
మ్మిస్మిన కదియంగఁబడ్డ తనమేఖల పే స్ఫటికాద్రి కూఁచ్చె నీ

శునకుఁ దటోర్మికాబహుసుచు త్మౌలిఁబర్వఁగ వారియంత్రసే
చనమున సంవిధానగురుసౌఖ్యపరంపర నిండు హాయిగన్॥ 46

వి:—(సీతతో) దేవీ! ఇదికనుము!

చ॥ శివు తలపూవువెన్నెలలచే శశికాంతము లూర్చునూటవె
ల్లువలను మొల్కలెత్తి, కడులోలుపవై యమృతంపుఁజేతితో
శివ పెనుప గ్రహించినవి చెట్లిటుఁ, దాననె, ధాత్రికృవత్సల
త్వవిధి వహించి షణ్ముఖుని బాల్యవినోదములెల్ల సైఁచెఁగా!॥ 47

మఱియు, నీధరాధరము నుపరితలమున నివసించు మృడానీ
ప్రియుఁడు

మ॥ తనువెల్ల న్నయనంబు లౌమఘువుఁ డాస్థ న్భక్తి సాష్టాంగవం
దననిష్ఠ న్విరికల్వదండయి యనంగాఁ గాళ్ళము న్వ్రాల నె
త్తినచాపల్యముచేఁ గుమారుఁ డొగి చేఁదీయ న్బటు ల్గానుఁ బ్రే
మవిశాంతంబుగ నవ్వుశంకరుఁడు సంపద్భద్రము ల్మీకిడున్॥ 48

ఇంతియకాక,

మ॥ సరి నేదైవము తాండవభ్రమణ భూచక్రంబు తా దిర్దిర
న్దిరిగె, న్నృక్కల రేఁబవళ్ళఁ గనకాద్రి శ్రేష్ఠము న్వోనవే
ల్తరమూచీఁకటివెల్గుమెహ్పుతళుకు ల్సాగించుచు న్గిఱున
న్సురిగె న్దద్భువనాంతిమేష్టివిభుఁ డెందు న్మిమ్ము రక్షించుతన్॥ 49

ల:—

గీ॥ సింహనఖమొక్కొ యిది యన్న చెడ్డభీతి
లేడి విడిచి చన న్మెచ్చలేని మేల్మిఁ
బురహరునియూఁదల న్మౌలిభూషయగుచు
వెలయుఁ గనుపండువిడుచు జాబిల్లి రేక॥ 50

సీ:—(పరిహాసముగ) తలకాయలదండ, దందశూకములుఁ బుఱ్ఱెలు సొమ్ము
లుగా ధరించి పల్లకాళ్ల వసించునీసామికిఁ దానుఁగూడ నొకభూష
యగుట నిజముగా తనకుఁ గళంకమగునుగాని సాధువైన లేడియూ
మచ్చయగునట?

వి:—(నవ్వి) దేవీ! భగవానుఁ డగుశంకరుఁడుఁగూడ నలంకారాభిలా
ష... సీ ...ంకి తాల్పుం ధరించె ననుకొనను, మఱియేమి యనిన.

గీ॥ తనను గొలుచు పిశాచసదస్సు స్వేచ్ఛ
నల్లెడ న్రాత్రుల న్జరియించుపీలు
సలువనే యీనిశాచరుం డలధరించె
వల్లకాళ్ళనె తిరుగుకపాలధరుఁడు॥ 51

రా:—(సన్మానస్వరమున)

చ॥ జడముడికాపుగా బెగినెసంగఁగఁ జుట్టుట నల్గి పాపమిం
డ డెపుడుఁ గాటుచుండ నొకట న్దనబింబము చిక్కఁ, బూర్ణత
న్డొడఁగ నికొక్కచో సెగకనుంబెనుచిచ్చునఁ గాపుసంపెటం
బడుచునెయుండుఁగా శశి క్షమ న్బొరిఁ, దత్కళకు న్నమస్కృతుల్॥

(పుష్పకముంజూచి) ఓవిమానరాజమా! సుమేరుశృంగముల
మైథిలి చూచును. కొంచెముపైకిఁజనుము!

వి:—(సీతతో) దేవీ! చూడుముచూడుము!

చ॥ నెలనెల నొక్కొకండుకళ ఃర్జరు లాఁకొని త్రావఁ జెంగి వి
చ్చలవిడి మచ్చలేడి పెలుచ న్గశల న్కొనలెల్ల మేయ, నీ
శిలపయిఁ బైలుఁల న్దిగువచెట్టు లథశ్చరతారకగ్రహా
దులప్రభ నీడలీన, నరుదున్మద మీకనకాద్రి కూర్చెడిన్॥ 53

మఱియు,

ఉ॥ బంగరునేల, నిక్కఫలవ త్తరువు ల్నగుచుండఁ గొండపై
యంగణమందుఁ, బాపటగ నొపెనుబాటఁ జరించునేకచ
క్రాంగుని మేటికాఁకఁ గసకాళ్ళముపెల్లఁ గరంగి రొంపిఁ గూ
ర్పం గడుగాల్దిగంబడ భరంబున లాగెడి సూర్యునశ్వముల్॥ 54

ల:—(సీతతో)

మ॥ వదినా! చూడఁగదమ్మ! పర్వతనితంబంబందు దేవాగసం
పద! ప్రక్కన్ నడిప్రొద్దు మంటలెగిపింపన్గూడ నీవైపుఁ జ
ల్లఁదనంపు న్నిడునీడలన్బఱపి మేల్హాయి న్సుమామోదము
ల్పొదుల న్జుబ్బుచుచూఱగా శ్రమముపో విందైనవిం దీనడిన్॥ 55

(క్రేఁగుఁజూపుచు, హర్షస్మితమున) అల్లదే! పుష్కలావర్తమేఘ
ముల పైపైననే యైరావత మున్నదే!

చ॥ తనభుజశక్తి లీల ననిఁ దద్రయునెత్తి దశాస్యసింహాగ
ర్జనముల రావణుం డరవ జంకున నాఁ డటుగీకవెట్టెనే!
కనుఁ డిపు డెట్టిస్వేచ్ఛ నెటు(క్రాలునొ! వాసవబంధుభామినీ
జనపరిభుక్తదివ్యసుమజాలసుదామసు రేంద్రసీమలఁ॥ 56

సు:—నిజమే మాటల కందనట్టివే దశకంఠునియాటలు

చ॥ ఒకరొక రుం (ద్రొకొక్కపస నుజ్జ్వలవీరులు, తక్కవేరినం
టకుఁగల! మైన రావణునెడ న్భువి వీరధరిత్రియయ్యెఁ బో
రి కడుగ వాలి యేమియొనరించెనొ? ధాత యొసంగుకన్నువీ
నుకలిమి కాంచనే వినవె నోరుమెదల్పఁగ నల్పసాధ్యమే?॥ 57

రా:—(సబహుమానముగ)

శా॥ చంక న్వ(జపుగావుపట్టున దశాస్యస్వామి బంధించి ని
శ్శంక న్వారిచె వాలి నాల్గుదధుల న్పావిత్రి. సామాన్యుఁడే?
బింకాన న్దశకంఠుఁడే నసదొకో? వీఁడీల్గుకంటె న్మహా
తంకుం డాతనిచావులొచ్చె? అదెకాదా కూర్చె సాహాయ్యముల్॥

సీ:—(రామునితో) ఆర్యపుత్రా! మజిల నీగగనాంగణమెల్ల కర్పూర
శకలగుచ్ఛగౌరవర్ణములతోఁ గనుపించు టెందువలననో!

వి:—(సీతతో) చంద్రలోకసామీప్యమునకు విమానము చేరినది. ఈ
భగవానుని దర్శింపనగు.

చ॥ తొలిమలి(పక్కదిక్కుల గతు ల్దిశలం దమరింపఁ బండువె
న్నెలపసఁ గారుచీఁకటుల నెట్టన బిట్టిగజిమ్మ, ముజ్జగం
బులకును జూడ్కి-వి త్తనపు మొల్కగ నేరిచి పొద్పుగట్టుపై
వలచి జనంబు నిల్పుకొను(బాణము లాహరిణాంకుఁ డీతఁడే॥ 5

మఱియు,

మ॥ కఱగళు జూటమన్న నెలకట్టున భూషణకాంతి రేఖయూ
దొర, తొవచుట్ట, మిర్లదిగదోపిడిమేపరి, లేడికంటిమే
ల్గరితల ము త్తియంపుసితకాంతిసరాల నలంకరించుమమం
తిరి, సురరాట్సుధారసవతీపరిషేత, కనంగనయ్యెడిఁ॥
ఇంతయేకాదు

శా॥ ప్రాణాయామగురుండు పద్మమునులన్, గాయంపుయున్నత్తుల
న్జానౌతార్పుడుగాఁడు, సర్వతరుణీసంగాక్షిప్రాగన్నము
న్మానంబు న్గోగలఁ దడంచుమగఁ డమ్మారాయుకౌన్నత్యయ
జ్ఞాన న్పైర్వడుయజ్వ, రాజిలెడి శృంగారైక వాదాఢ్యుఁడై॥ 61

ల:—(చూచి, కౌతుకమున)

చ॥ చెవినగ లైనశాలినరిచిర్మోలక ల్విడఁదీసి యచ్చర
ల్కవకవనవ్వుల న్బిలిచి కౌన్కగఁ జూపుచు డాచు మండ, మే
యవలయునాస మాటి కిటునట్టిగుచుల్కొని గ్రాసమబ్బమి
న్జివరకు కందులేడి యెవిచేయునో సళ్ళినచందుగ్రిగాసెనన్॥ 62

సు:—

మ॥ నెమరు ల్వేసెడియోష్ఠసంపుటముల న్నిశ్చింతఁ బన్నుండుచం
ద్రమునం కేణము మాసమాస మొకసిద్ధస్త్రీసమూహంబు మే
లమున న్దాళము వేయుచు న్బెదరుఁగొల్ప న్జంద్రుమూచూడఁబో
వమిచే నెట్టులు చిక్కిశల్యమయి పెన్వంత న్గమారిల్లునో !॥ 63

మఱియు,

ఆ। నెలకునెలకు సృష్టిసలుపఁగావలయుట
నీశుధాంశుకళలఁ దీసి యొకటి
మచ్చుతునకకై నఁ వచ్చునన్మనమున
శిరమున న్ధరించెఁ బరమశివుఁడు॥ 64

రా:—(ఆదరమునననమస్కరించి)

శా॥ నీవే కావె సమస్త దేవతనికి న్నిత్యామృతశాబ్ధి, మీ
నీవెల్లేకదె యోషధు ల్పెనుచుచు న్నిల్పు న్జగజ్జీవితం,
బావిశ్వేశుఁడు నిన్నుఁ దాల్పనియెడ న్హాలాహలం బన్నిమ
న్గ్రీవ న్నకొన్కనుకాలపాశమునవే న్మృత్యుంజయుం డౌనొకో !॥

(సీతతో)

సీ॥ ఎల్లరకనులకు న్గొల్లగా మధుపర్క
సన్మాన మిడుదివ్యసత్రి మితఁడు,
నిలువెల్ల సుపాంగుబలము మున్నీటి కా
వేశింపఁ జేసెడివె జ్జితెంచు,

బహిరంతరరతి నుత్పాదించు శృంగార
జనకమై తగురసాయన మితండు,
కవితుభోక్తలకు నజీర్ణము వాపుసుధ నీను
తతపానశాల కధ్యక్షుఁ డితఁడు,
ముగుద! పాలేరుశు క్తిమేల్ముత్తె మీతఁ
డల్లదాక్షాయణీపతి, యంతెకాక
హరుజటారత్నభూషణాంకురమె యీతఁ
డింక నింతటివాఁ డని యెన్న నెట్లు? 66

సీః—(నవ్వుచు) నాథా! కులరూపయౌవనములలోఁగూడ సమాన లగు నెల్లరసపత్నుల యాఁదల న్పాదమిడు మిన్నగ నీదక్షకన్య యగు రోహిణి నెన్నుకొనుటచేతనే యీవెన్నెలఱేడు రోహిణీప్రియుం డన్న సన్నుతిం గన్నవాఁడు!

రాః—(నవ్వి) అగును జానకీ! నిజమే.

క॥ పెనిమిటిసుఖ మిసువదియే
డ్వనితలకు న్సమమె యైన వాల్లభ్యగతి
న్ఘనసుభగభావ మెదియో
తనరవలయు రోహిణీనితంబినియెడలన్॥ 67

విః—(స్పర్శసుఖ మభినయించి)

మ॥ కలువ ల్విప్పఁగఁజేసి యం దెగయునుక్కు న్జంద్రికాపానవి
హ్వాల లౌవెన్నెలపిట్టయైదువల జాడ్యంబు ల్పొరిటిన్మాన్పుచు
న్జలిరాల న్జలమూర్చి తళ్కుమిగులంగా మూకదూత్యంబుతో
వెలయించు న్సకలాభిసారికల తృప్తి న్నాడుఁ డిందుప్రభల్॥ o8

మఱియు,

మ॥ తనరాక న్బురిపించి మేల్మితోగ లంతర్హారలై యాడఁ, జెం
తనె సంద్రాంశుకలశ్వాస స్ఫూర్తిమరి ఝుంకారంబుఁ బక్షాహతు
ల్లనఁ దంబును దాఁచి మహానటులు మెల్లంగాఁ జకోరీహాస
ధ్వసి [illegible] నువారిఁ దేర్చు, దుగనేత్రం బిందుఁ డీయెల్లరన్॥
[illegible],

క॥ సకల మెఱుంగునట్టియభిసారిక లూనుమహాంజనంబు, లౌ
కికనయనాంధపట్ట మనఁ గ్రిక్కిఱిసియ స్పృశకాఱుచీఁకటి
స్ఫ్రికటము కాసిభూమి సుకరంబుగ గ్రాళ్ళెనయిుం బొనర్చుచా
లుకరము లెల్లచోటుల వెలుంగిడ లేదొర లోఁచు సల్లదే॥ 70

రా:—(హర్షముతో చిరునగవున) పిరియవాదిని వగునో ప్రియా!

ఆ॥ చందమామ నరయుసంతసంబునకంటె
నమృతబిందుసమము లైననీదు
నుడులజడులె నన్నుఁ గడుబెడంగగు మేలి
సౌఖ్యసారపరవశతను దేల్చు!॥ 71

వి:—(అనురాగమున)

శా॥ భూమూలంబునఁ గల్గురాపిడి శిరోభూషామణుల్ త్రేట ది
వ్యామోఘద్యుతు లీసి చీఁకటులఁ బాయంజేయు నాగావని
న్వేమాఱు స్థలలూఁచి సీయశమె సేవించుఁ గ్రొన్నోలేశనే
న్నేమి న్గుండలనాదవర్జితగతి న్శేషుండు సోత్కంఠుఁడై॥ 72

(నవ్వి)

సీ॥ భోగినులె గానగోష్ఠి నిన్నొప్పగడ రెండు
వేల్కనుల శేషుఁడే విన, వినఁడు రెండె
వీన్లనగ హరికిన్నరవిపులగీతిఁ
నుడియు; వేగనులున్నఁ జక్షుశ్శ్రవుండె? ॥ (లేక)

మ॥ ఇరువేగన్నుల శేషుఁడా భుజగను ల్వేడ్క లెప్పిసాళింప గో
ష్ఠిరతి న్ద్రావకకీర్తిఁ బాడ విను; సీస్సీ! ఇంద్రపురిన్ కిన్నరీ
తరుణీగీతము లెల్లచోనిగుడ గ్రోత్రాంలెండె యుర్జింత వే
సను, నాకే, వినునెట్లు? వేయికనులేక జక్షుశ్శ్రవా లౌనొకో?॥ 73

రా:—(విలక్షణమైన మందహాసమున విభీషణసుభాషితము నాదరించి
చంద్రబింబమును సీతముఖమునుం గని యొక్కక్షణముపలక్షించి)

మ॥ మును తారుణ్యవిలాసినీముఖసమంబుగ జంద్రబింబంబు సృ
ష్టిని బద్మాసనుఁ డాను వెంబడి నె పుంజీభూతశీతాంశువు
ల్మానలై సాగి నిజాసనాబ్జమున కే మోసంబుఁ గల్పింపఁ దా
ల్కొనునిక్కట్టున జంకి నల్వ తనపూన్కల్మానె నంచెంచెదగ॥

(సీతతో)

శా॥ ఓరమ్యాంగి! భవన్ముఖంబునకు నీడో కాదో యీచంద్రబిం
బారంభం బని తన్నిజం బెఱుఁగ నబ్జాసీనుఁడే తూకమం
దారోపించి తఱుంగుట ల్కని సమత్వాపేక్షతో జాబిలి
జైరనై వ్రచిన మింటెసిబ్బి గుములై చిట్టాడు నక్షత్రముల్॥ 7

మఱియు,

మ॥ సుతనూ! నీరజ మున్న పాళముననే జోడౌనె నీమోముతో
సుతరా మట్లనరాదు, విచ్చుసుత కూర్చున్ దృష్టిఁ దేం జెప్పెడే
నతిథుల్గా నహమెల్ల, సూర్యుఁ గొలుచు న్గామించునేకాగ్రతన్,
సుతు సాక్షాద్భగవంతు బ్రహ్మఁ గనెఁగా చోద్యంబె యీడౌటకున్

సీ:–(చిఱునగవున దలవంచి) ఆర్యపుత్రా! సుందుబింబముతో నిట్లు
చందమామ యుండఁగా నొక్కకళమాత్రమునే భగవానుఁడగు
శంకరుం డౌఁదలం ధరియించు టేలనో?

రా:–ముల్లోకములకుఁగూడ నిత్యామృతకిరణుఁడే జీవనాధారముగదా
అట్టిచో నితని సంపూర్ణముగ నాపినాకధరుఁడే ధరించినచో శి
నిర్మాల్యమై యనుభవింపరాకపోవఁడా? (ఎల్లరు నగియెదరు) అయి
నను, నీవుకూడ నెలనెల నితనిఁ గళామాత్రునిగఁ జూచుచు
యుందువుగదా!

సీ॥ భువనత్రయములజీవుల కాదిమాహార
సంధానకరణయజ్ఞం బితండు
వలపుబాధల శోకముల నేర్పఁ గామాన
లాలాతచక్రలేఖాలవంబు
దిక్కుల గడితల్పు లొక్కమ్మడి స్దియఁ
గుదురుకల్గిన మేటికుంచెకోల
నన కిరవరులలో ఘనుఁ డెన్నఁడను లెక్కఁ
బూవిల్తుఁ డిడికొను మొదటిగుర్తు

॥ హాటనేత్రాల నసుమోముసిరుల నెదిరి
...ఁ మహాఁగొప్పరాజబీజ మితఁడు

వరపరానందదానసంపద్భ్యుతుండు
కదవె క్రొన్నెలబాలుఁ డక్కజపుశిశువు॥ 77

సీః—(అనుమోదమున) సకలగుణసంపన్నులైనవారెందైన స్వయముగఁ బ్రకాశించువారే. మఱియల్పుల కధికారమొసఁగ నెత్తికెక్కుదు రనుటకు శివునిశిరమున నుండు నీశీతకరశిశువే మొదటినిదర్శనము.

రాః—(నవ్వి) దేవీ! మహాక్షత్రియకులసంభవా! ఆమాట నిజమే సుమా!

ఉ॥ నిం డగువార్ధిఁ జూడఁగ జనింపదుజం, కొకగోష్పదంబుగా
దండితనాన దాఁటె మును దాహనుమంతుఁడు, సేతునిర్మితిన్
గొండలువేయ నీ ర్ధివి కెగుర్కొన వట్టిననీరధి స్థిన
స్థండె చలించె; మీఱు టధికు స్సిరినాఁడటు లేమి శక్యమే?॥ 78

అటుచూడుము!

చ॥ తొలిమల చల్వరాల్గ్రలుఁ దోయము నించుచుఁ బాద్యమీయ, భా
ర్గ్యలయినతారలంజలుల నర్ఘ్యము లాజలుఁ గూర్ప, నిండి లో
దోలఁకువెలుంగుమేల్మి మెయిఁ దుచ్ఛకళంకము చాటునొంద, ని
ర్మలకళమాత్రనే శోలఁగ, నంతట రా జెటుగుప్పునో ప్రభల్॥

ఆ॥ అవి మృగేంద్రు వాడియవుగోరులో యని
మిడికి ముడుఁగు నంకమృగమునలన
నిండు దొడుగుజ్యోత్స్న నెగడుచంద్రుఁ బఱాశ
సుమవతంసవతులు చూచుచుంద్రు॥ 80

విః—క॥ మకుటజట నిడఁగ శంకరు
డాకకళ మును పుణికిపుచ్చ నుడురాజుమెయిన్
వికటముగఁ బడినకంతలు
ప్రకటంబగుమచ్చగాఁగఁ బగిణతినొందెన్॥ 81

(నవ్వి రామునితో)

సీ॥ ఆకసంబనుభావి మండూకమైన
యీతెఁ డసనెంత? యితనివేగ్లని నెంత?
అదరిపాటున నీమెంపుటసము నెదిరి
మెట్టుగర్జిలు చున్నాఁడో యీవెకనుమ!॥ 82

సీ:—(చిఱునగవున) తెలిసె తెలిసె ఆర్యపుత్త్రుని కీర్తికాంతలతో పోటీ గొని యోడినందుననే యీతని కీకందు. (ఎల్లరు నవ్వుదురు)
(రామునితో)

చ॥ భుజముల మంధరంబు హరి పూన్కి సుధాంబుధి వేయ బిట్టురేఁ
గుజడధిలోఁ దరంగములకు న్వెలసిల్లెడివన్నెతోడఁ నీ
రజుఁ డపరార్ధకృత్తికళ రంజిలుగౌరతతోడఁ దుల్యమై
నజ రఘువీరకీర్తి గణనం బొనరింపనివారు నుందురే!॥ 83

(తెరలో) దేవా! త్వరపడుఁడు! త్వరపడుఁడు! భగవాను లగుపసిష్ఠమహర్షు లనుగ్రహించిన మంగళాభిషేకముహూర్తము సమీపించుచున్నది.

రా:—(ఆలకించి) మమ్మునుద్వరపెట్టుట కయోధ్యనుండి మరలివచ్చెనా యేమి మారుతి?

సీ:—(సంతోషమున) ఆంజనేయుఁడేనా త్వరపెట్టుట? అయినచో భూమి దాఁపుగఁ బోవపీలగునట్లు పుష్పకమును దిగనిండు (క్రిందఁజూచి రామునితో) ఆర్యపుత్త్రా! మఱల నదియేమి! లేఁజీఁకటిరంగున వెలయుధరాతలమున విష్ణువక్షమందలి కౌస్తుభస్తబకమువలె వెలింగి పోవుచుఁ గనుపడుచున్నది?

రా:— (చూచి విభీషణునితో)

గీ॥ తఱిమెన క్రన్వ వెగిపించు తరణిబింబ
మనఁగఁ దనచుట్టుఁ గాంతుల నినుచుకొనుచు
నడుమ మృగతృష్ణికలవలె యెడములోలయు
విశ్వకర్మకర్మాగారవిధి నదెదియొ?

వి:— అదియే రోహణపర్వతము.

చ॥ పరువడి జ్యేష్ఠమూల నగుపర్వపుజాతరల న్బిడారుటొం
టె రహానిమేయు ముండ్లపొప సిండినదారులఁ, బిడ్డుకొండగా
డప్పుఱుకు నెడార్ల దూరముననుండియె చూడ్కిహరించు చంద్రువె
ల్గురలుచుఁ జల్వరాదొనల నుబ్బగఁజేయు నురుంగుబుగ్గలన్ 85
(ఎల్లరు విమానము దిగుదురు).

రా:— (చూచి సీతతో) దేవి! ఆదక్షిణదిశ నిప్పుడరయుము.

ఆ॥ కడలిలోనఁ బుట్టుకలుని యేమో నాఁగ
సింహాళంబు సొగసుఁజెందు నుండ
నెగడు కేసరముల నిండులో మాణిక్య
పర్వతంబు కనులపండు విడెడి 86

సీ:— ఇందేగదా దర్భలవెన్నవలె నుండు నగస్త్యమునిహంస ముండునది.

రా:— అవును మైథిలీ! ఈమహాద్రియే లోపాముద్రావల్లభుం డగు నాకలశసంభవుని రెండవయాశ్రమము.

శా॥ పుట్టె న్గుండనె! సోంమసో కులపతివ్యాప్తి! న్ధరాపాత్రమే
న్దొట్టన్నిండుసముద్రవారి నొకపేపోయింటనే త్రావె, మి
న్ముట్ట న్వింధ్యము నుబ్బజబ్బగయ నేర్పన్వాజ్జగా మాన్పె, నా
చుట్టుంబోకను దీర్చె నం, చినుఁడె కొల్చు న్బల్పు నాశ్వీనతఁ 87

మఱియు,

ఉ॥ వాడుకచన్న రెక్కలనె, పల్మఱుఁ బై కెగురంగఁబూని, త్రో
ద్దోడనె కూలి, డాఁగువసతు ల్నమకూరమి నెండిరికల్గుల
న్గోడున దూఱఁజేసెఁ బెనుకొండలఁ, దాఁవిననీ ర్వెపెల్చు లో
జాడ త్రుటి, న్మహాత్మునతి సాహసమా!, సరసోక్తి సాధ్యమే 88

మఱియు, శృంగారవిషయములకెల్ల సార్వభౌముఁ డగుమన్మథునకు రత్నఖచితసింహాసన మనఁదగు నాసింహళద్వీపరాజముఁ బ్రదోషసమయ ప్రారంభములందు

చ॥ పొడిచెడిచంద్రు లేఁతకరము ల్పడినంతఁ జెమర్చుచల్వరా
నడవలు పాదలాక్షవలన న్బదుగుత్తులఁ దెల్పు మించుఁబ్రేపే
ముడి నభిసారిక ల్ప్రియులమోజున నేగెడి చోఁ జకోరము
ల్నడి నెగురంగ జంకె యిలుచాయల మర్లినజాడ లయ్యెడన్ 89

(మఱియొక దిక్కునకుఁ జూపుచు) అదిగో! ముత్తియములపంట నొసఁగునీటికి కాదరు వగుతామ్రపర్ణీమహానది.

ఉ॥ ముత్తెపుఁజిప్పగర్భములఁ బూసలుకట్టిన యేటిచిన్కుపిం
డొత్తుఁ గ్రమాన సుందరులయూరువుల, న్మఱి, పూర్వపుణ్యము

నృత్తున మత్తకాశినుల చన్నులభోగమె ప్రాప్తియున్నవో!
యెత్తఱి నిల్వఁజాల్కరకలే యగుఁజూ! ఘనమౌక్తికంబులై 90,91

సీ:— ఆర్యపుత్రా! భగవానుఁ డగుసాగరునకు భాగీరథిపైఁ గలపక్షపాతమంతయు నామె పెద్దది యనుహేతువుచేతనేసుమా! ఆ యన నిండైనప్రేమప్రవాహము సహజముగనే సర్వాంగమౌక్తికాభరణయై రమణీయరసపరమావధి యగు నీతామ్రపర్ణియందే కదా మొగ్గుట!

రా:— (చూచి, నవ్వి వేలుచేఁజూపుచు)

గీ॥ అదిగో! మలయాద్రి! అందుండి యాత్మసఖుని
దెమ్మెర న్బంపి మన నెట్లు తేర్చెఁ గనుమ!
వలచుప్రియువయి సఖి తెల్పు వట్టిచాడి
నులుకుమానినిఁ దేర్చుట సులభ మింక 92

ల:— (ముందుఁ జూపుచు)

గీ॥ తనదుకుడియరచేతిలో మినుకువారి
జలముల జ్జిక్కువడుతిమింగిలములందు
నుబుకుదయఁ ద్రావువెంటనే యుమిసెనెవ్వఁ
డయ్యగస్త్యున కిది ద్వితీయాశ్రమంబు! 93

మఱియు,

ఆ॥ నాల్గుసంద్రములను గల్గుక్షారజలంబుఁ
ద్రావ నెంతదప్పి క్రాఁచెనొక్కొ!
నీమహాత్మ్య నంచు నెంచి యచ్చపుజెల
లాతఁ డుదయమంద నందఁ బొలుచు 94

సు:— (నగుచు)

ఆ॥ "ఔర! ఔర! త్రావె నాపోశనంబుగా
నేడువారినిధులనెల్ల నొకట
నీమునీంద్రుఁ డింక నేఁకరి మెసవఁడే"
యనుచు జగము లేదు వణకియుండు 9ǝ

(అంతటం గలయంజూచి, హర్షాద్భుతములతో) ఆహాహా! ఇన్ని నాళ్లె [illegible] గదా పదునాలుగు భువనములకు నేకదండధారుఁడై

యీరామభద్రదేవుఁడు ధర్మాసనము నధిష్టింప దండకారణ్యగృహ
స్థులగు తపోధనులకు సమృద్ధి !

రా:— (బిడియపునగవున-విమానవేగ మభినయించి-చూచి) ఏమియిది?
బంగరులేడి విహరించిన యటవీప్రదేశముల వయికే వచ్చితిమే !

సు:— (నవ్వులాటగా) ఇది యేకదా ! మారీచుప్రాణమునే యుపహార
ముగా నొసఁగుటచేఁ దిననుఁదా రక్షించుకొని దశకంఠుఁడు మాయ
జడదారివేషమున నొసర్చినమోసము నెఱింగిన యేకైకసాక్షి !
పంచవటి ! (ఆదరమున)

మ॥ ఒకమారేకాకిక యాఁగ విఘ్నకరుఁడై యెంతొ కేకచో భర్తమో
ముకళాకాంతులనుండి సీతకనుదమ్ముల్ద్రిప్పుచిత్రాభకాం
గకుఁడై, యింతటిరాము రెంట ధనువంటన్జేసె, నేదైత్యుఁ డిం
తకుఁజాలె, న్నళి ! రెండుజోతలిడుదు న్మారీచదేవారికిన్ 96.

సీ:— (లజ్జించును).

రా:—(ప్రస్రవణగిరిం జూపుచు సీతతో నేకాంతముగ)

చ॥ మును పొకరేయి నిందుమణిముక్తసుధీప్తికిఁ గాకిమూఁక స
ల్పినరొద కుల్కి ఘూకతతి పెన్గుహఁ జీఁకటి మేయఁబోవె ! నీ
స్తనపట మే స్తమి న్దివియ దబ్బున నాకులఁ గోయనీవుపూ
నిన వనదేవత ల్పయికె నెట్టరె కొమ్మల ! జ్ఞప్తినున్న దే ?॥ 97

సీ: -(చిఱునగవునఁ గపోతహస్తముం గూర్చుకుని) భగవానుల రగు
నోవనదేవతలారా ! ఇదిగో మీపరిచారిక యగుసీజానకి నమస్క
రించుచున్నది.

రా:—(ఇంకొకవైపునకుఁ జూపి) దేవీ ! మహనీయ యగుగోదావరీనది
యదిగో ! నమస్కరింపుము ! (జనాంతికముగ)

శా॥ ఓనాప్రేయసి ! దీనిలో యిసుకపై పోర ప్రియంగ్వాళిలో
గా నొనాపొదరింట, మోదుగలమొగ్గ ల్దండగాఁగూర్చ నో
ర్గాని నైనపనిసీయురోజములపైగా నుంచి నేనవ్వ, ము
గ్ధానిష్ఠాచ్యుతి గొప్పతప్ప నెడికిస్కన్గూడ హాసింపవే !॥ 98

సీ:—(లజ్జతోఁ గూడినచిఱునగవునమోమువంచి) గోదావరికి నమస్క
రించును.

రా:—(చుట్టును ముఖముఁద్రిప్పి చూచి వగతో) దేవీ !

చ॥ కుడియమిన్నైన నుండెను మొగుల్దివి, వర్షము లేనిలోటు డె
ప్పర మగునస్మదశ్రువులు వాపఁగ మాల్యవదద్రిఁ గాలువ
ల్వాఱెలె, నదేమిచిత్రమొ భవత్పరిపాలితపాదపాళి న
న్నరసియుఁ బల్లవింప, వహాహా ! నెమిళ్లు ల్నాటిపాడ వస్మ్యేడఁ॥

సీ:—(ముసరుకొనువగపున గద్గదమగు నెలుఁగునఁ బుష్పకము నుద్దేశించి) విమానరాజమా ! నేనే సీతను. నాహృదయమొకవజ్రమేసుమా ! తపింపనూ తపింపదు. పగులనుపగులదు. అయినను దయచేసి యీ దండకారణ్యాపంక్తిని ద్వరగ దాఁటఁజూడుము !

రా:—(విమానవేగ మగుపడ సీతతో) ఈముందు దోఁచునదియే. మహారాష్ట్రదేశమున కేకైకభూషణ మనఁదగుకుండిననగరము.

చ॥ మలయభవం బౌరుల్కనవిమంగళవైభవసంయుతంబు నీ
చలువలగాలి యీనగరిజాణల మన్మథనక్రకేళి ను
జ్జ్వల మగుస్వేదవారిఁ గొని భర్తల మేల్పరిరంభగోష్ఠి శై
పులకల నిమ్మడి న్నినుచుఁబో సరసప్రచురప్రచారియై ॥ 100

మఱియు,

గీ॥ సౌరభోద్గారికైశికీసరసవృత్తి
వలచి వలపించు నీవల్కబడులరీతి
నెటులో పసిబట్టి దూరాన నెసఁగునట్టి
శ్రేష్ఠకవులైన నెపు డుపాసించుచుంద్రు॥ 101

సీ:—(దక్షిణాదిశ జ్జూపుచు) ఆంధ్రదేశలక్ష్మీకంఠలగ్నగోదావరీహారాలంకారమున నాయకమణి యగుమహిమాఢ్య భీమేశ్వరుం దర్శించి నమస్కరింపుఁడు !

ఉ. ఎన్వాని చిందులాట నుసి యెంతయు హెచ్చుచునుండ జంకి దా
దవ్వుగ నాఁగి పడిచన దక్షిణపాదమొకంట వెంట రి
త్రివ్వఁగ శైథ్యాకృతిఁ జరించుచుఁ బుస్తెలదండ పాములు
స్రస్స్వఁగ నమ్మొగి న్నొప్పెదుమఁ జేసినయంతిమయజ్వ రాజిలుఁ॥ 10

రా:—(నమస్కరించుచు)

శా॥ నృత్తారంభరసానకే తొలఁగె గౌరీదేవి, యైన న్నదు
ద్వృత్తి న్నేనుస లోటు కన్పడుట లేదేలేవ! పైపెచ్చు స్వా
యత్తంబౌ పెనుచిందు నీప్రఁడిపిన న్వ్యాళాళి నిన్నమ్మ రా
చిత్తభ్రాంతి దిశాదులల్లై తిరుగ, న్జైమోత్తు నీ కోఁవా!॥ 103

మఱియు,

మ॥ అసలే కాలగళుండ, నందుపయిఁ గాలాంభంబు నీకంతము
న్నెసఁగ్రిమ్మ, న్నతి నిహా సర్వాలయబుద్ధి న్నాఁలఁ జిందాడె, దీ
పసల న్జూచెడికాళరాత్రియొ, శిరోభాగంబు దేహంబు వీ
డిస నన్నాఁ గనిపింపఁ, దల్లడిలె, ఖండేభూతధైర్యస్థితిః॥ 104

(ఎల్లరు నమస్కరింత్రు)

రా:—(మఱొకవైపునకుఁ జూపుచు) ప్రవిడమండలమునకుఁ దలమానిక
మైన కాంచీపుర మదిగో! మీనకేతనుని యునికిపట్టు! (ఏకాంతమున
సీతతో)

చ॥ పొడమిన చెమ్మట న్బిగువు వోయినదంపతులంటుఁ గౌగిళు
ల్సడలుచునుండ మేనఁ జెలుచ న్బులక న్బొరి రేఁపి నిక్కదం
దడి నితరేతరాంగముల దార్కొనఁ దొట్రిల్లటికంబె నెంతో యె
క్కుడు తమిహోయి, వారిలకుఁ గూర్చుచునుండుఁ బయోదుహోనవా॥

మఱియు,

క॥ మొగ మెఱముచెమట చిత్తడి
నొగి మకరీపత్త్రరాజి యూడిపడ శ్రమక్ష
జిగి సనినకపోలము లిం
పుగఁ జాటు న్దరుణి మేలిపురుషాయితముల్ 106

సు:— (వేఱుదిక్కుఁ జూపుచు) ఇల్లిదే! అనంతదేశసీమంతమౌక్తిక
మగు నుజ్జయినీరాజధాని! శృంగారదేవత కిదియే గర్భగృహము.

క॥ తెల్లని వెన్నెల, రేల
న్తెల్లనిచీరె న్ధరించి తెల్లని మేన
న్చల్లగ నభిసారిక దివి
వల్లభుఁ జేరుటలు బయటఁబఱచు న్నిడల్ 107

మఱియు,

ఉ॥ మేడలమీఁదిజవ్వనులు మిక్కిలినిక్కిడిముక్కు లొప్పఁ గ్రి
జాడలలోఁ జకోరములు చంద్రిక లానినచోటఁ జీకటు
లీ్వ్డఁగఁజేసి తా మెగురువెన్నెలసిద్దెలరీతి వెల్గఁ బె
ళ్వేడుకఁ బిట్టగోడలనె పీఁగుచుఁ జూచుచునుంద్రు వింతగన్ 108

మ ఱి యు,

ఆ॥ ఇచట నంతిపురుల నెగురుచకోరంబు
లచటి యువిదగముల యాస్యసుధల
నింపుకమపు లెంతో నిమురుకొంచుశయించి
యాని యాన వైందవాభ నరుచి 109

వి:— అలకాపట్టణమునకు శాఖయోయన నొప్పునిప్పురమునసే త్రిపుర
ముల దహించునిమిత్తము మహాకాళనాథదేవుఁడువిడిసినది.

చ॥ సుడిభ్రమియించువేగమున జూటము సళ్ళుచు విస్తరింప నే
ర్పడు సురగాంగధార లోకపంజరమై తనచుట్టునొప్ప, ని
ర్గడఁ బ్రచలద్భుజప్రచయకాండము రెక్కలుగాఁగ నంచచో
ప్పిడులయనాటికానటుఁ డహీనసుఖాన జగంబు నోముతన్ 110

రా.— (అంజలింబట్టి)

చ॥ ప్రళయమున న్ద్రిలోకములఁ బ్రౌఢత స్వాహయొనర్చి క్రిమ్మఱ
న్మోలుచునో యంచుఁ గాము నటు మూడవకంట దహించు నీపదం
బులను సురాసురు ల్మకుటభూరిమణిప్రభ ముంచి కొల్వఁ బె
న్జలువలచూడ్కి వారలను సోఁకిననీ కివె మన్నమస్కృతుల్॥ 111

మఱియు

గీ॥ అయ్య ! ముక్కంటిదేవ ! నీకాగ్రహంబు
శోఁచ వేగ నొనల్కంట దుమికె నగ్ని
యెదుట సమ్మోహనాస్త్రసమేతు మారుఁ
గని చింము స్వాహనెంచుచు న్గనదె జడత ?॥ 112

(అందఱు నమస్కరింతురు)

.:— (నవ్వి) పాపము ! పదునాలుగుభువనములను బ్రాసించినంగూడ
ఛగి వాఁడు పాంచంద్రశేఖరున కాఁకలి తీఱలేదు కాఁబోలు. అన
సువింగూడ ఉవసీతపుముద్దవలె మ్రింగినాఁడు. (అందఱు నగుదురు

రా:—(విమర్శించి)

చ॥ శర మగుశౌరి మాయుతిమి సంభ్రమముండై ఖగరాజు డాసి చి
చ్చఱ కనుమంట మిన్గురులసోఁకున గాసిలి పాఱిపోవఁగా
నురగగణంబు వంగి సరినొందఁదనంతఁ, బ్రయోగమొందె శం
కరుశ్రమమై జయంబుఁగొనెఁగా! అలనాఁ డతఁ డుల్కన న్సఖీ?॥

(ఇంకొకవైపునకుఁ జూపుచు కలచురీకులప్రభూతు లగురాజేంద్రు లెల్లరకు పెద్దరాణి యైన చేదిదేశమునకుఁ భూషణములదండయై యొప్పెడి మాహిష్మతీనగర మల్లదిగో!

ఉ॥ కౌఁగిలి ముద్దు కూటమియె కష్టపణంబులుగాఁగ నొడ్డు నీ
నాగరికాల్మగళ్లకు ననంగుఁడె బాఁపుడు కాఁడు, తుల్యమే
భోగము, గెల్వ నోడ ననుబుద్ధిని దట్టఁగనీని పెద్దము
న్దోఁగుచునుంద్రు జూదములఁ, దోఁగుదు రవ్వల మోదవారిధిన్॥

(విమానవేగమును నిరూపించి)

శా॥ కస్తూరీవరభూష భూసతికి స్వర్గంగాతరంగైక దూ
నేస్తంపుఁ జెలికత్తెయీయాయమున నుండీ! పిరటవాళిల
నస్తిన్నెట్టి యముండు సోదరుడు లాఁగ స్త్రేరి తప్పించి ప్రే
మాప్తోకాఢ్యతఁ దండ్రి చండరవి డాయన్పంపు మోక్షాప్తికిన్॥ 115

ల:—(దవ్వునందలిది ప్రేలితోఁ జూపుచు)

ఆ॥ త్రిపురహరునిపూళిఁ గ్రీడించి యమృతాంశు
బాలమైత్రి నొంది ప్రజలఁ దనిపి
సగరచితుల దొలఁచి జలధి కెల్లాలయ్యె
గంగ, యిదిగో! మనయఘంబు లడఁచు॥ 116

రా:— (సంతోషమున)

ఆ॥ నగము చండికొసఁగ సాంబుని జడముడి
సంకుచింప, వసతి సామె యగుట
న్యాగుణాఢ్యవమెల్లఁ భీరత నిముడుభా
గీరథి! మదంబ! కేలుమోడ్తు!॥ 117

(సీతతో) దేవి! నమస్కరింపుము!

శా॥ తా నాబ్రహ్మగృహంబులోఁ గదలి సంద్రంబొందుట ల్నిక్కమే
యైన, నొ్బందిఁ ద్యజించి యూర్ధ్వగతి కర్హత్వంబిట నొ్బందు జీ
వానీకంబుల వాలుతీవ్రతకు హెచ్చొ్చమేల్వాడి న్బ్రహ్మలో
కాన న్జేర్పు, శివావతంసమణి, గంగాదేవి, విన్నాణనూ! ॥ 118

సీః–(అంజలింబట్టి) ప్రవాహమనుగొలుసున ముల్లోకముల ననుబం
ధించుతల్లీ! మందాకినీ! ఇవే నావందనముల నందుకొనుము!

లః–(అన్యత్రఁ జూపి)

చ॥ ధనపతిమీద నొప్రణయతత్పరభావఫలంబు వెండికొం
డను విడనీమిచేత నచట న్దన కుండెడియింటివాఁకిటి
న్మనుచు నెగాని, శూలి, పెనుమక్కువ నుల్లముపల్లవింప నా
కనుపడు వారణాశి కటకంబుగఁ జేకొని నిల్చు నిచ్చలుౝ॥ 119

రాః–(ఆనందమున నవలోకించుచు)

క॥ తీరం బెటఁ దోఁపనిసం
సారాంభోరాశి దిగ్భ్రమల నీదుజను
శ్రేణి తరియింప శ్రాంత్యా
గారం బగులంక యిదియెకాదె కుమారా! 120

అదియునుంగాక, భగవానుఁ డగుభుజంగభూషణుఁ డిందేగదా
స్థిరవసతి నిల్చియుండుట

చ॥ మొడనలుపందుఁ బాపదొరమే న్గలియ న్ఫణారత్నపాళిచే
తొడవని గౌరి బాసులుపురితోఁ బెనవేసినకంఠసీమతో
నొడ లెడపాట హీనగతి నొందుస్వరంబుల సామగానము
న్పాడఁగను బమ్మపున్కనగ వెల్గుశివుం డిడు లోకభద్రముల్॥ 121

(వే[illegible] [illegible]పు[illegible], సీత[illegible])

ఉ॥ [illegible] [illegible]లాఁగుక[illegible] గొగ్గులుకాచుల నాకరాగ్ర మో
[illegible]! [illegible] [illegible]పెను[illegible]పు[illegible] సికయితో[illegible] గట్టిగా
[illegible] [illegible], భవాప్కులన్భద్ధు లేలు నా
[illegible]! [illegible] [illegible]బ్బనచూ[illegible] గైకొనౌ॥ 122

సీత:—(ఎలనగవుస దృష్టిమరల్చి యనురాగమున రాముఁ జూచుచు నగరముంగూర్చి) అమ్మా! మిథిలా! నానిందినమ్మల సందుకొని మాపెద్దలందఱకుంగూడ నాయభివాదనములు విన్నవింపుము !

రా:—(సుగ్రీవవిభీషణులతో) మిత్రోత్తములారా! జానకిం గనినభూదేవి కీ పట్టణమే పుట్టినిల్లు. మిథిలపేరిటినగరము.

సు. వి:—(కౌతుకముతో) ఓహో! ఇచట నేకదా! భగవానుఁ డగు పార్వతీప్రాణేశునకు ధను ప్రసిద్ధ యజగనమును శిష్యుఁ డైన భృగు పతియు భంగపాటు నొందినది. మఱియు సందేహముదా! అట్టినీబాల్య క్రీడలలో సీతతో నాటచెలి ప్రియనీపినల్లన్న !

రా: — (లజ్జ నగు నలఁతినగవుస నొందినసంబ జూపుచు) ప్రేయసీ ! ఇఁక నదే మనయెదుట గౌతులరాజధాని యగు చంపానగరము. మన్మ థుని బ్రహ్మచర్యవ్రతమును శైసననములనలె పినయమధురశృం గారవిభ్రమములచే రమణీయమై వెలుంగుచున్నది. (సీతతో నేకాం తమున) ఈయూరనే కలదొకపంత !

శా॥ మేనుబ్బించు గగుర్లు కౌగిళులమేల్మి స్వల్ప శేషంబు గ
న్నే నెగ్గించినమీఁద సెమ్మెఁ బ్రమద స్వీపంబు లోఁబాటుచేఁ
గ్రీనీడ ల్తమకొనుబంటి మలయ స్వంతి నేఁశిష్ణు ల
త్యానందంబుల వెల్లడింతు రనుభూతంబు బ్రహాశ్చాతుకుల్ 123

ల:— (ముందుఁ జూపుచు) ఆహా ! ఆవిచిత్రము సనియుఁడు ! ధరాము రుల చిరంతననివాస మగు నియ్యంతర్వేదికి దూరుపుసీమ నవిగో ! గంగాయమునలు ! శ్రీగంధము నొకరును కృష్ణాగరు నొకరును మైపూతలుగ నూఁతిపఱచుకొని యన్యోన్యము నలఁదుకొనునట్లు లెట్టులున్నవో !

గీ॥ గట్టివడగండ్ల హిమగిరికాపురమునఁ
గరము పాలెనొయేమొ గంగాభవాని !
తండ్రి వేసఁగిరవి యంకతలమువసతి
నల్లఁబడెనేమొ యీయమునాస్రవంతి ! 124

వి:— (యోజించి)

ఆ॥ బలి నడంచువిష్ణు పదనఖంబులకాంతి
స్మరనిహంతృ జూటచంద్రు జ్యోత్స్న
హిమనగంపు నిడుదయేరుల పెనువునఁ
బ్రతిపదమున వృద్ధిఁ బడసె గంగ 135

మ ఱి యు,

క॥ అలఁతియె ప్రయాగ ? భూమి
నలిగినక్షేత్రముల నెల్లఁ గడుగొప్పదిసూ!
తిలకింతురు భవవార్ధి క
వలితీరము జనము లిచట వసియించుటనే 126

రా:— (ఆదరమున) వాకొనశక్యమా !

ఆ॥ అట్టి దివిజగంగ యావైపు ప్రవహింపఁ
బాఱు యమున యివలిప్రక్క నవుర !
ముక్తి క్రీప్రయాగముననె తీయఁబడినట్టి
ద్వార మనుట కడుయధార్థవాక్కు 127

(సీతతో) వైదేహీ! నమస్కరింపుము!

గీ॥ మగువరో ! శ్యామ మనెడియీమఱ్ఱిచెట్టు
సలుపు నద్భుత మెన్నంగఁ దలఁపవశమె ?
దానినీడ వసించునేరైనఁగాని
చూడఁగల్గుదు రాపరంజ్యోతినైన॥ 128

(గాలిరథమువడిం గనఁబఱచుచు సంతసమున)

గీ॥ గట్లపై బారులై చిగురట్టుయూప
ములెె మదన్వయయజ్ఞసంఖ్యలను బలుక
భానుకులజుల పట్టంపురాణి ధరణి
కొనరుపట్టంబిదే సరయూస్రవంతి !॥ 129

ఇదిగో ! భగవతియగునయోధ్య !

క॥ ఉన్నాళసస్థలపద్మము
లన్నటు లదె శిరములెత్తి యతికుతుకమునన్
నన్నుం గన విప్పారిన
కన్నుంగవ నాకసంబు గాలింత్రు ప్రజల్॥ 130

సు॥ వి:—(పట్టణమును పరికాయించి చూచి)

మ॥ ఒకనూఱధ్వరము లాచరించె శతమన్యుం డంట యేగొప్ప? వే
యిక పైపూచిగ యూపము ల్గ్రాడిమలల్లే తెల్పుటన్నేటి త
త్సుకృతానీతఫలానుభూతి, మధురస్తుత్యం బయోధ్య స్థదే
యకళానాయకసిద్ధిఁ గన్గొనఁగ సన్మాంబించునే యేరికిన్॥ 131

రా:—(సుగ్రీవవిభీషణులతో) సచివులారా!

గీ॥ అట్టిరాజులు మాయన్వయంబునందు
మునుపు ప్రభవించు టెల్ల సంప్రమనకు గురుఁ
కలవసిష్ఠర్షి యిడిసహాస్యములలోని
విభవమాహాత్మ్యమేసుమీ! వింతయేల?॥ 132

(ముందుఁజూచి హర్షముతో) ఎట్లూ! ఈమహామహుఁడు వ
సిష్ఠమహర్షియే! మాయభిషేకమునకు వలయునుపకరణముల
సిద్ధముఁజేసికొని భరతశత్రుఘ్నులతో మనరాక నిరీక్షించు
చున్నాఁడు, (పుష్పకముతో) ఓవిమానరాజమా! కాకుత్స్థరాజ
న్యుల ముఖ్యవిహారమంటపముదరికిం దిగుము. (ఎల్లరు విమానముం
దిగి మెదరు) (భరతశత్రుఘ్నులతో వసిష్ఠమహర్షి ప్రవేశము.)

వ:—(భరతశత్రుఘ్నులతో) బాలకులారా!

సు॥ ఘనలంకాపతిబాహుకాననపరిపాటైకదోశ్శక్తిభా
జనుఁడై యీ బాలుఁడెంతటిఁడు లోకముల సిద్ధాద్యంబుల జేయుట
స్థన మేవింతయము; మహాసిభాగ్యఫలమే తోక న్నత్తపోసిద్ధ్యము
ల్వెనుకన్బాల్యమునందె పిల్చి కడుపిప్పుస్తసి సాధింపఁడే!॥ 133

(రామునిజూచి హర్షముతో)

మ॥ తినదోర్వీర్యక్రియ చెండు రాక్షసత్తమాద్యానంబు భల్లవిభం
జనదేహాంగంబునఁ గూల్చిగొప్పపసి సంపూర్తిగాఁగా వరిం
చిన దిగ్గ్రాత్మ్యసుమంగళీసుధ సుగ్రీవయుక్తుఁడై క్రమ్మఱ
న్మనపున్నంబులకల్గెఁ గంటఁబడెడి న్మారామభద్రుండదే!॥ 134

రా:—(సంభ్రమమున సమీపించి సాంజలి నమస్కరించి)

క॥ బ్రహ్మకె యీయాత్మజుఁ డగుటన్
బ్రహ్మర్షిత్వమున నలపురాణపురుషునిన్

బ్రహ్మ న్దెలిపెడి రఘువుల
బ్రహ్మకర్మగురున కివిగో ! రామునిప్రణతుల్॥ 135

వః—(రామునిఁగౌఁగిలించుకొని) వత్సా ! రామభద్రా ! నీయట్టివాని నేమని యాశీర్వదింపఁగలనయ్యా !

చ॥ అరితతి కందువెండియును మంతయు గుంజి జగంబుమూసకు
న్దరలిచి యంతరాయరహితంబుగ హెచ్చెడిస్వప్రతాపని
ష్ఠురశిఖనూఁది మేల్పుటపుశోధనతో గుణవర్ణశుభ్రత
న్థరఁ గళఁ జిమ్ముపిండముగఁ దార్చితిగా స్వకమైనకీర్తితోఁ॥ 136

ఇంతియకాక,

గీ॥ లోకములమూఁటి నొకయింతలోన దాఁటు
వడి కలుగునీదుకీర్తిప్రవాహ మొలయఁ
బ్రథమభూపయశోనదు ల్పావి శుద్ధి
వెలయు, సింధువు గంగాంబువులనుబోలి॥ 137

అయినప్పటికి నాయాశీస్సున నిట్లగుంగాక !

క॥ రవిశశులపోల్కి జగదు
త్సవసంధానైకదృష్టిధౌరేయుల బా
హువులట్లు వంశరక్షణ
కవుసుతుల న్గడుపుపండఁ గను మిద్వరుగన్॥ 138

సీ:—(వసిష్ఠునకునమస్కరించును.)

వః—ఓజనకవంశసుమంగలీ ! బిడ్డా ! మీకెరువురకుం గలసివచ్చునట్టుల రామభద్రుఁడు దీవింపనేదీవించితిని.

సీ:—(సంబరమునఁదనలో) అమ్మయ్య ! ఇఁక నీరామభద్రునకు కీడులేని యిల్లాలు నౌదునులే !

లః—సగరవంశగురువు లగుమైత్రావరుణుల కివే సౌమిత్రి సాష్టాంగ నమస్కారములు !

వః—బాలకా ! లక్ష్మణా ! నీ వన్నియాశీస్సుల కతీతప్రవర్తనుఁడ వైతివోయి !

గీ॥ ఇంద్రజిత్తంతవీరు నొక్కింత నణఁచి
వర్థిల జేసితివి యీప్రపంచమెల్ల

నట్టి నీ వల్లఁగుందు ప్రియంత వాని
కైన నభయమ్ము నిడ దిట్టవైతి కాదె॥ 139

ఆ॥ అయిన మీరు నలువు రన్నదమ్ములుఁ గూడ
నిరువు రేసి సుతుల వఱలుఁడయ్య ?
వార లాదిరాజవంశాగమున కష్ట
శాఖలగుచు వృద్ధి సలుపఁగలరు ?॥ 140

రా:—(సంతోషమున మఱల నమస్కరించి) భగవానుఁడా! మా యిక్ష్వాకుకుల మతితరముగ ననుగ్రహింపఁబడినది.

భ:—(రామునితో) దేవా! శూన్యమైనయీ రాజభవనపు టంతిమ ద్వారమున ద్వారపాలకుఁ డగుపడాతి భరతుఁడు నమస్కరించుచున్నవాఁడు,

రా:—(మోదమునఁ గౌఁగిలించుకొని) అన్నా! భరతన్నా!

ఉ॥ అయ్యయొ! ఎంతపాలె భవదంగము! వెన్నెలకంబమయ్యెనే
మయ్యా? కవుంగిలింగొనఁగ దయ్యా నను న్మోదముబ్బునట్టు! లో
యయ్య! కడుంగడుం జపల యాకమలాలయ కౌస్తుభంబుపై
నెయ్యపుసోదరప్రియత నే కద పీడదు విష్ణువక్షముఁ!॥ 141

భ:—(సీతకు నమస్కరించును.)

సీ:—అయ్యా! భరతకుమారా! తరణికిరణముల నెలమిఁగొను కమలముల గుంపువలె మీయున్నగారి చెంతఁ జిరకాలస్థాయిగ సుఖము ననుభవించుచుండుము!

ల:—(భరతున కెఱఁగును.)

భ:—సోదరా!

గీ॥ లక్ష్మణకుమార! నన్ను విలక్షణంపుఁ
గుతకమున గాఢపరిరంభగతిఁ బొదువుము!
చందనముకంటె ఘనసారచర్చకంటె
హాయిగదె కూర్చుసోదరు నంగసక్తి॥ 142

ల:—(గట్టిగాఁ గౌఁగిలించుకొని) అబ్బ! ఎంతకాలమునకు రఘుకుల తటాకమునకు యూపదండ మగులక్ష్మణు గాఢాలింగనమున నా దేహము చల్లనం బొరసినది!

ఆ॥ పం క్తిగాఁగఁ జేర్చిపట్టిన యైందవ
కళల గుంపుతోడ నలువ సర్వ
దుఃఖములను దు౦టిచె త్రోయనోమేల్మితో
సలిపియుండు సోదరులకరాలు !॥ 143

శ:—(రామునితో) ఆర్య ! పాదసేవకుని సేవకుఁ డిదే నమస్కరించు చున్నాఁడు !

రా:—(కౌఁగిలించుకొని) ఆహా ! మఱలమాలక్ష్మణు పరిరంభణమే నాకమరుచున్నది. (ఏకాంతముగసీతతో)

ఉ॥ నిండకుచంద్రబింబమును నిల్వఁగఁదీయుచు గేలిచేయున
ట్లుండెడియీముఖంబు గను మోసఖి ! లక్ష్మణుమోమె ! దేవవే
దండముతోండము న్గరినత న్దదుకర్కశత న్వహించి న
న్దండిఁగవుంగిలించు భుజదండములేనియుఁ దద్విధంబులే !॥ 144

శ.—(సీతకు నమస్కరించును.)

సీ:—అన్నిలోకములయొక్క శోకశంకువులఁ దొలఁగించు గొప్పగొప్ప చరిత్రల కాస్పదమవై లక్ష్మణతుల్యుఁడవు కమ్ము ! వత్సా ! మన పెద్ద లెటనున్నవారో ?

శ:—మంగళోపచారములు సిద్ధపఱచుకొని మధ్యమాంబయగు సుమిత్రాదేవిమందిరమున మనందఱకై వేచియున్నారు. (సమీపించి లక్ష్మణున కెఱగును.)

ల:—(సంతసమునఁ గౌఁగిలించుకొని) అదృష్టవంతుడవై దీర్ఘాయుష్మంతుఁడ వగుమీ విందుంటచేతనే మేము భరతన్నగారి నిటవదలి యేగుట !

రా:—(వసిష్ఠునితో) వీరేలంకాకిష్కింధాపతులు ! విభీషణసుగ్రీవులు ! భగవాను లగుతమకు నమస్కరించుచున్నారు,

వ:—మీరు చాలకాలమువఱకు రవికులపౌలస్త్యవంశముల కీర్తిమాలికలకుఁ దోరణ స్తంభములభాతి నిలిచియుందురుగాత !

రా:—భరతా ! శత్రుఘ్నా ! మహామహు లగుసీపౌలస్త్యసావిత్రులకు నమస్కరింపుఁడు.

భ-శ-సు-వి:—(అన్యోన్యయథోచితసత్కారులగుదురు.)

వ:—(ఆనందముతో) అదృష్టఫలవిశేషముచేతనేకదా ! పదునాలుగేండ్లు చనినమీఁద నేఁటి కీచటఁ గ్రమ్మఱ నిట్లు కలిసికొనిన దశరథకుటుంబమును మేము చూడఁగలుగుట. (సవిమర్శముగ)

మ॥ గెలిచె న్రావణు హైహయుం, డతఁడు న్బుంగెన్ భార్గవుం డెద్దుపే
రల నీరాముఁడె కాకపక్షధరుఁ డౌ పాప్రియానసే నోంచె, నీ
వలిచారిత్రము బాలగాథ కసదా వాసిం నిజంబెన్న, లో
కుల కల్లైన ముదంబు శ్రేయమునె చేకూర్చు న్దదుద్గీతముల్॥ 145

(రామునితో) వత్సా ! రామభద్రా ! మాంగలికముహూర్తము దాఁటిపోనున్నది !

గీ॥ రమ్మి ! రఘుసింహ సింహాసనమ్ము నెక్కఁ
గమ్ము ! తులలేనిపస నలంకార మందు,
గునియుచుండెడియు త్తరకోసలముల
సలుపు రాజన్వతులుగాఁగ సలుపు లుడిపి॥ 146

రా:—(సింహాసనము నధిష్ఠించును.)

వ:—(మంత్రపూతము లగునుదకములచే నభిషేకించును.)

ఇతరులు — (బహువిధాభిషేకముల నొనర్చి సర్వాంగాలింగితప్రణామముల నిడుదురు)

(తెరలో) మంగళవాద్యములు సంగీతములుం జెలంగును.)

వ:—(ఆనందమున) వత్స ! రామభద్ర !

ఉ॥ జీవులఁ బెన్విభీషికలఁ జేయుపద్గాంత్మనిలీల నష్టది
గ్దేవుల నల్పినాఁడవుగదే వెఱబొమ్మల, నట్టినీవె రా
జై విలసిల్లి యభ్యుదయమైతగు ధర్మము నోవఁగాఁ బరీ
భావమదృష్టస్పష్టములఁ బర్వనొకో ప్రజ కీథరాస్థలిన్॥ 147

రా:—(బిడియపడును)

వి:—(అంజలింబట్టిమోకరించి) దేవా !

గీ॥ లంకయును బుష్పకంబును లాఁగుకొనిసెమె
రావణుఁడు తొల్లి యలకాధిరాజునుండి